100
శాస్త్రుల సద్గుణాబ్ధి
విశ్వనాథ శతాబ్ది

శాస్త్రుల సద్గుణాబ్ధి విశ్వనాథ శతాబ్ది



శతజయంత్యుత్సవ విశిష్ట సంచిక

శాస్త్రుల విశ్వనాథశాస్త్రి కుటుంబ ప్రచురణ



శాస్త్రుల దేవదత్త శర్మ కుటుంబం



శాస్త్రుల వెంకటేశ్వరశర్మ కుటుంబం



శాస్త్రుల వామనశర్మ కుటుంబం

श्री श्री जगद्गुरु शङ्कराचार्य महासंस्थानम्,
दक्षिणाम्नाय श्रीशारदापीठम्, शृङ्गेरी
Sri Sri Jagadguru Shankaracharya Mahasamsthanam
Dakshinamnaya Sri Sharada Peetham, Sringeri - 577 139.

బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథశర్మగారి శతజయంత్యుత్సవమును వారి శిష్యపరివారము విశ్వావసుఫాల్గునశుక్లత్రయోదశినాడు జరుపనున్నారనియూ ఆ సందర్భమున ప్రత్యేకసంచికను ప్రకటించనున్నారనియూ తెలిసి శ్రీచరణులు సంతసించినారు.

శ్రీవిశ్వనాథశర్మగారు వేదాంతమునందు భూరి పరిశ్రమనొనర్చి శృంగేరీసంస్థానమందు జరుగు గణపతివాక్యార్థమహాసభలో పాల్గొని జగద్గురుచరణుల అవ్యాజకృపాపాత్రులయిరి. జగద్గురుశ్రీమదభినవవిద్యాతీర్థమహాస్వామివారిని యాత్రలో విశేషముగా సేవించి వారిని మిక్కిలి సంతసపరచిరి. బహుముఖప్రతిభాశాలులై తెలంగాణాప్రాంతమున సనాతనధర్మప్రచారమునకు అత్యధికముగా శ్రమించిరి. జగద్గురుశ్రీభారతీతీర్థమహాస్వామివారికి కూడా వారియందు అనురాగము మెండు.

ప్రకృతము జరుగనున్న వారి శతజయంత్యుత్సవము శ్రీశారదాచంద్రమౌళీశ్వరుల కృపవలన నిర్విఘ్నముగ జరుగుగాకయనియూ స్మరణసంచిక సర్వాంగసుందరముగా వెలువడుగాకయనియూ శ్రీజగద్గురుమహాస్వామిచరణులాశీర్వదించినారు.

శృంగేరీ 9-2-2026

ఇట్లు

SRI SHARADA PEETHAM
SRINGERI-577 139

Phone: 08265 - 250123 / 250192 • Fax: 08265 - 250792
E-mail: info@sringerisharadapeetham.org • www.sringerisharadapeetham.org



దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీశారదాపీఠాధీశ్వరులు
జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ భారతీతీర్థమహాసన్నిధానంవారు
జగద్గురు శంకరాచార్యశ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ సన్నిధానంవారలకు
సాష్టాంగ ప్రణామాలు





श्री जगद्गुरुशङ्कराचार्यमहासंस्थानम्, पुष्पगिरिः

శ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానము, పుష్పగిరి



నమామి శంకరమ్ భజామి శంకరమ్

ఉభయతెలుగురాష్ట్రాలలో బ్రహ్మలీన బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రిగారు ధర్మరక్షణకోసం చేసిన కృషి అందరికీ సుపరిచితమే. శ్రీశాస్త్రిగారు పుష్పగిరిపీఠంలో జరిగే మహాసభలలో అనేక సందర్భాలలో పాల్గొని శ్రీచరణులకు ఎంతో ప్రీతిపాత్రులైనారు .

ఈవిశ్వావసునామసంవత్సర ఫాల్గుణశుక్ల త్రయోదశినాడు శాస్త్రిగారి కుటుంబసభ్యులు శిష్యపరివారము వారి శతజయంత్యుత్సవములు చేస్తున్నారని,ఈసందర్భంగా శాస్త్రులసద్గుణాబ్ధి-విశ్వనాథశతాబ్ది అనే పేరుతో ఒక విశేషసంచికను ప్రచురిస్తున్నారని, అందులో వారు చేసిన విశేషధార్మికసేవలకు సంబంధించి, మరియు వారి రచనలపై తెలుగుభాషలో విశ్లేషణతో కూడిన చక్కనివ్యాసములు వేస్తున్నారని తెలిసి స్వామివారు సంతోషించినారు. ఈసందర్భంగా శతజయంత్యుత్సవం సుసంపన్నం కావాలనీ,ఈవిశేషసంచికవిశేష ప్రాచుర్యాన్ని పొందాలని,తద్వారా నేటితరానికి ధర్మాచరణముయందు ఆసక్తి పెరగాలని అస్మదాశిషములు అందజేస్తున్నాము.

ఇతి నారాయణ స్మృతయః

తో



శ్రీ శ్రీ శ్రీమదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామినః

తిథి : విశ్వావసు - ఫాల్గుణ శుద్ధ పంచమీ

స్థలము : భాగ్యనగరము

Address : 1-10-176/ B, Opp. HPS, Begumpet, Hyderabad - 500016. M: 98855 44388

శాస్త్రుల సద్గుణాబ్ధి - విశ్వనాథ శతాబ్ది
శతజయంత్యుత్సవ విశిష్ట సంచిక

ముద్రణ : 28-2-2026

టైప్ సెట్టింగ్ : సమంత గ్రాఫిక్స్
హైదరాబాద్
సెల్ : 98495 51462

ముద్రణ : సాయి తిరుమల ప్రింటింగ్ ప్రెస్
చిక్కడపల్లి, హైదరాబాద్

ప్రతులకు : శాస్త్రుల వెంకటేశ్వర శర్మ
విల్లా నెం. 154,
ఊర్జితా గ్రాండ్ విఐఇ-2,
గుండ్లపోచంపల్లి, కొంపల్లి,
హైదరాబాద్ - 500 100.
సెల్ : 9849909165

శాస్త్రుల దేవదత్త శర్మ
సెల్ : 9440546191

శాస్త్రుల వామన శర్మ
సెల్ : 9440525872
శివంపేట పోస్టు & మండలం,
మెదక్ జిల్లా. తెలంగాణ



విషయ సూచిక

ప్రచురణకర్తల ముందుమాట 5
సంపాదకత్వము 6
సద్గురువందనం 7
శ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి ప్రశస్తి 9
మహాదేవ శ్రీ గురు గరిమా 14
ప్రాతఃస్మరణీయులు శాస్త్రులవిశ్వనాథ శాస్త్రి 17
శ్రీ విశ్వనాథ గురుస్తుతి 21
భవాని త్వత్పాణిగ్రహణ పరిపాటీఫలమిదం 22
శ్రీ విశ్వనాథ గురుగీతం 25
శ్రీ శాస్త్రిగారి సజీవరూపమే శ్రీబగలాముఖీశక్తిపీఠం 26
శ్రీ అనసూయాంబసహిత 29
మెదకు మండలసాహిత్యపరిషత్తు 31
చక్షుష్మతీ మహావిద్య 37
వ్యాసరూప అక్షరాంజలి సమర్పణ 39
"మూర్తీభవించిన బహుముఖ ప్రజ్ఞాశాలి 41
శివంపేట శాస్త్రుల పట్ల శృంగేరి జగద్గురువుల వాత్సల్యం 44
విశ్వనాథ విజయ చంద్రిక 46
విశ్వనాథ విరించి శ్రీశాస్త్రులవిశ్వనాథశాస్త్రి 53
శ్రీశాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారి శతజయంత్యుత్సవ ... 55
మనసులో మాట 61
బ్రహ్మలీన శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారు 62
ఆచార్య తాడేపల్లి పతంజలి పరిచయం 63
క్షయాధిమాస నిర్ణయ సార గ్రంథ పరిశోధనాత్మక 64
న్యాస మీమాంస : సాధన మరియు శాస్త్ర ప్రామాణికత... 69
పౌరోహిత్య మీమాంస: భారతీయ సనాతన 74
అహమర్థము పరమార్థము 82
ప్రాచీన ధర్మ నిర్ణేతలు - మనువు 87
హిందూ శబ్ద నిర్వచనము 93
విశ్వ సంస్కృత శతాబ్ది గ్రంథములో 97
శ్రీ శోభకృత్ సంవత్సర క్షయాధిమాస మీమాంస : 117
శ్రీరాజోపచార పూజా కల్ప గ్రంథం: 122
శ్రీరామనవరాత్రోత్సవకల్పము - 152

ప్రచురణకర్తల ముందుమాట

బ్రహ్మలీన బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురుదేవుల శతజయంత్యుత్సవములను పురస్కరించుకొని, ఈ విశిష్ట సంచిక ప్రకాశింపబడినది. శ్రీ శాస్త్రి గురుదేవుల జ్ఞానవైభవము సముద్రమంత విస్తృతమైనది. వారి అపార జ్ఞానసాగరమును ఈదుట ఎవరివల్లా సాధ్యముకానిది. ఐనప్పటికీ శిష్యవర్గము యొక్క అకుంఠితమైన గురుభక్తివలన సాధ్యమయినది.

దక్షిణామ్నాయశృంగేరీశారదాపీఠాధీశ్వరులు జగద్గురు శ్రీశ్రీశ్రీభారతీతీర్థమహాస్వామివారి తత్కరకమలసంజాత జగద్గురు శ్రీశ్రీశ్రీవిధుశేఖరభారతీస్వామివారలకు శతజయంతిమహాసభవిషయం తెలియజేసిన వెంటనే నాన్నగారి యందు వారికి ఉన్న అపారకరుణావాత్సల్యములచేత వెంటనే ఆశీఃపూర్వకసందేశమును అందించినారు. ఈ శతజయంతి సావనీర్ కు వారి సందేశం మకుటాయమానమైనది.

నాన్నగారి ధార్మిక సేవలను తెలియజేయగానే నిరంతరం ధర్మాచరణ ధర్మ బోధన చేస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలని ధర్మ మార్గం వైపు నడుపుతున్న పుష్పగిరి జగద్గురు మహా సంస్థానాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీమహాస్వామి వారు తమ అమూల్యమైన ఆశీఃపూర్వక సందేశాన్ని అనుగ్రహించడం మా పూర్వజన్మ సుకృత విశేషము

ఈ వ్యాసాలలో స్వయంగా శాస్త్రి గురుదేవుల స్వహస్తాలతో రాసినవి కూడా ఉన్నాయి. శాస్త్రి గారి పుస్తక రచనలు ఇతర వ్యాసాలపై విద్వన్మూర్ధన్యులు సహృదయులు బ్రహ్మశ్రీ తాడేపల్లి పతంజలిగారు అలతి అలతి పదాల్లో విస్తారంగా పండిత పామరజనరంజకంగా సులభ తెలుగుభాషలో 'దర్శనమ్' ఆధ్యాత్మిక మాసపత్రిక సంపాదకులు మరుమాముల వెంకటరమణ శర్మగారి చొరవతో మనకందించినారు. వారికి శిష్యులందరి పక్షాన శతధా నమస్సులు.

ఎన్నో సంవత్సరాల నుండి గురుదేవుల రచనలు, వ్యాసాలు కాపాడి మరుగున పడిపోకుండా వారి విజ్ఞాన ఉపన్యాస వ్యాసాలను రచనలను సంకలనం చేసి, సవరించి అందించిన ప్రధాన సంపాదకులు శ్రీ గంగవరం ఆంజనేయశర్మ గారికి కృతజ్ఞతలు.

ఈ సంచికకు వ్యాసాలు అందించిన వివిధ రంగాల్లో ఆరితేరిన అనేకమంది పండితులకు, శిష్యులకు, రచయితలకు అనేకానక ధన్యవాదములు.

ఈ ప్రత్యేక సంచికను చక్కగా డిటిపి చేసి అందించిన శ్రీ వేమూరి పవన్ కుమార్ (సమంత గ్రాఫిక్స్) వారికి విద్యార్థులు, శిష్యులు పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ ప్రత్యేక సంచికను ఇంత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటలో ప్రధాన భూమికను పోషించిన 'దర్శనమ్' ఆధ్యాత్మిక మాసపత్రిక సంపాదకులు మరుమాముల వెంకటరమణ శర్మగారికి ప్రత్యేక కృతజ్ఞతలు. మరొక విశేషము గత సంవత్సరం నాన్నగారి శతజయంతి విషయము ప్రకటించగానే శిష్యులు మరియు వారిని అభిమానించే వివిధ ఆశ్రమ వ్యవస్థాపకులు ఇతరులు తెలంగాణ రాష్ట్రంలో వారి శతజయంతి ఉత్సవాలను అత్యంతవైభవోపేతంగా జరపడం ఎంతో సంతోషాన్ని కలిగించినది వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము

ఈ విశిష్ట సంచిక కొరకు విషయ సేకరణ చిత్రపటముల సేకరణ, వ్యాస సేకరణ చేసి సకాలంలో ముద్రణకు సహకరించిన శిష్యవర్గమునకు పేరు పేరునా ధన్యవాదములు, ఈ సంచికలోని వ్యాసాలు విజ్ఞానాస్వాదులకు ఎంతగానో ఉపకరిస్తాయి.

పుత్రులు

శాస్త్రుల దేవదత్తశర్మ, శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, శాస్త్రుల వామనశర్మ

సంపాదకత్వము

గురువర్యులు బ్రహ్మలీన బ్ర॥శ్రీ॥ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారి శత జయంత్యుత్సవ మహాసభకు సంబంధించి 25-01-2026 శివంపేటలో సమావేశము జరిగినది. ఆ సమావేశములో ఈ శతాబ్ది ఉత్సవానికి శాస్త్రిగారి వైశిష్ట్యములతో విశేష సంచిక వెలువరించాలని నిర్ణయించి ఆ బాధ్యతను నాకు అప్పగించినారు. గురుతరమే అయినా గురువుగారి యందున్న భక్తి ఈ బాధ్యతను సులభంగా నిర్వహించే శక్తి ప్రసాదించినది. శ్రీ గురువుగారికి సన్నిహితులు, శిష్యులు మరియు పండిత వర్గము అందరి నుండి వ్యాసములను తెప్పించి, వాటి ప్రథమ ముద్రారాక్షసములను సమూలంగా నిర్మూలించి, సుందరమైన "శాస్త్రుల సద్గుణాబ్ధి - విశ్వనాథ శతాబ్ది" అని ఒక విశేష సంచికను సిద్ధం చేసినాను.

ఈ విశిష్ట సంచికకు పరమ పూజ్యులు ప్రాతఃస్మరణీయులు, శృంగేరి జగద్గురువులు, శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి తత్కరకమల సంజాతులు, సన్నిధానం వారు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారు, అవ్యాజమైన కరుణతో, అక్షరమంత్ర ఆశీరనుగ్రహములను, అందించి, గురుదేవులు బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారి శతజయంత్యుత్సవ విశిష్ట సంచికకు "బంగారానికి తావి అబ్బినట్లు" చిరకీర్తి కలుగునట్లు, ఎనలేని విశిష్ట గుర్తింపును, అనుగ్రహించి ఆశీర్వదించినందుకు, శతధా సహస్రధా, ఉభయ జగద్గురువుల పాదపద్మములకు సాష్టాంగ నమస్కారములు సమర్పిస్తున్నాను. మరియు పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారికి సాష్టాంగ నమస్కారములు సమర్పిస్తున్నాను.

ఇందులో ప్రధానంగా శ్రీ గురుదేవుల రచనలను సవివరంగా ఆంధ్రీకరించిన శ్రీ తాడేపల్లి పతంజలి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సంచికకు సహకరించిన మా అన్న గంగవరం రామశర్మగారికి, మా బావ పురాణం మహేశ్వరశర్మ గారికి నమస్సులు.

గురుదేవులకు గల సర్వతోముఖ ప్రతిభా పాటవాలను తెలియజేసే ఆయుర్వేదాది శాస్త్రములకు సంబంధించిన వ్యాసము లందించిన పండితులకు కృతజ్ఞతలు. వారితో సన్నిహితంగా మెలిగిన శిష్యులు, బంధువులు, వారి వ్యక్తిగత విషయాలపై వ్యాసములు అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదములు.

ఈ వ్యాసములను టైప్ సెట్టింగ్ చేసిన శ్రీ వేమూరి పవన్‌కుమార్ (సమంత గ్రాఫిక్స్) వారికి మరియు అడుగడుగునా అందరికీ విశిష్ట సంచిక పూర్తి అవడానికి తగిన సూచనలు సలహాలు అందించిన **'దర్శనమ్'** సంపాదకులు శ్రీ మరుమాముల వెంకట రమణశర్మ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాతో పాటు అక్షరదోషాలు సవరించుటకు సహాయం చేసిన నా శ్రీమతి విజయలక్ష్మికి, పిల్లలే అయినా వారి తాత గారి కోసం శాస్త్రుల వివేకశర్మ తన నైపుణ్యంతో పండిత బహూకరణకై, అపూర్వ జ్ఞాపికలు అందించినందుకు, శాస్త్రుల శ్రీవత్సశర్మ శాస్త్రి గారి అందమైన ఫొటోలు, వీడియోలు తయారు చేసి అందించినందుకు శుభాశీస్సులు.

ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన పుత్రత్రయానికి అభినందనలు.

గమనిక : ఈ సంచికలో ఏవైనా అక్షరదోషాలు కనిపించినా తదుపరి ముద్రణలో సవరించగలము.

సంకష్టహర మహాగణపతి క్షేత్ర వ్యవస్థాపకులు

శాస్త్రి గారి జీవితాశయ మంగల శ్లోకము

ధర్మస్యవిజయోభూయాత్ అధర్మస్య పరిక్షయః ।
ప్రాణినామపి సద్బుద్ధిః భూయాద్విశ్వస్య మంగలం ॥



శిష్య పరమాణువు
గంగవరం ఆంజనేయశర్మ
కామారెడ్డి
సెల్ : 9440462545

వందే గురుపరంపరాం

శ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురుప్రశంసా సద్గురువందనం

అనసూయా శివానందనాథశ్రీ గురుపాదుకాం
శిష్య హృద్భావనా వేద్యాం నౌమి శిష్యైక జీవనామ్ ॥

శ్లో ॥ వేదశాస్త్ర పురాణాది మర్మజ్ఞం జ్ఞానపారాగం ।
శాస్త్రులాన్వయ సంజాతం విశ్వనాథ గురుంభజే ॥

1. శ్రీమత్ సకల నిగమాగమ సార-సారస్వత విద్వత్సభా - రంజకాన్ । ఔపనిషత్ప్రతిపాద్యబ్రాహ్మీస్వరూపాన్ ॥
2. వైదికధర్మమార్గ ప్రవర్తక సదాచార నిష్ఠాగరిష్ఠాన్ ।
3. వేద-శాస్త్ర పురాణస్మృతీతిహాస ఆగమాది విశారదాన్ ।
4. ఆంధ్రప్రదేశీయ పురోహిత బ్రాహ్మణ వేద-సంస్కృత-వేదవిద్యాపీఠస్థాపకాన్ । శ్రుతిచోదిత కర్మానుష్ఠాన నిరతాన్ ॥
5. చతురామ్నాయ పీఠేష్వకుంఠిత పాండిత్యప్రకర్షక - వాగ్విలాస ధురీణాన్ । అంతర్ముఖాన్ ॥
6. శ్రీధర్మసమ్రాట్ యతిచక్ర చూడామణి స్వామి కరపత్ర - మహారాజ ధర్మదీక్షా సామ్రాజ్యధారకాన్ ॥
7. అనవరత సనాతన ధర్మమార్గ పారావారీణ కర్మిష్ఠాన్ ॥
8. సాక్షాదన్నపూర్ణాగర్భముక్తాఫల శ్రీకరపాత్రానుగృహీత - మహాషోడశాక్షరీ శ్రీవిద్యాపూర్ణదీక్షా శ్రీవిద్యారూపాన్ ॥
9. వైదిక సనాతన ధర్మప్రబోధనేన సర్వానస్మాన్ - ప్రాకృతజనాన్ - విశేషతః తైలంగాణీయజనాన్ - ఉద్ధరతః - శ్రీమతః అవ్యాజశిష్యవాత్సల్య అనురాగవతాన్ ॥
10. శ్రీమదనసూయాంబాసమేత - శివానందనాథ మహా షోడశాక్షరీ - పూర్ణదీక్షా - దీక్షితాన్ ॥
11. శివంపురీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురువర్యాణాం శతజయంత్యుత్సవ సమారంభే - సద్గురుపాదుకేషు - సభక్తికం - సప్రశ్రయం - సాష్టాంగం ప్రణామాన్ సమర్పయామః ॥



ప్రణేతా :- శిష్యపరమాణు :
గంగవరం ఆంజనేయశర్మ, శిష్యప్రశిష్య పరివారం

శ్రీసంకష్టహరమహాగణాధిపతయే నమః

శ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి ప్రశస్తి

(తెలంగాణ ప్రాంతంలో - వేద - శాస్త్ర - సనాతన ధర్మపునరుజ్జీవన ఉద్ధరణకై, తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు, ప్రాతఃస్మరణీయులు, జ్ఞాననిధి, వైతాళికులు, బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురువర్యులు)

తెలంగాణ ప్రాంతంలో వేదశాస్త్ర - సనాతనధర్మాల ఆచరణయందు నిర్లిప్తంగా ఉన్న తరుణంలో ... బ్రాహ్మణాది సర్వమానవ సముద్ధరణకై ...

శ్లో ॥ యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం ॥ అని

భగవానుడు పలికిన ప్రతిజ్ఞను సార్థకం చేయుటకేనేమో వేదోద్ధారకుడైన శ్రీకాశీవిశ్వనాథస్వామియే, మన గురుదేవులు అపర విశ్వనాథునిగా, వేద - శాస్త్ర - సనాతన ధర్మసంరక్షణకై, కారణ జన్మునిగా, శ్రీమతి అన్నపూర్ణమ్మ గుండయ్య శాస్త్రి గారల ద్వితీయ పుత్రునిగా శివాపురమనే గ్రామంలో (శివంపేట) ప్రాదుర్భవించి, భగవదనుగ్రహంతో, అతిచిన్నతనంలోనే, అపార పాండిత్యముపొంది, ఎంతోమంది జగద్గురువుల, యతీశ్వరుల, ప్రకృష్టపండిత ప్రకాండుల ప్రశంసలు పొందారు. వ్యాకరణ - వేదాంత - తర్కశాస్త్రాల్లో ప్రస్థానత్రయభాష్యాల్లో, వేదభాష్యాలలో, ఆయుర్వేద - జ్యోతిష ఇత్యాది అనేక శాస్త్రాలలో, అపారజ్ఞానాన్ని సంపాదించి, విశ్వవిద్యాలయ - బి.ఓ.యల్. - ఆంధ్రభాషా ప్రావీణ్య, హిందీభూషణ మొదలైన పరీక్షలలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై తమలాంటి అపారమేధాసంపదగల పండిత సాహచర్యమును పొంది, బహుముఖ ప్రజ్ఞాపాటవాలతో జీవనం కొనసాగిస్తున్న శుభతరుణంలో తెలంగాణప్రాంత వాసుల తపఃఫలంగా, వేద-శాస్త్ర విద్యాపీఠాన్ని స్థాపించి, అనేకమంది శిష్యులకు విద్యా-వినయ-సనాతన ధర్మాలను అనుగ్రహించ నెంచి, సంకల్పించి, శాస్త్రము స్వయంగా బోధించవచ్చు, వేదబోధనకు ధీటైన మహనీయులెవరా! అని అన్వేషించునంత లోనే ...



శ్లో ॥ శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే ।
శివస్య హృదయం విష్ణుః విష్ణోశ్చ హృదయం శివః ॥

అన్నట్లు శ్రీమహావిష్ణువే శ్రీగురుదేవులు బ్ర॥శ్రీ॥ మాడుగల మాణిక్య సోమయాజులుగా పట్లూరులో అవతరించి తమకు ప్రీతిపాత్రులైన శివంపుర విశ్వనాథుని సన్నిధానానికి చేరుకొని, సంస్కృతాధ్యయన నిమిత్తమై, శ్రీ విశ్వనాథశాస్త్రి గారిని ఆశ్రయించి, చిన్నతనమందే తాము అధ్యయనం చేసిన వేదపటిమను ప్రదర్శింపగా, సంకల్పించిన వేదపాఠశాలకు ధీటైన సద్గురువు లభించినాడని మనసున ఉప్పొంగి, శ్రీసోమయాజి గురుదేవుల మాతృమూర్తి ద్వారా ఒప్పించి, వేదరక్షణ-శిక్షణ ప్రారంభించువేళ, ఒక విద్యార్థి శిష్యునితో ప్రారంభమై, అంచెలంచెలుగా, అనేకమంది శిష్యపరివారంతో దినదిన ప్రవర్ధమానముగా, మూడు పూలు ఆరుకాయల చందాన సాగుతూ ... ఒక సమయాన వేదబోధన మరో సమయంలో సంస్కృతకావ్య - శాస్త్ర - వాఙ్మయబోధన - వీటితో పాటు విద్యార్థుల పారమార్థిక జీవనానికి తోడ్పాటుగా సంసార జీవితానికి తగునట్లు విశ్వవిద్యాలయ పరీక్షలు జ్యోతిశ్శాస్త్రము,



ధర్మశాస్త్రము, షోడశకర్మలు మొదలైనవాటిని కూడా బోధిస్తూ, శిష్యుల సర్వతోముఖ వికాసానికి పెద్దపీట వేశారు.

మరి ఇందరి ఆకలితీర్చ కాశీ అన్నపూర్ణామాతనే శ్రీమతి అనసూయాంబగా శాస్త్రిగారి ధర్మపత్నిగా శిష్యులందరికీ గురుపత్నిగా అన్నపానీయాలకు లోటు లేకుండా, వేదపాఠశాల - వేదశాస్త్ర ఉద్ధరణ సంకల్పానికి ఊతమందించిన మహనీయమూర్తి గురుపత్ని మా అమ్మగారు.

శ్రీమహాలక్ష్మీదేవియే త్యాగమయి శ్రీమతి లలితాంబగా, వేదగురువులు బ్ర।। శ్రీ।। మాణిక్యసోమయాజి గారికి తగినయజ్ఞస్వరూపిణిగా, మా శిష్యులందరిచే గౌరవింపబడినది.

ఆ రోజుల్లో ద్రవ్యసేకరణ చాలా కష్టంగా ఉన్న తరుణంలో లౌకికమైన ఉద్యోగంచేస్తూ, శాస్త్రిగారు తన సంపాదనను వేదపాఠశాల విద్యార్థుల అధ్యయన భోజన జీవనానికి వినియోగిస్తుండగా -

శ్రీకృష్ణునికి బలరాముడు తోడైనట్లు తన అన్నగారు బ్ర।।శ్రీ।। అనంతరామశర్మగారు కుటుంబంకంటే తమ్ముడు విశ్వనాథశాస్త్రి జీవిత ధ్యేయమైన వేదశాస్త్రపాఠశాల విద్యార్థుల జీవన పోషణమునకై, ఉమ్మడి వ్యవసాయ భూముల్లో పండించే ధాన్యలక్ష్మిని, ఔదార్యంతో వినియోగించేవారు. వీరికి తగినట్లు నడుచుకొంటూ భర్తయొక్క ఔదార్యానికి, మరిదిగారి సంకల్పానికి, తగినట్లు, శ్రీమతి సుశీలగారు, తమ చెల్లెలికి మాటలో ఇతర పాఠశాల పనులలో చేదోడువాదోడుగా సహాయమునందించేది.

శ్రీవిశ్వనాథశాస్త్రి గురుదేవులు అపరకాశీ విశ్వనాథుడే అని నిరూపణకై, కాశీలో నివసించే అపర విశ్వనాథ యతీశ్వరులు, ధర్మసమ్రాట్ యతి చక్రచూడామణి స్వామి కరపాత్ర మహరాజ్‌గారి అంతేవాసిగా వారి నిరాడంబర ధర్మమార్గాన్ని అవలంబించిన అనేకమంది శిష్యుల తల్లిదండ్రులతో సహా తాను కూడా కాశీకరపాత్ర స్వామి పరమ గురువుల వద్ద శ్రీవిద్యాపూర్ణదీక్షను అనుగ్రహించప్రార్థించి, శ్రీవిద్యాలలితా మహాత్రిపురసుందరి అనుగ్రహపాత్రులై, స్వామిజీ గ్రంథాలన్నీ ఆకళింపుచేసుకొని, మన తెలంగాణ ప్రాంతానికి ఉపాసనను అనుగ్రహించి, పరిచయం చేసిన మహనీయమూర్తులు.

జగద్గురు ఆదిశంకరాచార్యులు స్థాపించిన చతురామ్నాయ పీఠాల్లో, తెలంగాణ పండితులుగా, శ్రీ విశ్వనాథ సద్గురువులు, విశ్వవిఖ్యాతి గాంచిన పండితునిగా కీర్తింపబడినారు. శ్రీ శృంగేరీ గణపతి నవరాత్ర వాక్యార్థ సభలలో ఉద్దండ పండితుల సరసన తమ వాగ్ధాటిలో మేటి పండితులుగా గుర్తించబడి, నాలుగు పీఠాల్లోనూ ఆస్థానపండితులుగా ప్రఖ్యాతి వహించారు.

శ్రీకరపాత్ర స్వామివారి శిష్యులైన పూరీ నిరంజన దేవతీర్థ జగద్గురువుల సాహచర్యంలో ఎన్నో ధర్మపోరాటాల్లో పాల్గొని ధర్మకీర్తిని పొందారు.

కాంచీ జగద్గురువుల ఆస్థానంలోనూ తనదైన పాండిత్యాన్ని ప్రదర్శించారు. ఇంకా అనేకానేక పండిత సభల్లో విఖ్యాతి గడించారు.

"వస్త్రేణ వపుషావాచా విద్యయా వినయేనచ" అన్నట్లు తెల్లని ధౌతవస్త్రం ధరించిన ఉద్దండ తెలంగాణా పండిత ప్రకాండులు అని జగద్గురువుల మాటల్లో గుర్తింపు పొందారు.

ఆయా కాలాల్లో వచ్చే ధర్మసంకటాలను తొలగించుటకై, అప్పటికప్పుడు అనేక గ్రంథ రచనలు చేశారు. పౌరోహిత్య విషయంలో ఎన్నో సందేహాలు బ్రాహ్మణులలో ఏర్పడినప్పుడు "పౌరోహిత్యమీమాంస" అనే విమర్శన గ్రంధమును రచించి, అనేక సందేహాల నివృత్తిచేసి, పురోహిత వృత్తిని ఆచంద్ర తారార్కం సుస్థిరం చేశారు. కాలగమన నిర్ణయ విషయంలో జ్యోతిశ్శాస్త్ర పండితులలో అలజడి కల్గినప్పుడు "క్షయాధిమాసమీమాంస" అనే గ్రంథం రాసి, అందరినోళ్లు మూయించారు.

శివలింగమునకు అభిషేకం చేసే సమయంలో మహాన్యాసమందు - న్యాసము 'దేవునికా - వ్యక్తికా' అనే సందేహనివృత్తికై, "న్యాసమీమాంస" అనే గ్రంథం రచించి, ఆచరిస్తున్న వ్యక్తి తమ శరీరావయవము లందు భగవదభిన్నమైన మంత్రములను నిక్షిప్తం చేసుకొని, భగవత్స్వరూపంగా భగవంతుని ఆరాధించాలని నిరూపించారు. "సోహం భావేన పూజయేత్".

శ్రీనవదుర్గా సుప్రభాతం - శ్రీవనదుర్గా సుప్రభాతం - శ్రీగరుడగంగా మాహాత్మ్యం మొ॥లైన ఎన్నో గ్రంథాలను రచించారు.

దేవతల పూజానంతరం అవధారయలు విశేషంగా - జరిపించాలని, వేదములు - శాస్త్రములు - ఇతిహాసములు - సంగీత - సాహిత్యము మొ॥నవాటిని ప్రవేశపెట్టి వాటికి తగినట్లు శ్లోకములు - పరాకులు రచించి, భగవంతునికి నివేదించే, "రాజోపచారపూజాకల్పము ద్వారా అవధారయల వినియోగాన్ని పండిత భక్తసమాజానికి చేరువలోకి తెచ్చారు.

"విశ్వశతాబ్ద" గ్రంథం ద్వారా ఉభయరాష్ట్రాలతో పాటు, దేశంలోని అనేకమంది విద్వాంసులు, వ్యవస్థల పరిచయం చేసి, గ్రంథాలయాల్లో తప్పక ఉండవలసిన గ్రంథంగా గుర్తింపు పొందారు.

మా తాతగారు బ్ర॥శ్రీ॥ రామక రామయ్యగారికి రాముడే స్వయంగా అందించిన శ్రీరామ నవరాత్రోత్సవ కల్పమనే పుస్తకము అచ్చువేయించు సమయంలో పరిష్కర్తగా అనేక విషయాలు పొందుపరిచారు.

ఇంకా ఎన్నో గ్రంథాలు, రేడియో వ్యాసాలు, ధార్మిక విమర్శనవ్యాసాలు, జగద్గురువులు, యతీశ్వరులు - విజయ యాత్రకు వచ్చినప్పుడు స్వాగతోపన్యాసాలు, సన్మానపత్రాలు రచించి, పండిత పామరులను అబ్బురపరచారు. భేద సంహిత - చారిత్రకాను శీలనం - రాజ మానసోల్లాస ఆంధ్రభాషా విచారణం మొ॥న వాటిని రచించారు.

వేదపాఠశాల నిరంతరం కొనసాగుటకు భారతప్రభుత్వ మానవ వనరులశాఖ ఉన్నతాధికారులను మెప్పించి, కొంత ద్రవ్యము సేవగా సమకూర్చారు. తదాదిగా పూర్తి సేవలకై, తమ ఉద్యోగాన్ని కూడా వదిలిపెట్టారు. విద్యార్థులను ఎన్నో పర్యాయాలు కాశీ - ఢిల్లీ పర్యటనలకు తీసుకొనివెళ్లి ఉన్నత పరీక్షాధికారుల ప్రశంసలను పొందారు.

తమ స్వంత ప్రాంతమైన మెదక్ జిల్లాలోని కొలిచెలమ - మల్లినాథసూరి ప్రాంతాన్ని వెలుగులోకి తెచ్చారు. 'మెదకు మండల సాహిత్య పరిషత్తు"ను - మరియు సాంస్కృతిక మండలిని స్థాపించి అనేక అవధానాలు సాహిత్య కవి సమ్మేళనాలు - గోష్ఠులు కొనసాగించారు. ఎంతోమంది యువ సాహిత్య పండితులకు మార్గనిర్దేశనం చేశారు.

అపర సరస్వతీ బ్రహ్మ, శ్రీరాజలింగశాస్త్రి గారిగా గుర్తించి, వారి సాంగత్యంతో - ప్రముఖ క్షేత్రాల - ప్రతిష్ఠాతంత్రాదులను నిర్వహించి, జగద్గురువులను మెప్పించారు. విద్యార్థులను ప్రతీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి, ప్రత్యక్ష శిక్షణను అందించారు.

గురుదేవులైన శ్రీశాస్త్రిగారు శ్రీ విద్యామంత్ర దీక్షా విధానముపై ప్రవచనాలు, భాగవత - దేవీభాగవత - సప్తాహ - నవాహ ప్రవచనాలు ఆయా క్షేత్రాల్లో - ఆశ్రమాల్లో విరివిగా చేశారు. తద్వారా ధార్మికతను భక్తుల్లో నింపారు. శ్రీచక్రార్చనలు, మాసదీక్షా ఉత్సవాలు ఆయా పుణ్యక్షేత్రాల్లో ఆచరిస్తూ, విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసి, ఎనలేని దైవసేవ చేస్తూ, భక్తులకు శిష్యులకు అనేక ధార్మికోపన్యాసముల ద్వారా ధర్మబోధ చేశారు.

అనారోగ్య సమస్యల నివారణకు "ఆయుర్వేద విశారద" పట్టా పొంది, రోగాలకు తగు చికిత్స స్వయంగా చేశారు.

ఎందరికో దీర్ఘకాలికమైన రోగములను నయంచేశారు. "సాహిత్య శిరోమణి – ఆయుర్వేదాచార్య", "ఉభయభాషాప్రవీణ" ఇత్యాది అనేక బిరుదులను సందర్భోచితంగా పొందారు.

"గజారోహణ", "కనకాభిషేక" పురస్కారాలను ఘనంగా పొందారు. శ్రీ శాస్త్రి గారికి పుస్తకాలంటే ఎనలేని ప్రీతి. కాశీ నుండి మనోహరాబాద్ వరకు అథర్వణవేద భాష్యాలను ట్రైన్‌లో తెచ్చుకొని, అక్కడి నుండి నూరుకిలోల పుస్తకాలను భుజాలమీద మోసుకొని, కాలినడకన శివంపేటకు చేరుకొన్నారు. ఇలా ఎన్నో పుస్తకాలు సంగ్రహించి, వాటిని చదివి, ధారణలో ఉంచుకొని ధార్మికోపన్యాసాలు ఇస్తూ, వాటిని రాస్తూ, తమ జీవనాన్ని శిష్యులకు – భక్తులకు – దైవచింతనకు ధారపోసిన మహనీయులుగా అజరామరమైన ఎనలేని కీర్తిని పొందారు. శాస్త్రిగారి వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి మిక్కిలి కీర్తిని పొందుతూ సుఖ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

శ్రీ శాస్త్రి గారి జీవనం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయము. అందుకే ఈ సంవత్సరం విద్వన్మణి – ధార్మికవేత్త – తెలంగాణ వైతాళికులు శ్రీ శాస్త్రి గురుదేవుల శతజయంత్యుత్సవాలు శిష్యులందరూ కలసి ఆయా ప్రాంతాల్లో సభక్తికంగా ఆచరిస్తూ – ప్రారంభ – సమాప్తి ఉత్సవాలు – గురుదేవుల – స్వగ్రామం శివపేంటలో శ్రీబగళాముఖి శక్తిపీఠంలో అత్యంత ఘనంగా జరిపి, వారి కీర్తిని ప్రపంచమంతా గుర్తించేటట్లు కృతజ్ఞతా నమశ్శతములతో వేదాంతగోష్ఠి గురుపాదుకా పూజోత్సవము పండిత సత్కారాలు మొ।।న ఉత్సవాలు ఘనంగా చేస్తూ తరిస్తున్నారు.

ఇతిశమ్

శ్రీశాస్త్రి గారు రచించిన మంగళహారతులు

బ్ర।।శ్రీ।। శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురుదేవులు ఉద్దండ పండితుల వేదశాస్త్రచర్చలలో ఎంతో ప్రజ్ఞాన ఘన ప్రత్యగర్థులో అర్చకులు పురోహితులు శిష్యులు సామాన్యభక్తులు ఆయాదేవీ దేవతాపూజా అర్చనాదుల సమయాల్లో, ఆరాధ్యదైవమందు మనసు లగ్నమగునట్లు భక్తి భావంతో గానయోగ్యంగా, అలతి అలతి పదాలతో లయబద్ధంగా గానం చేయుటకు, వందలాది మంగళ హారతులను రచించి భగవదంకితం చేసినారు. చాలావరకు అలభ్యమైనవి. మచ్చుకు కొన్ని సేకరించి అందిస్తున్నాను. ఈ అద్భుతమైన హారతులను లయబద్ధంగా నేర్చుకొని, భగవత్ సన్నిధానంలో పాడి భగవత్కృపకు పాత్రులై తరించగలరు. గురు దేవుల స్మరణలో ఆనందాన్ని పొందగలరు.

ఇవ్వనూ ఇంకేమివ్వనూ అనే మాదారి

పల్లవి-1

శ్రీదేవతా!! మానసభావితా!
ఓ శ్రీమాతా చిన్మంగళ నీరాజితా ।। శ్రీ దేవతా ।।

చరణం

భావన విరజానదీవ గాహితా! మతి సమాహితా!
హృదయ పుండరీక దహరదీపితా! మణిద్వీపతా!!
సుజనాత్మ సమాధియోగ సువిదితా!
అజహరాది రూపపరాధారతా!! ।। శ్రీ దేవతా ।।

చరణం

భవదంతర్యాగసమాధనా! నాసాధనా!
బవబంధములను ద్రెంచెడు యోజనా!
ముక్తి సభాజనా!!
చుంచనకోట న్యాయ విచారణా!
మించుము విశ్వేశ్వరి మా భావనా!! ।। శ్రీ దేవతా ।।

పల్లవి-2

మంగళమపరాజితా! మాతా!! ।। మంగళ ।।
మమతను తొలగింపుమా మాతా!! ।। మంగళ ।।

చరణం

సంసారంబున సమదర్శనమిడి
శాంతిని కలిగింపుమా మాతా ।। మంగళ ।।

చరణం

అమృతోపస్తరణంబు అమృతాపిధానమ్ము
ప్రాణాగ్నినీవే నమ్మా! మాతా!! ।। మంగళ ।।

చరణం

బిందువు నిర్ణయ సింధువు నీవె
అండగ రావేమమ్మా మాతా!! ।। మంగళ ।।

చరణం

పంచకోశాంతరభ్యంచితమంచగ
చుంచున కోటేశ్వరీ మాతా!! ।। మంగళ ।।

చరణం

వైశ్వానరసింహ వాహిని మాయమ్మ
విశ్వము నేలుమమ్మా మాతా!! ॥ మంగళ ॥

పల్లవి (కరపాత్ర స్వామిపై) - 3

రాజన్! రఘుపతే! మంగళం
రమ్యం - రాజన్! రఘుపతే మంగళం ॥ రాజన్ ॥

చరణం

భారతదేశ సామ్రాజ్యాధిపతే
బాధిత దైవమానుష సంజ్ఞేప్రజే
భావయశుభ మఖిలాభయ జలధే! ॥ రాజన్ ॥

చరణం

విశ్వజనీన మనోజ్ఞశరీరే
విశ్వమంగళా విధి మాకలయే
విశ్వనాథకవి వేద్య సుచరితే! ॥ రాజన్ ॥

చరణం

కరపాత్రీవా శరపాత్రీవా
యతివేషోభూపతి వేషోవా!
రామరాజ్యవితరణగుణశీలే ॥ ॥ రాజన్ ॥

పల్లవి - 4

మురళీ మోహనుడో ముగ్ధేందుశేఖరుడో ॥ మురళీ ॥
కోదండ మండనుడో నీరాజనమ్మ్మాయుమా ॥మురళీ ॥

చరణం

స్త్రీపుమాశ్రితమగుచు చిన్మాత్రసారమునై
నిష్కళము సకలమ్ము పుష్కళంబై వెలయు
హరిహరాన్వితమైన ఆనందరూపమ్ము ॥ మురళీ ॥

చరణం

ఊహకందనిత్రోవ సోహమని వెలుగొందు
నేహనా నాస్తియనన్ ఒక్కడై శ్రుతులందు
విశ్వమే తానగుచు తానె నేనైతనగు ॥ మురళీ ॥

చరణం

మొదలు లేదనువారు తుది లేదనెడివారు
మూలమెరుగనికతనా మోసపోయినవారు
తుది మొదళ్లకు నతడు దూరమై ఉన్నాడు ॥ మురళీ ॥



చరణం

ఇస్మయిల్‌ఖాన్‌పురిలో అస్మదాదులకొరకు
విస్మయావహమైన విశ్వనాథునియునికి
విస్మరింపగరాదు విభుదోత్తములు దీని ॥ మురళీ ॥

పల్లవి - 5

ప్రణయమంగళమీవె పరమహంసలకీవు
బ్రహ్మైక్యశుభనామ ప్రణవాక్షరమ్ములో ॥ ప్రణయ ॥

చరణం

వేదవేదాంతైక విద్యా సభోవీధి
వివేక వైరాగ్య విన్యాసభంగిమల
అద్వైత స్వర్గంగ నవగాహనము సేయ
అద్వితీయాజ్యోతి ఆదిశంకరహంసా ॥ ప్రణయ ॥

చరణం

తద్విశేషణమాత్ర తాత్పర్యసద్భూతి
తద్భక్తి ఘంటాపథ ధన్యోస్మిభావాబ్ధి
ఐశ్వర్యశుభనౌకనధగిమించినమిటి
అందాల వెలిజిమ్మె ఆదిశంకరహంసా ॥ ప్రణయ ॥

చరణం

సద్వితీయముగామి సౌఖ్యమెందునులేమి
తద్వితీయంబగుచు అన్నింటికది వేరై
అందందువిహరించు ఆనందతీర్థాఖ్యా
మానందమయ హంసా ॥ ప్రణయ ॥

చరణం

ఆశ్చర్యములమూట అదుగో శివంపేట
అందు విశ్వముమాట ఆలించి యొకపూట
జేరిసత్యానృత క్షీరనీరములాట
చెనటీవివేకింప చేరబిల్వులునోట ॥ ప్రణయ ॥

పల్లవి - 6

దివ్యమంగళమమ్మ దేవిమాయమ్మా!
దివ్యమంగళమమ్మా! ॥ దివ్య ॥

చరణం

ఉనికి-తెలివిని-సుఖము నోయమ్మపరమందు (2)
కనుటనీవలనకాదా! కామితవరదా ॥ దివ్య ॥

చరణం

మూవురుమూర్తులు మునుమాణిద్వీపాన (2)
మురిసి నిను దరసించిన, ముగుదలైపైనా ॥ దివ్య ॥

చరణం

నీకాలిగోరునా నిలువుటద్దములోన (2)
నిజమెంత గుర్తెరిగితి నిర్ణయామగునా ॥ దివ్య ॥

చరణం

కాంతార్ధవిగ్రహ కలనా నీవగుమమ్మా (2)
కాళిగా సిరిగా నుడిగా ముద్దుగుమ్మా ॥ దివ్య ॥

చరణం

దొంతీసమస్థాన ఉత్తుంగపీఠాన
విశ్రాంతిని గొనుమాయమ్మ కాదనకమ్మా ॥ దివ్య ॥

చరణం

విశ్వకల్యాణార్తి విశ్వమ్మువినిపించె
వీక్షించియోచించుమా ప్రియహితమౌనా ॥ దివ్య ॥

చరణం

గోబ్రాహ్మణులు మొదలుకొని జీవకోటుల
ఘోర దుఃఖములు పాయ పూసగుచ్చినటులా! ॥ దివ్య॥

పల్లవి - 7

మాతా! మాతా! మహితాభిజాత్య
హిమాచలాన్వయజాతా రావే! జయమంగళంగొనవే -
సదయవైయముగావంగరావే ॥ మాతా ॥

చరణం

ఏయమ్మగన లేకన్ స్మృతులే మరచిపోవన్ (2)
ఆసంవిధైక రసాత్మనీవెయందుల్ మహాత్ముల్
జయమంగళంగొనవె - సదయవైయము
గావంగరావే ॥ మాతా ॥

చరణం

భక్తాలినేలికొనవే మణిద్వీపమ్ము వసయింపన్ (2)
మూఢాత్ములైనిన్నేల శ్రీజననిరోగనారో -
జయమంగళంగొనవె సదయవై మము
గావింగరావే ॥ మాతా ॥

చరణం

అధవానిరంజని, నిన్ గనుటకై జాలరేమనుజుల్ (2)
జ్ఞానావతీ విదగ్ధుల్ కల్పవల్లీ మతల్లీ
జయమంగళంగొనవె సదయలై మము
గావంగరావే ॥ మాతా ॥

చరణం

త్వత్పాదనక చంద్రికలన్ హృదయేశి
మా హృదయములన్ (2)
సాధించి చెందుమునాదు సంస్మృతి బాధన్ అగాధన్
జయ మంగళంగొనవె సదయమై
మముగావంగరావే ॥ మాతా॥

చరణం

విశ్వాపరాధశతమ్ము క్షమియింప నీవెరమ్మా (2)
కావేని నీదుయశమ్ము శివపురివమ్ము నిజమ్ము
జయమంగళంగొనవే సదయవై
మముగావంగరావే ॥ మాతా ॥



శిష్యపరమాణువు, వ్యాసరచయిత
గంగవరం ఆంజనేయ శర్మ

మహాదేవ శ్రీ గురు గరిమా

వేదశాస్త్ర పురాణ ఇతిహాసాలన్నీ గురువుకు గొప్ప స్థానాన్ని ఇచ్చాయి. గురువు యొక్క అనుగ్రహమే కనుక ఉంటే జగత్తున ఏదైన సాధించవచ్చును. అట్టి గురువును శ్రీ విశ్వనాథశాస్త్రి గారిని మనమందరము కలిగి ఉన్నాము అంటే ఎన్నో జన్మల పుణ్య ఫలము. మహాతేజోమూర్తి మూర్తీభవించిన సకల విద్యామూర్తులు మన గురువుగారు. అట్టి గురుకు సంబంధించిన మహిమ అపారమైనది.

గురు "గృణాతి ఉపదిశతి వేదశాస్త్రాణి ఇంద్రాది దేవేభ్యః" ఇతి ఇంద్రాది దేవతలకు వేదశాస్త్రాలు ఉపదేశించువాడు, లేదా **"గీర్యతే స్తూయతే దేవ గంధర్వ మనుష్యాదిభిః"** దేవ గంధర్వ మనుష్యులచే స్తుతింపబడువాడు అని అర్థము. "గృ + కృగోరుచ్చ ఉణా ఉట్ బృహస్పతి" అని అర్థము. నిషేకాదికృత్ అని అమర కారుడు చెప్పిన అర్థానికి వివరణ మనుస్మృతి కారుడే విధంగా చెప్పాడు. "నిషేకాదీని కర్మాణియా కరోతి యధావిధి సంభావయతి చాన్నైవ సవిప్రోగురుమచ్యతే" గర్భాదానాది సీమంతోన్నయనాదులు చేయించునపుడు గురువు అనబడతాడు అని చెప్పాడు. మంత్ర విద్యలను దానం చేసినవాడు గురువు అని భరతుడు చెప్పెను. "గురుర్మణంత్రస్యమూలం స్వాన్మూల శుద్ధౌ సదాశుభం" గురువు మంత్రమునకు మూలమని మూలము శుద్ధ మయినచో అంతా శుద్ధమవును. క్రియాసారసముచ్చయమున "శ్విత్రాచైవశలత్కుష్ఠీ నేత్ర రోగీ చవామనః। కునఖాశ్యాదంతశ్చ స్త్రీ జితాశ్చాధికాంగకః॥ అని మనువు ఏ అల్పమైనా విషయాలను ఎవరినుండి శ్రేయస్సును కలిగించెడివి ఆ ఉపదేశకుడిని గురువు అంటారు. త్రేతాగ్నుల సేవించువానికి ఉత్తమ లోకాలు ఉంటాయి అంటారు. త్రేతాగ్ను లంటే మనుస్మృతికారుడు వివరించాడు.

పితావై గార్హపత్యోగ్ని ర్మాతాగ్నిర్దక్షిణః స్మృతః
గురురాహవనీయస్తు సాగ్నిత్రేతా గరీయసీ అని

"గురుశుశ్రూషపయాత్యేవం బ్రహ్మలోకే మహీయతే" అని గురు శుశ్రూషతో బ్రహ్మలోకవ్యాప్తి కలుగును అనెను మనువు. సంప్రదాయ ప్రవర్తకుడిని కూడా గురువన్నారు. ధర్మోపదేశకుడు కూడా గురువే. తాంత్రిక మంత్రాలుపదేశించిన వాడిని కూడా గురువంటారు.

"మాతృతః పితృతః శుద్ధః శుద్ధభావో జితేంద్రియః
సర్వాగమానాం తత్వజ్ఞః సర్వశాస్త్రార్థ తత్వవిత్
పరోపకార నిరతో జప పూజాది తత్పరః
అమోఘ వచనః శాంతో వేద వేదార్థ పారగః
యోగమార్గాను సంధాతా దేవతా హృదయంగమః
ఇత్యాది గుణ సంపన్నః గురు రాగమ సమ్మతః"

అని గురు లక్షణాలు ఆగమాలలో చెప్పబడ్డాయి.

తంత్ర సారమున రామార్చన చంద్రికలో సద్గురు లక్షణాలు ఈ విధంగా చెప్పబడెను.

"శాంతోదాంతః కులీనశ్చ వినితః శుద్ధ వేషవాన్
శుద్ధాచారః సుప్రతిష్ఠః శుచిర్దక్షః సుబుద్ధిమాన్
ఆధ్యాత్మక ధ్యాన నిష్ఠశ్చ మంత్ర తంత్ర విశారదః
నిగ్రహాను గృహేశక్తో గురురిత్యభిధీయేత్" అని సద్గురు లక్షణాలు వర్ణింపబడ్డాయి.

వ్యాసులవారు పురాణములు రచించి ఎన్నో సులభ ఉపాయాలను చెప్పారు. స్కందపురాణములో ఉత్తరఖండములో ఉమామహేశ్వర సంవాదములో "గురుగీత"ను 351 శ్లోకములలో గురువుయొక్క అపార వైభవమును వర్ణించాడు. గురువు యొక్క అనుగ్రహాన్ని పొందుటకై అనేక ఉపాయాలు చూపాడు. అందులో చివరిది శ్రేయస్సును ఇచ్చేదైన ఒక ఉపాయాన్ని సూచించాడు.

సప్తకోటి మహామంత్రాః చిత్త విభ్రమ కారకాః
ఏక ఏవ మహామంత్రో గురురిత్యక్షర ద్వయం అని

అంతఃకరణ శుద్ధి కావలెనన్నచో మంత్రానుష్ఠానమే సులభ మయినది. 7 కోట్ల మహామంత్రాల సారభూతమయిన రెండక్షరాల మంత్రం గురుమంత్రం గురు అనే రెండక్షరాల మహామంత్రము అన్నిటికన్నా శ్రేయస్సును ఇచ్చునవి. అట్టి మంత్రాన్ని జపించి తరించండి అని గురుగీతలో చెప్పినారు. మనము గురు మంత్రాన్ని ఉపాసించి ఆ మంత్ర ప్రతిపాద్యులైన శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గారి యొక్క కృపకు పాత్రులము కాగలము.

ఈ విధంగా గురు చింతన, దర్శన, పూజనాదులు మనకు శ్రేయోదాయకములు వారిని స్మరించి తరిద్దాం.



సద్గురు శ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రీణాం గురువర్యాణాం అష్టోత్తర శతనామావళిః

1) అన్నపూర్ణాగర్భశుక్తి ముక్తాయచ నమో నమః
2) అనసూయాతపః కల్పతరు జాతఫలాయ చ నమః
3) అద్రీశజేశ పాదాబ్జ రజస్సేవన తత్పరాయనమః
4) అధోక్ష జాంఘ్రి కమల భ్రమరాయిత చిత్తభువే నమః
5) అనేకానేక సుక్షేత్ర సందర్శన పవిత్రితాయనమః
6) అనేకానేక శాస్త్రార్థ వర్ణనోద్యత పండితాయనమః
7) అహమ్మమేత్యవిద్యోత్థ భ్రమవారణ తత్పరాయ నమః
8) అజానేక మహామాయా జలధేస్సంప్రతారకాయ నమః
9) అహంకార విమూఢాజ్ఞ శిష్యసంతారణే రతాయ నమః
10) అద్వైతామృత పాధోధి పథగాహనలంపటాయనమః
11) ఆత్మానాత్మ వివేకాది విజ్ఞానాత్మ స్వరూపకాయ నమః
12) ఆదిమధ్యాంత రహిత పరాంబాపూజనేరతాయనమః
13) ఆసంసార జగత్కాల కర్మానుష్ఠాన బోధకాయ నమః
14) ఆధివ్యాధి సమాయుక్త శిష్యోద్ధరణ పండితాయ నమః
15) ఆనాకవ్యాప్త సతీర్థి మహిమాయుత విగ్రహాయ నమః
16) ఇదంతదిత్య నిర్దేశ్య పరమాత్మా విచింతకాయ నమః
17) ఇందీ వరదళ శ్యామసుందరేసక్త మానసాయ నమః
18) ఇందురేఖాక్త మకుటధరచింతన సంరతాయనమః
19) ఈశాద్యుపనిషద్భాష్యపాఠనే లగ్నచిత్తకాయ నమః
20) ఈతి బాధా వినిర్ముక్త ఫలదాయ నమో నమః
21) ఈషద్భక్తి సుసంసేవ్య విశేషఫలదాయకాయ నమః
22) ఈదృగిత్యాగమాబోధ్య సుతత్వానాం ప్రబోధకాయ నమః
23) ఉమేశ పూజనాసక్త మానసాయ నమో నమః
24) ఉద్యమానేక సత్కార్య కరణాయ నమో నమః
25) ఉద్య దాదిత్య సంకాశ దేవీ పూజన తత్పరాయ నమః
26) ఉమానాథాంఘ్రి కమలభ్రమరాయ నమో నమః
27) ఉత్తమాధ్యాపకోపాధి సమలంకృత విగ్రహాయ నమః
28) ఉత్థితానేక సంప్రశ్న సదుత్తర ప్రదాయకాయనమః
29) ఉత్పత్తి స్థితి నాశాది రహిత బ్రహ్మ చింతకాయ నమః
30) ఉత్సుకానేక శిష్యాళి పాఠబోధన తత్పరాయ నమ:
31) ఉపాకృతానేక శాస్త్ర నిపుణాయ నమో నమః
32) ఉపాసనానేక మార్గ బోధకాయ నమో నమః
33) ఉద్ధృతానేక సద్యంత్ర మంత్ర శిష్య ప్రభోధకాయనమ:
34) ఋషి ప్రోక్త సుధర్మాది బోధనా సక్తమానసాయనమః
35) ఋతంభర ప్రజ్ఞయా సంశోభితానంద విగ్రహాయనమః
36) ఏకదంత మహా మంత్ర జపానుష్ఠాన తత్పరాయనమః
37) ఐరావణ మదోర్ధిన్న రామసేవన తత్పరాయనమః
38) ఓమిత్యక్షర సంవాచ్య పరబ్రహ్మను చింతకాయనమః
39) ఓషధీశ కృపా ప్రాప్త సర్వరోగ చికిత్సకాయనమః
40) ఔదుంబర మహావృక్ష మూలవాసి ప్రపూజకాయనమః
41) ఔలూక్య సుమహాంబోధి పారావారపరాయణాయనమః
42) అంభోనిధి సమావాస విష్ణుమూర్తి ప్రపూజకాయనమః
43) అంభోనిధి సమప్రజ్ఞ సేముషి సుదురంధరాయనమః
44) అహన్యహని వేదాంత చింతనాసక్త మానసాయనమః
45) అహర్నిశం వేద శాస్త్ర గోష్ఠి సంసక్త మానసాయనమః
46) కఠోర నియమాసక్త చిత్త సంశోధనేరతాయనమః
47) కచ్ఛపీ వాదనాలోల శారదా పరిపూజకాయనమ
48) కందర్పదర్పదలన శంకరార్చన తత్పరాయనమః
49) కరపాత్ర పదాంభోజ చింతనా సక్తమానసాయనమః
50) కరపాత్ర ప్రోక్త ధర్మ మార్గానుష్ఠాన తత్పరాయనమః
51) కరపాత్ర పాదపద్మ భవారీ కృత మానసాయనమః
52) కాశీ విశ్వేశ్వరాభిన్న కరపాత్ర ప్రపూజకాయనమః
53) కాశీస్థ పండిత ప్రఖ్య సన్మానిత పదాంబుజాయనమః
54) కరపాత్ర ముఖాంభోజ దర్శనే అతిలాలసాయనమః
55) ఖగోళ శాస్త్ర విజ్ఞాన మర్మజ్ఞాయ నమో నమః
56) గంగాధరాంఘ్రి సంసక్త పరాగ పరిసేవితాయనమః
57) గణేశ నవరాత్రీయ వాక్యార్థ కరణోత్సుకాయనమః
58) గణేశ యంత్ర మంత్రాది సముద్ధరణ పండితాయనమః
59) గాయత్రీ మంత్రవ్యాఖ్యాన నానా భాష్యార్థ బోధకాయనమః
60) గీతాదిభాష్య వ్యాఖ్యాన చతురాయ నమో నమః
61) గద్యపద్య కవిత్వాది నైకగ్రంథ విధాయకాయనమః
62) గంభీరోక్తి చాతుర్య సభారంజన పండితాయనమః
63) ఘంటా వాద్య సుఘోశోత్థ కంఠధ్వని విభూషితాయనమః
64) ఘనేంద్ర వాహ సంరూఢ సన్మానిత పదాంబుజాయనమః

65) జ్ఞానాంబునిధి సంచార మహామీన స్వరూపధృతే నమః
66) జ్ఞానాంబుధి సముత్పన్న అద్వైతామృత పాయినే నమః
67) జ్ఞానాంబునిధి సమ్మగ్న మహాజనకృతాశ్రయాయనమః
68) జ్ఞానాంబుబిందు సంసేఛచ్ఛిశ్య సంసార హారకాయనమః
69) జ్ఞానైకనిష్ఠ దాంత్యాది నైక లక్షణలక్షితాయ నమః
70) జ్ఞాన ప్రబోధ సత్పీఠ జగద్గురు పదార్చకాయనమః
71) చక్రపాణి సుసంప్రీతి నామసాహస్ర పాఠకాయనమః
72) చంచరీక సమాలంబి పుష్పమాలా స్వలంకృతాయనమః
73) చండికానుగ్రహావాప్త బుద్ధి వైశద్యశారదాయనమః
74) చంద్రికా సమసత్కీర్తి చిత్తేంద్రియ విరాజితాయనమః
75) చాతుర్వర్ణ్యసు సిద్ధాంత స్థాపనే కృతకౌతుకాయనమః
76) చామీకర సమప్రఖ్య వసనోల్లాసి విగ్రహాయనమః
77) చిత్తాకర్ష ద్దివ్య దివ్య చిత్రలేఖన పండితాయనమః
78) ఛాత్ర ప్రబోధనాసక్త మానసాయ నమో నమః
79) జయాఖ్య విశ్వవిఖ్యాత వ్యాస గ్రంథ ప్రబోధకాయనమః
80) జరామరణ సంయుక్త సంసారార్ణవతారకాయ నమః
81) జగద్ధితానేక శాస్త్ర కర్మానుష్ఠాన తత్పరాయ నమః
82) జననీపాద పద్మా క్త పరాగ పరిధారకాయ నమః
83) జిఘత్సు జనసంప్రీతి నిరతాన్న ప్రదాయకాయనమః
84) జ్ఞాత సిద్ధాంత సంబోధ నిపుణాయ నమో నమః
85) గుండయ్యాభిధ విప్రాఖ్య పుత్ర భూతాయతే నమః
86) ఝటితి స్ఫురితానేక స్మృతి వాక్య సమూహవతేనమః
87) టంకాది దివ్య సంభార నిర్మితానేక మాత్రకాయ నమః
88) ఠణ్ ఠణ సుఝంటోత్థ మహాస్వన విభూషితాయ నమః
89) డమరూవాద్య సంతుష్ట శివలింగ ప్రపూజకాయ నమః
90) ఢక్కా వాద్య సునిష్పన్న నిస్వన శ్రవణోత్సుకాయ నమః
91) తటాకస్థ జలస్నాన సంధ్యానుష్ఠాన తత్పరాయ నమః
92) తత్వమస్యాది వాక్యార్థ బోధనే నిపుణాయచ నమః
93) తమోభూత భవారణ్య విష్ట శిష్యనుతారకాయ నమః
94) తంద్రా విరహితానేక ధర్మ కార్య నివర్తకాయ నమః
95) తామిస్రాది మహాఘోర నరకార్ణవ తారకాయ నమః
96) తితిక్షుజన శిష్యాళి త్రాసనైకపరాయణాయ నమః
97) తీర్థ రాజ ప్రయాగాదినైక తీర్థ సుసేవకాయ నమః
98) తులాపురుష గో స్వర్ణ నైకదానప్రదాయకాయ నమః
99) తైత్తిరీయ స్వశాఖోక్త కర్మానుష్ఠాన తత్పరాయ నమః



100) దక్షిణాపథ శృంగేరీ పీఠాధిప పురస్కృతాయ నమః
101) దక్షిణామ్నాయ శృంగేరి పీఠ వాక్యార్థ కోవిదాయనమః
102) దుర్గా సప్తశతీ మంత్ర సువ్యాఖ్యానేచ కోవిదాయనమః
103) ద్రాక్ వేద శాస్త్రవాక్యార్థ సమ్యక్ స్ఫురణ పండితాయ నమః
104) ద్వైపాయన కృతానేక పురాణ పఠనేరతాయనమః
105) నారాయణేతి సన్మంత్ర పఠనాసక్తమానసాయనమః
106) శివంపుర జన గ్రామ సంసేవిత పదాంబుజాయ నమః
107) త్రిలింగదేశ సంజాత సుమహా పండితాయచ నమః
108) మహేశ్వరాది శిష్యాళి త్రాసనైక పరాయణాయ నమః

మహేశ్వర కృతాం నామ్నాం అష్టోత్తర శతాన్వితామ్ ।
మాలాం ధృత్వా మనోభీష్టాన్ ప్రదదాతుచ సద్గురుః ।



పురాణం మహేశ్వరశర్మ, కరీంనగర్

ప్రాతఃస్మరణీయులు శాస్త్రులవిశ్వనాథ శాస్త్రి



ప్రతిభావంతులైన నిన్నటితరం వేద శాస్త్ర పండితులలో ప్రాతఃస్మరణీయులు బ్రహ్మ శ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రిగారు. ఇంటిపేరుకు వన్నెతెచ్చినవారు వారు. తెలంగాణ లోవేదశాస్త్ర పండితులు లేరా? అన్న ప్రశ్నకు సమాధానమే శాస్త్రిగారి జీవితం. సనాతన ధర్మంకోసమే అహరహం తపించిన వేదశాస్త్రపండితులు వారు. తొలిసారిగా తెలంగాణలో సంస్కృత విద్యాలయాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందికి జ్ఞాన భిక్ష పెట్టిన బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారు జాతికి అందించిన ఆదర్శాలు అనితర సాధ్యాలు. వారి శతజయన్తి ఉత్సవం యావత్ తెలంగాణ విద్వల్లోకానికి మరపురాని పండుగ.

19-03-2025 న ప్రారంభమైన శాస్త్రి గారి శతజయంతి ఉత్సవాలు శిష్యుల, అభిమానుల పూనికతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో భక్తిపూర్వకంగా సాగుతున్నాయి.

ఈ సందర్భంగా ఆ మహనీయుని జీవితాదర్శాలను కొన్నింటిని సభక్తికంగా స్మరించుకొందాం. "ధర్మం కొరకే జీవించాలి ధర్మాచరణమే ధ్యేయంగా వర్తించాలి. ధర్మం కోసమే మరణించాలి" అన్నది జీవిత లక్ష్యంగా శాస్త్రి గారి జీవితం సాగింది.

మెదక్ జిల్లా నర్సాపురం తాలూకా శివంపేట మండల కేంద్రంలోని రత్నాపురం లో చిన్నాన్న గారింటజన్మించిన శాస్త్రి గారికి శివంపేటలోనే బాల్యమంతా గడిచింది. 1926 వ సంవత్సరం మార్చి నాలుగవ తేదీన (శ్రీ క్రోధన నామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమీ తిథిన) శ్రీమతి అన్నపూర్ణమ్మ, బ్రహ్మ శ్రీ గుండయ్యగారల పుత్రునిగా జన్మించిన వీరు జన్మతః ప్రతిభావంతులు. ముత్తాతగారైన శంకరశాస్త్రిగారు శివంపేటకు రావడంతో శివంపేటనే వీరి స్వస్థలం అయింది. మూడేళ్ళ పసివయసులోనే పితృవియోగం సంభవించగా మేనబావలైన శాస్త్రుల కృష్ణయ్య, నరసింహ శర్మల పెంపకంలో పెరిగి విద్యా బుద్ధులు గడించారు. మేనబావల వద్దనే తండ్రి ప్రేమను చవి చూసిన శర్మగారు విద్యావినయవివేకాలతో ఎదిగారు. ఎదిగినకొద్దీ ఒదిగారు. శాస్త్రి గారి సహోదరులు శ్రీ అనంతరామ శర్మగారు స్మార్తవైదిక విద్వాంసులు.

శ్రీమాన్ అద్దంకి తిరుమల కుమార తాతాచార్యులనే అయ్యవారి వద్ద వేద విద్యకు శ్రీకారం చుట్టి సంస్కృతాన్ని కూడా అధ్యయనం చేశారు. శ్రీ ముత్యాల కొత్తూరు వెంకటరాజు సిద్ధాంతి గారి వద్ద కొంత జ్యోతిష శాస్త్రాన్ని సంస్కృత వ్యాఖ్యాన సహితంగా అధ్యయనం చేసినప్పటికీ బావగారైన శాస్త్రుల కృష్ణయ్య గారి వద్దనే జ్యోతిష విద్యను పూర్తిచేశారు. శివంపేట నుంచి సికింద్రాబాద్‌కు చేరుకొని మున్నాలాల్ సంస్కృత పాఠశాలలో శ్రీ అనుముల రాఘవ శర్మ గారి వద్ద సంస్కృత కావ్యాలన్నీ చదివి ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఉరుకులెత్తే కోరికతో మరింత ఉత్తమమైన విద్య కోసం మద్రాస్ చేరుకున్నారు. ఆనాటి చెన్నైలో నైజాం నుంచి వచ్చిన వారిపై కొంత తిరస్కార భావం ఉండేది. ఐనప్పటికీ విశ్వనాథ శాస్త్రి గారి విద్యా జిజ్ఞాస అపారమైనది. దాన్ని గమనించిన అక్కడి పెద్దలు మైలాపూర్ సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసానికి అనుమతించారు. దాంతో మహనీయులైన విద్యావేత్తల

అంతేవాసిత్వం శాస్త్రి గారికి లభించింది. శ్రీ బాల సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, శ్రీ విహెచ్ సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, శ్రీ పోలగం రామశాస్త్రి గారు, శ్రీ వెంకట రామశాస్త్రి గారు మొదలైన గురువుల వద్ద అధ్యయనం చేసి 'సాహిత్య శిరోమణి' పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి వద్ద 'వేదాంత శిరోమణి' గ్రంథాలను అధ్యయనం చేశారు. ఇంకా వీరి విజ్ఞాన తృష్ణ తీర్చిన వారెందరో ఉన్నారు. వ్యాకరణ శాస్త్రంతో బి.ఓ.ఎల్.ను, వేదాంత శాస్త్రం తో బీ వో ఎల్ ను పూర్తిచేసి ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. శ్రీ అంబికా శాస్త్రి గారు, శ్రీమాన్ శఠగోప రామానుజాచార్యులు గారు శ్రీ వర్ధెంనరసింహ శాస్త్రి గారు మొదలైన ఆచార్యులందరూ శాస్త్రి గారికి విద్యనందించిన గురువులే.

సాహిత్య వేదాంత శాస్త్రాల అధ్యయనాలతో పాటుగా ఆయుర్వేదం పట్ల కూడా శాస్త్రిగారికి అభిమానం ఎక్కువ. కన్నతల్లి పక్షవాతానికి చికిత్స కోసం పట్టుబట్టి ఆయుర్వేద వైద్యాన్ని చేయించారు. అందుకోనమే శ్రీమాన్ సముద్రాల వెంకటాచార్యులుగారి వద్ద ఆయుర్వేద విద్యను ప్రారంభించి అందులోనూ నిష్ణాతులై అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠం ద్వారా ఆయుర్వేదాచార్య పట్టం పొందారు.

హిందీలో భూషణ్ పరీక్షలోనూ ఉత్తీర్ణులయ్యారు. ఇలా సంకల్పించిన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందలి లోతుపాతులు తరచిచూసే వరకు విశ్రమించని తత్వం శాస్త్రిగారిది. అనవరతంగా విద్యాభ్యాసం కొనసాగిస్తూ ఆధ్యాత్మిక పరమైన అనేకాంశాలను కరపాత్ర స్వామిగా విఖ్యాతులైన శ్రీ హరిహరానంద స్వామి వద్ద అనుమానాలను నివృత్తి చేసుకుంటూనే ధర్మశాస్త్ర, పూర్వ మీమాంసాది శాస్త్రాలను అధ్యయనం చేశారు. ఇక్కడ కరపత్ర స్వామి గారి ఘనతను ఒకటి రెండు మాటలు సంస్మరించుకోవాలి. ఆదిశంకర భగవత్పాదుల చతురామ్నాయ పీఠాధిపతుల చేత ఆస్థాన పండితులుగా గౌరవాన్ని పొందిన ధర్మసమ్రాట్, కాశీవాసి శ్రీ కరపాత్ర స్వామి వారి శిష్యరికం శాస్త్రి గారి జీవితాన్ని ఎంతో ప్రభావితం చేసింది. అనేకానేక మంత్ర తంత్రాల రహస్యాలను స్వామివారి ద్వారా సాధించారు. ఒకరకంగా చెప్పాలంటే శాస్త్రిగారికి తెలియని శాస్త్రం లేదు, వారు అవలోకించని అంశం లేదు. శాస్త్రి గారికి శ్రీ హరిహర(కరపాత్ర) స్వామి వారి వద్ద మంత్రోపదేశం లభించింది. అపారమైన గుర్వనుగ్రహము లభించింది.

కరపాత్ర స్వామి వారి శిష్యులుగా దాదాపు 25 సంవత్సరాల కఠోర సాధన చేశారు. సిద్ధసంకల్పులైన శ్రీ స్వామివారి కృపతో శర్మ గారికి అన్నివిద్యలలో మంచి వైదుష్యం, జ్ఞాన వికాసం కలిగింది.

ఒకదశలో సన్యాసం తీసుకోవాలనుకున్న శర్మగారి కుతూహలాన్ని కరపాత్రస్వామి గమనించి తగిన ఉపదేశంతో మాన్పించి గృహస్థులను చేశారు.

ఇరవైనాలుగేళ్ళ వయసులో మెదక్ మండలం దేశాయిపేట రామశర్మగారి పుత్రిక అనసూయమ్మగారితో వివాహం జరిగింది.

ఆయన విశ్వనాథుడైతే ఆయయ్మ అన్నపూర్ణ భవాని. శాస్త్రి గారి ప్రతి విజయం వెనుక నిశ్చయంగా అమ్మగారి తోడ్పాటు ఉంది. "వాగర్థావివ సంపృక్తౌ" వలె ఆజన్మాంతం సాగింది వారి ఆదర్శ దాంపత్యం.

విద్యాభ్యాసానంతరం సంగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా చేరి కొంతకాలం అక్కడ కొంతకాలం ఉద్యోగించి, సంస్కృత భాషా పండితులుగా సికింద్రాబాద్ లోని తాము చదువుకున్న మున్నాలాల్ కళాశాలలోనే చేరి అధ్యాపకులుగా, ప్రధానాచార్యులుగా పనిచేశారు. చదువుకున్న కళాశాలలోనే ప్రిన్సిపాల్ కావడం వారికి దక్కిన గౌరవం. భాగ్యనగరంలోని వేదాంత వర్ధిని కళాశాలలో అద్వైత వేదాంత ఆచార్యులుగా ఉద్యోగ బాధ్యతలను మరికొంత కాలం నిర్వహించారు. తిరిగి తమ స్వగ్రామమైన శివంపేట ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులుగా వచ్చారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్నీ పొందారు. ఐప్పటికే తమజీవిత లక్ష్యం ఏమిటో శాస్త్రిగారి మనస్సులో స్థిర పడింది. ఇక కాలవిలంబనం లేకుండా తెలంగాణ సీమలో వేద విద్యా పరిరక్షణ కోసం ఏర్పాటు చేయబోయే వైదిక పాఠశాల బాధ్యతల నిర్వహణకొరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని స్వచ్ఛందంగా వదులుకొన్నారు.

ఇక శాస్త్రి గారి మరో అద్భుతమైన మనస్తత్వం

ఆ దంపతులిద్దరూ అన్నదమ్ముల బావల బంధువుల పిల్లలకుసేవలు చేస్తూ ఉండేవారేతప్ప లౌకికుల మాదిరిగా తమ సంతానమే ప్రధానమని ఏనాడు అనుకోలేదు. వారి అన్నగారైన అనంతరామశర్మగారికి నాలుగవసంతానంగా ఒక మగ శిశువు కలిగినాడు. ఆ శిశువుకు గ్రహణం అవకరానికి సంబంధించిన సమస్య ఉత్పన్నమైనందున సక్రమమైన చికిత్సచేయించడానికై

శ్రీశాస్త్రిగారు ఆ బాధ్యతను తాను తీసుకుని తన దగ్గరపెట్టుకుని చికిత్స చేయించారు.ఆవిధంగా ఆపిల్లవాడిని అనసూయమ్మ విశ్వనాథశాస్త్రి పుణ్యదంపతులు తమ మానస పుత్రుడిగా స్వీకరించినారు తదనంతరం జన్మించిన తమసంతానము కన్న ఎంతో ప్రేమతో చూసుకొని పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించి ఈరోజు ఒక ఉన్నత స్థానంలో నిలిపినారు.వారే శ్రీశాస్త్రుల దేవదత్తశర్మగారు. అనసూయమ్మ శాస్త్రిగారలు దేవదత్త శర్మపై అవ్యాజానురాగం కురిపించేవారు. అంతే కాకుండా దేవదత్తశర్మ ఉపనయన వివాహాది శుభకార్యాలన్నీ శాస్తిగారే స్వయంగా నిర్వహించారు.

శ్రీ శాస్త్రిగారి విషయమై ఇంకొక విషయం చెప్పుకోవాలి వారు

తమ బావగారు కృష్ణశర్మ నరసింహ శర్మగార్ల పిల్లలని కూడా స్వంత పిల్లల కన్నా ఎక్కువ చూసుకోవడమే కాదు వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఆడపిల్లలవివాహాలు మొదలుకొని సమస్త వ్యవహారములను దగ్గర ఉండి స్వంత తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా చూసుకొని అందరికీ అవసరమైన అన్ని సంతోషాలను అందించారు. అందుకే సర్వభూతస్థమాత్మానం సర్వభూతానిచాత్మని అన్నట్టు వారికి అందరూ సమానమే.

వైదిక మార్గంలో ఉన్న శాస్త్రిగారికి సామాజిక నిబద్ధత కూడా చాలా ఎక్కువ. ఆనాడు బాల్య వివాహాలను ప్రతిఘటిస్తూ వచ్చిన శారద చట్టంలోని లోపాలను ఖండిస్తూ ఊరూరా పర్యటించి సంతకాలు సేకరించి ఢిల్లీ ప్రభుత్వానికి పంపించారు. పాకిస్తాన్ విభజన సందర్భంగా దేశంలో ఏర్పడిన ఉద్విగ్నత కారణంగా 'అఖండ భారత స్థాపన' నినాదంతో శ్రీ కరపాత్ర స్వామీజీ, శ్రీ పూరి గోవర్ధన పీఠాధిపతి నిరంజన తీర్థ స్వామివారలతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు, ధర్నాలు చేశారు.నాటి పార్లమెంటులో ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లుకు వ్యతిరేకంగా సభలు చర్చాగోష్ఠులు ఏర్పాటు చేసి తీర్మానాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించారు.

గురువుగారైన శ్రీహరిహరానంద స్వాములవారు (కరపాత్ర స్వామీజీ) స్థాపించిన ధర్మసంఘానికి ఆంధ్ర ప్రదేశ్ శాఖను స్థాపించి దానికి అధ్యక్షులై విస్తృత స్థాయి వ్యాప్తి కలిగించారు. హిందువులకు అత్యంత ఆరాధనీయమైన గోవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ గోహత్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ స్వామివారితో కలిసి విస్తారంగా ప్రచారం చేశారు. ఆర్య సమాజం లోని లోపాలను సహేతుకంగా, సవిమర్శకంగా



ఎత్తిచూపిస్తూ శాస్త్రిగారు చేసిన వైదిక పరమైన వాదోపవాదాలెన్నో ... ఎన్నెన్నో సంచలనమయ్యాయి.

ఇవన్నీ ఒక ఎత్తైతే బ్రాహ్మణ సమాజంలోని పురోహితుల దుస్థితిని లోకానికి చాటి చెప్తూ 'ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ పరిషత్తు'ను స్థాపించారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులందరినీ ఏకీకృతం చేసి వారి సమస్యల పరిష్కారానికి తీవ్రతరమైన కృషి చేశారు. 'పురోహిత పరిషత్తు' నేర్పరిచారు. దాని వార్షికోత్సవాలకు శ్రీ శృంగేరీ, శ్రీ కంచి కామకోటి, శ్రీ గోవర్ధన పీఠాధిపతులను రప్పించగలిగిన శాస్త్రిగారి సంకల్పబలం చాలా గొప్పది. వారి పేరు ప్రఖ్యాతులు లోకమంతా మారుమ్రోగిపోయాయి. తెలంగాణలో వేద విద్యను అధ్యయనం చేసే వారి సంఖ్య తగ్గిందనే బాధతో బ్రాహ్మణ పురోహిత సంఘానికి అనుబంధంగా శ్రీ పూరి జగద్గురువుల ఆధ్వర్యంలో 'వేద విద్యా పీఠాన్ని' స్థాపించడం శాస్త్రి గారి జీవితంలో మరొక మేలిమలుపు.

పౌరోహిత్య ప్రాశస్త్యాన్ని తెలిపే 'పౌరోహిత్య మీమాంస' గ్రంథాన్ని రచించారు. ఎందరో పురోహితుల కష్టాలు తీర్చి దిగ్దర్శనం చేశారు.

తమ స్వగ్రామం శంకర శివంపేటలో తమ ఇంట్లోనే స్థాపించిన ఈ వేద విద్యాలయంలో విద్యార్థులకుఉచిత భోజన వసతి సదుపాయాలు కల్పించారు. వేదాధ్యాపకులుగా

ఆహితాగ్ని, జ్యోతిరాప్తోర్యామ యాజి బ్రహ్మశ్రీ పట్నూరి మాణిక్య సోమయాజుల వారిని నియమించారు. పరమనిష్ఠాగరిష్ఠులైన సోమయాజుల వారు వేదాన్ని, శాస్త్రి గారు శాస్త్రాలను విద్యార్థులకు బోధించేవారు. తమ కుమారులు ఇద్దరి(వేంకటేశ్వర శర్మ, దేవదత్తశర్మ) తోపాటుగా ఇరవైమందికి పైగా వేదశాస్త్ర విద్యలలో ఈ విద్యాలయంలో ఆరితేరారు. ఈ విద్యాలయ విద్యార్థులను శృంగేరి జగద్గురువులు తదనంతర విద్య కోసం పిలిపించుకోవడం విశేషం. విద్యాలయ నిర్వహణకు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి, ఎందరో దాతలను యాచించారు. ఇస్తామని వాగ్దానం చేసిన దాతలు ఒక్కరొక్కరే జారుకున్నప్పటికీ ఏమాత్రం అధైర్య పడక సంకల్పించిన విద్యాలయాన్ని నిరాఘాటంగా నిర్వహించిన ఘనత శాస్త్రి గారిది. వీరి ప్రతిభను గుర్తించిన శృంగేరి జగద్గురువులు తమ ఆస్థాన పండితులుగా గౌరవించారు. ఆదర్శ గురుకులంగా విద్యాలయాన్ని తీర్చిదిద్ది ఎంతో కష్టపడి కేంద్ర ప్రభుత్వ గ్రాంటును వార్షిక రూపంలో సాధించిన దీక్షా సంకల్పబద్ధులాయన. ఇవాళ తెలంగాణలోని విఖ్యాతులైన వేదమూర్తులెందరో శాస్త్రులవారి వేద విద్యాలయం లోంచి వచ్చినామని సగర్వంగా చెప్పుకుంటారు. శాస్త్రిగారి, పట్నూరి మాణిక్య సోమయాజులవారి శిష్య ప్రశిష్యులందరో ఈనాటికీ వేదవిద్వన్మూర్తులుగా విరాజిల్లుతూ దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటున్నారు. పద్య కవిత్వం లోనూ, అవధాన రంగంలోనూ శర్మగారు చక్కని ప్రతిభను కనబరిచారు. ఒకవేళ కవిత్వరంగానికి మాత్రమే పరిమితమై ఉంటే మహాకవిగా, శతావధానిగా నిలిచేవారేమో! కానీ వారి కార్యక్షేత్రం బహుముఖీనం.

విద్యా విషయకంగా సాహిత్య శిరోమణి, వ్యాకరణ – వేదాంత పట్టాలతో పాటుగా శాస్త్రి గారి ప్రతిభకు పట్టం కట్టిన బిరుదాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. నాటి మేటి జాతీయ స్థాయి నాయకులు ఆచార్య ఎన్జీ రంగాగారు శాస్త్రిగారిని 'జాతీయ కవి' బిరుదుతో సత్కరించడం విశేషం. శాస్త్రి గారి పూనికతో ఏర్పడ్డ 'మెదక్ మండల సాహిత్య పరిషత్తు' వారి బహుముఖ ప్రతిభా పాండిత్యాలకు గుర్తింపుగా కనకాభిషేకంతో ఘనంగా సత్కరించి 'అభినవ విద్యారణ్య' బిరుదంతో సత్కరించింది.

శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనాలను మెదక్‌లో ప్రారంభించి అనేకమార్లు అనేక ప్రాంతాలలో వారు నిర్వహించారు. 1961 ప్రాంతంలో అష్టగ్రహ కూటమి ఏర్పడిన సందర్భంగా భాగ్యనగరంలోని పిల్ఖానా ప్రాంతంలో శృంగేరి జగద్గురువుల చేత ప్రారంభం చేయబడిన మహా రుద్ర యాగంలో శాస్త్రి గారు ఆచార్యకత్వం వహించారు. ఈ యాగ నిర్వహణా ప్రతిభకు ముగ్ధులైన యాగకర్తలు జయ జయ ధ్వానాలతో "గజారోహణ" గావించి ఘనంగా సత్కరించారు. భాగ్యనగర పురవీధులలో ఒక వేద విద్వన్మూర్తికి ఇలా "గజారోహణ ఘన సత్కారం" జరగడం చరిత్రలోనే అపూర్వమైన విషయం. జ్యోతిర్లింగ మహాశక్తిపీఠమైన శ్రీ శైల మహా క్షేత్రంలో జగద్గురువుల నిర్వహణలో జరిగిన శిఖర ప్రతిష్ఠాపనకు శాస్త్రిగారే ఆచార్యకత్వం వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర మహా క్షేత్రంలో జగద్గురువుల ఆదేశం మేరకు జీర్ణోద్ధారణ గావించిన ఘనత వారిదే. భాగ్యనగరం ఎగ్జిబిషన్ గ్రౌండ్లో పూరి శంకరాచార్యుల వారి నేతృత్వంలో జరిగిన సహస్ర చండీ యాగం, సోమయాగానికి శాస్త్రి గారే ఆచార్యకత్వం వహించారు. కామకోటి పీఠాధిపతులు శర్మ గారి శాస్త్ర వాద పటిమను హర్షిస్తూ రత్నాంగుళీయకాన్ని బహూకరించారు. పోతంగల్లు అనేచోట భాగవత జ్ఞాన యజ్ఞాన్ని శ్రీ పూరి శంకరాచార్య, శ్రీ శుక దేవ, శ్రీ నందనందనానంద స్వాముల సన్నిధిలో శర్మగారే ఆచార్యకత్వం వహించి నిర్వహించారు. సాక్షాత్తుగా శృంగేరీ జగద్గురువులు భారతీతీర్థ మహా సన్నిధానంవారు శివంపేటలోని శాస్త్రిగారి ఇంటికి విచ్చేసి, అక్కడే శ్రీ చంద్రశేఖర భారతీ స్వామి వారి ఆరాధన జరిపించుకోవడం వీరికి దక్కిన ఒకఅరుదైన గౌరవం. శాస్త్ర వేదాంత విషయాలలో వచ్చేవాద వివాదాలను పండిత పరిషత్తులలో చర్చించి నిర్ణయాలు తీసుకునేవారు. చాలా అరుదుగా వచ్చే క్షయ మాసంలో పండితులమధ్య కొన్ని వివాదాలు ఏర్పడితే శాస్త్రి గారు కూలంకషంగా చర్చించి సరైన నిర్ణయాలు ప్రకటించారు. బాల శబ్దార్థవిచారము, వివాహంలో వధూవరుల దీక్ష, మూర్తి పూజ మొదలైన విషయాలపై పండిత పరిషత్తులలో శాస్త్రి గారు తమ వాదాన్ని సహేతుకంగా వినిపించారు. అలనాటి మేటి ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి షష్టిపూర్తి ఉత్సవానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్ళడం, వారి నేతృత్వంలో సంస్కృత విద్యాపీఠ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృత కవుల శతాబ్ధి గ్రంథ నిర్మాణానికి శాస్త్రిగారిని నిర్ణయించడం ఒక అపూర్వమైన విషయం. ప్రతి రాష్ట్రంలోనూ సంస్కృత ప్రాచీన చరిత్రను సంగ్రహంగా ముందు తరాలకు అందించాలన్నది ఈ ప్రణాళిక లక్ష్యం. ఇంతటి కార్య భారాన్ని ఎవరూ వహించడానికి సిద్ధంగా లేని సమయంలో ఆచార్య మండన మిశ్రగారి ప్రోద్బలంతో శాస్త్రి గారు పూనుకొని 500 పేజీల బృహద్గ్రంథాన్ని ప్రచురించడం భాషామతల్లికే ఒక అపూర్వాభరణం.

మహాకవి కాళిదాసు పై ఉన్న గౌరవంతో రఘువంశ కావ్యాన్ని అనువదించడంతో ప్రారంభమైన శాస్త్రిగారి సాహిత్య రచనా వ్యాసంగం జీవితాంతం కొనసాగింది. ఆది శంకరులు అందించిన శ్రీ విష్ణు సహస్రనామ భాష్యానికి 'నామ సహస్రి ' పేరుతో పద్యాలలో ఆంధ్రీకరించారు. రాజోపచారారపూజ, మాండూక్యోపనిషత్తుల అనువాదంతోపాటు సంస్కృత భాషలో జ్యోతిర్మీమాంసా శతశ్లోకి అనే గ్రంథాన్ని రచించారు. వనదుర్గగా కరుణను కురిపించే ఏడుపాయల దుర్గాంబ క్షేత్ర మహాత్మ్యాన్ని వచన రూపంగా, సుప్రభాతాన్నిశ్లోకాలుగా రచించారు. శ్రీ సత్యనారాయణ వ్రతశ్లోకాలను అనువదించారు.

వైదిక ధార్మిక ప్రవర్తకునిగా, వేదాంతిగా, విప్రబాంధవుని గానే కాకుండా ఆదర్శాధ్యాపకునిగా సర్వులకు ప్రేమపాత్రునిగా వర్ధిల్లిన విద్యానిధి శ్రీ విశ్వనాథ శాస్త్రి గారు.

19, మార్చి2025న శర్మగారి శతజయన్తి ఉత్సవం జరిగింది. జన్మస్థలమైన శివంపేటలో శృంగేరీ జగద్గురు వుల ఆదేశంమేరకు శర్మగారి ప్రథమపుత్రులైన బ్రహ్మ శ్రీ శాస్త్రుల వేంకటేశ్వర శర్మ గారిపూనికతో భవ్యమైన బగళాముఖీ మందిరం వెలిసింది. వేంకటేశ్వరశర్మగారి ఉపాసన, సాధనాఫలితంగా దేశంలోనే ఎక్కడాలేనివిధంగా ఈబగళాముఖీ పీఠం ఆవిర్భవించింది. ఈపీఠంలోనే 2020 మార్చిలో విశ్వనాథశర్మ గారి గురువర్యుల శిష్యులందరూ ఏకమై శతజయన్తి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రతినెలా ఒచోట శతాబ్ది ఉత్సవ సభలు ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొన్నారు. (ఆ వివరాలన్నీ ఈ సంచికలో ప్రస్తావించబడ్డాయి). అభినవ విద్యారణ్యగా విఖ్యాతి గడించిన ఇంతటి ప్రతిభామూర్తిని కొండను అద్దంలో చూపిన విధంగా నిరూపించిన నా అల్పజ్ఞతను మన్నిస్తారని భావిస్తూ ... ఇలా చంద్రునికో నూలుపోగు సమర్పిస్తున్నాను.



మరుమాముల దత్తాత్రేయ శర్మ

శ్రీ విశ్వనాథ గురుస్తుతి

1) శాస్త్రులాస్వయ క్షీర వార్ధిసముత్థి తాద్భుత చందిరం
వేదశాస్త్రపురాణ వాఙ్మయసేవనే అతిలాలసమ్
ఆర్షశై లీమనుస రన్నిజకావ్యరచనే తత్పరమ్
విశ్వనాథ గురుంభజామ్యహ మాదరేణనిరన్తరమ్ ॥

2) యస్యజననాత్తెలుగుదేశేధర్మబుద్ధి రజాయత
ధర్మనిర్ణయజాతమఖిలంయస్యనికటేజాయతే
యస్యసదనేశాస్త్రనిగమాఃసర్వదావిహరన్తితం
విశ్వనాథ గురుంభజామ్యహ మాదరేణనిరన్తరమ్ ॥

3) బుద్ధివిషయేదేవ గురురధవాగ్విలాసే పాణినిః
సాగరోతిగభీర తాయాంసర్వ సహనేక్షోణిరూపః
దండనే కోదండపాణిః ప్రీతి విషయేచంద్రచూడః
విశ్వనాథ గురుంభజామ్యహ మాదరేణనిరన్తరమ్ ॥

4) విశ్వమానవశ్రేయసేనిశ మీశ్వరార్చన లాలసం
శంకరార్య గ్రధిత సుబహుగ్రన్థ పాఠన లోలుపం
యన్త్రలేఖన విషయజాతం బోధయన్త మహర్నిశం
విశ్వనాథ గురుంభజామ్యహమాదరేణనిరన్తరమ్ ॥

5) చక్రరాజవిరాజ మానమ హేశ్వరాంకవి లాసినీం
తర్పణైఃస్సంపూజ్య సతతం తత్కృపాంసమ వాస్తవాన్
కరుణయాసమబోధ యన్నుః పూజనాదివిశేషకం
విశ్వనాథ గురుంభజామ్యహమాదరేణనిరన్తరమ్ ॥

6) విశ్వమానవ శ్రేయసే ఖలువేదమేవ సదేర్యతే
వేదపఠ నాద్ధర్మ చరణంతేన సౌఖ్యమవాప్యతే
ఏవమాది విశేష విషయాన్ ప్రేమమూర్తి రబోధయత్
విశ్వనాథ గురుంభజామ్యహమాదరేణనిరన్తరమ్ ॥

7) కాశికానగరీశ రూపిణ మాదరాత్కర పాత్రిణం
ప్రాప్యతస్మాత్తిపురనాధామస్త్రరాజ మవాప్తవాన్
దీక్షితానకరోద్ధితస్మాద్గురు సమోనధరాతలే
విశ్వనాథ గురుంభజామ్యహమాదరేణనిరన్తరమ్ ॥

8) యత్స్మృతిర్విధునో త్యఘంమమచిత్త సంస్థిత మాశువై
యన్నుతిర్విమలీక రోతిచనైక జన్మసుదుష్కృతం
మౌళి తనయఃశిష్యసహితః సంసృతేస్తరణాయవై
విశ్వనాథ గురుం శ్రయత్యఖిలార్థదానపటుం సదా ॥

పురాణం మహేశ్వరశర్మ

భవాని త్వత్పాణిగ్రహణ పరిపాటీఫలమిదం

సహజంగానే ప్రతిపురుషుడి విజయం వెనక ఒక స్త్రీ ఉంటుందని అంటూ ఉంటాము.అది నిజముకూడా. ఇక్కడ శ్రీశాస్త్రిగారి విజయంలో మరియు ఇంతటి ఘనమైన కీర్తిప్రతిష్ఠలు పొందడంలో కూడా ఒక స్త్రీశక్తిఉంది. అసూయ అనే పదం ఏ అమ్మను చూస్తే భయంతో ఆమడదూరం పరిగెడుతుందో, ఆ అనసూయాశక్తియే శ్రీశాస్త్రిగారి విజయం వెనక ఉన్న స్త్రీశక్తి. కేవలం అందరిలా విజయం వెనక అంటే, ఆ అమ్మను తక్కువ చేసినట్లే అవుతుంది.ఎందుకంటే ఆ అనసూయాశక్తి శ్రీశాస్త్రిగారి అస్తిత్వానికి, ఉనికికే మూలం అంటేనే కొంతమేర గౌరవించిన వాళ్లమవుతాము. ఆ అమ్మను గురించి తెలిసినవాళ్లకు. ఈవిషయం బాగాతెలుసు ఆ అమ్మ మౌనం శ్రీశాస్త్రిగారికి ఒక మహామంత్ర రాజమైనది,ఆ అమ్మ రూపము ఆత్మీయతకు ప్రతిరూపమైనది

విద్యాభ్యాసం ముగించుకుని స్నాతకోత్సవానంతరం ఇంటికి చేరుకున్న శ్రీశాస్త్రిగారు చదువు కేవలం జీవనోపాధి మార్గం మాత్రమే కాకూడదు సమాజంలోని పరిస్థితులను చక్కబెట్టడానికి ఉపయోగపడాలనే ఆలోచనతో తపనతో అడుగులు వేయడం ఆరంభించారు. ఇదే సందర్భంలో జన్మాంతర ఉత్తమ ప్రారబ్ధం వలన అపరశంకారావతారులు, అనంత శ్రీవిభూషితులు, ధర్మసమ్రాట్ యతిచక్రచూడామణులు శ్రీశ్రీశ్రీ కరపాత్రస్వామివారి అనుగ్రహాన్ని పొంది, ధర్మవిజయయాత్రలో తమజీవనాన్ని కొనసాగిస్తూ తరిస్తున్న సందర్భం.

ఎన్నెన్నో ధార్మికోద్యమాలు, నిరాహారదీక్షలు, జైలు నిర్బంధాలు మొదలైన అనేక కార్యక్రమాల్లో ప్రధానభూమిక పోషించారు. అంతేకాక కరపాత్రస్వామివారి ఆధ్వర్యంలో జగద్గురు గోవర్ధన పూరీపీఠాధీశ్వరుల పర్యవేక్షణలో హిందూకోడ్ బిల్లుపై, శారదా చట్టంలోని లోపాలకు వ్యతిరేకంగా, పాకిస్తాన్ విభజనవిషయమై అనేక ఉద్యమాలలో పాల్గొంటూ తరిస్తూన్న సందర్భంలో, కరపాత్రస్వామివారి ఒకమాట మహామంత్రమై శాస్త్రిగారు సమాజాన్ని తరింపజేయడానికి బీజంవేసినది ఆమాట విశ్వనాథశాస్త్రి! "అనాశ్రమీ నతిష్ఠేత" ఎంతకాలం ఇలా ఏ ఆశ్రమం లేకుండా ఉంటావు స్నాతకోత్తరం వివాహమైనా చేసుకుని గృహస్థాశ్రమాన్ని స్వీకరించాలి లేదా సన్యాసాశ్రమ స్వీకారమైనా చేయాలి.



ఇలా ఏ ఆశ్రమం లేని జీవనం ధర్మవిరుద్ధమని అనగానే శ్రీశాస్త్రిగారి జీవితం మరోమలుపు తిరిగింది ఆమలుపులో జరిన అద్భుతమే శాస్త్రిగారితో అనసూయాశక్తి పాణిగ్రహణం.

అమ్మ అనసూయ గురించి

"యతోవాచో నివర్తంతే"

ఆ అమ్మ ఈశ్వరనామసంవత్సరం చైత్రమాసం శుక్లపక్షం ధర్మస్వరూపుడైన రాముని జన్మదినమైన శ్రీరామనవమి రోజు (ఏప్రిల్ 1937) అవతరించినది తాను జన్మించిన సంవత్సరం ఈశ్వర సంవత్సరం జన్మించినది ధర్మస్వరూపుడైనా రాముని జన్మదిన కాబట్టి ఆ అమ్మ అవతార పరమార్ధం విశ్వనాధుని యునికి జగత్తునకు జగత్తులో సుస్థిరము చేయుటకు కానా బాల్యము మాత్రం తల్లిగారింటిలో గడిపి కేవలం తన 12వ ఏటనే 1950వ సంవత్సరం జూన్ మాసములో శ్రీశాస్త్రిగారిచే పాణిగ్రహణం చేసినది అంగరంగ వైభవముగా జరిగిన ఆ వివాహ వేడుకలలో పండితసత్కారము ప్రధానమై వాగర్థముల ఒక్కటైన ఈ దంపతుల ఏకత్వమును తెలియ జేసినది. ఈ పాణిగ్రహణమే శతజయంత్యుత్సవ విశేషగౌరవాన్ని పొందుతున్న శ్రీశాస్త్రిగారు మనందరి చేతనేకాక జగద్వంద్యులగుటకు కారణమైనది.

వివాహానంతర సాధారణంగా దంపతులిద్దరూ తమ కుటుంబం, సంతానం, సంతానం యొక్క చదువు సంధ్యలు, సంపాదన, భౌతిక సుఖ సంతోషములకై అన్వేషణ,మరియు భవిష్యత్తులో తమ జీవనం గడవడానికి కావలసిన ధనసంపాదన ఇలా ఉంటుంది. కానీ ఈ దంపతులు ఏనాడు తమ గురించి ఆలోచించి ఎరుగరు.


శ్రీ శాస్త్రిగారికి ఒక అన్నగారు, ఇద్దరు బావలు. వారి సంతానం ఇంచుమించు ఒక పదిమందికిపైనే. ఇంకా వారికి సంబంధించిన బంధు వర్గం. జన సమూహం. అమ్మ అనసూయంబ భర్తయొక్క ఆలోచన విధానాన్ని, భర్తయొక్క ఉద్దేశ్యాన్ని గమనించి, శృతిని అనుసరించు స్మృతివలె భర్త చేస్తున్న పనులను సమర్థవంతముగా చేయుటకు అవసరమైన శక్తిని అందించినది.

శ్రీశాస్త్రిగారు ఉద్యోగరీత్యా హైదరాబాదు మహానగరంలో నివాసం ఉంటున్నప్పుడు చిన్న వయసే అయిన వారితోపాటు అమ్మ అనసూయమ్మ ఇటు శాస్త్రి గారి అన్నగారి పుత్రులు బావగారి పుత్రులు వారి అన్నగారి బావమరిది మొదలగు పిల్లలను తమతో పాటు ఉంచుకొని విద్యాబోధన భర్త చేస్తూ ఉంటే వారికి అన్నపానాలు సమకూరుస్తూ భర్త సంకల్పనలో సగమై సంకల్పం సఫలమయ్యేందుకు సంపూర్ణంగా సహకరించిన శక్తి ఆ తల్లి అనసూయమ్మ ఇంచుమించు ఒక దశాబ్దం కాలం పాటు ఇలా కాలం గడిచిపోయింది. తమకు ఇతరుల సేవ ఇతరులకు విద్యాబుద్ధులు నేర్పడంలోనే జీవితం గడిపినందున సంతానం ఆలస్యం అయినా ఏనాడు ఆ అమ్మ ఆ చింత పెట్టుకోలేదు, సరి కదా తమ బావగారైనటువంటి శ్రీఅనంతరామ శర్మ గారికి నాలుగవ పుత్రుడిగా జన్మించిన శిశువు గ్రహణ మొర్రితో జన్మించినందున అతని ఆలనా పాలనా చూసే బాధ్యతను స్వీకరించడానికి శ్రీశాస్త్రిగారు ముందుకు వస్తే ఆ సమయంలో ఏ భార్య అయినా అలాంటి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుంది. కానీ ఈ అమ్మ తుచ్ఛములైనటువంటి ఆలోచనలను పక్కనపెట్టి ఆ గ్రహణమొర్రి ఉన్నటువంటి శిశువుని స్వంత తల్లి కన్నా ఎక్కువగా ఇష్టపడుతూ ప్రేమిస్తూ లాలిస్తూ తమ మానస పుత్రుడిగా స్వీకరించినది.

ఆ తరువాత కొంతకాలానికి మా కులదైవం ఇలవేల్పు శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో నేను మా తమ్ముడు చిరంజీవి వామన శర్మ జన్మించినాము. మా పూర్వజన్మ సుకృతవిశేషం చేత ఆ పార్వతీ పరమేశ్వరుల వంటి దంపతుల కడుపున పుట్టడం మా మహద్భాగ్యం. అయితే నాన్నగారు కానీ అమ్మ కానీ వేదవిద్యార్థులతో పాటు మమ్మల్ని పెంచారే తప్ప స్వంత



కుమారులుగా ఏనాడూ పక్షపాతం చూపించి ఎరుగరు అది వారి ఔన్నత్యం. మనందరికీ తెలుసు కుటుంబములో ఒక నిర్ణయం లేదా ఒక పని జరగాలంటే భర్తకు భార్యయొక్క మానసిక శారీరిక సహకారం ఎంత అవసరమో మనకు తెలుసు. అదే గనక లేకపోతే బ్రహ్మదేవుడే వచ్చి నిలుచున్నా పురుషుడు ఏ పనీ సవ్యంగా చేయలేడు. ఈరోజు శ్రీశాస్త్రి గారి గౌరవము, ఔన్నత్యము అమ్మ అనసూయాపాణి గ్రహణఫలమే.



వివాహ మహోత్సవ సమాహ్వాన పత్రిక

చి॥ సౌ॥ అనసూయాంబను

చిరోమణి విశ్వనాథశాస్త్రికి

దేశాయిపేట రామశర్మ
ఆయుర్వేద వైద్యుడు

తమ పిల్లల్ని సరిగా చూడడానికి సమయం ఉండదు అలాంటిది అన్నలు బావలు వారి పిల్లలు వారి బంధువర్గము ఈ వ్యవస్థను నెత్తిన పెట్టుకొని హైదరాబాదు లాంటి మహా నగరంలో జీవనం గడపడం ఎంత దుర్భరమో మనకు తెలుసు ఆ తల్లి ఈ సంసార భారాన్ని మోసిన విధానం చూసిన వారందరికీ తెలుసు. ఇప్పటికీ నాటి పరిస్థితులను తెలిసినవాళ్లు చూసినవాళ్లు ఆ విషయాలు అప్పుడప్పుడు మాతో చెబుతూ ఉంటే అనిపిస్తుంది ... నిజంగా ఒక మనిషి మనుగడ సాధించాలంటే అనసూయమ్మ లాంటి స్త్రీశక్తి తోడు తప్పనిసరి.

ఇలా శాస్త్రిగారిజీవితం అమ్మసాహచర్యంలో అనుకున్న సంకల్పాలన్నీ సిద్ధించుకుంటూ ముందుకు సాగుతూ ఉంది.

శ్రీ శాస్త్రిగారి జీవితంలో మరొక ప్రధానఘట్టం

ఈ తెలంగాణ ప్రాంతంలో ఒక విద్యా సంబంధమైన అస్థిరత ఏర్పడి ఈ తెలంగాణ ప్రాంతములో వేదములు శాస్త్రములు చదివిన వారు లేరని ఇతర ప్రాంతంవారు విమర్శిస్తుంటే శ్రీశాస్త్రిగారు సహించలేక పోయేవారు. ఫలితమే "ఆంధ్రప్రదేశీయపురోహిత బ్రాహ్మణవేదవిద్యాపీఠము" అనే ఒక విద్యాసంస్థను ఏర్పాటు చేయడం. ఇంతవరకు తాను ఉద్యోగం చేస్తూ ఉద్యోగం చేస్తున్న సమయంలో అన్నలు, బావల, బంధువర్గముల పిల్లల సేవలో గడిపిన ఈ దంపతులు ఈ విద్యాసంస్థ స్థాపనతో మరొక బృహత్తరమైన బాధ్యతను తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. వేద విద్యకు శాస్త్రవిద్యకు ఏమాత్రం ప్రజాదరణ లేనటువంటి రోజులవి కానీ శాస్త్రిగారి సంకల్పమేమో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఎందులోనూ తీసిపోకూడదు అని చెప్పడం, కేవలం మాటలు చెప్పడం కాదు. నిరూపించడం వారి యొక్క లక్ష్యం. తదనుగుణంగా 1971 వ సంవత్సరంలో ఏర్పడ్డ ఈ విద్యాపీఠం మొదటగా ఒక ఆరుగురు విద్యార్థులతో ఆరంభమై 10, 20, 25 ఇలా విద్యార్థుల సంఖ్య పెరుగుతూ పాఠశాల దినదినప్రవర్ధమాన మవుతూ ముందుకు సాగుతూ ఉన్నది.

ఒక ముఖ్యమైన విషయం

విద్యాబోధన ఎంత ప్రధానమో పాఠశాల నిర్వహణ అంతకన్నా చాలా ముఖ్యమైనది, ప్రధానమైనది. ప్రతినిత్యం స్వంత ఇంటిలోనే 25 మంది విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం అంటే సామాన్యమైన విషయము కాదు ఈ పాఠశాల నిర్వహణలో అమ్మ అనసూయమ్మ యొక్క స్థానం ఏమిటి అన్న విషయం ప్రత్యక్షంగా చూసిన విద్యార్థులకు తెలుసు కానీ నేను ఆ అపూర్వవిషయాన్ని ప్రపంచానికి చెప్పాలి. ఎందుకంటే సమాజానికి ఆమె తెలువదు సమాజానికే కాదు ఆ అమ్మ కృషి దగ్గరివాళ్లకి కూడా అర్థం కాలేదు. ఆ అమ్మ కేవలం

శ్రీశాస్త్రిగారి భార్యగానే తెలుసు కానీ శాస్త్రిగారి సంకల్పానికి శాస్త్రి గారి సంకల్పసిద్ధికి ఆ శక్తియే ప్రధానప్రాణ వాయువని తెలియదు. 1971 వ సంవత్సరము మొదలు 1985 వ సంవత్సరంలో శ్రీ శాస్త్రిగారు బ్రహ్మీభూతులు అయ్యేవరకు ఆ అమ్మ అన్ని వ్యవహారాల్లో అంతర్వాహిని సరస్వతిగా చేసిన సేవలు ఒక్కొక్కటిగా గుర్తు చేసుకుంటే అది శ్రీవిద్యానుష్ఠానం కన్నా గొప్ప ఫలితాన్ని శిష్యులైన మనకు ప్రసాదిస్తుందనుటలో సందేహం లేదు. పాఠశాలలో వంటవాడూ ఉండేవాడు పనిమనిషీ ఉండేది. శుద్ధిచేసేవారూ ఉండేవారు. కాని అన్ని స్థానాల్లోనూ అంటే పనిమనిషిగా, వంటమనిషిగా నిర్వాహకురాలిగా ఇలా చెబుతూపోతే పాఠశాల అంటే అమ్మ, అమ్మ అంటే పాఠశాల. అన్ని అంశాల్లోనూ తాను మమైకమైకమైనది

శ్రీశాస్త్రిగారు సంకల్పసిద్ధులగుటలో అనసూయంబాశక్తి యొక్క పాత్ర అనిర్వచనీయమైనది అనన్యమైనది దానిని అనేక పర్యాయములు శ్రీ శాస్త్రి గారి కూడా అంగీకరించిన సందర్భాలు అంగీకరించి ఆనందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి అయితే అవన్నీ అందరి దృష్టిలో లేవు అంతేకాదు ఎక్కడ మాకు బుద్ధి తెలిసి 15 20 సంవత్సరములు వారు భయాన్ని ఒక్కసారి అయినా పక్కపక్కన కూర్చుండి మనస్ఫూర్తిగా స్వంత విషయాలు మాట్లాడుకోవడం చూడలేదు చూసిందల్లా అధ్యాపనంలో శాస్త్రిగారు పనులలో అమ్మ తమ జీవితాల్ని గడపడమే. 1985 వ సంవత్సరంలో నాన్నగారు బ్రహ్మీభూతులు అయ్యేనాటికి విద్యాపీఠం నడుస్తున్నది.

ద్వాదశాహానంతరం మా అమ్మ వద్దకు వెళ్లి, అమ్మా ఏమి చేద్దాము? అని అడిగితే మా అమ్మ నోటివెంట ఒకటే మాట. "నా శ్వాస ఉన్నంత"వరకు నాన్నగారు, నాన్నగారి సంకల్పాలు సజీవములై సుస్థిరములై యథాతథములుగా నడవాల్సిందే అని ఆదేశించినారు. ఆ ఆదేశమే తరువాతి కాలంలో కూడా చాలా సంవత్సరాలు వేద పాఠశాల నిర్వహణకు తద్వారా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుటకు కారణమైనది.అందుకే ఈరోజు ఆపాఠశాలలో చదివిన మనమందరం, మనతో పాటు ఇతర శిష్యవర్గమంతా ఉన్నతస్థానాలలో ఉండడమనేది శ్రీశాస్త్రిగారు ఆ అమ్మపాణిగ్రణం చేసిన ఫలవిశేషమే కదా.

ఎక్కడకూడా శాస్త్రిగారు అనసూయాశక్తిసహకారం లేకుండా గడిపిన సందర్భం లేదు.

సాహసంతో మరో మాటచెప్పి ముగిస్తాను

శివశక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం. న చేదేవం దేవః నఖలు కుశలస్పందితుమపి. ఆ అమ్మలేని శాస్త్రిగారిని, శాస్త్రిగారు లేని మనను ఊహించుకోవడం అసాధ్యమే. అలాంటి ఉత్తమగురుదంపతుల వద్ద అధ్యయనం చేసిన మనం ఎంతటిధన్యులమో శ్రీ అనసూయాంబాసమేత శ్రీశివానందనాథ గురుపాదుకాభ్యాం నమః.



శాస్త్రుల వెంకటేశ్వర శర్మ



శ్రీ విశ్వనాథ గురుగీతం

వందేశ్రీ కరపాత్రిణం యతివరం ధర్మస్వరూపం శివం
నానాశాస్త్ర విశారదం సుమనసై సత్పండితై స్సేవితం
శ్రీచక్రార్చనతత్పరం హృదిసదారామంజపంతంముదా
శ్రీ విశ్వేశ్వర దివ్యరూపమమలం సచ్చిద్ఘనం శాశ్వతం ॥

జిహ్వాగ్రేచ సరస్వతీ నయనయోః శ్శాస్త్రం చమీమాంసకం
వాక్యే వ్యాకరణం తదా శృతియుగే ఛందశ్చ కల్పస్తదా
చిత్తే జ్యోతిషశాస్త్రకంతుకరయోః జైమన్యభిఖ్యం శుభం
ఏవంశాస్త్ర సమూహ సర్వవిభవంతం విశ్వనాథం భజే ॥

ధర్మం జిజ్ఞాసమానానాం నిశ్చయో యేనజాయతే
తంధర్మ వేదినం శాస్త్రం విశ్వనాథ గురుంభజే ॥

గురుం జ్ఞానరూపం విశ్వనాథ మీడే
శివంపేటవాసం ధర్మరూపం
వేదప్రోక్త ధర్మాచారః మానవాళి తరణోపాయః
సత్య ధర్మస్థాపనమేవ కర్తుమత్ర అవతీర్ణస్సన్
పాఠశాలాది సంస్థాప్యాస్మాన్ ధర్మమార్గముపదిదేశ
నిత్యం ॥ గురుం ॥

విష్ణు రేవశంకర రూపః, శంకరోపి విష్ణుస్వరూపః
తయోరైక్య భావనమేవ సదాకురుత మోక్ష ప్రాప్త్యై
ఎవంచాస్మాన్ బోధయదీశః సాక్షాచ్ఛంకర
రూపోఽనూనం ॥ గురుం ॥

సారరహిత దుఃసంసారాత్ తరుమత్ర పరమాత్మానం
చిన్తయన్తు సతతంసర్వే ఇత్థమాహ గురురస్మాన్ వై ॥
సదాహితంనో చింతయతీశో తమేవగురు
మహమన్వహ మీడే ॥ గురుం ॥

కాశివాసి కరపాత్రంతం, సేవయాశు సంతుష్ట్యాంబా
మంత్రరాజ మఖిలంప్రాప్య శిష్యవర్గముపదిశ్యాస్మాన్
తారితవాన్ మహేశ్వరోహం శిష్యైఃసహితః సదాచసేవే ॥
॥ గురుం ॥

పురాణం మహేశ్వరశర్మ

శ్రీ శాస్త్రిగారి సజీవరూపమే శ్రీబగలాముఖీశక్తిపీఠం

మహాపురుషులైన శ్రీశాస్త్రిగారి గురించి చెప్పడానికి నా శక్తి సరిపోదు. కానీ ఈ శతజయంతి ఉత్సవ శుభ సందర్భంలో నాకు కలిగిన అనుభవాలు నాకు తెలిసిన విషయాలను కొన్నింటిని చెప్పాలని అనుకుని సాహసిస్తున్నాను. నా వివాహమై 43 సంవత్సరములు గడచినవి మామగారి వద్ద సౌభాగ్యవిద్య ఉపదేశం తీసుకొని చేతనైన అనుష్ఠానం చేస్తున్నాను. వారి కోడలిగా నాకు గర్వంగా ఉన్నప్పటికినీ వారి శిష్యురాలిగా ఈ శతాబ్ది ఉత్సవ వేళ అక్షరములతో వారిని అర్చించాలని అనుకుంటున్నాను మామగారి రెండవ కుమారులు మావారు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ గారు, మామగారి వద్దనే పూర్ణదీక్ష తీసుకున్నారు. మామగారిని తండ్రిగా కన్నా కూడా దీక్షాగురువుగా విద్యాగురువుగా ఎప్పుడూ గౌరవించడం, వారి గురించి చెప్పడం ఈ నలభై మూడు ఏళ్లుగా చూస్తూనే వింటూనే ఉన్నాను. ఉన్నతాధికారిగా విద్యాశాఖలో అనేక చోట్ల అనేక ఉన్నతపదవులు నిర్వహిస్తున్నప్పుడు కూడా రోజులో తప్పకుండా ఒకసారి మామగారి గురించి వారు చెప్పడం నేను వినడం అంతేకాదు మా పిల్లలకు కూడా వారి ఔన్నత్యం గురించి చెప్తూ ఉండడం జరుగుతూ ఉండేవి. ఇవి మా ఇంట్లో సహజమైనటు వంటి నిత్యకృత్యాలు. వృత్తిలో ఉన్నత పదవిలో ఉన్నా ఎప్పుడూ తమ తండ్రిగారు ఇచ్చిన ఉపదేశ మంత్రాన్ని అనుష్ఠానం చేస్తూ ఆ దీక్షాపరంపరను కొనసాగిస్తూ, ఉద్యోగంలో కూడా అందరి విశేష మన్ననలను పొందుతూ 2021 వ సంవత్సరంలో పదవీవిరమణ చేసిన మావారు వారి నాన్నగారి కి పుత్రుడుగా పుట్టినందుకు కేవలం భౌతికమైన ఉద్యోగం చేసి భౌతికంగా జీవించి భౌతికంగానే కాలం గడపడం సముచితం కాదు అని భావించి, పదవీ విరమణకు ముందు గత 25 ఏళ్లుగా శ్రీబగలాముఖీ అనుష్ఠానం చేస్తూ ఉన్నారు. ఆ విషయం అందరికీ తెలిసినదే పదవీ విరమణ ముందే ఎందుకో ఆ అమ్మ ఆదేశంతో వారు జగన్మాత శ్రీబగలాముఖీశక్తి పీఠాన్ని మా స్వగ్రామమైన శివంపేటలో స్థాపించాలని నిర్ణయించుకొని, నాకు ఆ విషయాన్ని చెప్పినప్పుడు నేను కూడా మా దీక్షాగురువైన మా మామగారి యొక్క జన్మస్థలమైన ఆ శివంపేటలో శక్తిరూపిణి, శబ్దరూపిణి అయిన ఆ బగలాముఖీ శక్తిపీఠస్థాపన జరుగుతున్నందుకు ఎంతో సంతోషించాను. ఈరోజు అదే గ్రామంలో శ్రీబగలాముఖీ శక్తిపీఠాన్ని స్థాపించడం జరిగింది. ఇక్కడ ఎక్కువగా నేను చెప్పలేను గానీ ఒకటి మాత్రం చెప్పగలను మావారైనా నేనైనా లేదా వేదవిద్యార్థులు, ఇంకా ఇతరులు ఎందరో శ్రీ శాస్త్రి గారి వద్ద వివిధ మంత్ర దీక్షలను స్వీకరించి





వారి జన్మలను తరింప చేసుకున్నారు శ్రీశాస్త్రిగారు భౌతికంగా లేకపోయినా వారు ఇచ్చినటువంటి మంత్రదీక్ష తీసుకున్న శిష్యులు ఆ మంత్రాలు అనుష్ఠానం చేయడం ద్వారా మామగారు మంత్ర రూపంలో సజీవంగా ఇక్కడే మనందరిలో ఉన్నారు అన్నది సత్యమైనటువంటి విషయం. ఇలా ఆలోచిస్తున్నప్పుడు గత ఐదు సంవత్సరములనుండి మా వారు స్థాపించిన ఈ శ్రీబగలాముఖీ శక్తిపీఠం నిర్వహణ అక్కడ చేసే కార్యక్రమాలు అన్నీ కూడా దగ్గర ఉండి వారితో పాటు నేను కూడా అన్నిటిలో భాగస్వామినై చేస్తున్నాను. కాబట్టి నాకు అక్కడ అణువణువునా మంత్ర రూపమైన శ్రీశాస్త్రిగారి యొక్క స్వరూపమే కనబడుతూ ఉంది. అంతేకాకుండా ఎప్పుడూ మావారు చెబుతూ ఉంటారు బగలా అంటే "శబ్దశక్తిని ప్రసాదించునది" అని శబ్దశక్తి అంటే మా దృష్టిలో మంత్రమే ఆ మంత్రమే శ్రీశాస్త్రిగారు. వారు ప్రతినిత్యం మనం మంత్రానుష్ఠానం చేస్తున్నప్పుడు నాకు ప్రత్యక్షంగా మామగారిదర్శనం అవుతూ ఉంటుంది ప్రత్యక్షంగా అంటే ఆకారం కాదు శబ్ద(మంత్ర) రూపమైనటువంటి దర్శన మవుతుంది. అందుకే శ్రీశాస్త్రిగారి (మామగారి) సజీవ రూపమే శ్రీబగలాముఖీ శక్తిపీఠము.అదే శివంపేటలో నిర్మితమైన శ్రీబగలాముఖీ శక్తిపీఠము. ఆ పీఠము లో ఉన్నప్పుడైనా, పీఠము గురించి ఆలోచిస్తున్నప్పుడైనా, పీఠమునకు సంబంధించిన ఏవైనా పనులు చేస్తున్నప్పుడైనా శ్రీశాస్త్రిగారు అనుక్షణం మంత్ర రూపంలో మాకు దర్శనమిస్తూనే ఉంటారు కాబట్టి శివంపేట శక్తిపీఠాన్ని మేము ఒక భౌతికమైన నిర్మాణంగా ఏనాడు చూడలేదు ఒక మంత్రరూపంగా ఆ మంత్రమే మా గురువర్యులు మామగారి రూపంగా దర్శిస్తున్నాము అందుకే ఈబగలాముఖీ శక్తిపీఠము శ్రీ శాస్త్రిగారి సజీవరూపము అన్నది మా, మనందరి భావనశ్రీశాస్త్రిగారి (మామగారి) సజీవరూపమే

శ్రీబగలాముఖీశక్తిపీఠము ఆవిర్భావం-మాహాత్మ్యం

"మహాపీతహ్రదస్యాంతే సౌరాష్ట్రే బగలాంబికా.
బ్రహ్మాస్త్రవిద్యా సంజాతా, త్రైలోక్యస్తంభినీ పరా" - తంత్రము

భారతదేశం ధర్మభూమిగా ప్రసిద్ధము. ధర్మం లేని భారతదేశం జీవచ్ఛవం లాంటిదే. అందుకే ఆధునిక రాక్షసుల నుండి ధర్మాన్ని, దేశాన్ని, మనను రక్షించుకోవడం కొరకు శక్తి ఉపాసన ఎంతో అవసరము. కాలీ, దుర్గా, మహా త్రిపురసుందరీ మొదలగు రూపాలలో, అనేక సంప్రదాయాలలో ఆ శక్తిని మనం ఆరాధిస్తున్నాము. ఐతే నిరంతరము అనేకరకాలుగా దాడికి గురవుతున్న భారతీయవైదికధర్మాన్ని మనను రక్షించుకోవాలి అంటే "స్తంభరూపా స్తంభినీ చ దుష్టస్తంభనకారిణీ" అని అలాంటి దుష్టులను తుదముట్టించే శక్తి ఉపాసన అవసరము.అలాంటి

శక్తి ఉపాసననే దశ మహావిద్యలలోని శ్రీబగలాముఖీశక్తిఉపాసన. నేటి సామాజిక, రాజకీయ, ఆర్థిక,శారీరక, మానసిక పరిస్థితుల లో ధర్మరక్షణ, ధర్మ రక్షణద్వారా మనక్షేమం కోసం శ్రీ బగలాముఖీశక్తి అనుష్ఠానము. అత్యావశ్యకము.

కృతయుగంలో భయంకరమైన ఒక ప్రళయం (తుఫాను) ఏర్పడింది దానివల్ల చరాచర జగత్తు అంతా అల్లకల్లోలం అయింది. దేవతలు, మానవులు, సర్వప్రాణులు భయంకరమైన దుఃఖాన్ని పొందుతారు. అప్పుడు ఇంద్రాదిదేవతలు విష్ణుమూర్తిని ఆశ్రయించి, వచ్చిన ఉపద్రవాన్ని తొలగించి రక్షించమని వేడుకుంటారు. శ్రీమహావిష్ణువు ఆ విపత్తునుండి రక్షించేది ఆ పరాశక్తియే అని భావించి ఒక పసుపుకొలను సమీపంలో శ్రీపరాశక్తిని గురించి ఘోరమైన తపస్సు ఆచరిస్తాడు. అప్పుడు ఆ జగన్మాత స్థితికారకుడైన శ్రీమహావిష్ణువుయొక్క తపస్సుకు మెచ్చినదై ఆహరిద్రాహ్రదములో (పసుపు కొలనులో) పసుపు వర్ణంలో దివ్యతేజోవంతమైన శ్రీబగలాముఖీశక్తిగా ఆవిర్భవించి, అస్తవ్యస్తమైన అతలాకుతలమైన ఆ విపత్కర పరిస్థితిని స్తంభింపజేసి సమస్త లోకాలకు, దేవతలకు, ప్రాణులకు ప్రశాంత స్థితిని సుఖమయ జీవితాన్ని ప్రసాదించినది. ఉపద్రవమును స్తంభింపజేసినది గనుక, ఆ పరాదేవతను తంత్రశాస్త్రము స్తంభనదేవతగా స్తుతించినది. అలాగే ఆ అమ్మ అనుగ్రహము బ్రహ్మాస్త్రము వలె తిరుగులేనిది కాబట్టి బ్రహ్మాస్త్ర దేవత అని కూడా అంటారు. కలియుగంలో సాధుపురుషులను హింసించే దుష్టజాతి అధికముకావుననే ఇతర దేవతల అనుష్ఠానముకన్నా శ్రీబగలానుష్ఠానము శీఘ్రఫలప్రదమగు చున్నది.

శ్రీశృంగేరీ భారతీ తీర్థ మహాస్వామి వారిప్రియ శిష్యులు, శ్రీ శాస్త్రుల విశ్వనాధ శాస్త్రి గారి ప్రియ పుత్రులు, శ్రీ శ్రీ ధర్మ సమ్రాట్ కరపాత్రస్వామి పరంపరాగత పూర్ణదీక్షాపరులు, విఖ్యాత వేదశాస్త్ర విద్వాంసులు, పూర్వము విద్యాశాఖలో ఎన్నో ఉన్నత పదవులలో పనిచేసి డైరెక్టర్ (గవర్నమెంట్ టెక్స్ట్ బుక్ ప్రెస్)గా పదవీవిరమణ చేసిన శ్రీ శాస్త్రుల వేంకటేశ్వరశర్మగారు, శ్రీబగలాముఖీ అమ్మవారిని గత ఇరవైఐదు సంవత్సరాల నుండి ఉపాసిస్తూ అనన్యమైన భక్తితో ఆరాధిస్తూ, బగలాదేవి ఉపాసకులుగా ఆ అమ్మవారి అనుగ్రహానికి పాత్రులైనారు. స్వయం తీర్త్వా పరాన్ తారయేత్ అను శాస్త్ర వచనము ననుసరించి, లోకోపకార బుద్ధి కలిగి, జగత్కళ్యాణకారకమైన సద్బుద్ధితో, మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్.అని ఈ లోకంలో అందరూ క్షేమంగా సంతోషంగా శాంతిగా, ఆజన్మాంతం ద్వేష భావం లేని ఉత్తమ జీవనాన్ని కొనసాగించాలనే సదుద్దేశ్యంతో, ఆ జగన్మాత ప్రేరణతో,ఆ అమ్మ ఆదేశానుసారం 2021 ఆగష్టు 31 వతేదీనాడు మెదక్ జిల్లాలోని మండలకేంద్రమైన శివంపేట గ్రామంలో అమ్మవారి దేవాలయాన్ని నిర్మించాలని శిలాన్యాసం చేసినారు. ఆ అమ్మవారి అనుగ్రహంవల్ల శుభకృత్ నామ సంవత్సర మాఘబహుళపంచమిరోజున అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహప్రతిష్ఠ జరిగి శ్రీబగలాముఖీ శక్తిపీఠం ఆవిర్భవించినది. నాటినుండి లక్షలాది మంది భక్తులు అమ్మ అనుగ్రహముతో అనేకసమస్యలనుండి,కష్టాలనుండి విముక్తులై సుఖసంతోషములను ఆనందాలను పొందుతున్నారు.

శక్తిపీఠస్వరూపము

సాంఖ్యాయనతంత్రంలో పైన చెప్పినవిధంగా అమ్మవారు పసుపు కందకములో ఆవిర్భవించినందున దశమహావిద్యలతో కూడిన గర్భాలయము, చుట్టూ కమలము ,దాని చుట్టూ పసుపు నీళ్లకందకము, దానిచుట్టూ ప్రదక్షిణం చేసుకునేవిధంగా ప్రదక్షిణమండపము ఏర్పాటు చేయడం జరుగింది. మరియు అంతరాలయము ,మహామండపము శాస్త్రవిధిని అనుసరించి నిర్మాణము చేయడం జరుగింది.

శ్రీదక్షిణామ్నాయశృంగేరీ శారదాపీఠాధీశ్వరులు శ్రీశ్రీభారతీ తీర్థమహాస్వామివారి,మరియు తత్కరకమల సంజాతులు శ్రీశ్రీవిధుశేఖరభారతీస్వామివారి అనుగ్రహాశీస్సులతో ప్రధాన దేవతయైన శ్రీబగలాముఖీ అమ్మవారి విగ్రహాన్ని కృష్ణశిలతో చేయడంతో పాటు దేవతాపీఠాన్ని శ్రీబగలాయంత్ర రూపంలో అదే కృష్ణశిలతో చేసి దానిపై అమ్మవారిని ప్రతిష్ఠింప జేయడం ఒకవిశేషం, అద్భుతము మరియు దేవాలయము చుట్టూ అష్టాదశశక్తిపీఠములలోని అమ్మవారిదేవతామూర్తులను స్థాపించినందున ఈక్షేత్రము ఒక పరిపూర్ణమైన శాక్తధామంగా విరాజిల్లుతుంది. దివ్యతేజోమయమైన అమ్మవారి ఇలాంటి సుందరమైన శక్తిపీఠము భారతదేశంలోనే మన ప్రాంతంలో ప్రప్రథమంగా ఏర్పాటు చేసుకోవడము మన అదృష్టం.



శ్రీమతి శాస్త్రుల లక్ష్మీవేంకటేశ్వర శర్మ

శ్రీ అనసూయాంబసహిత
శ్రీ శివానందనాథ గురుభ్యోనమః

మా చినమామగారి గురించి చెప్పాలంటే మా జీవితమంతా ఆయనతో ముడిపడియున్నది. రామాజీపేటలో జరిగిన లక్ష రుద్రాభిషేకం కార్యక్రమములో (1971) నన్ను మొదట చూచినవారు ఆయనే. తన అన్నగారి కుమారుడితో నాకు వివాహం జరిపించిందీ ఆయననే.

మా వారికి విద్యాబుద్ధులు నేర్పినంతటి వాఙ్ని చేసిందీ ఆయనే. నాకు రామ అష్టాక్షరీ మంత్రోపదేశం చేసిందీ ఆయనే. మా కూతురుకు కల్యాణీ అని నామకరణం చేసిందీ ఆయనే. మా పెద్దకొడుకుకు అక్షరాభ్యాసం చేసిందీ ఆయనే. మా జీవితంలో ఏవో ఒడిదుడుకులు వస్తే దాన్ని సరిదిద్దిందీ ఆయనే.

మమ్ముల అందరినీ కాశీకి తీసుకొనిపోయి కరపత్రస్వామి వారితో మా వారికి పూర్ణదీక్ష. మా ఆడవాళ్ళందరికీ లఘు షోడశీమంత్రదీక్ష ఇప్పించినదీ ఆయనే.

మా నాన్నగారికి ఇచ్చినమాట ప్రకారం (మా పెళ్ళిలో) నన్ను కూతురిలాగా చూచుకొన్నదీ ఆయనే. ఇవ్వాళ సంఘంలో గౌరవప్రతిష్ఠలతో హాయిగా పిల్లా పాపాలతో ఉన్నాము అంటే ఆయన చలువనే.

నాకు మళ్ళీ కూతురు పుట్టిందీ అంటే నీకెందుకు బావగారు మా వామన్‌కు చేసుకుంటాము అని మా నాన్నగారికి ధైర్యం చెప్పిన వాక్సుద్ధి ఆయనదే.

నన్ను కాకుండా మా ఇద్దరు చెల్లెళ్ళను తన కొడుకులకు చేసుకున్నదీ ఆయనే. అన్నగారి కొడుకును (దత్తు) తన కొడుకుగా పెంచుకొని ఆస్తిలో పాలు ఇచ్చిందీ ఆయనే. తన అన్న పిల్లల పెళ్ళిళ్ళు ... తన బావగారి పిల్లల పెళ్ళిళ్ళు బాధ్యత మీద వేసుకొని చేసిందీ ఆయనే.

అన్నదమ్ముల ఆదర్శం అంటే శివంపేట వాళ్ళదే అని చెప్పుకునేలా బ్రతికిందీ ఆయనే.

తన తల్లికి పక్షవాతం వస్తే ఆయుర్వేదం నేర్చుకొని మందులు ఇచ్చినవాడు ఆయనే. తల్లి సేవచేసి తరించినవాడు ఆయనే.

తెలంగాణలో వేదవిద్య మరుగున పడిపోయింది అని వేద పాఠశాల స్థాపించి విద్యార్థులకు విద్యాదానం చేసిందీ ఆయనే.



ఒక్కవేదంతోనే వాళ్ళకు జీవనోపాధి దొరకదని పరీక్షలు రాయించి సంస్కృతం నేర్పించి ఇంగ్లీష్ కూడ చెప్పించి వాళ్ళ అభివృద్ధికి తోడ్పడిన వారు కూడ ఆయనే.

వారిలో కొందరు ప్రిన్సిపాల్‌గాను లెక్చరర్ల గాను గవర్నమెంట్ టీచర్లగాను దేవాలయాల్లో పూజారులుగాను ధర్మానికి వారసులుగా అన్ని రంగాలలో ఆరితేరినారు.

శృంగేరీ శారదాపీఠంలో ఆస్థాన పండితునిగా వెలుగొందిందీ ఆయనే. హైదరాబాద్‌లో గజారోహణం, కనకాభిషేకం జరిగింది కూడ ఆయనకే. మారుమూల శివంపేట పేరు మారుమ్రోగిందీ ఆయన వల్లనే.

వారికి హైదరాబాదులో ఇల్లు కట్టించి ఇస్తామని అంటే నాకెందుకూ, మా ఊరిలో మాకు చాల ఆస్తి ఉన్నదని తిరస్కరించింది కూడ ఆయనే.

ఎవ్వరిదగ్గర ఏమి ఆశించకుడ తన ధర్మం పాటించే

దయగల హృదయం ఆయనది. దేవీభాగవతం చదువుతుంటే మా చిన మామగారు వ్రాసిన మంగళహారతిలో అది అంతా యున్నదని అనిపించినది.

ఆయన మంగళహారతులు నాకు మూడే లభించినవి మిగతావి మా తమ్ముడు కామారెడ్డి ఆంజనేయశర్మ (అంజన్న)కు వస్తాయి.

నాకు మా చినమామగారిని చూస్తే చాల భయం వేసేది. మాట్లాడాలంటే భయం. ఒకసారి వారి శ్రాద్ధంలో భోక్తలకు నన్ను వడ్డించమని చెప్పింది మా చిన్న అత్తగారు.

మీ మామగారికి నీచేత తినాలని ఉండేదని చెప్పింది. నువ్వు అంటే చాల ప్రేమ అని కూడ చెప్పింది. క్రమశిక్షణతో ఒక యోగిలాగ బ్రతికిన మహానుభావులు వారు. మా చిన్నమామగారి ఋణం ఏమి ఇచ్చి తీర్చుకోగలను నేను వారికి నమస్కరించడం తప్ప.

పిల్లలకు పాఠాలు చెపుతుంటే నేను కూడ వినేదాన్ని. వారు నా కోసమే చెపుతున్నారేమో అనిపించేది అందరికీ.

దేవీ నవరాత్రులలో దేవీభాగవతం చెప్పేవారు.

మేము వరంగల్‌లో ఉండడం మూలకంగా ఆయన నుంచి చాలా కోల్పోయినాము. 60 సం॥కే వారు మమ్ములనందరినీ విడిచివెళ్ళారు. వారే బ్రతికియుంటే ఎన్నో విషయాలను తెలుసుకునేదాన్ని. అప్పుడు చిన్న పిల్లను మంచి సంస్కారం కల ఇంట్లో పుట్టడం భగవంతుడు నాకు ఇచ్చినవరం అనుకొంటాను.

మా బాపులందరూ ఆయన శిష్యులే. ఎన్నో చెప్పాలని ఉన్నది కాని అందరికీ అవకాశం ఇవ్వాలి కదా. అయినా నాకు ఏమి వచ్చు కనక చెప్పడానికి. తప్పులుంటే క్షమించండి.

గురువుగారికి వందనాలు.



శాస్త్రుల లక్ష్మీ భార్గవరామశర్మ

శ్రీ విశ్వనాథం విబుధేంద్రమీడే

1. శ్రీశాస్త్రులాఖ్యాన్వయ వార్ధిచంద్రం
ప్రజ్ఞాన విజ్ఞాన విశేష సాంద్రం
శాస్త్రార్థ చర్చాక్రమ వీతతంద్రం
శ్రీ విశ్వనాథం విబుధేంద్రమీడే.

2. శివంపురీవాసముదగ్రభాసం
వేదాంతపారంగత ధీవిలాసం
నానా సభా భవ్య సరస్సుహంసం
శ్రీ విశ్వనాథం విబుధేంద్రమీడే.

3. గీర్వాణవాణీసముపాసనాతః
సమ్మోదితస్వీయమనోమనోజ్ఞం
శాంతాంతరంగం రసవత్ప్రసంగం
శ్రీ విశ్వనాథం విబుధేంద్రమీడే.

4. విద్యామహామంత్ర జపైకదీక్షా
దక్షత్వసంభాసితనైజచిత్తం
శుంభద్గజారోహణ సత్ప్రతం తం
శ్రీ విశ్వనాథం విబుధేంద్రమీడే.

5. గేహే నిజే స్థాపిత వేదవిద్యా
పీఠాంతరే దీపిత నైక శిష్యం
తం సాత్త్వికం తాత్త్విక భావజాలం
శ్రీ విశ్వనాథం విబుధేంద్రమీడే.

6. తపః ప్రభావారిత హృత్తమిస్రం
సద్భావనా పావన జీవనాధ్యం
కవిం స్వవైదుష్య విభా రవిం తం
శ్రీ విశ్వనాథం విబుధేంద్రమీడే.



డా. జి.యం. రామశర్మా

మెదకు మండలసాహిత్యపరిషత్తు ... మేధామూర్తి విశ్వనాథులు

అది 1976వ సంవత్సరం. నెలలో తొలి నెలలో వెన్నెల నెలవంక అలా అలా ఆకసాన నల్లని మబ్బులలో సాగుతూ ఉంటే ఇలలో నల్లని తారురోడ్డుపై తెల్లని అంబాసిడరు కారు అలా మెల్లగా పయనిస్తున్నది.

అందులో కూర్చున్న ఐదుగురుమదిలో ఒకే ఆలోచనా లోచనాలు పరిపరివిధాలు. అప్పుడప్పుడు సన్నగా ఏవేవో చిన్నచిన్న మాటలు. సదాశివపేట నుండి సంగారెడ్డికి సరాసరి విఠలేశ్వర మందిరాన ఆ కారు ఆగింది.

దిగినవారు ఒక్కొక్కరు ఒక్కొక్క మార్గంలో దిగ్గజాలు. ఒకరు స్వాతంత్ర్య సమరయోధులు, తొలి తెలుగు శాసనసభ గౌరవసభ్యులైన సాహితీ కస్తూరి కస్తూరి కృష్ణమాచార్యులుగారు. మరొకరు రాజకీయ నాయకులై సదాశివపేట పంచాయితీ సమితి తొలి అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాదులు మంజీర సాహితీ రవళుల వినిపించే కేరవళి రాంరెడ్డి.

షట్‌శాస్త్ర పారంగతులు, అపరమల్లినాథులు, సంస్కృతాంధ్ర భాషా కోవిదులు సమస్త పండిత లోకానికి గౌరవ్యులు, సౌజన్యమూర్తి శాస్త్రుల విశ్వనాథశర్మగారు.

ఉభయభాషా ప్రవీణులు, వాక్చరులు, ప్రముఖ పండితులు అనేకానేక సాహితీ కార్యక్రమాలు నలవోకగా నిర్వహించిన కార్యదక్షులు ముదిగొండ ముదిగొండ ఆంగీరస శర్మగారు.

అందరిలో చిన్నవాడు సాహిత్యాభిలాషకలవాడు, ఉపాధ్యాయ నాయకుడుగా అప్పుడప్పుడే ఎదుగుతున్న కార్యశీలిగా మరీ ముఖ్యగా విశ్వనాథశర్మ గారి అనుంగు అభిమానిగా అందరితో మన్ననలందు కొంటున్న శాస్త్రుల రఘురామశర్మ.

విశ్వవిఖ్యాతమైన వ్యాఖ్యాన చక్రవర్తిగా, కాళిదాసరచనల లోకానికందించిన కోలాచల మల్లినాథుల నివాసమైన మెదకు జిల్లా ప్రాంతంలో అపురూపమైన, సాధికారికమైన సాహితీ సంస్థ అనే దీపికను వెలిగించి తద్వారా మెదకు జిల్లా సాహితీ వైభవాన్ని లోకానికి చాటాలనే సత్సంకల్పం నాటి సమాలోచన.

మెదకుజిల్లాలో నేమి సమస్త భారతావనిలో ప్రముఖ పండితులుగా విరాజిల్లే విద్వన్మణి శాస్త్రుల విశ్వనాథశర్మ గారి నోటి వెంటవెంటనే "మెదకు మండల సాహిత్య పరిషత్తు" అనే సుహ్యన్నామం వెలువడింది.

తెల్లవారింది. విషయం సంగారెడ్డి పట్టణంలోని సాహితీ ప్రియులందరు మందిరానికి చేరుకొన్నారు. మెదకు మండల సాహిత్యపరిసత్తు తొలి సమావేశం పండిత మూర్ధన్యుడైన బ్ర.శ్రీ. శాస్త్రుల విశ్వనాథశర్మ గారి అధ్యక్షతన వందమంది సాహిత్యాభి లాషుల సమక్షంలో సాగింది. కార్యవర్గం ఏర్పాటైంది.



బ్ర.శ్రీ.శాస్త్రుల విశ్వనాథశర్మగారు అధ్యక్షులు, బ్ర.శ్రీ. ముదిగొండ ఆంగీరసశర్మగారు ప్రధాన కార్యదర్శి, శాస్త్రుల రఘురామశర్మ సంచాలకులు, కాండూరి రామాచారి గౌ. మురహరిశర్మ, నర్సింహారావు, రుక్మాభట్ల కృష్ణమూర్తి, విఠల బాలకృష్ణమూర్తి, కోలాచల కృష్ణమూర్తి శర్మ తదితరులు కార్యవర్గ సభ్యులుగా నిర్ణయించ బడినది.

ఈ సమస్త పరిషత్తునకు

గౌరవాధ్యక్షులు శ్రీమాన్ కస్తూరి కృష్ణమాచార్యులు గారు, గౌరవ ఉపాధ్యక్షులు శ్రీ కేశవెల్లి రామిరెడ్డి గారు నియమితులైనారు.

ఈ సంస్థ జిల్లా వ్యాప్తంగా పని చేయాలనే సత్సంకల్పంతో తాలూకా కార్యవర్గాలను నియమించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా సాహితీ కార్యక్రమాలు ప్రారంభమైనాయి.

టేక్మాల్, సంగారెడ్డి, సదాశివపేట, ఝరాసంగమం, జహీరాబాదు, అందోలు, జోన్‌పేట, మెదకు, నిజాంపేట, దుబ్బాక, లచ్చిపేట మున్నగు అనేక ప్రాంతాలలో సాహితీ కార్యక్రమాలు ఘనంగా జరుపబడ్డాయి. తొలి సమావేశంలో తీసికొన్న నిర్ణయం ప్రకారం ప్రతి సమావేశానికి జిల్లా కార్యవర్గం గౌరవాధ్యక్ష ఉపాధ్యక్షులతో సహా తప్పక హాజరయ్యేవారు.

ప్రతి సమావేశం ఆ ప్రాంతంలో జరిగే ఒక జాతరే. ఒక పండుగే. ఉదయాన ఊరేగింపుతో మొదలై శాంతి మంత్రంతో సాయం సమయానికి సమాప్తమయ్యేవి. నర్సాపూర్ తాలూకా అధ్యక్షులుగా శ్రీమాన్ సముద్రాల వెంకటాచార్యులు, కార్యదర్శిగా శాస్త్రుల రఘురామశర్మ (నేను) గరిపల్లి రాములుగుప్త, మద్దూరు వెంకట రాంరెడ్డి, ప్యారక శేషాచారి మొదలైనవారు కార్యవర్గ సభ్యులుగా నియమింపబడినారు. నర్సాపూర్ తాలూకాలోని అనేకానేక గ్రామాలున్నాయి. పెద్దగొట్టిముక్ల, గోమారం, కౌడిపల్లి, కాంసుకుంట, గుమ్మడిదల, జిన్నారం, శివంపేట, నర్సాపూర్‌లలో సాహితీ పండుగలు నిర్వహింపబడ్డాయి. కార్యక్రమస్థలి రంగ వల్లులతో అలంకరింపబడేది. జిల్లా నుండి వచ్చే పెద్దలను మేళతాళాలతో సభాస్థలికి ఊరేగింపుగా తీసుకురావడం జరిగేది. ఒక్కొక్కచో ఉదయాననే గ్రామంలో ప్రభాతభేరీ కార్యక్రమం ఉండేది. ప్రతి కార్యక్రమం ఉదయం సాహిత్య సమావేశం స్థానికుల అర్థమయ్యేరీతిలో ఉనన్యాసాలుండేవి.

మధ్యాహ్నం సామూహిక భోజనాలు తదనంతరం సంస్థ గౌరవ అవధాని గుమ్మనగారి లక్ష్మనరసింహశర్మ అష్టావధానం, కాగానే కవి సమ్మేళనం కార్యక్రమాలుండేవి. ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామీణులతో మమేకమై సాహితీ సభలు జాతర ఉత్సవాలుగా సాగేవి.

ముఖ్యంగా నర్సాపూర్ పట్టణం ఆనాటికి నరసాపురమే. సాహితీ గంధం అంతగా తెలియని ప్రదేశం. అలాంటి చోట అనేక సాహితీ కార్యక్రమాలు జరిగాయి.

'రసతరంగాలు' అనే పుస్తకం జిల్లా కవులందరి కవితల సంకలనంగా నర్సాపూర్ మె.మం.సా. ద్వారా ముద్రింపబడినది. ఆ కార్యక్రమంలో బ్ర.శ్రీ. విశ్వనాథర్మగారు అధ్యక్షత వహించి నారు. బ్ర.శ్రీ. మధురకవి మామిడిపల్లి సాంబయ్య అష్టావధాని గారు అవధానము గావించినారు. రేడియో ఆర్టిస్టు ఉమాపతి బాలాంజనేయశర్మగారి ఉపన్యాసాలు, నల్దీగలక్ష్మీ నర్సింహా చార్యులవారి తాండవ మదనం కావ్యపఠనం మున్నగు అనేక కార్యక్రమాలు నర్సాపూర్ స్థానికంగా జరిగినవి. మెదకు స్థానికంగా జరిగిన తొలగి మెదకు మండల సాహిత్య పరిషత్తు సమావేశం జిల్లాలోనే ఒక అద్భుత కార్య క్రమమని చెప్పవచ్చు.

మెదకున స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా నాటి కార్యక్రమం ప్రారంభమైనది. తొలుదొల్త సాహిత్యో పన్యాసాలు, రెండవ సమావేశం అవధానవేదిక. ఆనాడు అందరి బలవంతమైనకోరికతో బ్ర.శ్రీ. శాస్త్రుల విశ్వనాథ శర్మగారు సంస్కృతాంధ్రలలో ఒకే సమయాన అష్టావధానం నిర్వహించడం సభికుల ఆనందోత్సాహాలకు పండుగయ్యింది. అవధాన కార్యక్రమం తర్వాత కవి సమ్మేళనం. ఆ తర్వాత రాత్రి మెదకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ముదిగొండ ఆంగీర శర్మ గారు రచించి, దర్శకత్వం వహించిన 'ఆంధ్రవైభవం' నాటకం ఆద్యంతం సభికుల కరతాళ ధ్వనులతో మార్మోగింది. కృష్ణదేవరాయలుగా రుక్మాభట్ల కృష్ణమూర్తి నటన అద్భుతం. మురహరిశర్మ లాంటి మేటికవులు అష్టదిగ్గజాలుగా రూపకానికి వన్నె తెచ్చినారు.

ఈ సమస్త కార్యక్రమం ఒంటిచేతితో అద్భుతంగా ఆనందంగా, ఆహ్లాదంగా జరిపించిన మా పెదనానగారు శాస్త్రుల విశ్వనాథశర్మ గారు అభినందనీయులు.

ఈ సభలలో ఒక మహత్తర కార్యక్రమం చెప్పుకోదగినది. ఉదయం ఉపన్యాసానికి వారి సంస్కృతాంధ్ర భాషలలో ఒకే మారు చేసిన అష్టావధానానికి మెదకు మండల సాహిత్య పరిషత్తు శ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ గారివి.

"అభినవ విద్యారణ్య" అనే బిరుదు ప్రదానం గావించి పరిషత్తు ధన్యమైనది. పరిషత్తు తొలి యేడాది పండుగ ప్రథమ వార్షికోత్సవము గజవెల్లిలో నిర్వహించాలని నిర్ణయమైనది. గజవెల్లి జనగాం చంద్రమౌళి, రుక్మాభట్ల కృష్ణమూర్తి గారి అధ్వర్యంలో అనేకులు సహకరించగా రెండు రోజులు పరిషత్తు ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ఆనాటి జిల్లా కలెక్టరు జె. బాపురెడ్డి గారు గొప్పగా సహకరించడమే గాక స్వయంగా రెండురోజులు హాజరైనారు.

బోయిభీమన్న, సి. నారాయణరెడ్డి, శ్రీమాన్ మరింగంటి

శ్రీరంగాచార్యులు లాంటి ఉద్దండ కవి పండితులెందరో ఉపస్థితులై వారి ఉపన్యాసాలతో సభికులనుద్రూత లూగించారు. ఈ సమస్త కార్యక్రమానికి ప్రజ్ఞాపూర్ భూపతిరావుగారి అండదండ లెంతయో ఉపకరించినవి.

ద్వితీయ వార్షికోత్సవములు

ఆనవాయితీగా గజవెల్లి సభలలోనే మరుసటి వార్షికోత్స వాల నిర్ణయం ప్రకారం నర్సాపూర్‌లో జరుప నిశ్చయమైనది.

1978-79 సం॥లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించినది. ఆ సభలలో పరిషత్తు పక్షాన మేము పాల్గొన్నారు.

1979 సం॥లో నర్సాపూర్‌లో జరిగే వార్షికోత్సవాలు 'మెదకు జిల్లా తెలుగు మహాభసభలు' అనుపేర రెండు రోజులు అద్భుతంగా జరుపుట ప్రారంభించాము. నాకన్నివిధాల వెనుక నుండి వెన్నుదన్నుగా మాపెదనానగారు శ్రీ విశ్వనాథశర్మగారి సలహాలు, సూచనలు ఎంతో ఉపకరించాయి. సమస్త కార్యక్రమం ఒంటిచేత్తో ఏకాకిగా చేయవలసి వచ్చింది. ఐనా మొక్కవోని ధైర్యంతో పెదనానగారి ఆశీర్వాదంతో (శా. రఘురామశర్మ) నేను నిర్వహించానని సవినయంగా చెప్పుకోవచ్చు. ఆనాటి కార్యక్రమాలకు తొలుత నాకున్న వైరి రాజకీయవర్గం ఆటంకాలు కల్పించడానికి తీవ్రప్రయత్నాలు చేసినప్పటికి ఎప్పటికప్పుడు వాటిని ఎదుర్కొంటూ ముందుకు సాగనని చెప్పవచ్చు.

నర్సాపూర్ షామియాన దుకాణ దుకారులను బెదిరించి వారు వేయకుండా ఆపే దుష్టప్రయత్నం చేసినప్పటికి సంగారెడ్డి నుండి తెల్లవారేవరకు షామియానాలు తెప్పించి అద్భుతమైన ప్రాంగణాన్ని సిద్ధం చేశాము. గ్రామ పంచాయితీ ప్రాంగణంలో సుమారు వేయిమందికి సభాస్థలి ఏర్పాటైనది. అంగరంగ వైభవమైన వేదిక సిద్ధమైనది. సభా ప్రాంగణానికి నలువైపుల స్వాగత తోరణాలు నిర్మించబడ్డాయి. తూర్పున ప్రధాన ద్వారం కోలాచలమల్లినాథసూరి ద్వారంగా దక్షిణాన పొనగంటి తెల నార్యుని ద్వారంగా ఉత్తరాన యాయవరం రామశాస్త్రి ద్వారంగా నామకరణం చేయబడి అందంగా నిర్మించబడినవి.

ఆనాటి ఉదయం నగర వీథులలో పరిషత్ సభ్యులు గ్రామ పెద్దల సహకారంతో మేళతాళాలతో ఊరేగింపుగా సభా ప్రాంగణం ప్రదేశించడమైనది. వైదిక మంత్రోచ్చారణలతో సభలు ప్రారంభమైనాయి. రెండు రోజులు జరిగిన సభలలో తొలిరోజు జిల్లా అధ్యక్షుల ప్రారంభోపన్యాసము, ప్రధాన కార్యదర్శి నివేదిక, తాలూకా కార్యదర్శి నివేదికలు సమర్పించబడి సభాకార్యక్రమాలు సభికులకు తెలుపబడినవి.

మధ్యాహ్న భోజనానతరం జ్వాలాముఖి గారి ఉపన్యాసం సభికులనుద్రూత లూగించింది. వారి ఉపన్యాసంలో కవిత్వంలో కమ్యూనిజం (సామ్యవాదం), సమసమాజస్థాపనలో కవిత్వం సాధించిన పురోగతి, ప్రపంచ సాహిత్యంలో వామపక్ష భావ వ్యక్తీకరణ మొదలగు అంశాలతో సాగింది. వీరి ఉపన్యాసం చైనా, రష్యాల కమ్యూనిజం సాహిత్యంతోనే ప్రజాహిత్యమన్నట్లు సాగింది.

ఆ సమయంలో నా కోరిక మేరకు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారు "వేదాల్లో సమసమాజం సామ్యవాదం" సమాజ హితం ఉందని సాధికారికంగా, సశాస్త్రీయంగా, సోదాహరణంగా గంటసేపు ఉపన్యసించిరి. అప్పటివరకు మాట్లాడిన జ్వాలాముఖి గారు శాస్త్రిగారి ఉపన్యాసానికి ముగ్ధులై ఇంతటి వైదిక సంస్కృతిని వెలువరించడం శాస్త్రిగారికి భారతీయ వైదిక వాఙ్మయాన్ని ఈ రీతిగా ప్రవచించడం శాస్త్రి గారికే చెల్లిందని వేదికపైనే నమస్కరించడం జరిగింది.

ఆనాటి రాత్రి లలిత సంగీతంతో అప్పుడప్పుడే అడు గిడుతున్న రామాచారి లలిత సంగీత విభావరి. శ్రీమతి అనసూయ కృష్ణమూర్తి గారి కర్నాటక సంగీత కచేరి, సిద్ధిపేట వాస్తవ్యుడు నటరాజ రామక్రిష్ణగారి శిష్యుడు శంకర్ గారి శివతాండవం పేరిణినృత్యం ఆ సభకు ఎంతో వన్నె తెచ్చాయి. పందిళ్లలో పట్టలేనంత జనం సాహిత్య, సంగీత సభలకు సామాన్య జనం అంతగా ఆస్వాదించడం ఒక గొప్ప విజయమే.

రెండవ రోజు ఉదయం గుమ్మనగారి లక్ష్మీనరసింహ శర్మ గారి అష్టావధానం, రుక్మాభట్ల కృష్ణమూర్తి అధ్యక్షతన కవి సమ్మేళనం కార్యక్రమాలు దిగ్విజయంగా జరుపబడ్డాయి. కవి సమ్మేళనంలో సుమారు ఏభైమంది లబ్ధ ప్రతిష్ఠులైన కవులు పాల్గొన్నారు. ఈ సభలకు మా ఆహ్వానాన్ని మన్నించి వివిధ జిల్లాల నుండి కవి పండితులేతెంచినారు. కామారెడ్డి ప్రాచ్య కళాశాల నుండి ప్రిన్సిపాల్‌గారైన తిసుళ్ల వెంకటేశ్వర శర్మ గారితో పాటు అక్కడ ఉపన్యాసకులు అయాచితం నటేశ్వరశర్మ, వాచస్పతి పుండరీకశర్మ, రామస్వామి శాస్త్రి, శంకరవర్మ గారలు వేములవాడ నుండి నందగిరి అనంతరాజశర్మ, తిగుళ్ల శ్రీహరి శర్మ వెంగళాచార్యులు, నిజామాబాదు నుండి గణపతి రామచంద్ర రావు, నంబి శ్రీధరరావు, హైదరాబాదు నుండి కె.వి. సుందరాచార్యులు, వరంగల్లు నుండి భార్గవరామశర్మ

వారి మిత్రులు పాల్గొన్నారు. మెదకు జిఆల్లాలోని సమస్త సాహితీ మూర్ధన్యులు సాహితీ పిపాసులెందరో పాల్గొన్నారు. ఈ సభలకు నాకు పెద్దదిక్కై మార్గదర్శనం చేసినవారు మా పెదనాన్న జిల్లా అధ్యక్షులు శాస్త్రుల విశ్వనాథశర్మ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఆంగీరసశర్మ, కస్తూరి కృష్ణమాచార్యులు, కెరవెల్లి రామిరెడ్డి, యం. వాసుదేవరావు గారలు వారి సహాయ సహకారాలు ఆ సభలకు వన్నె తెచ్చాయి.

ఈ సభ జరిగిన కార్యవర్గ ఎన్నికలలో శాస్త్రుల విశ్వనాథ శర్మ గారు, వయోభారంతో తప్పుకొంటాననగా వారిని పరిషత్ గౌరవాధ్యక్షులు నుండమని ఏకగ్రీవంగా కోరడమైనది. ముదిగొండ ఆంగీరసశర్మగారు జిల్లా అధ్యక్షులుగా, శాస్త్రుల రఘురామశర్మ (నేను) ప్రధాన కార్యదర్శిగా తదితరులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. మరుసటి వార్షికోత్సవాలు జోగిపేటలో జరుపడానికి తీర్మానించబడింది.

తృతీయ వార్షికోత్సవాలు

జోగిపేట అధ్యక్షులు శాస్త్రుల రామనాధశర్మ కార్యదర్శి కోలాచాల కృష్ణమూర్తి గారు ఆధ్వర్యంలో జోగిపేట ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రెండు రోజులు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సభలకు కూడా జిల్లాలోని సమస్త కవి, పండిత మూర్ధన్యులే కాక హైదరాబాదు, నిజామాబాదు నుండి కూడా పండితులు విచ్చేసినారు. సాహిత్యోపన్యాసాలు, అష్టావధానం, కవిసమ్మేళనం కార్యక్రమాలు యధావిధిగా దిగ్విజయంగా జరుపబడినవి.

కోలాచల మల్లినాథ స్మారకసభ

ఒకనాడు శ్రీ జగన్నాథంరావు డిప్యూటి ముఖ్యమంత్రి గారిని కలువడానికి శాసనమండలికి వెళ్లి వారి రాకకోసం నిరీక్షిస్తున్నాను. ఒక ఆజానుభావుడు నుదుటున ఎర్రటితిలకం, ఖద్దరు పంచా, లాల్చీ పై కండువాతోనే నన్ను హాలులోకి రాగా నేను లేచి నిలబడి గౌరవంగా నమస్కరించాను. నా గురించి వారు ప్రశ్నించగా నేను జగన్నాథరావు గారి కోసం వచ్చానని వారిది మా నియోజవకర్గమేనని వారు మా తాతగారికి ఆత్మీయుడని చెప్పి నా పరిచయం చేసికొన్నాను. అప్పుడు వారు తాను భాట్టం శ్రీరామమూర్తి సాంస్కృతిక వ్యవహారాలు శాఖామాత్యుడనని పరిచయం చేసుకొన్నారు. వారితో మాటలతో మల్లినాథసూరి గారి స్వగ్రామము గురించి ప్రస్తావన వచ్చింది. ఆ గ్రామం నేడు కోలాచలంగా పిలువబడుతున్నదని తెల్పి మెదకు మండల సాహిత్యపరిషత్ కార్యక్రమాలు గురించి సంక్షిప్తంగా వివరించాను.

మంత్రిగారు ఆ పుణ్యస్థలాన్నొకమారు దర్శించుకోవాలని కోరడంతో వారి ఆగమనానికి ఏర్పాటు చేతునని చెప్పడంతో నన్ను వెంట తీసికొని రవీంద్రభారతికి వచ్చి ఆశాఖ సంచాలకులు జె.వి. సోమయాజులను పిలిపించుకొని తాను కొల్చారం పర్యటన చేతునని మెదకుజిల్లా కలెక్టరుకు తెలుపమని తన పర్యటన కార్యక్రమమంతా శాస్త్రుల రఘురామశర్మ చూశారని చెప్పిరి. సోమయాజులు గారు నన్ను తన కార్యాలయంలో కూర్చుండబెట్టు కొని నా గురించి వివరాలడిగి మెదకుజిల్లా కలెక్టరు గారితో ఫోన్‌లో మంత్రిగారి పర్యటన గురించి మాట్లాడినారు. నన్ను కలెక్టరును కలువమని కోరినారు.

ఆ సమయంలో మెదకు జిల్లా కలెక్టరు శ్రీమతి గాయత్రి రామచంద్రన్ గారి సంగారెడ్డిలో ఆనాటి సాయంత్రం కలిశాను.



మంత్రిగారి కార్యక్రమం గురించి వివరించాను. సమస్త కార్యభార్యం నాపై వేసి తగిన వసతుల సమకూర్తునని తెల్పినారు. రెండే రెండు రోజులలో మంత్రిగారి పర్యటన.

ఉదయమే బయలుదేరి కొల్చారంలో సర్పంచ్ రామ చంద్రం, వారి అన్న పటేల్ వెంకట కిష్టయ్యలను కలిసి ప్రోగ్రాం గురించి చెప్పి కొలాచల మల్లినాథ సూరివంశస్థుల శ్రీ కోలాచల వెంకట క్రిష్ణగారు జోగిపేటలో ఉద్యోగం చేస్తుంటే పిలిపించి వారి జీర్ణ గృహమునకు సున్నాలు జూజులు వేయించి ముగ్గులతో అందంగా అలంకరించమని చెప్పి అక్కడినుండి శివంపేటకు వచ్చి జిల్లా అధ్యక్షులైన విశ్వనాథశర్మ గారితో తమ అధ్యక్షతన మంత్రిగారి పర్యటన కార్యక్రమం జరుగునని తెలిపి పోతారెడ్డి గ్రామానికి చేరుకొని గుమ్మనగారి లక్ష్మినరసింహశర్మ గారిని అష్టావధానానికి ఆహ్వానించి రాత్రి వరకు సిద్ధిపేటకు చేరి కాపు రాజయ్యగారిని కలిసి మల్లినాధసూరి ఊహాచిత్రాన్ని తెల్లవారే వరకు సిద్ధం చేయించుకొని కొల్చారం చేరుకొన్నారు.

21.11.81 రోజు సాయంత్రం 4.00 గం॥ మంత్రిగారు కోల్చారం విచ్చేశారు. డప్పుకొమ్ముల, మంగళ వాయిద్యాలతో సుమారు వేయిమందితో కొల్చారం బస్సు స్టాండుతో (సమారు కిలోమీటరు) మంత్రిగారిని సాదరంగా ఆహ్వానించి ఊరేగింపుతో కోలాచలం వారి స్వగృహానికి తీసికొనిపోయాయి. అక్కడ సూరిగారి ఊహాచిత్రానికి మంత్రిగారి చేతులమీదుగా చిత్రా విష్కరణ దీప ప్రజ్వలన గావించబడినది. మంత్రిగారు చిత్రా విష్కరణ తర్వాత సాష్టాంగ దండప్రణామం గావించి అక్కడి మట్టిని తిలకంగా దిద్దుకొన్నారు.

అక్కడి నుండి ఊరి వెలుపల ఉన్నత పాఠశాల ఆవరణలో అందంగా అలంకరించిన వేదికకు కూరుకొన్నాయి.

బ్ర.శ్రీ. శాస్త్రుల విశ్వనాథశర్మ గారి సభ అధ్యక్షతన శ్రీ భట్టాం శ్రీరామమూర్తి మంత్రిగారు ముఖ్య అతిథులుగా కలెక్టరు గారి స్వాగతోపన్యాసంతో సభ ప్రారంభమైనది. గుమ్మనగారి అష్టావధానము, ముఖ్య అతిథిగారి ప్రసంగం అధ్యక్షోపన్యాసాలు తర్వాత నేను ఉపన్యసిస్తూ ఈ గ్రామంలో కోలాచల మల్లినాథ పీఠం పేర సంస్కృత విద్యాపీఠం ఏర్పాటు చేయాలని వారి గృహాన్ని సూరి స్మారకస్థలిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరగా మంత్రిగారు ఆ గృహాన్ని వెల చెల్లించి ప్రభుత్వం స్థలిగా స్వాధీనం చేసుకొంటుందని, సంస్కృత విద్యాపీఠానికి తమవంతు సాయమందిస్తానని సభాముఖంగా వాగ్దానం చేశారు. కొద్దిపాటి నాశ్రమతో ఆ యిల్లుకు ప్రభుత్వం ముప్పదివేల రూపాయలు మంజూరి చేయగా అట్టిడబ్బు కోలాచల వెంకట కృష్ణశర్మ గారికి ఇప్పించటం జరిగింది. కలెక్టరుగారు మాట్లాడుతూ నన్నా సభకు పరిచయం చేస్తూ, ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఇంత స్వల్ప వ్యవధి రెండురోజులలో ఒంటి చేత్తో నిర్వహించి నందులకు అనేక విధాలుగా నాకు ధన్యవాదాలు తెల్పడం గర్వంగా అనిపించింది.

కాలానికి తొందరెక్కువ మార్పులూ సహజమే. ప్రభుత్వం మారింది. మంత్రి మారారు. సంస్కృత విద్యాపీఠం కోసం నాకు చేతనైనంత శ్రమించాను. కాలం కలిసిరాలేదు. ఈనాటికి కొందరి పెద్దల నోళ్లలో పీఠం నానుతూనే ఉంది. సందర్భం కలిసివస్తే సమయం ఆసన్నమైతే ప్రభుత్వ సాంస్కృతిక శాఖ అనుకూలిస్తే కోలాచల మల్లినాథపీఠం ఎన్నడైనా ఏర్పడాలని ప్రగాఢ వాంఛ.

ఈ సమస్త కార్యక్రమము మెదకు మండల సాహిత్య పరిషత్తు బ్యానర్‌పైననే ఘనంగా నిర్వహింపబడిందని సగర్వంగా ప్రకటించనైనది. బ్ర.శ్రీ. శాస్త్రుల విశ్వనాథశర్మ గారి షష్ట్యబ్ధి ఉత్సవం శివంపేటలో సవైదికంగా సశాస్త్రీయంగా మూడు రోజులు జరిగినవి.

ఆ ఉత్సవాలలో మెదకు మండల సాహిత్య పరిషత్తు సభ్యులనేకులు పాల్గొన్నారు. ముదిగొండ ఆంగీరస శర్మగారు ప్రధాన కార్యదర్శిగా నేను తదితర పెద్దల సహృదయుల ఆలోచనమేరకు ఆ షష్ట్యబ్ధి ఉత్సవాలలో శాస్త్రిగారిపేర షష్ట్యబ్ధి ఉత్సవ సంచిక ముద్రించి ఆవిష్కరించడం మెదకు మండల సాహిత్య పరిషత్తు శాస్త్రి గారు పరిషత్తుకు చేసిన సేవలకు కృతజ్ఞతగా భావించినట్లైనది.

ఇంకా అనేకానేక కార్యక్రమాలు మరచిపోయానని మనస్సు చెపుతుంది. ఏదైతేనేం మెదకుజిఆల్లాలో ఒక సాహితీ సంస్థ జాజ్వల్యమానంగా రాష్ట్రంలోనే ఒకగొప్ప సంస్థగా కీర్తి గడించింది. కాలం గడిచిన కొద్ది మార్పులు సహజమే పరిషత్ భవనానికి మూల స్థంభాలైన లబ్ధ ప్రతిష్ఠులు నలువురు ఒక్కొక్కరు కీర్తిశేషులైనారు.

తొలుత కస్తూరివారు సాహితీ కస్తూరి వాసనల మిగిల్చి కీర్తిశేషులుగా, కొంతకాలానికి విశ్వనాథులు వినీలాకాశ విశ్వంలో సాహితీ ప్రచారానికి బ్రహ్మలీనులైనారు. అంగీరసులు అంతలో కనుమరుగైనారు. కెరవెల్లివారు సాహితీ మంజూర రవళుల మిగిల్చి స్వర్గస్థులైనారు.

అద్భుతమైన సాహితీ కార్యక్రమాలు మెదకు జిల్లా వ్యాప్తంగా జరిపి తెలంగాణ ప్రాంతంలో ఒక వెలుగు వెలిగిన మెదకు మండల సాహిత్య పరిషత్తు తర్వాతి తరాలకు మార్గదర్శకమై యువసాహితీ వేత్తల నెందరనో క్రియాశీలురుగా చేసినదని చెప్పవచ్చు.

స్మృత్యంజలి

శ్రీ విద్యాపరదేవతార్చన విధి శ్రీకారమంత్రోజ్వల
ప్రావీణ్యప్రబల ప్రభావ విలసత్ ప్రాధాన్యభాష్యమ్ములన్
ధీవిన్యాసవికాసమానసులకే దీపింపభాషించగాన్
ఆవిజ్ఞానప్రశస్తి గొల్చెదము నార్యా విశ్వనాథేశ్వరా.

ఒక మహనీయ యోగిపరమోన్నత వైదిక పోషణమ్మునన్
ఒక మహనీయభోగి మహిమోన్నత బంధు సమాదరమ్మునన్
ఒక పరమార్థత్యాగి వినయోన్నతులౌతన ఛాత్రులందునన్
సకల కలాభిలాషివర శాస్త్రుల వంశజ విశ్వనాథుడే.

అతని నుతింపశక్యమె అనంతుని తమ్ముడు నాదరమ్మునన్
అతిథుల నాదరించుతరియామె సుతుండన అన్నపూర్ణ పూర్ణకున్
ఇతరుల సోర్చు ప్రక్రియల నీతడెపో అనసూయభర్త నా
సతత దయార్ద్రభావమున శాంతుడుదాంతుడు విశ్వనాథుడే.

సామాన్యుండటె మాదువంశమునకే స్వర్ణప్రభాదీప్తియౌ
సామామ్నాయవిశేషధీవిభవసచ్ఛాస్త్రీయపారంగుడై
శ్రీమాతాకరుణాంతరంగ విభవ శ్రీనిత్య సంతోషియై
ఆ మూలాగ్రదయార్ద్ర మానసుడనౌరా విశ్వనాథుండహో.

శ్రీవిద్యావిలసత్ ప్రపూర్ణసతతశ్రీమాతృసంసేవ్యతన్
ధీవిజ్ఞానసవైదికాంతరితసద్వేదాంతమీమాంస
ప్ర జ్ఞావైశేషికభావనాస్ఫురితసచ్ఛాస్త్రార్థప్రావీణ్యతన్
మావంశమ్మునకాణిముత్యముగదామావిశ్వనాథుండిటన్.



శాస్త్రుల రఘురామశర్మ

ఉభయభాషాప్రవీణ, శిరోమణి శ్రీ శాస్త్రుల విశ్వనాథశర్మ గురుదేవులకు భక్తిపూర్వకముగా సమర్పించిన పంచ పద్యపద్మములు

1. ఉ ॥ శస్త్రము మొక్కవోయె విలసన్నిశితమ్ముగు
మీ మనీషకున్
శాస్త్రము మిమ్ముజేరె కడుచారువిభూషణ
మౌచు, నింక బ్ర
హ్మాస్త్రము లజ్జనొందె భవదంచిత నాదపు
రీతిగాంచి, ఓ
శాస్త్రుల విశ్వనాథ : మిము సన్నుతి సేయగ
నాకు శక్యమే ॥

2. ఉ ॥ సంస్కృతభాష మీ హృదయ సాగర
సీమనుజేరె వెల్లువై
సంస్కృతి పుట్టినిల్లయి ప్రశస్తగతిం
దనరారె మీయెడన్
పుంస్కృతవాణివీవు పరిపూర్ణత నొందిన
జ్ఞాని వీవెగా,
సంస్కృతు లొదురయ్య తమ సన్నిధి
జేరిన నెట్టివారలున్ ॥

3. ఉ ॥ మహిత సాహిత్య, పూర్వ మీమాంసలందు
వ్యాకరణ, వేద, వేదాంత పథములందు
అనుపమమైన పాండితి అబ్బె నీకు
కోవిద బుధాగ్రగణ్య: మద్గురువరేణ్య :

4. ఉ ॥ మిమ్ము వినుతి సేయ మీయంత పాండితి
గలుగు వాడు తగును గాని నేను
చాలకుండ, నెట్లు భవదీయ మస్తిష్క
వైభవమ్ము పొగడవచ్చు? నాకు ॥

5. ఉ ॥ భాసుర భూరిమానస : విభాసిత
పాండితిగల్గు భూసురా
గ్రేసర కేసరీ!! కనికరించిన నా యెడ రాగవార్ధివై
కౌసుమ సౌరభంబువలె కావ్య జగత్తున తేలిపోయి.
భాషాసతి కంఠమందు: నొక చంపకమాలిక
వేయకుందునే?

శిష్య పరమాణువు, వెంకట్‌రెడ్డి

చక్షుష్మతీ మహావిద్య

శ్రీ విశ్వనాథం వన్దేఽహం శివంపేట నివాసినం వేదశాస్త్ర ప్రవక్తారం శ్రీ విద్యోపాసకం శివం

శ్రీవిద్య యనగా ఆత్మవిద్యయే. లలితా సహస్రంలో పరమేశ్వరి అనగా నిర్గుణ పరబ్రహ్మయే. వేదాంత వేద్యమైన ఉపనిషత్ ప్రతిపాద్యమైన పరబ్రహ్మయే పరదేవత లలితా పరా భట్టారిక. ఈవిడ పరమేశ్వరునికి అభిన్నురాలు. పరమేశ్వరుని యొక్క జగన్నిర్మాణ శక్తి లలితా పరమేశ్వరియైననూ వీరిద్దరూ శివ శక్తులు. వేరు కాదు. జగత్తు యొక్క సృష్టి స్థితి లయాదులు చేయడానికి వీరిద్దరుగా కనపడుతూ ఉన్ననూ వీరిద్దరూ ఒకటే. ఆ ఏకస్వరూపమే అనగా శ్రీ శివాశివ శక్త్యైక్య రూపిణీ లలితాంబికా అని లలితా సహస్రంలో ఉన్నట్టుగా "శివశక్త్యైక్య రూపిణియే లలితా పరాంబిక. ఆ జగన్మాతను ఉపాసించే విద్యయే శ్రీవిద్య.

వేదంలో చెప్పబడినటువంటి మంత్ర ఉపాసనలు అన్నియూ శ్రీవిద్యలోకి అన్వయింపబడతాయి. వేదంలో ప్రధాన దేవత అయిన సూర్యభగవానుడు జగత్తుకు అంతటికీ వెలుతురు ప్రసాదిస్తున్నాడు. వేదంలో సూర్యుడు ప్రధాన దేవతగా పుం రూపంలో ఎలాగైతే చెప్పబడుతూ ఉన్నాడో, శ్రీవిద్యలో ఆ పరబ్రహ్మమే స్త్రీ రూపంలో లలితాంబికగా చెప్పబడుతోంది. ఎలాగైతే దీపానికి కాంతి వేరుగా ఉండదో సూర్యునికి సూర్యుని యొక్క కిరణాలు వేరుగా ఉండవో ఆ విధంగా బిందు మధ్యంలో ఆసీనురాలైనటువంటి లలితా పరమేశ్వరికి మొత్తం శ్రీ చక్రం అంతా వ్యాపించినటువంటి దేవతలకు భేదం లేదు. ఆ మూల రూపంలో ఉన్న లలితా పరమేశ్వరి విభూతియే ఇంతమంది శ్రీ చక్రపరివార దేవతా మూర్తులుగా వ్యాపించింది. వాళ్ళే ఆ శ్రీచక్రంలో వివిధ స్థానాలకు అధిదేవతలుగా ఉన్నారు. శ్రీ చక్రపరంగా ఇలా మనకు తెలుస్తోంది.

అలాగే మనలో హృదయాంతరాళంలో దహరాకాశంలో మన శరీరానికి ఇంద్రియాలకి వెలుగును ప్రసాదిస్తూ చైతన్య రూపిణిగా ప్రతి ఒక్కరిలో మనలో అమ్మవారు ఉన్నారు. అమ్మవారు హృదయంలో ఉండగా ఆమెయొక్క కిరణాలు మనలోని ఇంద్రియములకు వివిధములైన శక్తిని వివిధములైన దేవతా రూపాలలో షట్ చక్రముల ద్వారా శక్తిని ఇస్తున్నారు.

ఆ విధంగా మనలో కంటికి వెలుగును ఇచ్చే అధిదేవతగా చక్షుష్మతీ అమ్మవారు శ్రీవిద్యలో చెప్పబడుతున్నారు. శ్రీ విద్యలో ఈ అంశం 'రశ్మిమాలా' ప్రకరణంలో "చాక్షుష్మతీవిద్య" "దివ్యదృష్టి ప్రదా" అనియూ "దూరదృష్టి ప్రదా" అనే ఫలితాలను ఇచ్చే విద్యగా ఉపాసించబడుతున్నది. ఈ అమ్మవారు ఎవరో కాదు లలితా పరమేశ్వరికి అభిన్నురాలే. ఎలాగైతే "సూర్య ఆత్మా జగతః" అని వేదంలో సకలజీవులకు ఆత్మగా ఉన్నాడో అదే సూర్యుడు కంటికి అధిపతిగా ఉన్నాడు. అపుడు వేర్వేరు సూర్యులు కాదు. ఇద్దరూ ఒకటే. అలాగే ఎవరైతే మన ఆత్మకు ఏ లలితా పరమేశ్వరి అయితే ఆత్మగా ఉన్నదో మన కంటికి చక్షుష్మతీ అమ్మవారిగా ఉన్నారు. ఆ విధంగా చాక్షుష్మతీ విద్య చాలా ప్రశస్తమైనది. ఈ అమ్మ వారిని ఉపాసన చేస్తే కనుక నేత్రములకు దృష్టితో పాటు బుద్ధికి కూడా దివ్యదృష్టి యోగము కలుగును అనే విషయం చాక్షుషోపనిషత్తు ద్వారా తెలుస్తోంది. ఆ అమ్మవారు మన కంటి గుడ్డు మధ్యలో బిందువులో సింహాసనం వేసుకొని కూర్చున్నారు కనుక ఆ శక్తి చేత మనం చూడ కలుగుతున్నాము కానీ ఆ చాక్షుష్మతీ అమ్మవారి దయలేనిచో చూడలేము. ఆ విధంగా సకల జీవులు చూడడానికి ఆమెయే కారణం అవుతున్నా కూడా మనం తెలుసు కోలేకపోతున్నాము. ఆ శక్తిని తెలుసుకొని కంటి మధ్యలో కనబడుటకు కారణమవుతూ అధిష్ఠాతగా ఎవరైతే ఈ చాక్షుష్మతీ అమ్మవారు ఉన్నారో ఆ అమ్మవారిని ఉపాసించినట్లైతే చక్కటి నేత్ర శక్తిని పొందవచ్చు. అలాగే ఈ ఫలశ్రుతి ఆధారంగా చూపు సరిగ్గా లేనివాళ్ళు నేత్ర రోగములచే బాధపడుతున్నవారు నేత్ర సంబంధ వ్యాధుల నుండి విముక్తులు అగుటయే గాక దివ్యదృష్టి కూడా ఏర్పడుతుంది. దివ్యదృష్టి లేదా దూరదృష్టి అనగా భూత భవిష్యత్ వర్తమానములు అనే స్థూల ప్రపంచ దృష్టి కాకుండా సూక్ష్మ ప్రపంచ దృష్టి అని అర్థం కూడా ఉంది. ఈ రెండు శక్తులూ చాక్షుష్మతీ విద్య వల్ల లభిస్తాయి. ఈ అమ్మవారిని ఉపాసకులు దర్శించిన విధమును చాక్షుషోపనిషత్తులోని రహస్య రూపంలో అందించినట్లుగా అర్థం అవుతుంది. ఇక్కడ దృష్టి అనగా జ్ఞానమే. ఈ అమ్మవారు జ్ఞానరూపిణి కూడా. ఎందుకంటే ఒక వస్తువును కంటితో దర్శించినపుడు బుద్ధితో కూడా దర్శిస్తాము అలా తెలుసుకోవడమే దర్శనం. మనం ఏదైతే ఆలోచనను బుద్ధితో విచారణ చేసి ఒక వస్తువును బుద్ధిలో ఊహించుకుంటామో



అలాగే మన ఎదురుగా ఉన్న వస్తువును కంటితో చూస్తాము. బుద్ధితో ఊహించుకున్న వస్తువు కంటికి కనిపించినట్లుగా బుద్ధికి దర్శనం చేయిస్తుంది. ఈ ఆలోచన శక్తియే చాక్షుష్మతీ విద్య. మన కంటికి అధినేత్రి కూడా చాక్షుష్మతియే. ఈ విధంగా శ్లోకమంత్రాన్ని గమనిస్తే –

"చక్షుస్తేజోమయం పుష్పం కందుకం బిభ్రతీం కరైః
రౌప్య సింహాసనారూఢాం దేవీం చక్షుష్మతీం భజే"

ఈ ధ్యాన శ్లోకంలో ఉపనిషత్తులోని మంత్రశక్తిని నిబిడీకృతం చేసినారు. దర్శించి ధ్యానిస్తూ వర్ణించారు. తేజోమయమయిన పుష్పం మరియు బంతిని కూడా ధరించి యున్నారు. పుష్పం దేనిని సూచిస్తోంది. అంటే చక్కటి విభజించబడిన కళ్ళను సూచిస్తోంది. మనం నిద్రపోయి నపుడు కళ్ళు మూసుకు పోయి ఉండుట కనిపించక పోవుట అచేతనస్థితి ఇవన్నీ అజ్ఞానానికి ప్రతీకలు. చక్కటి వికసించియున్న నేత్రములు జ్ఞానానికి ప్రకాశానికి చూడగలిగే శక్తికి ప్రతీకలు. కందుకం అనగా బంతి ఎటువైపు ఐనా వెళ్ళగలదు అన్ని వైపులా దృష్టి సారించగలదు. ఆ విధంగా నలుమూలలా చూడలిగే శక్తి కందుకం అనగా బంతికి ఉన్నది. అలాగే విశ్వంలో ఉన్న వివిధ విజ్ఞానాన్ని అంతా దర్శించగలిగే శక్తి ఈ అమ్మవారి చేతిలో ఉన్న కందుకం ద్వారా తెలుస్తోంది. అటువంటి రెండు చేతులలో పుష్పమును, బంతినీ పట్టుకొని రౌప్య సింహాసనారూఢాం అన్నారు అంటే వెండి. వెలుగును ప్రకాశిస్తూ ఉండే సింహాసనం మీద కూర్చుని ఉంది. వెండి సింహాసనం తెల్లటి కాంతికి ప్రతీక. ఈ తెల్లటి కాంతి మన ప్రకాశాన్ని సూచిస్తోంది. తేజోమయం అనగా వెలుగును ఇచ్చే పుష్పాన్ని, అంతటా అన్ని వైపులా చూగలిగితే బంతిని, సింహాసనము ప్రకాశాన్ని సూచిస్తున్నాయి. విశాలత్వాన్ని సూచిస్తున్నాయి. వివిధత్వాన్ని సూచిస్తున్నాయి. దివ్యదృష్టి అనగా ఒకే సమయంలో వివిధమైన సన్నివేశాలను, సంఘటనలను చూడగలుగుట వివిధములైన జ్ఞానాన్ని పొందగలుగుట. వివిధములైన ఊహలను చేయగలుగుట. అలాగే మనం కంటితో చూస్తున్న సమయంలో కొందరు ఎక్కువ గ్రహణశక్తితో చూస్తూ ఉన్నత గూఢ వ్యవస్థను పరిశీలనచేస్తూ రక్షిస్తూంటారు. వారికి నేత్రపరమైన శక్తి బుద్ధిపరమైన శక్తి ఎక్కువగా ఉండటం వల్ల వారు ఆ వ్యవస్థకు అధిపతులు అవుతున్నారు. ఇటువంటి యోగం ఈ అమ్మవారి అనుగ్రహం వల్ల ఏర్పడుతుంది. త్రికాలజ్ఞానము ఏర్పడుతుంది. సూక్ష్మజ్ఞానము కలుగుతుంది. వేదంలో సూర్యుడు ఎలాగో శ్రీవిద్యలో అమ్మవారు ఒకటే. ఒక సూర్యుడిని చూచుట కష్టం అందువలన లలితా సహస్రంలో చెప్పినట్టు "ఉద్యత్భాను సహస్రాభా" వేయి సూర్యకాంతులతో విలసిల్లుతున్న లలితా పరాభట్టారిక యొక్క అనుగ్రహం ద్వారా చాక్షుష్మతీ విద్య ఉపాసించి సూర్య అనుగ్రహంతో ఆరోగ్యంగా జీవిద్దాము. మహర్షులు దర్శించిన మంత్రము ఉపాసక గురుపరంపర ద్వారా పొంది లోక కళ్యాణకారకమైన జీవన పరంపరను అందిద్దాము. పశ్యేమ, జీవేమ, నందామ, మోదామ, భవామ, శృణవామ, ప్రబ్రవామ అజీతాస్యామ.

సూర్యాక్షి తేజసే నమః – దేవీం చక్షుష్మతీం భజే



వేలేటి సిద్ధరామేశ్వర శర్మ
శ్రీ శృంగేరి జగద్గురు భారతీ తీర్థ పురస్కార గ్రహీత
ద్వివేది, సిద్ధిపేట

బ్రహ్మీభూత
బ్రా॥శ్రీ॥ గోడా వేంకటేశ్వర శాస్త్రి గారు
అమృతానందనాథ గారి శిష్యులు, మదరాసు

శ్రీరస్తు శ్రీయాదాద్రీశాయనమః విజయోస్తు

అస్మద్ గురుభ్యోనమః

శ్రీ బ్రహ్మలీన అపర వ్యాసమూర్తులగు

శ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురుదేవుల పాదారవింద సన్నిధికి

సభక్తికముగా ప్రణామ పూర్వకముగా

వ్యాసరూప అక్షరాంజలి సమర్పణ

శ్రీరాగము - ఆదితాళము

ప ॥ శ్రీ విశ్వనాథ గురో వందనం

అ ॥ శివపురసదనా భవ హరణ గురో ॥ శ్రీ ॥

చ ॥ హే పావనచరితాఽగతిక గతే ।
తాపత్రయదూర మహా సుమతే ।
స్థాపిత వేదవిద్యాపీఠపతే ।
దీపిత శ్రోత్రియ శిష్యజన తతే ॥ ॥ శ్రీ ॥

చ ॥ శ్రీకరపాత్రీయతి సేవక గురో ।
శోకమోహాఽది వినాశకర గురో ।
వ్యాకరణాఽదివేదాంఽగనిపుణగురో ।
స్వీకురు కృపయా మంగళకర గురో ॥

శ్లో ॥ శ్రీశ్రీశ్రీ కరపాత్రి సంయమిపద ద్వంద్వైక సేవా ధనం
సుజ్ఞాన ప్రదవేదశాస్త్రయుత విద్యాపీఠ సంస్థాపినం
సేవేశాస్త్రుల వంశవార్ధి శశినంవేదాంగ సంవేదినం
స్వాఽచార్యం హృది విశ్వనాధ గురుదేవం
బ్రహ్మలీనం ఘనం॥

సీ ॥ శ్రీ విశ్వనాథుని శివపుర వాసుని
గురుదేవుని మదిని గొలుతు నెపుడు
వేదవేదాంగ సంవేదియై వెలుగొందు
బ్రహ్మలీనగురుని ప్రస్తుతింతు
శాస్త్ర చర్చలయందు స్పష్ట నిర్ణయముల
ప్రకటించు గురునకున్ ప్రణతి జేతు
భాస్వదాయుర్వేద వైద్యవిద్యావ్యాప్తి
గావించిన గురుని గౌరవింతు.

గీ ॥ జనహితము గోరి శిష్యవా త్సల్యమొదవ
ఇంట వేదవిద్యాపీఠ మేర్పరచుచు
పరమభారతావనిలోన వాసిగాంచి
దీవెనలొసంగు గురుమూర్తి సేవజేతు.

స్వీయానుబంధము - శిష్యవాత్సల్యము

శ్రీ బ్రహ్మలీన శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురువులచే నిర్వహింప బడుతున్నటువంటి "ఆంధ్రప్రదేశీయ పురోహిత (శివంపేట) బ్రాహ్మణ వేదవిద్యాపీఠము" అను పేరెన్నిక గన్న గురుకుల పాఠశాలలో క్రీ॥శ॥ 11.8.1979లో అధ్యయనము కొరకు మా గౌరీభట్ల రాధాకృష్ణమూర్తి అన్నగారు నన్ను చేర్పించారు.

ఆనాటి నుండి శ్రీ గురువుగారి అనుమతి మేరకు పూర్వ విద్యార్థి బృందముతో పాటు వైదికవిద్య (స్మార్తము)లోని విశేష ప్రమాణ సూత్రములను, కారికలను పఠిస్తూ లోగా ఇంటివద్ద అభ్యసింపబడిన పంచదశకర్మలకు సంబంధించిన గృహ్య సూత్రములను ఆవృత్తి చేస్తూ భాద్రపద శు॥ చతుర్థి నుండి ఇదే శివంపేట గ్రామములోనే శ్రీ గణేశ నవరాత్ర పూజావిధులను, హవనాదికమును విద్యార్థులము అందరము కలిసి నిర్వర్తించుట జరిగినది.

శ్రీ ప.ప. బ్రహ్మీభూత బ్రహ్మానందతీర్థస్వామి వారికి పాదాభివందనమాచరిస్తూ పూర్వాశ్రమ నామధేయులగు శ్రీ మాడుగుల మాణిక్యసోమయాజుల గురువుగారి వైదిక స్మార్త సూచనలను సూత్ర వ్యాఖ్యానములను వింటూ ఆనందిస్తూ సదాచార నియమనిష్ఠల గూర్చి తెలిపిన సమయములో వారి ప్రబోధానుసారము పాటించేవాడను.

ఒకసారి శ్రీశాస్త్రి గురువుగారు ఉస్మానియా యూనివర్శిటీ సంస్కృత ఎంట్రెన్స్ పుస్తకములు చదివి ఉత్తీర్ణుడవు కమ్ము అని ఆదేశించియున్నారు. వారి సూచన మేరకు పూర్వ విద్యార్థి బృందముతో పాటుగా పాఠ్య పుస్తకములలోని అంశములను బాగా



చదువుకొని "మే" నెలలో పరీక్ష వ్రాసి సంస్కృత ఎంట్రెన్స్ పరీక్షలో ఉత్తీర్ణత నొందియున్నారు. మరియు పి.డి.సి. మొదటి సంవత్సరము పరీక్ష కూడా వ్రాసియున్నాను.

అటు పిమ్మట శ్రీ శాస్త్రి గురుదేవులుగారు స్వీయ శిష్య వాత్సల్యము ఇనుమడింపగా ఏరా ॥

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి నలుగురు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది. అందులో నీవు ఒకడవు నీకు సంబంధించిన వస్తువులు తెచ్చుకుంటూ మీ వాళ్లకు చెప్పిరా!

బెంగుళూరు శంకర మఠమందు వేదాంత (ప్రస్థానత్రయము) శాస్త్రాధ్యయనము చేయుటకై నిర్దేశించినారు. ఈ విషయమును మా అన్నయ్యగారికి చెప్పగానే వారు గురువుగారి వద్దకు వచ్చి అయ్యా!

మా తమ్ముడికి (3) అవరోధములు కలవు. (1) మాతా పితృసేవ, (2) గృహస్థాశ్రమ ధర్మము, (3) ఆర్థిక ప్రతికూలము. పై మూడు అవరోధముల వలన రావడము కష్టసాధ్యము అనుటతో శ్రీ శాస్త్రుల గురువుగారు కన్నెర్ర చేసి –

1) మాతాపితృసేవకై పై నలుగురు అన్నలు ఉన్నారు కదా! వారు సేవించలేరా! కానిచో అదే శంకర మఠములో జననీ జనకులకు భోజన వసతి సదుపాయములు కల్పిస్తాను.

2) గృహస్థాశ్రమ విషయములో వీరికి ప్రత్యేక వసతి (గది) ఏర్పరుస్తాను.

3) ఆర్థికాంశములో వీలైనంత వరకు ఉచిత భోజన వసతులు కల్పిస్తూ అవసరములకు తగినట్లుగా వ్యయభాగము నేను భరిస్తాను.

ఇంతటి అపరిమిత శిష్యవాత్సల్యముతో చెప్పినను మా అన్నగారు నిరాకరించుటచే – "బాలకులకు పాలకులు" సరిగా లేనందున నీకీ దుస్థితి అని నన్ను చూసి జాలిపడినారు. ఇంతటి ఔన్నత్యము, ఔదార్యము శిష్యవాత్సల్యము గల గురువుగారికి గురువుగారే సాటి.

ఈ వేదవిద్యాపీఠములో శ్రీ శాస్త్రి గురువుగారు, శ్రీ సోమ యాజులు గురువుగారు, పెద్దపల్లి రాజలింగ శాస్త్రిగారు మొ॥ పెద్దల సమక్షములో వసంత నవరాత్రోత్సవాలలోనే క్రీ॥శ॥ 1983 సం॥లో స్మార్తరత్న పరీక్ష ఇచ్చి ఉత్తీర్ణత నొందియున్నాను. 1985లో స్మార్తరత్న పరీక్షకు సంబంధించిన యోగ్యతాపత్రమును శ్రీ శాస్త్రి గురువుగారు నాకు ఇచ్చియున్నారు.

అట్టి యోగ్యతా పత్రము ఆధారముగా శ్రీ యాదగిరి లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానములో ది. 21-10-1985లో పురోహితునిగా నియమింపబడియున్నాను.

దీనికి ముందు ది. 8.8.1981 సం॥ నుండి దినసరి వేతనముపై పురోహిత విధులు ఈ దేవస్థానములో చేసియున్నాను.

దేవాదాయ ధర్మాదాయ శాఖాపరమైన అర్చక ప్రవేశ, వర, ప్రవర పరీక్షలలో ఉత్తీర్ణత నొంది క్రమముగా

R.A. క్యాడర్‌లో నియామకము, L.D. క్యాడర్‌లో పదోన్నతి, U.D. క్యాడర్‌లో పదోన్నతి, Sup. క్యాడర్‌లో పదోన్నతి, AC క్యాడర్‌లో పదోన్నతి, DC క్యాడర్‌లో పదోన్నతి.

ఈ ఉద్యోగరీత్యా (పురోహిత వృత్తి) స్వధర్మ సంరక్షణకు పెద్ద దేవస్థానము యొక్క గుర్తింపు లభించుటకు బ్ర॥శ్రీ॥ బ్రహ్మలీన శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురువుగారి పరిపూర్ణమైన దివ్యాశీరను గ్రహబలమనియు శ్రీ గురువుగారి శతజయంత్యుత్సవ సేవావిధిలో నిర్వాహక బృందము యొక్క అమూల్య సౌజన్యమని భావించుచు శ్రీ గురువుగారి శతజయంత్యుత్సవ సమాప నోత్సవములో పాల్గొను మహాభాగ్యము కలిగినందులకు కృతజ్ఞతా పూర్వక పాదాభి వందనములు సమర్పిస్తూ ...



భవదీయుడు

గౌరీభట్ల సత్యనారాయణశర్మ

శ్రీ ల.నృ.స్వా.యాదగిరి దేవస్థాన ప్రధాన పురోహితులు

సంస్కృతము ఎం.ఎ.

"మూర్తీభవించిన బహుముఖ ప్రజ్ఞాశాలి : శాస్త్రుల విశ్వనాథశాస్త్రి"

భారతావని కర్మభూమి. అనాదిగా ఎందరో మహనీయులు ఈ కర్మభూమిలో కారణజన్ములై జన్మించారు. ప్రతి మనిషి జన్మకు ఒక పరమార్థం ఉందని భావించే ఈ సనాతన దేశంలో, ధర్మ సంరక్షణకై నడుం బిగించి, వేదశాస్త్రాల పరిరక్షణకు, పరివ్యాప్తికి, తమ జీవితాన్ని అంకితం చేసి అమరులుగా కీర్తించబడ్డ మహనీయులలో మన తెలంగాణ ప్రాంతానికి చెందిన అద్భుత ప్రతిభాశాలి, అగణిత గుణసంపన్నులు, బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రిగారు.

శ్రీ శాస్త్రిగారు పాండితీ ప్రకర్ష, వారి జన్మ వివరాలు, విద్యాభ్యాసము మొ॥ ఈ వ్యాసాల పరంపరలో చాలా మంది ప్రస్తావించి ఉండవచ్చు. కానీ వారి జీవితంలోని ఆత్మాభిమానానికి, ఆశయ సాధనకు సంబంధించి రాజీలేని పోరాటం, సాధించాలనే ఆరాటం, చాలామందికి ముఖ్యంగా తెలంగాణ సమాజానికి తెలియని భిన్న పార్శ్వాలను తెలియజేసే సాహసం చేస్తున్నాను. వారి అంతేవాసిగా, ఆంతరంగికునిగా దగ్గరనుండి గమనించిన కొన్ని ఘట్టాలను మీముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తాను.

బాల్య చేష్టలతో సరిగా విద్యాభ్యాసంపై శ్రద్ధ లేకపోతే పెద్ద మందలించడంతో, ఆత్మాభిమానంతో తన అన్నగారైన శాస్త్రుల అనంతరామశర్మ గారిని వెంట బెట్టుకొని సికిందరాబాదులో బ్రహ్మశ్రీ అనుముల రాఘవశర్మగారి వద్ద శిష్యరికం చేసారు. భుక్తి కోసం నాటి సికిందరాబాదులో ప్రముఖ వెండి బంగారు వర్తకులు, శివంపేట వైశ్య ప్రముఖుల బంధువు, బ్రాహ్మణ సేవకులు శ్రీ పెద్ది రాజలింగయ్య గారిని ఆశ్రయించారు. సహజంగా బ్రాహ్మణ సేవకులు, పైపెచ్చు శివంపేటతో చుట్టరికం ఉండటం వల్ల సంతోషంతో వారికి స్వయంపాక ఏర్పాట్లు చేసి వీరు భుజించేవరకు ఇంట్లో ఎవరూ భోజనానికి లేవవద్దని ఆదేశించారు. తొలిగా విద్యాభ్యాసం ప్రారంభించిన రోజులు అవి. కొన్ని రోజులు గడిచిన తర్వాత హైదరాబాదు ప్రాంతంలో "సంస్కృత శిరోమణి" చదివే అవకాశం లేకపోవడంతో చెన్నై (నాటి మదరాసు)కు పయన మయ్యారు.



శిరోమణి - చెన్నైలో విద్యాభ్యాసం :

మద్రాసులోని మైలాపూర్ కళాశాలలో 'వేదాంత శిరోమణి' నాటి ప్రముఖ న్యాయవాది అల్లాడి కృష్ణస్వామి గారి సహకారంతో పూర్తి చేసారు. నాటి వారి సహాధ్యాయులు శ్రీ కేరళ సుబ్రహ్మణ్య శాస్త్రి గారిని వెంట బెట్టుకుని తిరిగి మన ప్రాంతానికి విచ్చేసి శ్రీ కేరళ సుబ్రహ్మణ్యశాస్త్రి గారికి అధ్యాపకులుగా ఉపాధి కల్పించారు. అదే సమయంలో "ఉభయభాషా ప్రవీణ" పూర్తి చేసి 1955 ప్రాంతంలో సంగారెడ్డిలో ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అప్పుడే మేము అనగా నేను, నా సోదరుడు పెంటయ్యశాస్త్రి నా బావమరిది బ్ర.శ్రీ భార్గవరామ శర్మగారు తొలి శిష్యులుగా వారి వద్ద విద్యాభ్యాసం ప్రారంభించాము. తదుపరి పెంటయ్య మధ్యలో వదిలి వెళ్ళిపోగా నేను, భార్గవరామశర్మ విద్యాభ్యాసం కొన సాగించాము.

మహనీయులు ఆశయ సంకల్పం మహోన్నతమైనది. వారి దృష్టి ఎప్పుడు అత్యున్నత శిఖరాగ్రంపైనే ఉంటుంది. విస్తృతమైన జ్ఞాన జ్యోతులు పరిఢవిల్లడానికి, తద్వారా ఈ ప్రాంతంలో ముఖ్యంగా తెలంగాణ ప్రాతంలో వేద సంస్కృతిని విస్తృత పరచడానికి వారి ఆలోచన సాగేది. ఈ ఉద్యోగంలో తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేనని భావించి నాటి మున్నాలాల్ సంస్కృత కళాశాలలో అధ్యాపకులుగా చేరి సంస్కృతాన్ని విస్తృత పరచాలని భావించారు. అందుకోసం అప్పటి విద్యాశాఖ డైరెక్టర్ వామన్‌రావు గారింటికి వెళ్ళి అభ్యర్థించారు. అహంకారంతో అహంభావంతో వామన్‌రావు గారు శాస్త్రిగారితో మీరు ఈ విషయానికై Through Paper Channel ద్వారా రావాలి కానీ నేరుగా ఇంటికి రావడం ఏమిటి అని ప్రశ్నించారు. అన్ని ప్రయత్నాలు అయిన తరువాతనే మీ వద్దకు వచ్చాను అని బదులిచ్చారు. అహంభావి అయిన వామన్‌రావుగారు 'నేను ఈ పదవిలో ఉన్నంతకాలం మీకు డిప్యుటేషన్ ఇచ్చేది లేదు అని తెగేసి చెప్పినారు. ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టలేని శాస్త్రిగారు అంతే వేగంగా అక్కడికక్కడే మీరు ఇవ్వడమేమిటి నేనే ఈ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను' అని చెప్పి రాజీనామా పత్రాన్ని ఇచ్చి వచ్చేసారు. ఈ సంఘటన వారి ఆత్మాభిమానానికి ప్రతీక.

వెదకబోయిన తీగ కాలికి తాగినట్లు ఏ కళాశాలలో డిప్యుటేషన్ కోసం ప్రయత్నించారో అదే అవకాశం వీరిని వెతుక్కుంటూ వచ్చింది. నాటి ఆచార్యులు శ్రీ అనుముల రాఘవ శర్మగారు పదవీ విరమణ చేయడంతో ఆ బాధ్యతను శ్రీ శాస్త్రిగారు తీసుకున్నారు. అంతకు మునుపు మద్రాసులో తన సహాధ్యాయి అయిన బ్ర.శ్రీ కేరళ సుబ్రహ్మణ్య శాస్త్రిగారిని తెలంగాణకు తోడ్కొని వచ్చి యాదగిరిగుట్ట సంస్కృత కళాశాలలో అధ్యాపకునిగా నియమింపచేసిన విషయం విదితమే. ఆ కళాశాలలో వారి శిష్యులు రవ్వా శ్రీహరి (విఖ్యాత సంస్కృతాంధ్ర పండితులు, ద్రవిడ విశ్వ విద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్), శ్రీ లక్ష్మణమూర్తి (కాకతీయ విశ్వ విద్యాలయం, ఇంగ్లీషు విభాగాధిపతి)ని తీసుకొనివచ్చి మున్నాలాల్ సంస్కృత కళాశాలలో చేరినారు. కృష్ణార్జునలవలె వీరిరువురు కళాశాలకు పూర్వవైభవం తేవడానికి కృషి చేసినారు. అదే సమయంలో శాస్త్రిగారు ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి వేదాంత బి.ఓ.యల్, వ్యాకరణ బి.ఓ.యల్ పూర్తి చేసినారు. అదే సమయంలో భాగవతము రామారావుగారికి అద్వైత వేదాంతము, డాక్టర్ లక్ష్మణమూర్తి గారికి విశిష్టాద్వైతము, రవ్వా శ్రీహరి గారికి వ్యాకరణ శాస్త్రాన్ని బోధించినారు. కొన్ని కారణాంతరముల వలన సీతారాంబాగ్‌లో ఉన్న సంస్కృత కళాశాల మరియు మున్నాలాల్ కళాశాల ఈరెంటినీ కలిపి హైదరాబాదు శివారులోని అల్వాల్ యందు శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధినీ కళాశాలగా ప్రారంభించినారు. వీటికి నాటి మహాపండితులు శ్రీరామానుజస్వామి గారు ప్రిన్సిపాల్‌గా శాస్త్రిగారు అధ్యాపకులుగా కొనసాగినారు.

శీతాకాల విడిదికోసం అప్పటి భారత రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ గారు బొల్లారం రాష్ట్రపతి నిలయంలో బస చేసినారు. స్వతాహాగా సంస్కృత పండితులు, భాషాభిమాని అయిన రాజేంద్రప్రసాద్ గారితో కళాశాల ప్రారంభించాలని సంకల్పించి వారిని ఆహ్వానించినారు. అప్పటి కొన్ని కారణాల వల్ల శ్రీరామానుజస్వామివారు రాష్ట్రపతికి స్వాగతం చెప్పడానికి నిరాకరించగా చాకచక్యంతో నొప్పింపక తానొవ్వక అన్న చందాన ఆ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించి నాటి రాష్ట్రపతి మన్ననలందుకున్నారు. వారి వ్యవహారశైలికి, కార్య కుశలతకు ఇదో మచ్చు తునక.

ఆయుర్వేద విద్యాభ్యాసము

శాస్త్రిగారి తల్లి గారైన శ్రీమతి అన్నపూర్ణమ్మ గారికి పక్షాఘాతము వచ్చి వ్యాధిగ్రస్తులైనారు. వారికి చికిత్సకోసం నాటి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఉప ప్రాచార్యులు అయిన శ్రీమాన్ తిరువెంగళాచార్యగారి వద్ద తల్లి గారికి చికిత్స చేయించారు. అదే క్రమంలో వారికి ఆయుర్వేద వైద్యశాస్త్రంపై జిజ్ఞాస కలిగింది. ఆయుర్వేదాన్ని నేర్చుకోవాలనే కోరిక వెంటాడింది. అదే సమయంలో హైదరాబాద్ ముర్లీధర్‌బాగ్‌లో శ్రీ గయా ప్రసాద శాస్త్రిగారు అనే ఆయుర్వేద ఆచార్యులు ఆయుర్వేద మహా సమ్మేళన్, ఢిల్లీ ద్వారా ఆయుర్వేద ఆచార్య పరీక్షలు నిర్వహించి పట్టా ఇప్పించేవారు. వారి ప్రోద్బలంతో ఆయుర్వేద ఆచార్య పరీక్ష రాసి ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులై ఆయుర్వేదాచార్యులైనారు. వారిలోని బహుముఖ ప్రజ్ఞకు ఇది ఒక ఉదాహరణ.

నల్లకుంట శంకరమఠం నిర్మాణంలో శాస్త్రిగారి పాత్ర

శ్రీ లింబేకర్ అనే మరాఠీ వ్యాపారవేత్తకు దీర్ఘకాలంగా సంతానం లేదు. వైద్యులైన శ్రీ శాస్త్రిగారిని సంప్రదించగా అప్పటి దక్షిణామ్నాయ శృంగేరీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామి ద్వారా ఆశీస్సులు ఇప్పించి భగవదనుగ్రహం చేత వారికి సంతానప్రాప్తి కలిగేట్లుగా చేశారు.

ఈ సంతోష సమయంలో కృతజ్ఞతా పూర్వకంగా నల్లకుంట శంకరమఠం నిర్మాణం కావించారు. ఈ విధంగా తెలంగాణ ప్రాంతానికి శృంగేరీ శంకరమఠాన్ని పరిచయం చేయించిన

ప్రముఖులు శ్రీ శాస్త్రిగారు తదుపరి శ్రీశృంగేరి పీఠం వారు నిర్వహించే అనేక శాస్త్రార్థ సభలయందు పాల్గొని తన పాండితీ ప్రకర్షను ప్రకటించినారు. వినాయక నవరాత్రుల సందర్భంగా శృంగేరి పీఠం నిర్వహించే అనేక వాక్యార్థ సభలలో పాల్గొని శాస్త్ర చర్చలు గావించారు. వీరి అద్భుత పాండిత్యాన్ని, గమనించిన శృంగేరీ పీఠాధిపతులు ఆస్థాన విద్వాంసులుగా నియమించి సత్కరించినారు.

వారి ధర్మనిరతికి మరొక ఉదాహరణ

ఒకసారి సికింద్రాబాదులో ఒక వైశ్య ప్రముఖులు బ్రాహ్మణ సమారాధన చేస్తున్నారు. శ్రీ శాస్త్రిగారి ఆధ్వర్యములో ఆ కార్యక్రమం జరుగుతుంది. అప్పటి రాష్ట్రమంత్రి వి.బి. రాజు (వల్లూరి బసవరాజు) గారి సోదరుడు ప్రముఖ న్యాయవాది వల్లూరి వెంకటేశ్వర్లు గారు ఆ కార్యక్రమానికి విచ్చేసి, శాస్త్రిగారిని వారి నివాసానికి ఆహ్వానించారు శిష్య సమేతంగా. శ్రీ వల్లూరి వెంకటేశ్వర్లు ఆరు అత్యంత ధనికి భూస్వామి పైపెచ్చు వాన ప్రస్థాశ్రమం వలె జీవనం సాగిస్తున్నారు.

శాస్త్రిగారి శిష్యగణముతో వారి గృహమునకు (నేటి నాగోల్ ప్రాంతము) వెళ్ళినారు. అతిథి మర్యాదలు అయిన తరువాత వెంకటేశ్వర్లు గారు శాస్త్రిగారితో నాకు చాలా భూమి ఈ ప్రాంతంలో ఉంది. నా వారసులకు చెందాల్సిన ఆస్తి వారికి ఏర్పాటు చేసాను మీరు అన్యథా భావించక మీ కళాశాల నిమిత్తం ఇక్కడ భూమి ఇస్తాను. భవనాలు నిర్మించి ఇస్తాను. మీకు ఇక్కడే శాశ్వత నివాస వసతి ఏర్పాటు చేస్తాను. కాదనకండి అని కోరారు. ఒకరి అజమాయిషీలో ఉండడం ఇష్టం లేని శాస్త్రి గారు, ఈ వ్యవహారాలన్నీ తాననుకొన్న లక్ష్యానికి అడ్డు అవుతాయని భావించి సున్నితంగా తిరస్కరించారు. వారి ధర్మనిరతికి ఇది ఒక ఉదాహరణ.

పట్టువదలని తత్వం

అది నేను సంస్కృత ఎంట్రన్స్ పూర్తి చేసిన సందర్భం. తదుపరి ఏమి చదువుతావని నన్ను అడిగారు. వారు ఆయుర్వేద విద్యను గమనించివాణ్ణి కనుక ఆయుర్వేద విద్యపై మక్కువ కలిగి ఆయుర్వేదం చదువుతానని చెప్పాను. ఆ సమయంలో ఆయుర్వేద కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనాయి. HSC/SSC తత్సమాన అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవచ్చు అనే ప్రకటన చూసి ఎంట్రన్స్ పరీక్ష తత్సమానమైన అర్హతనే కాబట్టి అడ్మిషన్ కోసం ప్రయత్నించారు. కానీ ఎంట్రన్స్ అడ్మిషన్ కోసం నిబంధనలు ఒప్పుకోరు అని చెప్పడంతో ఎంట్రన్స్ కూడా HSC/SSC తో సమానమైన అర్హత అని అప్పటి ఎంపి జి.ఆర్. మేల్కొటే, ఎంఎల్ఎ శాంతాబాయి, మరియు రామానుజస్వామిగారితో కలిసి ప్రభుత్వాన్ని ఒప్పించి నాకు సీటు ఇప్పించారు. ఈ సంఘటన వారి పోరాట పటిమకు, పట్టు వదలని తత్వానికి నిదర్శనం.

బైద్యనాథ్ సంస్థ వారు నిర్వహించిన అనేక ఆయుర్వేద సదస్సులలో ప్రసంగించినారు. ఒకసారి 'త్వగ్రోక్ సంభాషా పరిషత్తు'లో అనర్గళంగా అప్పటికప్పుడు సంస్కృతంలో ప్రసంగించి నాటి సభలో పాల్గొన్న జామ్‌నగర్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆచార్యుల ప్రశంసలందు కున్నారు.

అదే సమయంలో నీలం సంజీవరెడ్డి గారి బావమరిది సుబ్బారెడ్డి గారు డైరెక్టర్‌గా ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ మెడిసన్‌లో రీసెర్చి ఆఫీసర్‌గా కొంతకాలము పనిచేసినారు. అదే సమయంలో "రాజ మానసోల్లాసము అనే గ్రంథాన్ని పరిశోధించి అందులోని వైద్య భాగమును ప్రచురించి నారు.

ఇవన్నీ వారి జీవితంలో కొన్ని ఘట్టాలు మాత్రమే. ఇంకా మరెన్నో విశేషాలు వేద పాఠశాల స్థానం, వేద విద్యా ప్రచారము మొదలైన ఎన్నో విశేషాలు వారి శిష్యులెందరో ప్రచారములోనికి తెచ్చారు తెస్తున్నారు.

తెలంగాణలో వేదశాస్త్ర విషయాలు అనగానే స్ఫురణకు వచ్చే శ్రీ విశ్వనాథశాస్త్రి గారి పేరు ఆచంద్ర తారార్కమై భాసిల్లుతుంది.

"నజాయతేమ్రియతే వా కదాచిత్
నాయం భూత్వా భవితావా న భూయః ।
అజోనిత్యః శాశ్వతోయం పురాణో
నహన్యతే హన్యమానే శరీరే ॥"

స్వస్తి




డా॥ శాస్త్రుల మాణికశర్మ
విశ్రాంత ప్రిన్సిపాల్, డా. బూర్గుల రామకృష్ణారావు
ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హైదరాబాద్

శివంపేట శాస్త్రుల పట్ల శృంగేరి జగద్గురువుల వాత్సల్యం

తెలంగాణ ప్రాంతంలో అదొక చిన్న గ్రామం ... ఈ ప్రాంతానికే ఖ్యాతి తెచ్చిన విద్వన్మూర్తికి జన్మనిచ్చిన గ్రామమది ... వేదశాస్త్రాల్లో అపార పాండిత్యం సంపాదించి శృంగేరి జగద్గురువుల ఆశీరనుగ్రహానికి పాత్రులయ్యారు బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ. వీరంటే జగద్గురువులు శ్రీశ్రీశ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామివారికి, ప్రస్తుత పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారికి ఎనలేని వాత్సల్యం ఉండేది. తెలుగునాట మహా పండితుడిగా కీర్తి ప్రతిష్ఠలు పొంది భాగ్యనగరంలో అంబారీపై ఊరేగిన ఘనత కలిగిన వీరికి శృంగేరీ జగద్గురువులంటే





ओम्

॥ श्री शृङ्गेरी श्रीजगद्गुरुसंस्थानम् ॥

श्रीमत्परमहंसपरिव्राजकाचार्यवर्य पदवाक्यप्रमाणपारावारपारीण यमनियमासनप्राणायामप्रत्याहारध्यानधारणासमाध्यष्टाङ्गयोगानुष्ठाननिष्ठ तपश्चक्रवर्त्तिनाद्यविच्छिन्न श्रीशंकराचार्य गुरुपरम्पराप्राप्तषड्दर्शनस्थापनाचार्य व्याख्यानसिंहासनाधीश्वर सकलनिगमागमसारहृदय सांख्यत्रयप्रतिपादक वैदिकमार्ग-प्रवर्तक सर्वतन्त्रस्वतन्त्रादिराजधानीविद्यानगरमहाराजधानी-कर्णाटकसिंहासनप्रतिष्ठापनाचार्य श्रीमद्राजाधिराजगुरुभू-मंडलाचार्य ऋष्यशृङ्गपुरवराधीश्वर तुङ्गभद्रातीरवासि श्रीमद्विद्या-शंकरपादपद्माराधक श्रीजगद्गुरु श्रीचन्द्रशेखरभारतीस्वामिगुरु-करकमलसञ्जात

श्रीजगद्गुरु

शृंगेरी श्रीमदभिनवविद्यातीर्थस्वामिभिः ॥

अस्मदत्यन्त-प्रियशिष्य श्री शास्त्रुल विश्वनाथशास्त्रिविषये नारायणस्मरण पूर्वकं विरचिता आशिषः समुल्लसन्तु।

भवन्तः बाल्ये यथावत् अधीत्य साहित्य-व्याकरणादिकं वेदान्ततन्त्रेषि गुरुमुखात् सम्यक्परिचयमवाप्य अधीतानि शास्त्राणि सम्यक्परिशीलयन्तः वर्णाश्रमोचितान् धर्मान् अनुतिष्ठन्तः तत्र तत्र सभासु जनान् प्रवचनैः धर्म-मार्गानुसरणे श्रद्धावतो विदधत इति विदित्वा नितरां प्रीदामः।

इतः परं अस्मदादेशानुसारं भवन्तः धर्मप्रवचनादिभिः शिष्यजनेषु धर्मं प्रचार-यन्तः शिष्याणां मठस्य च सम्बन्धं द्रढयन्तः श्रीचन्द्रमौलीश्वरकृपया सुचिरं अभिवर्धन्तामित्याशास्महे।।

२०-५-६६.
जोगि पेट.

इति नारायणस्मरणम्

बंगलोर प्रेस्

అపారమైన గురుభక్తి ఉండేది. వారి ఆశీస్సులతోనే తమ గ్రామం శివంపేటలో 50 ఏళ్ల క్రితమే ఒక వేదవిద్యా పీఠాన్ని స్థాపించి ఎంతోమందికి పాండిత్య భిక్షను ప్రసాదించారు. ఇక్కడ వేద శాస్త్ర అధ్యయనం చేసినవారు ఈనాడు ఎంతో ఉన్నత స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు గడిస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలోనే మొట్టమొదటి ఒక అనుబంధ సంస్థగా జగద్గురువులను ఆహ్వానించి, గౌరవించిన గ్రామంగా శివంపేట విలసిల్లడం విశేషం.

1961లో జగద్గురువులు శ్రీ అభినవ విద్యాతీర్థ స్వామివారు, 1985 జగద్గురువులు శ్రీ భారతీతీర్థ స్వామివారు శివంపేట శాస్త్రుల విశ్వనాథ శాస్త్రిగారి గురుభక్తికి మెచ్చి వాత్సల్యంతో ఈ గ్రామానికి విచ్చేశారు. ప్రస్తుతం శృంగేరి జగద్గురువులు విధుశేఖరభారతి సన్నిధానం వారు తెలంగాణ ప్రాంతంలో విజయయాత్ర సాగిస్తున్న నేపథ్యంలో శివంపేట గ్రామానికి శృంగేరితో గల అనుబంధాన్ని ఒకసారి నెమరు వేసుకుందాం.

శృంగేరీ జగద్గురు పీఠానికి మెదక్ జిల్లాకు గత 65 సంవత్సరాల నుండి ధార్మిక అనుబంధం నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంది. పునాది వేసిన మహనీయులు మన మెదక్ జిల్లా శివంపేట వాసి, అభినవ విద్యారణ్య, అభినవ మల్లినాథ సూరి బిరుదాంకితులు, జగమెరిగిన సుప్రసిద్ధ విద్వాంసులు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రిగారు. వీరు సాహిత్య, వ్యాకరణ, మీమాంస, వేద శాస్త్రములలో విద్వాంసులు. ఆయుర్వేద శాస్త్రంలో

కూడా వారి పాండితీ ప్రతిభకొని యాడదగింది. అఖండ భారతమంతా సంచరిస్తూ సనాతన ధర్మాన్ని నలుదిశలా ప్రచారం చేస్తూ నిస్వార్థంగా వారు చేసిన కృషి అనన్యము, అనితర సాధ్యము.

శాస్త్రిగారు ఆదిశంకర భగవత్పాద ప్రతిష్ఠితమైన నాలుగు శంకరమఠములలో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటూ ఈ నాలుగు పీఠముల జగద్గురువుల పరిపూర్ణ అనుగ్రహాన్ని ఆశీస్సులను పొందగలిగారు. శ్రీ శృంగేరి జగద్గురువుల సమక్షంలో నిర్వహింపబడే గణపతి వాక్యార్థ మహాసభల్లో 30 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పాల్గొంటూ జగద్గురువుల ఆత్మీయ శిష్యుడిగా గుర్తించబడ్డారు.

పరమపూజ శ్రీ కరపాత్రి (వారణాసి) స్వామివారి ప్రియ శిష్యుడిగా అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. 1960 నుంచి శాస్త్రిగారు శృంగేరి ఆస్థాన విద్వాంసులుగా దేశమంతా వారి ఆశయాలను ప్రచారం చేస్తూ వచ్చారు. 1961లో శ్రీ శృంగేరి జగద్గురువులు శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామివారిని శివంపేట గ్రామానికి ఆహ్వానించగా జగద్గురువులు శివంపేటకు రావడం అక్కడే మూడు రోజులు ఉండి వారి గురువుగారైన శ్రీ జగద్గురు శ్రీ చంద్రశేఖర భారతీ స్వామివారి ఆరాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం మెదక్ జిల్లా వాసులు చేసుకున్న మహద్భాగ్యం.

శాస్త్రిగారు చేసిన నిస్వార్థ ధర్మ సేవ అద్భుత పాండిత్య ప్రతిభకు గాను 1961లో హైదరాబాదులో భక్తులు ఆయనకు గజారోహణముతో సత్కరించారు. ఇన్ని రంగాలలో నిష్ణాతులైనా ఎక్కడో శాస్త్రిగారి అంతరంగం కొంత మానసిక అశాంతికి గురవుతూ వచ్చింది. దానికి కారణం నైజాం రాష్ట్రంలో ఉన్నందున తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో అసమర్థులనీ, ఆంధ్రులు తీవ్రంగా విమర్శించడం శాస్త్రిగారి మనస్సు కలిచివేసింది. ముఖ్యంగా వేదశాస్త్ర రంగాలలో తెలంగాణ వారికి ఏమాత్రం పరిజ్ఞానం లేదని వీరు వేదశాస్త్ర సంబంధమైన యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహించాలంటే ఆంధ్రా ప్రాంతం వారిమీద





ఆధారపడాల్సిందే అని విమర్శిస్తుంటే అది విని తట్టుకోలేని శాస్త్రిగారు తెలంగాణలో యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహించాలనే ఒక ఆశయంతో జగద్గురువుల ఆశీస్సులతో 19705 పురోహిత, బ్రాహ్మణ వేదవిద్యాపీఠాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. నిరంతరంగా ఆ విద్యాపీఠం 22 సంవత్సరాల పాటు నిర్వహించారు. శ్రీ శంకరాద్వైత సంస్కృత పాఠశాలను స్థాపించి, తెలంగాణ ప్రాంతంలో ఎందరినో వేద శాస్త్ర పండితులుగా తీర్చిదిద్దారు.

1985లో నల్లకుంట శంకరమఠంలో గణపతి వాక్యార్థ మహాసభలు జరిగాయి. అప్పుడు విశ్వనాథ శాస్త్రి గారి కుమారులు సభల్లో పాల్గొన్నారు. ఆనందమయాధికరణం అంశం పై వాక్యార్థం చేశారు. దీనికి సంతసించిన జగద్గురువులు వేదిక వద్దకు వెంకటేశ్వర శర్మగారిని పిలిచి మీ శివంపేట గ్రామానికి వస్తున్నాము అని తెలిపారు. మూడు రోజుల విజయయాత్రలో భాగంగా శృంగేరీ జగద్గురువులు శివంపేటలో శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారు తమ కరకమలములచే వేదవిద్యాపీఠం భవనానికి శిలాన్యాసం చేశారు.



మరుమాముల వెంకటరమణ శర్మ
సంపాదకులు, దర్శనమ్ ఆధ్యాత్మిక మాసపత్రిక

క్రియాసిద్ధిస్సత్వే

విశ్వనాథ విజయ చంద్రిక

షష్టి పూర్తి సన్మాన సంచిక, మార్చి 1985

నమామి

దండాఖ్య గహనే సదృశేఽంతరంగే
గీర్వాణ భాషా పద సంపదోమే
నిక్షేపితం క్షేత్ర మివాంభసావృతం
తం విశ్వనాథం గురుమానతోఽస్మి.

హిమాద్రి శృంగ ప్రతి సన్నిభేషు
బుధేషు వై సారిత హేతు దృష్టిం
వాత్సల్య హేతోర్మయి సన్నివిష్టాత్
ఆచార్య పాదాబ్జ యుగం నమామి.

గీర్వాణ సాహిత్య రస ప్రపంచే
కారుణ్య పీయూష తరంగ మాలికైః
సంచారితో యై రహ మన్వహంచ
నమామి తం దేశిక పాద పంకజమ్.

పాణినీయ వ్యాకరణ లలితోద్యాన సీమని
యోమాం సంచార శీలం హిక్కృతం తం నౌమిదేశికమ్.

తద్సమాంధ్ర వ్యాకరణ రచనా సామర్థ్యసంపదమ్
ఆశిషాను గృహీతోఽహం నౌమి తం దేశికం బుధమ్.

కాండూరు రామాచార్యుః

శ్రీమాత్రే నమః

జగద్గురు గోవర్ధన పీఠమ్ పూరి

శుభాశిషః

శ్రీమత్పరమహంస, పరివ్రాజకాచార్యవర్య, పదవాక్య ప్రమాణ పారావారీణ, యమ నియమాసన ప్రాణాయామ, ప్రత్యాహార ధ్యానధారణాసమాధ్యష్టాంగయోగనిష్ఠా గరిష్ఠ, తపశ్చక్రవర్త్యనాద్య విచ్ఛిన్న గురుపరంపరాప్రాప్త, వైదిక మార్గ ప్రతిష్ఠాపనాచార్య, సకల నిగమాగమ సారహృదయ, సకల దర్శన సార్వభౌమ అనంత శ్రీ విభూషిత జగద్గురు శంకరాచార్య, గోవర్ధన పీఠాధీశ్వర, నిరన్తర విమలాంబా చంద్రమౌళీశ్వర సమారాధకైః, శ్రీశ్రీశ్రీ నిరంజన దేవతీర్థస్వామి పాదైః స్వాంతరంగ శిష్య, శ్రీ శాస్త్రుల విశ్వనాథశర్మసు శ్రీ షష్ట్యబ్ది పూర్తి మహోత్సవం చికీర్షితవత్సు నీరోగశతాయుష్యాభివృద్ధయే ఆశీర్వితరణ పూర్వకం ప్రేషితాశ్శుభాశిషః.

రోగనిర్ముక్తా ఇతి మహదానందనాస్పదమ్. శ్రీమతాం సర్వాభ్యః సంస్థాభ్యః ప్రపత్తిభ్యశ్చ సదాసర్వదా శుభాశిషః. హృదయేన వయం శ్రీమతాం సర్వవిధం సాఫల్యం కామయామహే ఇతి శుభమ్.

నిరంజన దేవతీర్థస్వామిపాదాః

విశ్వనాథ విద్యాతరంగమాలికా

ఆచార్య పండిత విశ్వనాథశాస్త్రి మహోదయాః భారత ప్రసిద్ధస్థలేషు పండితసభాసు సమ్యక్తయా భారతీయానాం సంస్కృతీ సభ్యతాది విషయా నధికృత్యదత్తోపన్యాసాః, స్వపాండిత్యావిపశ్చితః కృత ప్రమోదితాః. శాస్త్రి వర్యాః, మెదక్ మండలాంతర్గత నరసాపురోప మండలే విరాజమాన శివంపేట గ్రామే అన్నపూర్ణా గుండాఖ్య పుణ్యదంపత్యోః శివాయాజ్ఞలోకే వైదిక మతస్థాపనాయ సముదభవన్. శాస్త్రిచరణాః బాల్యేఏవ శ్రీమతోః కృష్ణశాస్త్రి నరసింహ శర్మణోః పర్యవేక్షకత్వే విద్యాభాస మధిజగ్ముః ఆదౌ శాస్త్రిపాదాః వైదికీంగిరమన్వర్థయితుం శ్రీమతాం అద్దంకి తిరుమల కుమార తాతాచార్యాణాంనికటే వేదాభ్యాస మకార్షుః తతస్తే శ్రద్ధాళవస్సంతః వేదంసమభ్యసన్, అనంతరం ప్రాచీన ప్రణాల్యా అభ్యస్త సంస్కృత విద్యాయాము పాధి ప్రపిత్సయా శ్రీమున్నాలాల సంస్కృత పాఠశాలాయాం శ్రీమతోః, శివరామకృష్ణ రాఘవశర్మణోస్సకాశేపఠిత్వా ప్రవేశ పరీక్షాయాం ప్రథమ శ్రేణింసమార్థయన్, ఏతే చెన్నపట్టణ సంస్కృత కళాశాలాయాం "సాహిత్య శిరోమణి" పరీక్షాయాం

సముత్తీర్యత, శ్రీమతాం కృష్ణమూర్తి మహాభాగానాంసన్నిధౌ వేదాంత విద్యామపాఠిషుః, వివిధ మతభాష్యాని సమవలోక్య బ్రహ్మ సూత్రార్థం వివృణ్వన్. శ్రీమద్భ్యుః హరిహరానంద స్వామిభ్యుః గృహీత మంత్రోప దేశాస్సంతుః వివిధాన్ శాస్త్రీయాన్విష యానజానన్. షట్కర్మనిరతా స్సంతుః భవానీజానేరాజ్ఞయా సర్వాన్ షట్కర్మనిరతాన్. తత్కు లాంశ్చతేనుః.

శివశ్రీ నిర్మల నీలకంఠశాస్త్రి ఆధ్యాపకుః
శ్రీ మున్నాలాల్ సంస్కృత పాఠశాలా
సికిందరాబాదు.

శ్రీః

శుభాశంసనమ్

సుహృత్సురియాం బ్రు। శ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మణాం షష్ఠిపూర్త్యబ్దోత్సవే సమర్పితా ప్రియ సుహృదుః

మూలంపల్లి చంద్రశేఖర శర్మణాం
శుభాశంసన పద్య సుమనోంజలిుః

శ్రీమచ్ఛాస్త్రుల విశ్వనాథ సుధియం షష్ట్యబ్ద పూర్త్యుత్సవ శ్రౌత స్మార్త సమిద్ధ మంత్రమహితాుః దివ్యాశిషాందీప్తయుః ప్రత్యాఖ్యాత సమస్త రోగ నిచయం సత్ప్రౌక నిత్యోజ్జ్వలం సంపూర్ణం పురుషాయుషేణ సుఖినం భాగ్యోన్నతం తన్వతామ్,

బ్రాహ్మంచ వైష్ణవంచైవ శైవం శాక్తంచ భార్గవం
బార్హ స్పత్యంచ సౌరంచ సౌమ్యం నాక్షత్రమేవచ
గాణేశంచ తథాస్కాంద మార్షం యాజ్ఞంచయన్ముహుుః
తత్సర్వం షష్ఠ పూర్త్యబ్దే "విశ్వనాథం" సమేధతామ్.

సహృదయ సుహృదనురక్తా ఖిల శతపత్రం సహస్ర పత్రంసత్ షష్ట్యుబ్దోత్సవ హృష్టం శ్రీ శాస్త్రుల విశ్వనాథ మనురజ్యాత్

సుమనస్సంసది వచసామమృతాసారుః పఠంతు విశ్వస్య పరతత్వ రస్యసస్యాన్యవిరళమానంద దాని ప్రభవేయుుః వేదానాం శాస్త్రాణాం సాహిత్యస్యోజ్జ్వలాధ్యయన మఖిలం ఆచార్య విశ్వనాథా దవిరళ మనువర్తతాంచ ఛాత్రౌఘుుః.

ము।। చంద్రశేఖరశర్మ,
సంస్కృతోపన్యాసకుడు
ప్రభుత్వ మహిళా కళాశాల బేగంపేట,
హైదరాబాదు.

శ్రీమతే హయగ్రీవాయ నముః

బి. నరసింహాచార్యులు, M.O.L.
నిజాంపేట-502012.

శ్రీమతుః "శిరోమణి" శాస్త్రుల విశ్వనాథ శాస్త్రిణుః షష్ట్యబ్ది పూర్త్యుత్సవం పురస్కృత్య రచితాని

పంచరత్నాని

వేద వేదాంత పారీణో విద్వన్మధుప పంకజుుః
శృంగేరీపీఠ విదుషా మవతంసో విరాజితే

శ్రీమచ్ఛాంకర భాష్యదివ్య జలధేరాపోశనోజ్జీవితుుః
శృంగేరీమఠ దివ్యసంసది సుధా సధ్రీచి వాక్ఛోభితుుః
ఆయుర్వేద విశారదుుః పరమ విద్యాబోధ నాసక్తధీుుః
వేదార్థాబ్జ మరంద మత్త మధుపశ్శ్రీవిశ్వనాథో బుధుుః.

ధర్మా ధర్మ విచక్షణేష్వధికృతషట్కర్మ నిర్వాహకో
జ్యోతిర్వ్యాకరణాది శాస్త్రచయ పాండిత్య ప్రభావాన్వితుుః
గీర్వాణాంధ్ర విపశ్చిదగ్రసర సంప్రస్తూయమానస్సదా
ప్రజ్ఞాపూర్ణ "శిరోమణి" ర్విజయతే శ్రీవిశ్వనాథో బుధుుః,

నిగమ నిగూఢభావ వివృతౌచ సనాతన సంప్రదాయపో
షణపర భావ సంపదిచ లబ్ధయశో విభవాన్వితో మహ
ద్వితరణ భావ నవ్యనవనీత సమాన మనుుః ప్రవృత్తిభా
గరుణ మరీచిధీధితి సుశోభిత దివ్యవపుర్విరాజతే.

లక్ష్మీసనాథో లలితాసనాథుః నారాయణోవాన గజాధి నాథుః.
ప్రాప్యుః ప్రపత్యా వరయాచభక్త్యా దేవ్యోవతాశ్శాస్త్రుల విశ్వనాథమ్,

ఎదకోరిక

అవని షష్ట్యబ్ద పూర్తిని నందినేడు -
ఉగ్రరథ శాంతి నొనరించు నుత్సవమున
వేదచోదిత శతవర్ష విభవమంది
విశ్రుత సుఖమ్ములందుమో విశ్వనాథ!

బాల్యమున ప్రియ సఖుడవై ప్రాయమందు
కౌముదిని సెప్పితివి గురువుగానొకప్పు
డటులె నాయుష్య వేదమునందు శిష్య
వరుడవై వెలుగందితి వరసఖుండ.
ఎవ్వాని గృహమున నేవేళలనుధర్మ

శాస్త్ర సద్గోష్ఠుల చర్చ జరుగు
ఎవ్వాని యింటిలో నెల్లప్డు సాయన
భాష్య శంకర భాష్య ప్రకరవులరు
ఎవ్వాని ముఖమున నెల్ల సందేహముల్
దొలగసద్ధర్మమ్ము వెలగుచుండు
ఎవ్వాని మూర్తియనొద్ధ యద్వైతవి
స్ఫూర్తితో నెనలేని శోభజెలగు
ఎవ్వాని గృహాన వలసిన ఎల్ల గ్రంథములుసు
మాదృశుల్ జదువగానలరుచుఁడు.
అట్టి విశ్వనాథుడు కోవిదాగ్ర గణ్యుడమల
శుభముల సుఖముల నలరుగాత.

అల్లమెదఙ్మండల మందు గలుగు –
వండితుల నెన్నగా బూనిన వరుసతోడ
ఆకనిష్ఠికాధిష్ఠుడవైన నీకు సాటి పండితులందున మేటి లేమి
రెండవదియ కామికయన నిండుకొనియె
విశ్వనాథ! నీసాటి యా విశ్వనాథు
దవనినానంద సుఖముల నలరి విశ్వ
మోహనమ్మగుకీర్తిని ముదముగనుము.

డా॥ సముద్రాల వేంకటాచార్యులు, M. A.
ఆయుర్వేద విశారద, R.M.P.

ధన్యతములు

చిన్నతనమునందె చెలువారగానలం –
కార శాస్త్రమ్మును గఱచినారు
సరగ నాయుర్వేద శాస్త్రమ్మునేర్చియు –
నధ్యాపకోత్తములైన మీరు
వేదాంత వర్ధినీ విద్యాలయమ్మున –
నాచార్యకత్వమ్మునందినారు
అచట ధింకర భాష్యమశంకరించియు ధర్మ –
శాస్త్రమందున కృషిసల్పినారు
పాఠశాలను స్థాపించి వరగభోజ –
నాది సౌకర్యములనెల్ల సమరజేసి
వేద వేదాంగ విద్యల వివిధగతుల –
ఛాత్రులకు నేర్పినారలశ్రాంతముగను.

శంకరాచార్యుల సన్నిధి ధర్మాది –
శాస్త్రాల చర్చలు సల్పినారు
రాష్ట్రాధిపతికడ రమణీయముగ వేద –
విద్యార్థులంజూపి వెలసినారు
వారిమన్ననలంది భూరివిరాళాల –
పాఠశాలకు గూర్చి వదలినారు.
మంచి యాచారమ్ము సంచితమ్ముగ నేర్పి –
విద్యార్థులను వేద విహిత విధుల
నొనరజేయగ వారికి నొజ్జలగుచు –
కష్టములకు నోర్చి శిష్టులెల్ల
మెచ్చురీతిగ శిష్యుల మేలుగోరి –
మాన్యులుగజేయు మీరెంతో ధన్యతములు.

పరులకువదేశ మొనరించు వారలిలను –
తాము నట్లాచరింపగ తలపరెప్పుడు
కాని మీరలా యాచార గరిమగలిగి –
మెలగుచున్నారలి దియెంతొ మెచ్చదగును.

శతవర్షమ్ములునిండగ –
సతతము వేదాంత చర్చ సలుపుచు మీరల్

కుతుకమున శిష్యకోటిని –
రతనాలుగ తీర్చిదిద్ది రహిజెందుడిలన్.

అల్లయలమేలుమంగతో నలరునట్టి –
వేంకటేశ్వరుడెల్లప్డు వేడుకలర
ఆయురారోగ్య సుఖముల నమరజేసి –
కాచుగాపుత మిమ్మెవు కరుణతోడ.

బి. వేంకటా చార్యులు, ఉపాధ్యాయుడు.
ప్రభుత్వ జూనియర్ కళాశాల రామాయంపేట.

విశ్వనాథ విజయచంద్రిక

మెదఙ్మండలమున సర్సాపుర తాలూకాలోని శివముల కాకరముగు శివంపేట గ్రామము నందు విద్వద్వరేణ్యులును, పుంభావ సరస్వతులును, నాకాబాల్య మిత్రులునగు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారు అన్నపూర్ణమ్మ గుండయ్య గార్లకు శుక్తి ముక్తా ఫలమువలె శా.శ. 1846 రక్తాక్షి సంవత్సర పాల్గుణ కృష్ణ పంచమినాడు ప్రభవమందిరి. బాల్యముననే పితృ వియోగము సంభవింపఁగా మేనబావలగు శాస్త్రులకృష్ణయ్య నరసింహశర్మల పర్యవేక్షణలో పెరిగి, విద్యాభ్యాసము నొనరించిరి. వీరిరువురు తండ్రిని మరపింపగలిగిరి.



పూరీ జగద్గురు గోవర్ధన పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ నిరంజనదేవతీర్థమహాస్వామివారితో నాన్నగారు

మొదట శర్మగారు శ్రీ అద్దంకి తిరుమల కుమారతాతాచార్య అయ్యవార్లింగారి వద్ద శ్రీకారము చుట్టి వేదారంభమొనర్చిరి. సంస్కృతమును కొంతనేర్చిరి. కాని వేదమే మొదట యబ్బినది. పిదప శ్రీముత్యాల కొత్తూరు వేంకటరాజు సిద్ధాంతి గారివద్ద జ్యోతిషము సంస్కృత వ్యాఖ్యానవహితముగా నేర్చిరి. కాని వీరి జ్యోతిష విద్య శాస్త్రుల కృష్ణయ్య గారివద్దనే పూర్తియైనది. పిదప మున్నాలాల్ సంస్కృత పాఠశాల సికింద్రాబాదులో చేరిస్తే అచట శ్రీతూములూరి శివరామకృష్ణశాస్త్రి గారి వద్ద రఘువంశ మారంభించి ఒక సర్గను పఠించిరి. తర్వాత అచ్చటనే శ్రీ అనుములు రాఘవశర్మగారి వద్ద సంస్కృత కావ్యాదులనుజదివి ఎంట్రన్స్ పరీక్షలోనుత్తీర్ణులైరి. వీరి జిజ్ఞాస యంతటితో వదల లేదు. మద్రాసునకుఁ జేర్పించినది. అని మైలాపూర్ సంస్కృత కాలేజిలో చేరి శ్రీ బాలసుబ్రహ్మణ్యశాస్త్రి గారు, శ్రీ వి.హెచ్. సుబ్రహ్మణ్యశాస్త్రి గారు, శ్రీ పోలగం రామశాస్త్రిగారు, శ్రీ వేంకటరామశాస్త్రి గారు మున్నగు విద్వద్వరేణ్యుల దగ్గరఁ జదివి సాహిత్య శిరోమణి పరీక్షలో నుత్తీర్ణులైరి. ఆ సమయముననే శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి గారి దగ్గర వేదాంత శిరోమణి గ్రంథాలను బఠించిరి. వ్యాకరణ బి.ఓ.యల్. శ్రీ అంబికా శాస్త్రిగారు, శ్రీశఠగోపరామానుజాచార్యులు గారు, శ్రీవత్థెం నరసింహ శాస్త్రి గార్ల దగ్గర జదివి యుత్తీర్ణులైరి. పిదప వేదాంత బి.ఓ.యల్. పరీక్షలోనుత్తీర్ణులైరి. తర్వాత ఆయుర్వేదము నభ్యసింపఁ గుతూహలియై శ్రీ సముద్రాల వేంకటాచార్యులు గారి దగ్గర ప్రారంభించిరి. శ్రీరంగం సుబ్బారావు గారితోఁ బూర్తి చేసి ఆయుర్వేదాచార్య పరీక్షలో పట్టభద్రులైరి. ఇట్లు తాను పట్టినపట్టు విడువకుండా తన విద్యను బూర్తిఁజేసికొనుటయేఁగాక అనవరత గ్రంథావలోకనమున శ్రీ శ్రీ హరిహరానందస్వామి (కరపాత్రి స్వామి) గారి ద్వారా తనయనుమానముల నివృత్తి చేసికొనుచు ధర్మశాస్త్రములను, పూర్వమీమాంసాదుల నవలోకించిరి. అనేక



మండలి వెంకట కృష్ణారావు విద్యాశాఖ మంత్రి గారితో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవం

తంత్రములలో ప్రావీణ్యతనాపాదించుకొనిరి, వీరికిఁదెలియని విషయములేదు. తరచి చూచిననేక రహస్యములను విశదీకరించఁగలదిట్ట, సంస్కృతమునఁ బట్టభద్రులనేకులుఁ గలరు. కాని వీరివలె నన్నివిషయములలో నిష్ణాతులు విజ్ఞాన వేత్తలు లేరు. నేనెరిగినంతవరకు శ్రీ వేదాల తిరువేంగళాచార్యులు గారు మాత్రముండిరి.

వీరు శ్రీ హరిహరానందస్వామి గారి దగ్గర మంత్రో పదేశము నంది శాక్త దీక్షను, గ్రహించిరి. శ్రీవారి సహవాసమున నించుమించు నిరువదైదు సంవత్సరముల కాలము గడపిరి. సర్వజ్ఞ కల్పులైన శ్రీ స్వాములవారి సహవాసము శర్మగారి విద్యలకు మెఱుగు బుద్ధికి వైశద్యము గలిగించినది.

శర్మగారికి బాల్యమునుండియే వైదికధర్మమునందనభిని వేశము మెండు, పిన్నవయసుననే శారదా ఆక్టు ఖండన ప్రచారములోఁ బాల్గొని గ్రామ గ్రామములలో బర్యటించి జనుల సుద్బోధించి యనేకుల సంతకములను గ్రహించి ఢిల్లీ ప్రభుత్వమునకంపి యుండిరి. నాచే గూడఁ కొన్ని గ్రామములలో ప్రచారము జేయించెను. పాకిస్తాను విభజన సమయమున నఖండ భారతదేశమునకై శ్రీకరపాత్రస్వామి, శ్రీపూరీగోవర్ధన పీఠాధీశ్వర శ్రీనిరంజనదేవ తీర్థస్వామిగార్లతోఁ గలసి ప్రచారము, వ్యతిరేక ప్రదర్శనలు మొదలగు వానిలోఁబాల్గొనిరి. పార్లమెంటులో హిందూకోడ్ బిల్లు ప్రవేశ పెట్టఁబడినది. దానికి వ్యతిరేకముగా ప్రచారముఁజేయుచు గ్రామగ్రామములో సమావేశములను నిర్వహించి హిందూకోడ్ బిల్లును ఖండించుచు తీర్మానములఁగావించుచు కేంద్ర ప్రభుత్వమునకుఁబంపిరి. కొన్ని గ్రామములలో శర్మగారిచే ప్రేరితుఁడనై పాల్గొంటిని. కాని నేనుద్యోగినగుట నన్నాపివేసి తానొక్కండే ప్రచారము సాగించెను.

శ్రీహరిహరానంద స్వాములవారు స్థాపించిన ధర్మ సంఘమునకు ఆంధ్రప్రదేశమున శాఖను స్థాపించి దానికధ్యక్షులై ప్రచారము సాగించిరి. గోహత్యానిషేధమునకు శ్రీ వార్లతోఁబాటు

ప్రచారము నొనర్చిరి. ఆర్యసమాజ మత ఖండనమెన్నియో పర్యాయము లొనర్చిరి. ఎందఱోతత్సంబంధిత పండితులతో వాగ్వాదమొనర్చి వారి వాదమునపాస్తమొనరించిరి.

పురోహితులదుస్థితిని గ్రహించి ఆంధ్రప్రదేశీయ పురోహిత బ్రాహ్మణ పరిషత్తును స్థాపించిరి. ఆంధ్రప్రదేశము నొకమారు చుట్టి పురోహిత బ్రాహ్మణులనేకముఁజేసిరి. శ్రీగోవర్ధన, శృంగేరి, కామకోఠి, పీఠాధిపతులగు శంకరాచార్యస్వాముల వార్ల నాహ్వానించి వారితో వార్షికోత్సవమును దిగ్విజయముగా నిర్వహించిరి.

తెలంగాణమున వేదవిద్యఖిలమగుటఁజూచి పురోహిత బ్రాహ్మణపరిషత్తున కంగముగా వేదవిద్యా పీఠమును శ్రీ పూరీ జగద్గురుల యధ్వర్యమున స్థాపించిరి. విద్యార్థులకు భోజన వసతిని కల్పించి వేదాధ్యాపకులను శ్రీ పట్టూరు మాణిక్య సోమయాజుల వారిని నియమించిరి. ఎందఱోదాతలను యాచించి వ్యయప్రయాసలకు నోర్చివిద్యాపీఠమును నడిపించుచువచ్చిరి. వాగ్దానమొనర్చి సహకరించే మిత్రులొక్కొక్కరు జారుకొనినను శర్మగారు వెనుదీయలేదు. కేంద్ర ప్రభుత్వ సహాయమర్థించి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయమును వార్షిక రూపముగా లభింపఁజేసికొనిరి. దీనిని నిర్వహించుటకై దేవదత్తశర్మ వేంకటేశ్వరశర్మలను వేదవేదాంత విద్యలలోఁ బ్రవీణులఁజేసిరి, ఇప్పటికి (20) మంది విద్యార్థులు తీర్ణులైనారు.

పరీక్షలలోఁబాల్గొని పొందిన సాహిత్య శిరోమణి, వ్యాకరణ బి.ఓ.యల్, వేదాంత బి.ఓ.యల్. ఆయుర్వేదాచార్య బిరుదములతోబాటు వీరి ప్రతిభకు పట్టము గట్టిన బిరుదములు శ్రీ ఆచార్యరంగా గారు సన్మానించి జాతీయకవి బిరుదము. మెదకు మండల సాహిత్యం పరిషతు బహుకరించిన అభినవ విద్యారణ్య బిరుదములు గలవు. సూర్యుని దివిటీతోఁ జూపినట్లు ఈ బిరుదములు శ్రీశర్మ ప్రతిభావ్యుత్పత్తులకు దర్పణముబట్టవు. కాని పరిచయముమాత్రము కలిగించుచున్నవి. వీరు అష్టావధానములనొనర్చిన అవధాని కూడ.

వీరు క్రీ॥శ॥ 16-6-1962 సం॥ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంగారెడ్డిలో తెలుగు పండితులుగా నియమితులై కొంతకాలముద్యోగము నిర్వహించిరి, సంస్కృతభాషాభినివేశము పురికొల్పు సికింద్రాబాద మున్నాలాల్ సంస్కృత పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా చేరి పాఠశాలను కొంతకాలము నిర్వహించిరి. తరువాత వేదాంత వర్ధనీ కళాశాలలో అద్వైత వేదాంత ప్రొఫెసర్‌గా కొంతకాలమద్వైత వేదాంతమును బోధించిరి. తిరిగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శివంపేటకు ప్రభుత్వ నిర్బంధమున వచ్చిచేరిరి. తాను స్థాపించిన వేదవిద్యా పీఠ నిర్వహణ కొరకు ఐచ్ఛికముగా విరమణ (Voluntary Retirement) చేసిరి. వేద సంస్కృత భాషాభిమానులై వేదపాఠశాలను లభించిన విద్యార్థుల చేతనే నడుపుచున్నారు.

శర్మగారు భాగవత సప్తాహములను మెదకుననారభించి యనేక సప్తాహములనిర్వర్తించి బహుమతులనందిరి, శిరోమణి యుత్తీర్ణులైన యారంభదశలో పీల్ఖానలో శ్రీశృంగేరి జగద్గురుల చేత ప్రారంభింపఁబడిన మహారుద్రయాగమునకు ఆచార్యత్వము వహించి నిర్వహించిరి. వీరి ప్రతిభకు యాగనిర్వహణాదక్షతకు ముగ్ధులైకర్తలు శాస్త్రి గారిని గజారోహణ మొనర్పంజేసి హైదరాబాదులో నూరేగింపు మహోత్సవము నొనరించి గౌరవించిరి. శ్రీశృంగేరి జగద్గురుల ఆధ్వర్యములో శ్రీశైల శిఖర ప్రతిష్ఠకాచార్యత్వము వహించిరి. కాళేశ్వరములో శ్రీశృంగేరి జగద్గురువుల యాదేశమునఁ జీర్ణోద్ధారమును నిర్వహించిరి. ఎగ్జిబిషన్ గ్రౌండులో పూరీశంకరాచార్యుల పర్యవేక్షణలో సహస్ర చండియాగము సోమయాగమున కాచార్యత్వమునువహించిరి. పోతంగల్లులో భాగవతజ్ఞాన యజ్ఞమును శ్రీ పూరీశంకరాచార్యుల, శ్రీ శుకదేవుల, శ్రీ నంద నందనానందసరస్వతీ స్వాముల సన్నిధిలో శ్రీవార్లయాదరాశీస్సులతో నాచార్యత్వమును వహించి నిర్వహించిరి. శ్రీశృంగేరి జగద్గురువులు శివంపేటకు శాస్త్రి గారి యింటికి విచ్చేసి శ్రీ చంద్రశేఖరభారతీస్వామి యారాధన శర్మగారి యింటిలోనే జరిపి శాస్త్రిగారి పాండితీ గరిమకు సంతసించి శాలువను బహూకరించిరి. నల్లకుంట మఠంలో జరిగిన వాద ప్రతివాదముల వినియానందించి శ్రీ శృంగేరి శంకరాచార్యుల గారు శాలువ బహుకరించి శాస్త్రి గారి ప్రతిభకు నాశీస్సులిచ్చిరి. కామకోటి పీఠాధిపతులు జగద్గురువులు శాస్త్రిగారి వాదప్రతివాద వాగ్వైఖరికల రత్నాంగుళీయక బహుమానముతో సన్మానించిరి, ప్రధాని శ్రీలాల్ బహద్దురు శాస్త్రిగారి షష్ట్యబ్ద పూర్త్యుత్సవమున కాహ్వానితులై బహుమానము నందిరి. అప్పుడే సంస్కృత కవుల శతాబ్ది గ్రంథా నిర్మాణమునకు శర్మగారిని నిర్ణయించుట జరిగినది. ఆచార్యరంగా గారు జాతీయ కవియను బిరుదముతో సన్మానించిరి. మెదకు మండల సాహిత్య పరిషత్తు అభినవ విద్యారణ్య బిరుదముతో సత్కరించెను. పైన పేర్కొనిన యజ్ఞయాగాదికములు కేవలము దిఙ్మాత్రముగా పేర్కొనఁబడినవి. శాస్త్రిగారు నిర్వహించిన ఆలయ ప్రతిష్టలు, సప్తాహములు,

యజ్ఞయాగాదులు ఆసంఖ్యాకములు. వాని నన్నింటిని బేర్కొనుట కిటసమయము స్థలము సరిపోదు.

శాస్త్రిగారు ప్రారంభమున కాళిదాస రఘువంశమున కనువాదమొనర్చిరి. అట్లే సత్యనారాయణవ్రతమున కనువాద ముఁజేసిరి. శంకరాచార్య విష్ణుసహస్రనామ భాష్యమునకు నామాసాహస్రియను బేరనాంధ్రీకరణ మొనర్చిరి. వీరు సంస్కృత భాషలో శతాబ్ది గ్రంథము జ్యోతిర్మీమాంసాశతశ్లోకియను గ్రంథముల రచించిరి. ఏడుపాయలు అను గ్రంథము స్థల మాహాత్మ్యము వచనరూపము.

జగత్తులోని మానవులందఱు వైదిక, ధర్మావలంబులై సర్వమత సహనపరాయణులై ఇహపర శ్రేయస్సులనంద వలయుననియు, మానవులందఱు మాధవులై యలరారి ప్రకృతి పరమార్థ సౌందర్యలహరులలో నోలలాడి శాంతిసౌఖ్యముల నందవలయునని శాస్త్రిగారి యాశయము.

శ్రీశర్మగారి ధర్మపత్ని అనసూయమ్మగారు, వీరికి పాలక పుత్రుడు దేవదత్తశర్మ, పుత్రులు వేంకటేశ్వరశర్మ, వామనశర్మలు గలరు.

ఆచార్య శిరోమణి విశ్వనాథశర్మగారు గొప్ప పండితులు. ధర్మాభిమానివదాన్యులు సనాతనమతాభినివేశము గలవారు. వేద సంస్కృతములలో ఛాత్రులకు భిక్ష పెట్టిన విజ్ఞులు. జీర్ణోద్ధారము లను యజ్ఞయాగముల కాచార్యత్వము వహించి నిర్వహించిన ధన్యులు. ఆలయ ప్రతిష్ఠలొనర్చిన లబ్ధప్రతిష్ఠులు. సంస్కృ తాంధ్రములలో గ్రంథముల రచించి, సారస్వత సేవఁ జేసియల రారినయశోవిరాజితులు. ఇట్టి శ్రీశాస్త్రిగారి షష్ట్యబ్ద పూర్త్యుత్సవ పురస్కృతముగా వారి జీవిత చరిత్ర సంగ్రహమును రచింపఁ గల్గుట నాకెంతయోయానందిదాయకము నాకీ సారస్వత రచనకవకాశమొసంగిన శ్రీముదిగొండ ఆంగీరసశర్మ గారికి మెదకు మండల సాహిత్య పరిషత్తునకు కృతజ్ఞతలు. శ్రీశర్మగారి జీవితము భావితరము వారికి మార్గదర్శియై జీవిత పరమార్థము న స్వర్థము జేసికొనుటకు నొజ్జబంతియైననా శ్రమఫలించనట్లే.

(సర్వేజనాస్సుఖినోభవంతు.)

ఇట్లు

డా॥ సముద్రాల వేంకటాచార్యులు, M. A.
ఆయుర్వేద విశారద, R.M.P. శివం పేట.

విశ్వనాథ వైభవం

మేధానిధులకు తమరో!
బోధాచరణ ప్రచారముల మెరిగితిరౌ!
ఆదివ్యాధుల దొలగుచు
మేధావులు మిపుల మేలు మేలని మెచ్చన్.

శాస్త్రాధ్యయన మొనర్చుట
"శాస్త్రులవార" నేడు మాట సార్థకమయ్యెన్
శాస్త్రాధ్యాపన మొనరిచి
"శాస్త్రి" పదవి గనుట చూడ సామంజమ్మౌన్.

విశ్వనాధుని పాదార విందయుగళ
సేవనారతి మీకుంట సేమమయ్యె,
దాన సిద్ధించె తమకు తాదాత్మ్యమమర
విశ్వనాధుతో నద్వైత విహరణమ్ము.

మెదఱ్ఱండల మెంచిచూడగ
పండినది పండితుల పంటను,
ఊరికొక్కని వాడకొక్కని
నిలిపి చూపిన నేర్పదెంతో.

కవుల, నాటక కర్తలను,
మేల్వాదముల విజయమ్ములందిన
మంత్రవాదుల మహా పౌరా
ణికుల, వైణిక ప్రముఖులన్,

కథకులను, గాయకుల, నటకల గన్న మండల
మగుట మీరలు
పండితులరై దీర్చినారీ తల్లి ఋణమును ధన్యులర్.

"షష్టిపూర్త్యబ్ధ్యుత్సవ"మ్మున చేరినది "పరిషత్తు" మీకడ
"శతాబ్ధ్యుత్సవ" వేడుకలుగను వరము వేడగ విశ్వనాథుని.

ఎందేచూడగ మనుజన కందము సుమనో
మనోవిహార చరణంబౌ,
నిందే మీకడ గాంచితి "సుందర ఆచార్యు"
డిచెడివందన శతముల్.

మీవాడు

డా॥ కె. వి. సుందరాచార్యులు
ఎం.ఎ., పి.హెచ్.డి.
గుమ్మడిదల

విశ్వనాథ విరించి శ్రీశాస్త్రులవిశ్వనాథశాస్త్రి గురువర్యులవారి శతజయంత్యుత్సవ ప్రారంభోత్సవ సందర్భంగా



బ్రహ్మలీన బ్రహ్మశ్రీ శాస్త్రులవిశ్వనాథశాస్త్రిగారి గురించి,ఈతరానికితెలియకపోవచ్చు, కానీ శతజయంతి వేడుకలు జరుగుతున్న ఈ సందర్భంలో వారిగురించి తెలుసుకుంటే నేటి బ్రాహ్మణ యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలియపరుస్తున్నాము. "ధర్మంకొరకే జీవించాలి, ధర్మంకొరకే మరణించాలి" ధర్మమే తమ జీవనంగా బ్రతకాలి అనే ఏకైక ధార్మిక బృహత్సంకల్పంతో శాస్త్రిగారి జీవనం సాగింది. మన ప్రాంతాల్లో 1960వ దశకంలో బ్రాహ్మణులు, పురోహితులు, అర్చకులు సరియైన వేదశాస్త్ర అధ్యయనము లేక ఇతరులచేత నిరాదరణకు గురవుతున్న సందర్భంలో తమ సర్వస్వాన్ని త్యాగం చేసి, అన్నిరంగాలలో బ్రాహ్మణులు కూడా అత్యుత్తమంగా, ప్రధానంగా వేదశాస్త్రముల అధ్యయనం ద్వారా సర్వతో ముఖాభివృద్ధిని పొందాలని, అలా జరగాలంటే వేదశాస్త్రముల రక్షణ వేదవిహిత సనాతనధర్మాచరణ జరగాలని దృఢసంకల్పంతో వేద శాస్త్రములు ఒకే చోట బోధించుటకు ఒక వేదవిద్యాపీఠాన్ని స్థాపించాలని సంకల్పించుకున్నారు. శాస్త్రములు తాను బోధించ వచ్చు కానీ వేదము బోధించుటకు తనవలెనే త్యాగనిరతి కలిగిన అధ్యాపకుడిని అన్వేషిస్తూ, తన వద్ద సంస్కృత అధ్యయనం చేసిన తనశిష్యుడు మరియు సోమయాగం చేసినటువంటి (వారి తల్లిగారి కోరికమేరకు శాస్త్రిగారే దగ్గర ఉండి వారిచేత సోమయాగం చేయించారు) బ్రహ్మశ్రీ మాడుగుల మాణిక్య సోమయాజుల వారైతే తన సంకల్పానికి బలంచేకూరి, సంకల్ప సిద్ధి నిరాఘాటంగా సాగుతుందని ఆలోచించి, ఆంధ్రప్రదేశీయ వేద శాస్త్ర పురోహితవిద్యాపీఠమును స్థాపించి, ఆ విద్యాపీఠంలో తాను శాస్త్ర అధ్యాపకుడిగా గురువర్యులు శ్రీమాడుగుల మాణిక్య సోమయాజుల వారు (శ్రీశ్రీశ్రీ బ్రహ్మానంద తీర్థులవారు) వేదాధ్యాపకుడిగా మెదక్ జిల్లా శివంపేట గ్రామంలో 1970వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశీయ పురోహితబ్రాహ్మణ వేద విద్యాపీఠాన్ని స్థాపించి ఎందరికో అటు వేదము ఇటు శాస్త్రము బోధించినారు. వేద శాస్త్రములతో పాటు, బీదర్ ప్రాంతంనుండి, జ్యోతిష పండితులను, పాఠశాలకు ఆహ్వానించి, విద్యార్థులకు, బోధన చేయించినారు, ఇదే శివంపేట గ్రామంలో ఉన్న, ఆంగ్ల అధ్యాపకుల ద్వారా, ఇంగ్లీషు బోధింప చేయించారు. గణపతి పూజనుండి, వివాహోపనయనాలు, గణపతి, రుద్ర, చండీ హవనాలు, ప్రతిష్ఠా కార్యక్రమాలు, మొదలైన స్మార్త, ఆగమాభ్యాసమును కూడా, సశాస్త్రీయంగా అభ్యసింప చేయించారు. మెదక్ మండల సాహిత్య పరిషత్తును స్థాపించి, వివిధ సాహిత్య కార్యక్రమాలు, ఉపన్యాసాలు, సెమినార్లు, అవధానములు, కవిత గోష్ఠి, నిర్వహిస్తూ, అభ్యసింపచేస్తూ, అంతేకాకుండా లౌకికములైనటువంటి విద్యలనుకూడా బోధించి, ఎందరినో శిష్యులను వారికి నచ్చినటువంటి అనుకూలమైన వృత్తిని ఎంచుకొని ధర్మజీవనాన్ని గడిపి తమ జీవితాలను సార్థకం చేసుకునే విధంగా చేసిన మహాయోగి, కర్మిష్ఠి, కారణజన్ములు, నిస్వార్థధార్మికశక్తి బ్రహ్మలీన బ్రహ్మశ్రీ శాస్త్రిగురువర్యులవారు. మా శిష్యపరివారం యొక్క అదృష్టవశాత్తు వారి శతజయంతి వరకు మేమంతా ఆరోగ్యంగా ఉండి అన్ని విధాలయోగ్యుల మైనందున వారి శతజయంతి చేసుకునే భాగ్యం మాకు కలిగింది. మహాపురుషుల యొక్క శతజయంతి ఉత్సవాలు చేసుకునే భాగ్యం కలిగినందుకు ఆనందంగాఉంది,.

అఖండ భారతదేశంలో శ్రీశంకర భగవత్పాదులు స్థాపించిన చతురామ్నాయ (నాలుగు) శంకరమఠాల పీఠాధిపతులు, శ్రీజగద్గురువులచేత ఆస్థానపండితులుగా గౌరవించబడిన మరియు సాక్షాత్తు అపర కాశీవిశ్వనాథ స్వరూపులు ధర్మసామ్రాట్ యతిచక్రచూడామణి శ్రీశ్రీ కరపాత్ర స్వామి వారిప్రియ శిష్యులు. వారి ద్వారా, మహా షోడశాక్షరి పూర్ణ దీక్ష స్వీకరించి, ఈ ప్రాంతంలో పూర్ణ దీక్షానుగ్రహాన్ని, శిష్యుల కందించిన, మహాశక్తి ధార్మికశక్తి, నాటి అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేద శాస్త్రములను రక్షించుటకై ఎంతో అవిరళకృషిచేసిన మహామనీషి, తమజీవితాన్నే అంకితంచేసి అనేక సనాతనధార్మిక కార్యక్రమాలనుచేస్తూ, ఇతరులతో చేయించిన ధర్మమూర్తి, వేదశాస్త్రపండితులు, శివంపేట గ్రామప్రముఖులు, విద్వన్మణి శిరోమణి ఆచార్య బ్రహ్మలీన బ్రహ్మశ్రీశాస్త్రుల విశ్వనాథశాస్త్రి గారు.

క్రోధినామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమీ తేది 4-3-1926 గురువారం రోజున జన్మించినారు. వారు ఈనేలపై అవతరించి ఈక్రోధినామసంవత్సర ఫాల్గుణ బహుళపంచమి తేది 19-3-2025 నాడు నూరవ సంవత్సర ప్రవేశం జరుగుచున్నది. ఈ సందర్భంగా వారి శిష్య పరివారముచే ఈనాటి నుండి సంవత్సరం పాటు శతజయంత్యుత్సవాలు నిర్వహించుటకు సంకల్పించి, తేది:19/03/2025 రోజున శివంపేటలో శ్రీబగలాముఖీశక్తి పీఠంలో శతజయంత్యుత్సవ ప్రారంభ వేడుకలు ఉదయం 8.00 గంటల నుండి ఘనంగా నిర్వహింపబడుచున్నవి. ఈమహత్తర కార్యక్రమానికి వివిధ ప్రాంతముల నుండి ఎందరో విద్వాంసులు, శిష్యులు, పాల్గొంటున్నారు. సనాతనధర్మానుయాయులు ఈ అవకాశమును సద్వినియోగించుకోగలరని ప్రార్థన.

నమస్సులతో... సభక్తికముగా ... ఆహ్వానిస్తూ ... శిష్య-ప్రశిష్య పరివారము.

మాతాపితృ - గురు ప్రశంస

యస్య జీవంతిధర్మేణ పుత్రమిత్రాణి బాంధవాః
సఫలం జీవితంతస్య నాత్మార్థేకోహి జీవతి ।

వాణీ రసవతీయస్య భార్యాపుత్రవతీ సతీ ।
లక్ష్మీర్దానవతీయస్య సఫలం తస్యజీవనం ।

యస్మిన్ జీవతి జీవంతి బహవః సతు జీవతి
కాకోపి కింనకురుతే చంచ్వాస్వోదర పూరణం ।

నజాతయేన జాతేన యాతివంశ సమున్నతిం ।
పరివర్తిని సంసారే మృతః కోవా నాజయతే ॥

ధర్మసమ్రాట్ శ్రీశ్రీశ్రీ కరపాత్రి స్వామి వారి ఆదేశను సారము వేద - ధర్మ పరిరక్షణ ద్వారా లోకోపకారమునకు జీవితము అంకితము చేసిన గురుదంపతులకివే ప్రణామములు.

శిష్య - ప్రశిష్య - పుత్ర పరివారము.

(దర్శనమ్ మాసపత్రిక నుంచి...)

పంచాంగ గణనకు పూర్వ సిద్ధాంత ప్రతిపాదనలో చారిత్రాత్మక (నిర్ణయం) ఆధారం!

పంచాంగ గణనలో అనాదిగా అనుసరిస్తున్న పూర్వ పద్ధతిని కాదని దృక్ పద్ధతినే పరిగణనలోకి తీసుకోవాలని కొందరు సిద్ధాంతులు వివాదం లేవనెత్తిన తరుణంలో గత 55 సం॥ల క్రితమే మన పూర్వీకులైన పండితులు, సిద్ధాంతులు ఒక 'మహాసభ' నేర్పరచారు.

గత సెప్టెంబర్ 1962లో హైదరాబాద్‌లోనే జరిగింది. శ్రీశోభకృత్ నామ సం॥లో క్షయ, అధికమాస నిర్ణయ నిమిత్తం మహాసభలో చర్చిస్తూ, పూర్వ సిద్ధాంతాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని తీర్మానించారు. గ్రహణ, మూఢమలకు మాత్రమే దృగ్గణితం ఉపయోగించాలని నిర్ణయించారు. ఈ మహాసభకు ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా మన ప్రాంతంలోని పూర్వ మెదక్ జిల్లా, శివంపేట వాస్తవ్యులైన మహా పండితులు, వేద, శాస్త్ర విద్వాంసులు శ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రిగారు ఉండుట విశేషం.

అంతేగాక, ఈ మహాసభ తీర్మానాలను శ్రీశ్రీ ప.ప. ఆచార్య జగద్గురు శ్రీ శృంగేరి పీఠాధిపతులగు శ్రీ అభినవ విద్యాతీర్థ స్వాములవారు, ధర్మసామ్రాట్ శ్రీశ్రీ 1008 కరపాత్ర స్వాముల వారు మరియు ఇంకా మహాపండితులందరూ ఆమోదించిన ఒక చారిత్రాత్మక ఆధారం ఇది!

ఇందువెంట ప.ప. శ్రీశ్రీశ్రీ 1008 కరపాత్ర స్వామివారి శుభాశీస్సులు కూడా (నాగరలిపిలో నున్నది) లభించినవి.

శ్రీశాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారి శతజయంత్యుత్సవ వైభవము




గొప్పగొప్ప మహానుభావులు, విశిష్టవ్యక్తుల శత జయంత్యుత్సవాలు జరుపుకోవడం లోకంలో పరిపాటే. వారు జన్మించి వంద సవత్సరాలు నిండినప్పుడు వారి జన్మదిన సందర్భంగా వారిని స్మరిస్తూ ఒక్కసారి శతజయంతి సభను నిర్వహించుకోవడం ఆ తర్వాత వారిని మరచిపోవడం లోకంలో సహజమే.

కానీ మా గురువరేణ్యులు, తెలంగాణ వైతాళికులు, వేద వేదాంగ పారంగతులు ఆచార్య శిరోమణి, చతురామ్నాయ శంకరాచార్యపీఠ ఆస్థాన విద్వద్వరేణ్యులు, ఆయుర్వేదాచార్యులు ప్రాతఃస్మరణీయులు, పరమపూజ్యులు బ్రహ్మశ్రీ బ్రహ్మలీన శ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గారి శతజయంత్యుత్సవాలు మాత్రం వారి శతజయంతి సంవత్సరం పొడవునా 18 సభలతో వివిధ ప్రాంతాలలో జరుపుకోవడం, సంవత్సరం పొడవునా వారిని స్మరించుకోవడం, తర్వాత ప్రతి సంవత్సరం కూడా వారిని స్మరిస్తూ సభలు జరుపుకోవాలని నిశ్చయించుకోవడం వారి శిష్యులుగా మాకు ఎంతో గర్వకారణం.

మొదటి శతజయంత్యుత్సవ సభ

శ్రీ క్రోధి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి తేది: 19-03-2025 రోజున శ్రీ శాస్త్రి గారి జన్మస్థలమైన శివంపేట గ్రామంలో మహామహిమాన్వితమైన బగలాముఖీ శక్తిపీఠంలో మొదటి శతజయంతి సభ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.



శ్రీ శాస్త్రిగారి కుమారులు మరియు శిష్యులైన శాస్త్రుల దేవదత్తశర్మ, శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, శాస్త్రుల వామనశర్మల నిర్వహణలో సభా కార్యక్రమాలు కొనసాగాయి.

ఇట్టి సభలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, సిద్ధిపేట, పెద్దపల్లి, కామారెడ్డి, యాదగిరి గుట్ట, సంగారెడ్డి మొదలైన అనేక ప్రాంతాలనుండి వారి ప్రత్యక్ష శిష్యులు, ప్రశిష్యులు వారిని అభిమానించే పండితులు, శివంపేట గ్రామ ప్రముఖులు ఎందరో పాల్గొన్నారు.

ముందుగా బగలాముఖీ అమ్మవారికి విశేష అర్చనలు జరిపి, అమ్మవారిని దర్శించి, శ్రీ శాస్త్రిగారి పాదుకలను ఊరేగింపుగా సభాస్థలికి తీసికొని రావడం జరిగింది.

ఆ తర్వాత హైదరాబాద్ వాస్తువ్యులు శ్రీ గంటి నగేశ్‌శర్మ గారి శంఖనాదంతో కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది.

దీప ప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ శ్రీ శాస్త్రి గారి సంస్మరణ సభ, వేదస్వస్తి మొదలగు కార్యక్రమాలతో శత జయంతి సభ ఎంతో అట్టహాసంగా జరిగింది.

'దర్శనం' ఆధ్యాత్మిక మాసపత్రిక వ్యవస్థాపకులు శ్రీ మరుమాముల వేంకటరమణశర్మ గారి 'దర్శనం' ఆధ్యాత్మిక యూట్యూబ్ ఛానల్ మాధ్యమం ద్వారా ఈ సభా కార్యక్రమాల ప్రత్యక్షప్రసారం గావించి అనేక ప్రాంతాలలో ఉన్న శాస్త్రి గారి శిష్యులకు అభిమానులకు దర్శనభాగ్యం కలిగించినారు.

రెండవ శతజయంత్యుత్సవసభ

శ్రీ విశ్వావసు నామ సం॥ చైత్ర బ॥ షష్ఠి తేది : 19-04-2025 రోజున శాస్త్రి గారు శివంపేటలో స్థాపించిన వేదవిద్యాపీఠంలో విద్యార్థులకు వేదవిద్యను బోధించి, వేద విద్యానిధిగా ప్రసిద్ధి పొంది, సోమయాగాన్ని ఆచరించిన బ్రహ్మశ్రీ బ్రహ్మలీన మాడుగుల మాణిక్యసోమయాజి గారి సంకల్ప బలంతో, పవిత్ర కాశీ క్షేత్రంలో స్థాపించబడిన బ్రహ్మస్వ భవనంలో బ్రహ్మస్వభవనం ట్రస్ట్ సభ్యులు శ్రీ దర్శనం వేంకట రమణశర్మ, కాసుల చంద్రశేఖరశర్మ, కాసుల రాధాకృష్ణశర్మ, లగ్గారం చంద్రమౌళిశర్మ, శాస్త్రుల లక్ష్మీనర్సమ్మల నేతృత్వంలో,

మాగురుపత్ని లలితా మాణిక్యసోమయాజి అమ్మగారి పర్యవేక్షణలో శాస్త్రిగారి రెండవ శతజయంతి సభ అత్యద్భుతంగా నిర్వహించబడినది.

ఈ కార్యక్రమంలో శాస్త్రిగారి శిష్యవర్గము, శాస్త్రి గారిని అభిమానించే బంధువర్గము, కాశీలోని ఉద్దండ పండితవర్గము, బ్రహ్మస్వభవన ట్రస్టు సభ్యులు, కాశీనగరవాసులు అసంఖ్యాకంగా పాల్గొన్నారు.

ముందుగా శ్రీశాస్త్రి గారి శ్రీవిద్యాదీక్షాగురువులైన ధర్మసమ్రాట్ యతి చక్రచూడామణి కరపాత్రి స్వామి వారి ఆశ్రమం కేదార్‌ఘాట్‌లో ఘనంగా గురుచరణ పూజా మహోత్సవాన్ని జరుపుకొని, గురుచరణాలను మేళతాళాలతో ఊరేగింపుగా బ్రహ్మస్వభవనంలోని సభావేదిక వద్దకు తీసికొని రావడం జరిగింది.

దీప ప్రజ్వలనం, గురువందనం, సంస్మరణసభ, వేదస్వస్తి, పండిత సత్కారాలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వేద, శాస్త్ర, జ్యోతిష విద్వాంసులైన బ్రహ్మశ్రీ దెందుకూరి యజ్ఞనారాయణ సోమయాజిగారిని కాశీ విశ్వనాథాలయ ప్రధానర్చకులు బ్రహ్మశ్రీ శ్రీకాంత్ మిశ్రాగారిని, శ్రీ శృంగేరీ శారదాపీఠం ధర్మాధికారి శ్రీ చల్లా అన్నపూర్ణ ప్రసాద్ గారిని, విఖ్యాత జ్యోతిష పండితులు శ్రీ సివిబి సుబ్రహ్మణ్యం గారిని ఘనంగా సత్కరించడం జరిగింది.

యతీశ్వరులకు భిక్ష, వేదవిద్యార్థులకు భోజనవితరణ, నారాయణ సేవాత్మకమైన అన్నదానము, భూరి భోజన సమారాధన చక్కగా నిర్వహించబడ్డాయి.

మూడవ శతజయంత్యుత్సవసభ

శ్రీ విశ్వావసు నామ సం॥ వైశాఖ శుద్ధ అష్టమి తేది : 05-05-2025 రోజున సువర్ణభారతి గోశాల ఎల్.బి.నగర్ నందు శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య భక్త సమాజము, తత్త్వం చారిటబుల్ ట్రస్టుల ఆధ్వర్యంలో శ్రీ శంకరాచార్య జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ శాస్త్రిగారి మూడవ శతజయంతి సంస్మరణ సభ అద్భుతంగా జరిగింది.

శ్రీ బంగారయ్యశర్మ గారి నేతృత్వంలో శ్రీ మారుమాముల వేంకటరమణశర్మ గారి సహకారంతో సభ నిర్వహించడం జరిగింది. శ్రీ గంటి నగేశ్‌శర్మ గారి శంఖనాదంతో సభను ప్రారంభించి, జ్యోతిప్రజ్వలన, వేదస్వస్తి, గురువందనం శ్రీ శాస్త్రి గారి సంస్మరణసభ మొదలగు కార్యక్రమాలు అద్భుతంగా జరుపబడ్డాయి.



ఈ కార్యక్రమంలో శ్రీ శాస్త్రి గారి శిష్యవర్గము, భాగ్య నగరంలోని సుప్రసిద్ధ పండితులు, భాగవతం రామారావుగారు, శ్రీ ఆదిశంకరాచార్య భక్తసమాజం సభ్యులు, తత్త్వం చారిటబుల్ ట్రస్టు సభ్యులు విశేషంగా పాల్గొన్నారు.

శ్రీ మల్లాది రామనాథశాస్త్రి గారు, శ్రీ కుప్పా శ్రీనివాస శర్మగారు, శ్రీ భాగవతం రామారావు గారు, శ్రీ బంగారయ్య శర్మగారు, శ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మగారు, శ్రీ దర్శనం వేంకటరమణశర్మ గారు శాస్త్రిగారి ఔన్నత్యాన్ని వారి ధార్మిక జీవనాన్ని గురించి ప్రసంగించి వారిని సంస్మరించుకోవడం జరిగింది.

నాల్గవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వావసు నామ సం॥ వైశాఖ అష్టమి తేది : 20-5-2025 రోజున నిజామాబాద్ నగరంలో బ్రహ్మలీన బ్రహ్మశ్రీ వేలేటి సుధాకరశర్మ గారు స్థాపించిన శ్రీ లలితాదేవి ఆశ్రమాలయము నందు వారి శిష్యులైన వేలేటి పశుపతి శర్మ, గంగవరం రామశర్మ, పార్వేళ శ్రీధరశర్మల నిర్వహణలో అత్యంత వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ చక్రార్చన, శ్రీ దుర్గా సప్తశతీ పారాయణం, శ్రీ గణపత్యథర్వశీర్ష పారాయణం, ఉపనిషత్పా రాయణం, అరుణ పారాయణం, సూర్యనమస్కారాలు, శ్రీ బగలాముఖీ హరిద్రార్చన, సువాసినులచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం మొదలగు కార్యక్రమాలు విశేషంగా జరుపబడ్డాయి.

ఈ కార్యక్రమంలో శాస్త్రిగారి శిష్యవర్గము, శ్రీ గాయత్రీ బ్రాహ్మణ అర్చకపురోహిత సంఘ కార్యవర్గసభ్యులు, శ్రీలలితా దేవి ఆశ్రమ భక్త సమూహము, బంధువర్గము, స్థానిక నగర శాసనసభ్యులు శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తగారు విశేషంగా పాల్గొన్నారు.

ముందుగా హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ గంటి నగేశ్ శర్మ గారిచే శంఖనాదం, ఆ తర్వాత శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త గారిచే దీపప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ, వేదస్వస్తి, సంస్మరణసభ, పండిత సత్కార కార్యక్రమాలు నిర్వహింపబడ్డాయి.

ఈ సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు, ప్రసిద్ధ ఋగ్వేద పండితులు శ్రీ నరేంద్ర కాప్రే గారికి, రామాయంపేట వాస్తవ్యులు, ప్రముఖ సంస్కృతభాషా పండితులు శ్రీ దోర్బల ప్రభాకరశర్మ గారికి మరియు బోధన్ వాస్తవ్యులు ప్రముఖ జ్యోతిష ఆగమ విద్వాంసులు బ్రహ్మశ్రీ గంగవరం నారాయణశర్మ గారికి ఘనంగా పండిత సత్కారములు జరిగినవి.

ఐదవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వావసు నామ సం॥ జ్యేష్ఠ బ॥ షష్ఠి తేది : 17-06-2025 రోజున కరీంనగర్ పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శాస్త్రి గారి ఐదవ శతజయంతి సభ వారి శిష్యపరివారం పురాణం మహేశ్వరశర్మ, మంగలంపల్లి వేణుగోపాలశర్మ, పురాణం శ్రీనివాసశర్మ, మంగలంపల్లి శ్రీనివాస శర్మ, రొట్టెమణిశంకరశర్మ, మల్లోజ్జులహరికృష్ణశర్మ, తల్లం దేవీ ప్రసాద్‌శర్మల నిర్వహణలో అత్యంత వైభవంగా జరిగినది.

ముందుగా ప్రసన్నాంజనేయస్వామిని దర్శించుకొని శ్రీ శాస్త్రి గారి పాదుకలను మేళతాళాలతో ఊరేగింపుగా సభాస్థలికి తీసుకు రావడం జరిగింది.

జ్యోతిప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ వేద పారాయణం, వేదాంతగోష్ఠి, బ్రహ్మసూత్ర భాష్యచింతన, సంస్మరణ సభ, పండిత సత్కారాది కార్యక్రమాలు ఘనంగా జరిగినది.

ఈ సందర్భంగా ప్రముఖ వేదపండితులు, సిద్ధిపేట పాఠశాల అధ్యాపకులు అయిన బ్రహ్మశ్రీ ఆదిరాజుపల్లి పవన దత్త ప్రసాద శర్మగారికి ఘనంగా పండిత సత్కారాన్ని నిర్వహించడం జరిగింది.

ఆరవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వావసు నామ సం॥ ఆషాఢ బ॥ దశమి తేది : 20-7-2025 రోజున శ్రీ నారసింహగురుస్థానము చుంచనకోట భువనేశ్వరీ దేవి అమ్మవారి సన్నిధిలో శ్రీ శాస్త్రి గారి ఆరవశతజయంతిసభ వారి శిష్యుడైన దేశపతి లలితామతి శర్మ నేతృత్వంలో అత్యద్భుతంగా జరిగింది.

దీపప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ, వేదస్వస్తి, వేదాంత గోష్ఠి, శాస్త్రి గారి సంస్మరణసభ పండిత సన్మానాది కార్యక్రమాలు ఘనంగా జరిగినవి.

విశేషంగా సువాసినులచే కోటి కుంకుమార్చన ముగింపు పూజా కార్యక్రమం, సంగీత విభావరి, కార్యక్రమానికి వన్నె తెచ్చినాయి. ఈ సభలో శాస్త్రి గారి శిష్యవర్గము, వారిని అభిమానించే పండిత సమూహము, నారసింహగురు పీఠభక్తి, శిష్యవర్గము, సువాసినీ సమూహము పాల్గొని శాస్త్రి గారిని సంస్మరించుకోవడం జరిగింది.

ఏడవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వావసు నామ సం॥ శ్రావణ శు॥ ప్రతిపద తేది : 25-07-2025 రోజున మా వేద గురువులు బ్రహ్మలీన బ్రహ్మశ్రీ మాడుగుల మాణిక్య సోమయాజి గారి జన్మస్థలము మరియు వారు సన్యాసాశ్రమ స్వీకరణానంతరం సిద్ధి పొంది బ్రహ్మానంద తీర్థులుగా ఆరాధనలందుకొంటున్న పట్లూర్ గ్రామంలో శ్రీ శాస్త్రి గారి ఏడవ శతజయంతి సభ వారి కుమారులైన మాడుగుల పురుషోత్తమశర్మ, మాడుగుల సర్వోత్తమశర్మల నేతృత్వంలో వైభవంగా జరిగింది.

ఇదే రోజున ఈ వేదగురువులైన బ్రహ్మలీన బ్రహ్మశ్రీ మాణిక్య సోమయాజి గారి ఆరాధనోత్సవం కూడా జరగడం, ఉభయ గురువులను సంస్మరించుకొనే అవకాశం రావడం గొప్ప విశేషం. జ్యోతి ప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ, వేదగోష్ఠి, బ్రహ్మసూత్రభాష్యచింతన, గురుసంస్మరణ సభ, పండిత సన్మానాది కార్యక్రమాలు అత్యద్భుతంగా నిర్వహింపబడ్డాయి.

ఉభయ గురువుల శిష్యప్రశిష్య వర్గము, ఆత్మీయులు, బంధువులు, శ్రేయోభిలాషులు గ్రామప్రజలు ఎంతోమంది ఈ సభలో పాల్గొని ఉభయ గురువులను సంస్మరించుకోవడం జరిగింది.

ఎనిమిదవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వావసు నామ సం॥ భాద్రపద శు॥ ద్వాదశి తేది : 04-09-2025 రోజున శ్రీ అఖండానంద సరస్వతీ స్వామి వారి శ్రీ సీతారామాశ్రమం మాసాయిపేటలో కాసుల రామ చంద్రమూర్తి, కాసుల మృత్యుంజయశర్మల నేతృత్వంలో శ్రీశాస్త్రి గారి ఎనిమిదవ శతజయంతి సభ అంగరంగ వైభవంగా జరిగింది.

ముందుగా శ్రీ శాస్త్రి గారి చిత్రపటాలు, పాదుకలు ఊరేగింపుగా సభాస్థలికి తీసికొని రావడం జరిగింది.

జ్యోతి ప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ, సంస్మరణసభ, వేదస్వస్తి, శాస్త్రచింతన ఇత్యాది కార్యక్రమాలు వైభవంగా జరిగినాయి.

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పండితులు, శిష్యవర్గము శాస్త్రి గారి పాండిత్యము, ఔన్నత్యములను ప్రశంసిస్తూ సంస్మరించుకోవడం జరిగింది.

శ్రీ శాస్త్రి గారి శిష్యుడైన లలితామతి శర్మచే చక్కని సంగీత విభావరి మరియు ముప్పవరపు సింహాచల శాస్త్రి భాగవతార్ గారిచే హరికథా కాలక్షేపము కార్యక్రమానికి వన్నె తెచ్చినాయి.

ఈ కార్యక్రమంలో శిష్యవర్గము, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పండితులు, బంధువర్గ సభ్యులు ఆశ్రమ భక్త సమూహము పాల్గొనడం జరిగింది.

తొమ్మిదవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వాసు నామ సం॥ భాద్రపద బ॥ పంచమి తేది : 12-09-2025 రోజున యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో శ్రీలక్ష్మీహయగ్రీవాశ్రమము నందు శ్రీశాస్త్రి గారి తొమ్మిదవ శతజయంతి సభవారి శిష్యుడైన గౌరీభట్ల సత్యనారాయణ శర్మ నేతృత్వంలో వైభవంగా జరిగింది.

మొదట శిష్యవర్గమంతా కలిసి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో వేదపారాయణం, ఉషనిషత్పారాయణ గావించుకొని, శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకొని శ్రీశాస్త్రిగారి పాదుకలను ఊరేగింపుగా శ్రీలక్ష్మీహయగ్రీవాశ్రమమునకు తీసికొనిరావడం జరిగింది.

ముందుగా స్థానిక భక్త సమాజంచే విశేషంగా గురు భజన, ఆ తర్వాత జ్యోతి ప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ, వేదస్వస్తి, శాస్త్రచర్చ మొదలగు కార్యక్రమాలు అద్భుతంగా జరిగినాయి.

ఈ కార్యక్రమంలో శిష్యవర్గము, వివిధ ప్రాంతాల పండితులు, స్థానిక దేవాలయ అర్చక బృందము, బంధు వర్గ సభ్యులు, భక్తజన సమూహము విశేషంగా పాల్గొని శాస్త్రిగారిని సంస్మరించుకోవడం జరిగింది.

పదవ శతజయంత్యుత్సవ సభ

శ్రీవిశ్వావసు నామ సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి తేది : 13-10-2025 రోజున బోయిన్‌పల్లి హైదరాబాదులోని శ్రీ గణేశ్ మందిరంలో శ్రీశాస్త్రి గారి శిష్యుడు ధారూర్ పురుషోత్తమ శర్మ నేతృత్వంలో శ్రీ శాస్త్రి గారి పదవ శతజయంతి సభ వైభవంగా జరిగింది.

జ్యోతి ప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ, వేదస్వస్తి, శాస్త్రిగోష్ఠి సంస్మరణ సభ మొదలగు కార్యక్రమాలు ఘనంగా జరిగినవి.

శాస్త్రి గారి శిష్యవర్గము, వారిని అభిమానించే బంధు వర్గము, ఇతర భక్తజనులు కూడా విశేషంగా పాల్గొని శ్రీ శాస్త్రి గారిని సంస్మరించుకోవడం జరిగింది.

పదకొండవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వావసు నామ సం॥ కార్తీక బ॥ సప్తమి తేది : 11-11-2025 రోజున కామారెడ్డిలోని శ్రీ సంకష్టహర గణపతి క్షేత్రంలో శ్రీ శాస్త్రిగారి పదకొండవసభ వారి శిష్యుడైన గంగవరం ఆంజనేయశర్మ నేతృత్వంలో కన్నుల పండుగగా కొనసాగింది.

ముందుగా శ్రీ సంకష్టహర మహాగణపతి, శ్రీ గ్రహ మండలేశ్వరస్వామి, శ్రీ రాజరాజేశ్వరీలలితా అమ్మవార్లను దర్శించుకొని, హారతులు సమర్పించి, శ్రీశాస్త్రిగారి పాదుకలను మేళ తాళాలతో, వేదస్వస్తితో ఊరేగింపుగా సభావేదికపై తీసికొని రావడం జరిగింది.

జ్యోతి ప్రజ్వలనం, గురువందనం, ఆ తర్వాత విశేషఫల పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, నీరాజనాది ఉపచారములతో శ్రీశాస్త్రి గారి చరణపూజ, సంస్మరణ సభ అద్భుతంగా జరిగినవి.

ప్రముఖ వ్యాఖ్యాత శ్రీ లక్ష్మీ ప్రసన్నగారి వ్యాఖ్యానం చిరంజీవి అలేఖ్య చేసిన భరతనాట్యం, జ్యోతిష విదుషీమణులు శ్రీమతి షణ్ముఖి శైలజ, శ్రీమతిశ్వేత, శ్రీమతి శివరంజని గార్లు జ్యోతిష విషయాలపై చేసిన ప్రసంగాలు సభకు వన్నె తెచ్చాయి.

ఈ కార్యక్రమంలో శాస్త్రి గారి శిష్య, ప్రశిష్యులు, వేద విద్యార్థులు, బంధువర్గము, కామారెడ్డి పురోహితవర్గము, శ్రీ సంకష్టహర మహాగణపతిక్షేత్ర కార్యవర్గ సభ్యులు, భక్తజనులు విశేషంగా పాల్గొని శాస్త్రిగారిని సంస్మరించుకోవడం జరిగింది.

పన్నెండవ శతజయంత్యుత్సవ సభ

శ్రీవిశ్వావసు నామ సం॥ ర మార్గశిర శు॥ ద్వాదశి తేది : 2-12-2025 రోజున నిజామాబాద్ నగరంలోని మల్లారం శ్రీదత్త నిర్మలాశ్రమాలయము నందు శ్రీ శాస్త్రిగారి పన్నెండవ శతజయంతి సభ ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ తోకల సాంబయ్యశాస్త్రి వారి కుమారుడు తోకల శ్రీకాంత్ శర్మల నేతృత్వంలో అత్యద్భుతంగా మొదట శ్రీ దత్తాత్రేయ స్వామి

మూల విగ్రహానికి అభిషేక, అర్చన, నీరాజనాదులను సమర్పించి శ్రీ శాస్త్రి గారి పాదుకలను ఊరేగింపుగా సభావేదికపైకి తీసుకు రావడం జరిగింది.

జ్యోతి ప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ, సంస్మరణ సభ మొదలైన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ బడ్డాయి.

శ్రీ శాస్త్రి గారి జీవిత విశేషాలను గురించి స్థానిక వైద్యురాలు డా॥ మాధవి గారు చక్కగా వివరించినారు. దత్త నవరాత్రులలో భాగంగా శ్రీగురుచరిత్ర పారాయణం, దత్తహోమం కూడా జరిగినాయి.

ఈ కార్యక్రమంలో శిష్యవర్గము, గాయత్రీ బ్రాహ్మణ అర్చక పురోహిత సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు, దత్తనిర్మలాశ్రమ భక్త, శిష్యవర్గము విశేషంగా పాల్గొన్నారు.

పదమూడవ శత జయంత్యుత్సవ సభ

శ్రీవిశ్వావసు నామ సం॥ మార్గశిర బ॥ సప్తమి తేది : 11-12-2025 రోజున వరంగల్ పట్టణంలోని శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయమునందు శ్రీశాస్త్రి గారి పదమూడవ శత జయంతి సభ వారి శిష్యులైన వేద పండితులు పాలకుర్తి నరిసంహమూర్తిశర్మ, నాగేంద్రస్వామి దేవాలయ అర్చకుడు శ్రీ జాగర్లపూడి శ్రీరామశర్మ, భద్రకాళీ దేవాలయ అర్చకులైన యల్లంభట్ల నాగరాజశర్మ, యల్లంభట్ల రమేశ్‌శర్మల నేతృత్వంలో ఘనంగా జరిగింది.

ముందుగా నాగేశ్వర స్వామిని దర్శించుకొని, శాస్త్రిగారి పాదుకలను మేళతాళాలతో, వేదమంత్రాలతో ఘనంగా ఊరేగిస్తూ సభా వేదికపైకి తీసికొని రావడం జరిగింది.

హైదరాబాద్ వాస్తవ్యులు గంటినగేశ్ శర్మగారి శంఖనాదంతో ప్రారంభమై, జ్యోతిప్రజ్వలనం, గురువందనం, గురుచరణపూజ, వేదస్వస్తి, వేదాంతగోష్ఠి, సంస్మరణసభ మొదలైన కార్యక్రమాలు ఘనంగా జరిగినాయి. శ్రీమతి రామక కల్యాణి వ్యాఖ్యానం, సభా నిర్వహణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో శాస్త్రిగారి శిష్యపరివారము, వరంగల్ పట్టణ పురోహితవర్గము, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ గంగు ఉపేంద్రశర్మ, ఎండోమెంట్ అధికారిణి, నాగేంద్రస్వామి దేవాలయ నిర్వహణ కార్యవర్గ సభ్యులు, బంధువర్గ సభ్యులు, శ్రీశాస్త్రిగారి అభిమానులు విశేషంగా పాల్గొని శ్రీశాస్త్రిగారిని సంస్మరించుకోవడం జరిగింది.

పధ్నాల్గవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వావసు నామ సం॥ పుష్య శు॥ ద్వాదశి తేది : 31-12-2025 రోజున మర్కూక్ శ్రీ పాండురంగాశ్రమము నందు శ్రీ శాస్త్రిగారి పధ్నాల్గవ శతజయంతి సభ ఆశ్రమ నిర్వాహకులచే అత్యంత వైభవంగా నిర్వహించబడినది.

అఖండనామ సంకీర్తన, భగవద్భజనలతో ప్రారంభించి, శ్రీ శాస్త్రిగారి పాదుకలను మేళతాళాలతో వేదమంత్రాలతో సభా స్థలికి ఊరేగింపుగా తీసికొని రావడం జరిగింది.

దీప ప్రజ్వలనం, గురువందనం, విశేషఫల పంచామృతాభిషేచనములతో గురుచరణపూజ, వేదస్వస్తి, శాస్త్రచర్చ, బ్రహ్మసూత్ర భాష్యచింతన, సంస్మరణసభ మొదలైన కార్యక్రమాలను ఆశ్రమ నిర్వాహకులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినారు.

శాస్త్రిగారి శిష్యవర్గము, వారిని అభిమానించే పండిత వర్గము, బంధుమిత్రులు, ఆశ్రమ నిర్వాహకులు, భక్తశిష్యవర్గము విశేషంగా పాల్గొని శాస్త్రిగారిని సంస్మరించుకోవడం జరిగింది.

పదిహేనవ శతజయంత్యుత్సవ సభ

శ్రీ విశ్వావసు నామ సం॥ పుష్య బ॥ షష్ఠితేది : 9-1-2026 రోజున నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో టిటిడి కళ్యాణ మండపంలో శ్రీ శాస్త్రిగారి పదిహేనవ శత జయంత్యుత్సవ సభ శ్రీ కాసుల రాధాకృష్ణశర్మ, శ్రీలక్ష్మీగణపతి బ్రాహ్మణ సేవాసమితి, అర్చక, పురోహితవర్గం నేతృత్వంలో అత్యద్భుతంగా జరిగింది.

మొదట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని అక్కడి నుండి శాస్త్రిగారి పాదుకలను మేళతాళాలతో, వేదస్వస్తితో ఊరేగింపుగా సభాస్థలికి తీసుకొని రావడం జరిగింది. దీప ప్రజ్వలన, గురువందనం, గురుచరణపూజ, వేద పారాయణం, వేదాంతగోష్ఠి, సంస్మరణసభ మొదలగు కార్యక్రమాలు ఘనంగా నిర్వహింపబడ్డాయి.

ఈ కార్యక్రమంలో సభా నిర్వాహకులు రామాయంపేట వాస్తవ్యులు, మహామహోపాధ్యాయ బిరుదాంకితులు ప్రముఖ సంస్కృతభాషా విద్వాంసులు శ్రీ దోర్బల ప్రభాకశర్మగారికి, ప్రముఖ స్మార్తపండితులు బేగంపేట వాస్తవ్యులు శ్రీయామవరం రామ శర్మగారికి ఘనంగా పండిత సత్కారాన్ని గావించినారు. మరియు శ్రీమదానందపీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వచన పూర్వక అనుగ్రహభాషణాన్ని అందజేసినారు.

శాస్త్రిగారి శిష్యవర్గము, వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన పండితులు, శ్రీలక్ష్మీగణపతి సేవా సమితి సభ్యులు, ఆలయ అర్చక పురోహితవర్గము, బంధువర్గము విశేషంగా పాల్గొని శ్రీశాస్త్రిగారిని సంస్మరించుకోవడం జరిగింది.

పదహారవ శతజయంత్యుత్సవ సభ

శ్రీవిశ్వావసు నామ సం॥ మాఘ శు॥ ద్వాదశి తేది : 30-1-2026 రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బందనకల్ గ్రామంలో శ్రీ వాసుదేవాశ్రమం, శంకరమఠంలో శ్రీశాస్త్రిగారి పదహారవ శతజయంతిసభ శ్రీ రేపాకశ్రీదేవి రామశర్మ దంపతులు మరియు వారి కుమారుడైన శ్రీ రేపాకరుక్మిణి రాజేందర్‌శర్మల నేతృత్వంలో వైభవోపేతంగా జరిగింది.

ముందుగా రుక్మిణీ వేణుగోపాలస్వాములను దర్శించుకొని, శ్రీ శాస్త్రిగారిని పాదుకలను మేళతాళాలతో, వేదస్వస్తితో సభా స్థలికి ఊరేగిస్తూ తీసికొని రావడం జరిగింది.

తర్వాత జ్యోతిప్రజ్వలనం, గురువందనం, గురుచరణ పూజ, వేదపఠనం, సంస్మరణసభ, పండిత సత్కారాది ఘనంగా నిర్వహింపబడ్డాయి. నిర్వాహకులు శాస్త్రిగారికి, ఆశ్రమానికి గల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ శాస్త్రిగారిని సంస్మరించు కున్నారు.

శిష్యవర్గము, బంధువర్గము, ఆశ్రమభక్తులు శిష్యులు విశేషంగా పాల్గొని శాస్త్రిగారిని సంస్మరించుకోవడం జరిగింది.

పదిహేడవ శతజయంత్యుత్సవ సభ

శ్రీవిశ్వావసు నామ సం॥ ఫాల్గుణ శు॥ అష్టమి తేది : 24-02-2026 రోజున శ్రీ లలితా చంద్రమౌళీశ్వరాలయము, శ్రీ శృంగేరీ శంకరమఠము, బాసర సరస్వతీ క్షేత్రంలో శ్రీ శాస్త్రి గారి పదిహేడవ శతజయంతి సభ వేలేటి రాజేందర్ శర్మ నేతృత్వంలో అంగరంగ వైభవంగా జరిగింది.

శిక్ష	ఘ్రాణము (ముక్కు)	వర్ణోచ్చారణా శాస్త్రము	మంత్రాలను సరైన స్వరంతో పలకడం
వ్యాకరణము	ముఖము	శబ్ద సాధుత్వము	పదాల పుట్టుక మరియు అర్థ నిర్ణయము
ఛందస్సు	పాదములు	మంత్రాల పాద నియమము	అక్షరాల సంఖ్య మరియు గతిని నిర్ణయించడం
నిరుక్తము	శ్రోత్రము (చెవి)	శబ్ద వ్యుత్పత్తి	మంత్రాలలోని గూఢార్థాలను వివరించడం
కల్పము	హస్తములు (చేతులు)	ప్రయోగ శాస్త్రము	కర్మకాండలను నిర్వహించే విధానము
జ్యోతిష్యము	చక్షువు (కన్ను)	కాల విజ్ఞానము	యజ్ఞ యాగాదులకు శుభ కాల నిర్ణయము

ఈ ఆరు అంగాలలో పురోహితుడికి శిక్ష మరియు వ్యాకరణము అత్యంత కీలకమైనవి. ఎందుకంటే మంత్రం యొక్క శక్తి దాని స్వరముపై ఆధారపడి ఉంటుంది. స్వరము మారితే అర్థము మారుతుంది, తద్వారా ఫలితము కూడా విరుద్ధంగా ఉంటుంది. దీనిని నిరూపించడానికి రచయిత "ఇంద్రశత్రు" వృత్తాంతాన్ని ఉదహరించారు.

ఇంద్రశత్రు వృత్తాంతం – స్వర జ్ఞాన ప్రాముఖ్యత

వృత్రాసురుడు ఇంద్రుడిని సంహరించడం కోసం యజ్ఞం చేస్తూ ఒక మంత్రాన్ని పఠించాడు. అతని ఉద్దేశ్యం "ఇంద్రుడిని చంపేవాడు వృద్ధి చెందాలి" అని. కానీ మంత్రం పఠించేటప్పుడు స్వర భేదం జరిగింది.

1. అంత్యోదాత్త స్వరము (తత్పురుష సమాసం) : ఒకవేళ "శత్రు" అనే పదంలో చివరి అక్షరాన్ని గట్టిగా (ఉదాత్తంగా) పలికి ఉంటే, దానికి "ఇంద్రుని యొక్క శత్రువు" అని అర్థం వచ్చేది. అప్పుడు వృత్తాసురుడు వృద్ధి చెంది ఇంద్రుడిని ఓడించేవాడు.

2. ఆద్యుదాత్త స్వరము (బహువ్రీహి సమాసం) : కానీ పొరపాటున "ఇంద్ర" అనే పదంలోని మొదటి అక్షరాన్ని ఉదాత్తంగా పలికాడు. దీనివల్ల అర్థం పూర్తిగా మారిపోయి, "ఎవరికి ఇంద్రుడు శత్రువో (సంహారకుడో) అట్టివాడు (వృత్తాసురుడు) నశించాలి" అని అర్థం వచ్చింది.

ఫలితంగా, ఆ మంత్రం తిరగబడి వృత్రాసురుడు ఇంద్రుడి చేతిలో హతమయ్యాడు. "స వాగ్వజ్రో యజమానం హినస్తి" (తప్పుగా పలికిన వాక్కు వజ్రాయుధమై యజమానినే చంపుతుంది) అనే మాటకు ఇది నిదర్శనం. అందుకే పురోహితుడికి వ్యాకరణ జ్ఞానం, స్వర జ్ఞానం ప్రాణాధారమని శాస్త్రుల వారు స్పష్టం చేశారు.

బ్రాహ్మణ ధర్మాలు మరియు షట్కర్మల విశ్లేషణ

బ్రాహ్మణుడికి శాస్త్రం ఆరు విధులను (షట్కర్మలు) నిర్దేశించింది. వీటిని నిర్వహించడం ద్వారానే బ్రాహ్మణుడు తన తపోశక్తిని నిలుపుకోగలడు మరియు సమాజానికి మేలు చేయగలడు.

- **యజనము :** తన శ్రేయస్సు కోసం యజ్ఞాలు, పూజలు నిర్వహించడం.
- **యాజనము :** ఇతరుల చేత ధార్మిక కార్యాలను చేయించడం (పౌరోహిత్యం). ఇది బ్రాహ్మణుడికి సమాజం పట్ల ఉన్న ప్రధాన బాధ్యత.
- **అధ్యయనము :** నిరంతరం వేద శాస్త్రాలను అభ్యసించడం. జ్ఞానాన్ని సముపార్జించడం.
- **అధ్యాపనము :** తాను నేర్చుకున్న విద్యను శిష్యులకు లేదా ఇతరులకు ఉచితంగా బోధించడం.

- **దానము :** సంపాదించిన దానిలో కొంత భాగాన్ని ధర్మ కార్యాలకు ఇవ్వడం.
- **ప్రతిగ్రహము :** కేవలం తన జీవనోపాధికి సరిపడా దానాన్ని మాత్రమే యోగ్యులైన వారి నుండి స్వీకరించడం.

శాస్త్రుల వారి విశ్లేషణ ప్రకారం, యాజన, అధ్యాపన, ప్రతిగ్రహాలు బ్రాహ్మణుడికి ప్రశస్తమైన జీవనోపాధి మార్గాలు. నేటి కాలంలో బ్రాహ్మణులు ఈ స్వధర్మాలను వదిలి ఇతర వృత్తుల వైపు వెళ్లడం వల్ల సమాజంలో ధార్మిక శక్తి క్షీణిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః" అని గీతలో చెప్పబడినట్లు, తన ధర్మాన్ని నిష్ఠతో ఆచరించడమే శ్రేయస్కరమని ఆయన గుర్తు చేశారు.

చారిత్రక పరిణామం మరియు పౌరోహిత్య వైభవం

భారతీయ చరిత్రలో పురోహితుడు ఎప్పుడూ రాజు కంటే పై స్థానంలోనే గౌరవించబడ్డాడు. రాజు రాజ్యానికి అధిపతి అయితే, పురోహితుడు రాజు యొక్క బుద్ధికి మరియు ఆత్మకు అధిపతి. కౌటిల్యుడి (చాణక్యుడు) అర్థశాస్త్రం ప్రకారం, పురోహితుడు రాజనీతిలోనూ, దండనీతిలోనూ నిష్ణాతుడై ఉండాలి.

చరిత్రలో ఎందరో మహానుభావులు పౌరోహిత్యం ద్వారా రాజ్యాలను నిలబెట్టారు:

1. వసిష్ఠ మహర్షి : ఇంద్రుని నుండి రహస్య మంత్రాలను గ్రహించి ప్రజలను వృద్ధిలోకి తెచ్చారు. రఘువంశ రాజులకు ఆయన కులగురువుగా ఉండి మార్గదర్శనం చేశారు.

2. దేవాపి : వర్షం లేని కాలంలో తన తమ్ముడైన శంతన మహారాజు కోసం పురోహితుడిగా మారి, తన మంత్ర బలంతో వర్షాన్ని కురిపించారు.

3. విద్యారణ్య స్వామి (మాధవాచార్యులు) : విజయనగర సామ్రాజ్య స్థాపనకు మూలపురుషుడై, వేద ధర్మాన్ని పునరుద్ధరించారు.

4. నన్నయ భట్టారకుడు : ఆంధ్రదేశంలో రాజరాజ నరేంద్రుడికి కులపురోహితుడిగా ఉండి, భారతాంధ్రీకరణ ద్వారా వైదిక విజ్ఞానాన్ని సామాన్యులకు అందించారు.

పురోహితుడు కేవలం శాంతియుతమైన పూజలకే పరిమితం కాకుండా, రాజ్యానికి ఆపద కలిగినప్పుడు తన మంత్ర శక్తితో శత్రువులను నిరోధించేవాడు. "బ్రాహ్మణేన సహ రిపుమ్" – అంటే పురోహితుడి సహాయంతో రాజు శత్రువులను సులభంగా జయించగలడని శాస్త్రం చెబుతోంది.

పౌరోహిత్య వ్యవస్థ ఎదుర్కొంటున్న ఆధునిక సవాళ్లు

శాస్త్రుల విశ్వనాథ శర్మ గారు ఈ గ్రంథంలో పౌరోహిత్యానికి పట్టిన దుస్థితిపై లోతైన విశ్లేషణ చేశారు. ఆధునిక కాలంలో ఈ వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది:

- రాజ్యాశ్రయం నశించడం: పూర్వం రాజులు పురోహితులకు అగ్రహారాలను ఇచ్చి వారి యోగక్షేమాలను చూసేవారు. నేడు ప్రభుత్వాల మద్దతు లేకపోవడం, మరియు 1973 నాటి భూగరిష్ట పరిమితి చట్టం (Land Ceiling Act) వంటి చట్టాల వల్ల బ్రాహ్మణులు తమ భూములను కోల్పోయి ఆర్థికంగా చితికిపోయారు.
- **భౌతికవాదం మరియు పాశ్చాత్య నాగరికత :** ప్రజలలో ఆధ్యాత్మికత తగ్గి భౌతికవాదం పెరగడం వల్ల సంప్రదాయ సంస్కారాల పట్ల అశ్రద్ధ ఏర్పడింది. వివాహాలు, ఉపనయనాలు కేవలం వేడుకలుగా మారిపోయాయి తప్ప, అందలి శాస్త్రీయతను ఎవరూ గమనించడం లేదు.
- **పౌరోహిత్యంపై చిన్నచూపు :** సమాజంలో పురోహితుడికి రావలసిన కనీస గౌరవం తగ్గడం వల్ల యువత ఈ వృత్తి వైపు రావడానికి మొగ్గు చూపడం లేదు.
- **ఐకమత్యం లేకపోవడం :** పురోహితుల మధ్య సమన్వయం లేకపోవడం, ఒకరి క్షేత్రంలోకి మరొకరు వచ్చి శాస్త్ర విరుద్ధంగా వ్యవహరించడం వల్ల వ్యవస్థ దెబ్బతింటోంది.

ఈ సమస్యలన్నింటినీ అధిగమించాలంటే పురోహితులందరూ ఒకే వేదికపైకి వచ్చి, తమ విద్వత్తును పెంచుకుంటూ, సమాజంలో మళ్ళీ గౌరవాన్ని సంపాదించుకోవాలని శాస్త్రుల వారు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ పరిషత్ – ఒక దిక్సూచి

పౌరోహిత్య వ్యవస్థను గాడిలో పెట్టడానికి శాస్త్రుల విశ్వనాథ శర్మ గారు "ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ పరిషత్తు"ను స్థాపించి, దాని ద్వారా ఒక కార్యాచరణను రూపొందించారు. ఈ పరిషత్తు యొక్క ముఖ్య ఉద్దేశ్యం వైదిక ధర్మాన్ని రక్షించడం మరియు విశ్వ కళ్యాణాన్ని సాధించడం. ఇందుకోసం సభ్యులు పాటించవలసిన 10 కఠినమైన నియమాలను ఆయన గ్రంథంలో వివరించారు. ఈ నియమావళి పురోహితుడి బాధ్యతను, క్రమశిక్షణను గుర్తు చేస్తుంది.

పురోహిత నియమావళి (పారిషద్యానాం నియమావలి)

1. సంప్రదాయ వేషధారణ : ప్రతి పురోహితుడు తప్పనిసరిగా శిఖ (జుట్టు), యజ్ఞోపవీతం (జంధ్యం), మరియు తిలకము (బొట్టు) ధరించి ఉండాలి. ఇది వారి స్వధర్మ గుర్తింపు.

2. అంకితభావం : తమకు లభించిన పౌరోహిత్య క్షేత్రాలలో నివసించే ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేయాలి.

3. శాస్త్ర నిర్ణయాలకు కట్టుబడటం : ధర్మశాస్త్ర విషయాల్లో లేదా జ్యోతిష్య విషయాల్లో వివాదాలు వచ్చినప్పుడు పరిషత్ విద్వత్ సభ ఇచ్చే నిర్ణయాన్ని శిరసావహించాలి.

4. నిగర్వం : ఏదైనా కష్టమైన కర్మను నిర్వహించేటప్పుడు తనకు ఆ మంత్రంపై పూర్తి అవగాహన లేకపోతే, అహంకారం వీడి ఆ విద్యలో నిష్ణాతులైన మరొక పురోహితుడిని ఆహ్వానించి ఆ కర్మను దోషరహితంగా పూర్తి చేయాలి.

5. పరక్షేత్ర గౌరవం : ఒక పురోహితుడి హక్కు ఉన్న క్షేత్రంలో అతని అనుమతి లేకుండా ఎవరూ ఆచార్యత్వాన్ని స్వీకరించకూడదు.

6. సమయపాలన: బలమైన కారణం లేకుండా ముహూర్తానికి ఆలస్యంగా వచ్చి యజమానిని ఇబ్బంది పెట్టకూడదు. పురోహితుడు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.

7. ప్రాయశ్చిత్తం : పొరపాటున కర్మలో తప్పు జరిగితే, పరిషత్తు విధించే దండనను లేదా ప్రాయశ్చిత్తాన్ని అంగీకరించి ఆత్మీయ శుద్ధి చేసుకోవాలి.

8. ఆర్థిక క్రమశిక్షణ : పరిషత్తు అభివృద్ధి కోసం నిర్ణీత సభ్యత్వ రుసుమును సక్రమంగా చెల్లించాలి.

9. నిత్య సేవా కార్యక్రమాలు: ప్రతిరోజూ కొంత సమయాన్ని సామాజిక అభివృద్ధి కోసం లేదా పరిషత్ పనుల కోసం కేటాయించాలి.

10. ధర్మ సంస్థాపన : భగవంతుని అవతార ఉద్దేశ్యమైన ధర్మ సంస్థాపన కోసం నిరంతరం ప్రయత్నించాలి.

ఈ నియమాలను పాటించడం వల్ల పురోహితుడికి సమాజంలో గౌరవం పెరగడమే కాకుండా, ధర్మం కూడా సురక్షితంగా ఉంటుంది.

జగద్గురువుల ఆశీస్సులు మరియు గ్రంథ ప్రాశస్త్యం

శాస్త్రుల విశ్వనాథ శర్మ గారు రచించిన ఈ "పౌరోహిత్య మీమాంస" గ్రంథానికి భారతదేశంలోని ప్రధాన పీఠాల నుండి జగద్గురువుల ఆశీస్సులు లభించాయి. శృంగేరి శారదా పీఠాధిపతులు, కంచి కామకోటి పీఠాధిపతులు, పూరీ గోవర్ధన పీఠాధిపతులు మరియు ఉత్తరాది మఠాధీశులు ఈ గ్రంథాన్ని ఎంతగానో ప్రశంసించారు.

కంచి పరమాచార్యుల వారు తమ ఆశీఃవచనంలో ఇలా అన్నారు: "బ్రాహ్మణత్వాన్ని రక్షించడం ద్వారానే వైదిక ధర్మం రక్షించబడుతుంది. ఎందుకంటే వర్ణాశ్రమ ధర్మాలు దానిపైనే ఆధారపడి ఉన్నాయి". అలాగే శృంగేరి జగద్గురువులు అభినవ విద్యాతీర్థ స్వామి వారు, పురోహితులు లేకుండా ధర్మాచరణ చేయడం సాధ్యం కాదని, ప్రజలలో పురోహితులపై శ్రద్ధను కలిగించడమే ఈ గ్రంథ ఉద్దేశ్యమని కొనియాడారు.

ఈ గ్రంథంలో కేవలం శాస్త్ర విషయాలే కాకుండా, మాక్స్ ముల్లర్ (Max Mueller), మాక్ డోనెల్ (Macdonell) వంటి పాశ్చాత్య విద్వాంసుల దృక్పథాలను కూడా చర్చించడం రచయిత యొక్క పరిశోధనాత్మక దృష్టికి నిదర్శనం. పాశ్చాత్యులు వేదాలను కేవలం చారిత్రక ఆధారాలుగా చూసినప్పటికీ, భారతీయ పౌరోహిత్య వ్యవస్థ యొక్క లోతును వారు కూడా గుర్తించారని రచయిత వివరించారు.

శ్రౌత మరియు స్మార్త విధానాల వివరణ

పౌరోహిత్యంలో రెండు ప్రధాన పద్ధతులు ఉన్నాయి. వీటిని శాస్త్రుల వారు చక్కగా విశ్లేషించారు.

విభాగము	మూలము	అగ్ని రకము	కర్మల స్వభావము
శ్రౌత విధానము	వేదము (శ్రుతి)	త్రేతాగ్ని (మూడు అగ్నులు)	పెద్ద యజ్ఞాలు (అగ్నిష్టోమము, సోమ యాగం)
స్మార్త విధానము	స్మృతి	ఔపాసన అగ్ని (ఒకే అగ్ని)	షోడశ సంస్కారాలు (నామ కరణం, వివాహం)



శ్రౌత కర్మలు లోక కళ్యాణం కోసం ఉద్దేశించబడ్డాయి. ఇందులో నలుగురు ప్రధాన ఋత్విక్కులు (హోత, అధ్వర్యుడు, ఉద్గాత, బ్రహ్మ) అవసరమవుతారు. ఇక స్మార్త కర్మలు వ్యక్తిగత ఆత్మశుద్ధి కోసం ఉద్దేశించబడ్డాయి. ఇవి ప్రతి గృహస్థు తన జీవితంలో ఆచరించవలసినవి. పురోహితుడికి ఈ రెండు విధానాలలోనూ నైపుణ్యం ఉండాలి.

ముగింపు మరియు ఆచరణాత్మక సూచనలు


శాస్త్రుల విశ్వనాథ శర్మ గారి "పౌరోహిత్య మీమాంస" కేవలం ఒక పుస్తకం కాదు, అది సనాతన ధర్మ పునరుద్ధరణకు ఒక ప్రణాళిక. పురోహితుడు కేవలం ఒక వృత్తిదారుడు కాదు, అతను సమాజం యొక్క ధర్మ నేత్రం. అతను విద్వాంసుడై, సదాచార సంపన్నుడై ఉంటేనే సమాజం సుఖంగా ఉంటుంది.

నేటి కాలంలో పురోహితులు తమ బాధ్యతను గుర్తించి, మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర విజ్ఞానాన్ని, లౌకిక విజ్ఞానాన్ని సమన్వయం చేసుకోవాలి. ప్రతి పురోహితుడు ఒక ఉపాధ్యాయుడిగా మారి, వేద విద్యను తరువాతి తరాలకు అందించాలి. ప్రజలు కూడా పురోహితులను కేవలం శుభకార్యాలకే కాకుండా, తమ జీవితాల్లో ధర్మ మార్గాన్ని నిర్ణయించే ఆచార్యులుగా గౌరవించాలి.

"బ్రహ్మబ్రాహ్మణపరిరక్షణముఖేన విశ్వశ్రేయోవిధానాయ" – అంటే వేద విద్యను మరియు ఆ విద్యను రక్షించే బ్రాహ్మణులను కాపాడుకోవడం ద్వారానే ప్రపంచానికి శాంతి లభిస్తుంది. శాస్త్రుల వారి ఈ మహత్తర ఆశయం నెరవేరాలంటే, సమాజంలోని ఆస్తిక మహాజనులందరూ పురోహిత బ్రాహ్మణులకు వెన్నుదన్నుగా నిలవాలి. ధర్మాన్ని మనం రక్షిస్తే, ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుంది (ధర్మో రక్షతి రక్షితః). ఈ గ్రంథం అందించిన సందేశం ప్రతి హృదయాన్ని తాకి, సనాతన ధర్మం మళ్ళీ దేదీప్యమానంగా వెలగాలని ఆకాంక్షిద్దాం.

స్వస్తి

ఓం తత్ సత్



అహమర్థము పరమార్థము

సమస్త జీవులు జ్ఞాన స్వరూపులు తరతమభావమున వారి యనుభవముననున్న "అహం" (నేను) అనునది పరమార్థము గాకపోయినను దాని అనాత్మభూతములైన దేహేంద్రియాదులు జడములు అహంకారమునకవియే ఆలంబనము. చిద్రూపమగు నాత్మ స్వతంత్రమైనది. దాని నధిష్ఠించి సత్వాదులననుభవించుట చేసి దేహేంద్రియాది అనాత్మభూతమగు జడ ప్రపంచము పరతంత్రము. ఈ పారతంత్ర్యమేది. శాస్త్రమున మిథ్యా శబ్దముచే వ్యవహరింపఁబడుచున్నది. ఈ సిద్ధాంతమును కొందఱు నాటి చార్వాకులు నేటి మార్క్సువాదులు మొదలైన భౌతికవాదులు అంగీకరించరు. వారు జ్ఞానమును గూడ భౌతికమని వ్యాఖ్యా నింతురు. కాని ఆస్తికులు అనఁగా నైయాయికులు, వైశేషికులు, పూర్వమీమాంసకులు సాంఖ్యులు, యోగ్యులు ఉత్తర మీమాంసకులైన ద్వైత-అద్వైత-విశిష్టాద్వైత-ద్వైతాద్వైతులు మొదలైనవారు పై దేహాత్మకాయులను ఖండింతురు. వీరిలో పరిభాషాభేదములు కొన్నియున్నను భౌతిక వాదమును నిరాకరించుటలో నందఱకైకమత్యముగలదు. శ్రుతిస్మృతి-పురాణేతిహాస-ఆగమాదిప్రామాణ్యము నంగీకరించు సమస్తాస్తిక మహాజనులు దేహేంద్రియాది కార్యకరణ సంఘాతమునకంటె ఆత్మభిన్నమైనదని విశ్వసించుచున్నారు. జ్ఞానవిజ్ఞాన నిధులైన భగవద్భక్తులగు జగద్గురుసార్వభౌములు మొదలైన పెద్దలు అహమర్థమునకు జ్ఞాతృస్వరూపమున పర్యవసానము నంగీకరించియున్నారు. ఈ కోవలో నెందరో మహానుభావులు స్వాభిమతములైన యభ్యుదయ నిశ్రేయసముల నధిగమించి కృతకృత్యులైరి. విషయమిట్లు నిర్వివాదమైయున్నప్పటికిని అహమర్థము అనాత్మకోటిలో జేరుననియు కాదనియు రెండు విధములైన విచారములు లోకమున నుండుటచే దాని స్వరూపమును నిష్కర్షగా దేల్చుటకీ విచారముపయుక్తముగా గలదు.

అద్వైతులును ఇతర దార్శనికులవలెనే యహమర్థమునే యాత్మగా నంగీకరింతురు. వారిని సకల పైకలౌకిక వ్యవహారములీయంగీకారముననే కుదిరివచ్చుచున్నం. ఇచట ఒక విశేషము గమనింపవలసియున్నది. సోపాధికుఁడగుజ్ఞాతను "అహం" శబ్దమునకు వాచ్యుడుగను నిత్యనిరతియశవిశుద్ధ జ్ఞాన స్వరూపము లక్ష్యార్థముగను అద్వైతులు స్వీకరింతురు. కాఁగా సోపాధికజ్ఞాత అహమునకు వాచ్యార్థము వ్యవహారదశలో నతడే యాత్మ. పరమార్థదశలో నంతుకంటే విక్షణమై సూక్ష్ముము, కూటస్థము, నిర్వికారము, అసంగుము, అనంతరమునగు చిన్మాత్రమే యాత్మయనుట యద్వైతుల ప్రత్యేకత. ఈ చర్చా పరంపరలోనే తద్విషయకములై ప్రమాణతర్కములను శాస్త్రాచార్యోపదేశముల నాధారముగా ప్రస్తుతించుట పుణ్యహేతువే కాగలదు. చేయువాఁడాయాత్మయెగుదా అని యుందురు. కాని అచటగూడ పరలోకగమనక్రియకు లింగ శరీరమే యాశ్రయముగాని యాత్మగాదనుట గమనింపవలసి యున్నది. పరిపూర్ణము అవి క్రియమమునగునాత్మకు గమనాది క్రియలెట్లు జెల్లగవు? ఇచట ఆత్మయొక వేళ బొత్తిగా నిష్కలము నిష్క్రియమునైనచో శ్రోతవ్యః ఇత్యాదివిధి ప్రాప్తములైన

శ్రవణాదులుసైతముపపన్నములెట్లుగునని శంకగలుగును. అందుకు ఏ సాధిష్ఠాన చిదాభాసము పరలోకాది గమన క్రియాశ్రమైయున్నదే. యిదియే శ్రవణాదులకును నాశ్రయమగు నని సమాధానము నెఱుగవలసియుండును. ఇక చిదాభాసమగు నహమర్థము వ్యావహారికమగుటచే మోక్షదశలోన విభాధిత మగుటంచేసి అహమర్థము నశించినదని చెప్పవలసియుండును. కాఁగా అహమర్థవినాశరూపమగు నీ మోక్షము నర్థించు వాడెవ్వడను మరియొక శంక – కాని పతివ్రతాంగన పతితోడి స్వర్గసుఖముననుభవింపఁదలచి పతి మృతశరీరముతో సహ తన జీవచ్ఛవమును శాస్త్రీయపద్ధతితో వ్రేల్చినట్లు జన్మాంతరము సార్వభౌమపదవి నభిలషించి ప్రయాగ మరణ భృగుపతనాదులు వైదికుఁడువరించినట్లు. వాస్తవమైన యహమర్థము (పరమార్థము) నభిలషించి ప్రాతీతకమైన దేహేంద్రియాత్మక అహమర్థ వినాశమునకు వెఱవఁడనియు ప్రత్యులో తాదృశ – ప్రశరీరత్వము గూర్చియువ్విళ్ళూమనని సమాధానము నెఱుగవలసి యున్నది. కుష్ఠాదిరోగపీడితులు దుఃఖనివృత్తికై బావిలోఁబడుఱు నుఱి వేసికొనుటమొదలైన సాధనముల ద్వారా ఆత్మహత్యా కాండకు దిగుదురు. అట్లె సాక్షి రూపమున వెలయు దీక్షతో అహమర్థ వినాశనమునకు గడుంగుట ప్రశంసార్హ మేయినను ప్రతివాదులుగ గమనింపవలసియున్నది.

శ్రీశాస్త్రుల విశ్వనాథ శాస్త్రిగారి "అహమర్థము – పరమార్థము" వ్యాసంలోని అంతరార్థం

– ఆచార్య తాడేపల్లి పతంజలి

శ్రీశాస్త్రుల విశ్వనాథ శాస్త్రిగారి అహమర్థము – పరమార్థము వ్యాసం అత్యంత గూఢమైన "మోక్షం – అహమర్థం" మధ్య ఉన్న సంబంధాన్ని చర్చిస్తుంది. . అద్వైత వేదాంతంలో ఒక ప్రధానమైన శంకకు (సందేహానికి) ఈ వ్యాసంలో సమాధానం లభిస్తుంది. దానిని వివరించే ప్రయత్నం చేస్తాను.

శాస్త్రిగారు ఈ వ్యాసంలో "నేను" (అహం) అనే భావనకు, "శరీరానికి" మరియు "ఆత్మకు" మధ్య ఉన్న సంబంధాన్ని చర్చించారు. దీనిని ఆధ్యాత్మిక గ్రంథాల వెలుగులో ఇలా అర్థం చేసుకోవచ్చు:

1. ఆత్మ స్వతంత్రం – శరీరం పరతంత్రం

మన శరీరం, ఇంద్రియాలు స్వతహాగా ఏమీ చేయలేవు. అవి "జడములు" (చేతన లేనివి). ఆత్మ అనే చైతన్యం వీటిలో ఉన్నప్పుడే ఇవి పనిచేస్తాయి. ఉదాహరణకు, విద్యుత్ (ఆత్మ) ఉన్నప్పుడే బల్బు (శరీరం) వెలుగుతుంది. బల్బు తనంతట తాను వెలగలేదు, అందుకే అది పరతంత్రం. ఈ ఆధారపడే తత్వాన్నే వేదాంతం "మిథ్య" అంటుంది.

2. భౌతికవాదం – ఆధ్యాత్మికవాదం

- **భౌతికవాదులు :** వీరు కంటికి కనిపించే దేహమే సర్వస్వం అంటారు. జ్ఞానం అనేది శరీరంలో జరిగే కొన్ని రసాయన చర్యల వల్ల వస్తుందని వీరి నమ్మకం.
- **ఆస్తికులు/ఆధ్యాత్మికవాదులు :** వీరు శరీరం కంటే భిన్నమైన, శాశ్వతమైన ఆత్మ ఒకటి ఉందని నమ్ముతారు. దేహం నశించినా ఆత్మ నశించదని భగవద్గీత వంటి గ్రంథాలు చెప్తున్నాయి (విన జాయతే మ్రియతే వా కదాచిన్‌వి).

3. అహమర్థము అంటే ఏమిటి?

మనం "నేను తింటున్నాను", "నేను చూస్తున్నాను" అన్నప్పుడు ఆ "నేను" ఎవరు?

- సాధారణంగా మనం శరీరాన్ని "నేను" అనుకుంటాం (ఇది అజ్ఞానం).
- కానీ నిజానికి ఆ "నేను" అనేది సాక్షిగా ఉన్న ఆత్మ.
- అహమర్థం అంటే "నేను" అనే శబ్దానికి నిజమైన అర్థం. ఇది కేవలం అహంకారం కాదు, తెలుసుకునే గుణం కలిగిన చైతన్యం (జ్ఞాతృ స్వరూపం).

4. విచారణ ఆవశ్యకత

లోకంలో "అహం" అనేది ఆత్మలో భాగమా లేక ప్రకృతికి సంబంధించినదా అనే చర్చ ఉంది. ఈ గందరగోళాన్ని తొలగించి, మనిషి తన నిజ స్వరూపాన్ని తెలుసుకొని మోక్షాన్ని (నిశ్రేయసం) పొందాలని తెలియ చేయటమే ఈ వ్యాసం యొక్క లక్ష్యం.

శాస్త్రిగారి ఉద్దేశ్యం ప్రకారం, మన దేహం జడమైనదని, మనలో ఉన్న ఆత్మ చైతన్యమే అసలైన సత్యమని గ్రహించినప్పుడే మనిషి కృతకృత్యుడు అవుతాడు. శాస్త్రి గారు ఈ వ్యాసంలో

వాచ్యార్థం, లక్ష్యార్థం అనే రెండు కీలక అంశాల గురించి చర్చించారు.

అద్వైతులు కూడా ఇతర దర్శనకారుల (ద్వైత, విశిష్టాద్వైత) లాగే "అహమర్థాన్నే" (నేను అనే భావననే) ఆత్మగా అంగీకరిస్తారు. ఎందుకంటే లోకంలో మనం చేసే పనులన్నీ "నేను చేస్తున్నాను", "నేను తెలుసుకుంటున్నాను" అనే భావనతోనే సాగుతాయి. అయితే, అద్వైతంలో ఒక ముఖ్యమైన విశేషం ఉంది. వారు "అహం" అనే మాటను రెండు కోణాల్లో చూస్తారు:

1. సోపాధిక జ్ఞాత (వాచ్యార్థము) – వ్యవహార దశ

మనం మామూలుగా "నేను" అన్నప్పుడు అది మన శరీరం, మనస్సు, బుద్ధితో కలిసి ఉంటుంది. దీనినే "సోపాధికం" (ఉపాధితో కూడినది) అంటారు.

- **వాచ్యార్థము :** అంటే ఒక మాట వినగానే సామాన్యంగా స్ఫురించే అర్థం.
- లౌకిక వ్యవహారాలన్నీ (తినడం, పడుకోవడం, మాట్లాడటం) ఈ "సోపాధిక అహం" ద్వారానే జరుగుతాయి. అద్వైత శాస్త్రం ప్రకారం వ్యవహార దశలో ఇతడే ఆత్మ.

2. నిరుపాధిక ఆత్మ (లక్ష్యార్థము) – పరమార్థ దశ

ధ్యానంలో లేదా జ్ఞాన స్థితిలో "నేను" అంటే కేవలం శరీరం కాదు. అది అంతకంటే విలక్షణమైనది.

- **లక్ష్యార్థము :** అంటే ఆ పదానికి వెనుక ఉన్న అసలైన లోతైన అర్థం.
- పరమార్థ దశలో ఆత్మ కూటస్థము (మార్పు లేనిది), అసంగుడు (దేనితోనూ అంటుకోనిది), నిర్వికారము (మార్పులు లేనిది), చిన్మాత్రము (కేవల చైతన్యం).

ఆధ్యాత్మిక వివరణ : వాచ్యార్థము / లక్ష్యార్థము

అద్వైత సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడానికి ఒక చిన్న ఉదాహరణ:

ఉదాహరణ: "గంగలో గొల్లపల్లె ఉంది" అన్నారనుకోండి. గంగ అంటే ప్రవహించే నీరు (వాచ్యార్థం). నీళ్లలో ఇల్లు ఉండవు కదా! కాబట్టి ఇక్కడ గంగ అంటే "గంగా నది ఒడ్డున" అని అర్థం చేసుకోవాలి (లక్ష్యార్థం).

అలాగే "అహం" (నేను) అన్నప్పుడు:

- శరీరం + ఆత్మ కలిపి ఉన్నప్పుడు అది వాచ్యార్థం (నేను ఫలానా వ్యక్తిని అని చెప్పుకోవడం).
- శరీరాన్ని, మనస్సును పక్కన పెట్టి చూస్తే మిగిలే కేవల చైతన్యమే లక్ష్యార్థం. ఇదే నిజమైన ఆత్మ. శాస్త్రి గారు చెప్పదలుచుకొన్న విషయం ఇది.

అద్వైతుల ప్రత్యేకత

అద్వైత దర్శనంలోని ప్రత్యేకత ఏమిటంటే, ఆత్మను కేవలం ఒక 'తెలుసుకునేవాడిలా' (Knower) మాత్రమే చూడరు. ఆత్మ అనేది ఎప్పుడూ ఒకేలా ఉండే కూటస్థ చైతన్యం.

- అది దేనికీ అంటదు (అసంగము).
- దానికి పుట్టుక, చావు, మార్పులు ఉండవు (నిర్వికారము).

శాస్త్రిగారు చెప్పినట్లుగా, ఇటువంటి గంభీరమైన విషయాలను శాస్త్రం మరియు గురువుల ఉపదేశాల ద్వారా చర్చించడం పుణ్యప్రదం.

ఈ వ్యాసంలో చివరిగా రచయిత మూడు ముఖ్యమైన ప్రశ్నలను, వాటికి వేదాంతపరమైన సమాధానాలను చర్చించారు:

1. ఆత్మకు 'వెళ్ళడం, రావడం' (గమనాగమన క్రియలు) సాధ్యమా?

ప్రశ్న : చనిపోయిన తర్వాత జీవుడు పరలోకానికి వెళ్తాడు కదా, మరి ఆత్మ వెళ్తున్నట్టే కదా?

సమాధానం : ఆత్మ పరిపూర్ణమైనది, అంతటా నిండి ఉన్నది (విభువు). కాబట్టి ఆత్మ ఎక్కడికీ వెళ్ళదు, రాదు. వెళ్ళేది కేవలం లింగ శరీరం (సూక్ష్మ శరీరం). ఆత్మ కేవలం దానికి సాక్షిగా ఉంటుంది.

2. ఆత్మకు ఏ క్రియలూ లేకపోతే, భక్తి/శ్రవణం ఎందుకు చేయాలి? ఆత్మ నిష్క్రియము (ఏ పనీ చేయనిది) అయితే, శాస్త్రాలు చెప్పే శ్రవణం, మననం, నిదిధ్యాసనం ఎవరు చేస్తున్నారు?

సమాధానం : ఇక్కడ "చిదాభాస" అనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. అద్దంలో ప్రతిబింబించే సూర్యుడు కదులుతున్నట్లు అనిపించినా, నిజమైన సూర్యుడు కదలడు. అలాగే, బుద్ధిలో ప్రతిబింబించిన ఆత్మ చైతన్యాన్ని "చిదాభాస" అంటారు. ఈ

చిదాభాస ఉన్న "నేను" (అహమర్థం) మాత్రమే శ్రవణాదులు చేస్తుంది.

3. మోక్షం అంటే "నేను" నశించడమేనా? మోక్షంలో "నేను" (అహం) అనే భావం నశించిపోతే, అటువంటి మోక్షాన్ని కోరుకునేవాడు ఎవడు? తనను తాను నాశనం చేసుకోవాలని ఎవరైనా కోరుకుంటారా?

సమాధానం : ఇది ఈ వ్యాసంలో అత్యంత కీలకమైన ఘట్టం. దీనిని రచయిత కొన్ని అద్భుతమైన ఉదాహరణలతో వివరించారు:

పతివ్రత ఉదాహరణ : భర్తతో స్వర్గసుఖం పొందాలని ఆశించే స్త్రీ, తన దేహాన్ని అగ్నికి ఆహుతి చేయడానికి (సహగమనం) సిద్ధపడుతుంది. అక్కడ దేహం నశించినా, సుఖం పొందే తన ఉనికి ఉంటుందని ఆమె నమ్ముతుంది.

రోగపీడితుడి ఉదాహరణ: కుష్ట వ్యాధి వంటి భయం కరమైన బాధలు అనుభవించేవాడు, ఆ బాధ నుండి విముక్తి కోసం తన ప్రాణాలను తీసుకోవడానికి (ఆత్మహత్యకు) సిద్ధపడతాడు. అక్కడ అతను కోరుకునేది తన వినాశనాన్ని కాదు, "దుఃఖ నివృత్తిని".

అలాగే, ముముక్షువు (మోక్షాన్ని కోరేవాడు) అజ్ఞానంతో కూడిన ఈ మిథ్యా అహాన్ని (దేహేంద్రియాలతో కూడిన నేను) వదులుకోవడానికి సిద్ధపడతాడు. ఎందుకంటే, ఆ మిథ్యా అహం నశిస్తేనే, అసలైన పరమార్థ అహం (సాక్షి స్వరూపం) ప్రకాశిస్తుంది.

ఆధ్యాత్మిక వివరణ

వ్యాసకర్త చెప్పిన భావం ప్రకారం, మోక్షం అంటే మన ఉనికి నశించడం కాదు, మనకున్న తప్పుడు గుర్తింపు (False Identity) నశించడం.

వ్యావహారిక అహం : "నేను ఫలానా వ్యక్తిని, నాకు ఈ కష్టాలు ఉన్నాయి" అనుకోవడం. ఇది మోక్షంలో నశిస్తుంది.

పరమార్థ అహం : "నేను నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్త స్వరూపుడను" అని తెలుసుకోవడం. ఇది శాశ్వతంగా ఉంటుంది.


రచయిత చివరగా ఒక గొప్ప మాట అన్నారు: సాక్షి రూపంలో ఉన్న అసలైన తనను తెలుసుకోవడానికి, అశాశ్వతమైన అహాన్ని వదులుకోవడం అనేది ఆత్మహత్య వంటిది కాదు, అది అత్యున్నతమైన త్యాగం మరియు ప్రశంసనీయమైన దీక్ష.



వ్యాసంలోని కొన్ని ఆధ్యాత్మిక పదాల అర్థాలు:

సోపాధికుడు = ఉపాధి (శరీరం, ఇంద్రియాలు) కలిగినవాడు. వాచ్యార్థము = పదం యొక్క పై పైన కనిపించే అర్థం. లక్ష్యార్థము = సూచించబడే అంతరార్థం. కూటస్థము = కదలిక లేదా మార్పు లేనిది (మొలకల వంటిది – స్థిరంగా ఉండేది). అసంగుడు = దేనితోనూ సంబంధం లేదా తాదాత్మ్యం చెందనివాడు. లింగ శరీరం = కంటికి కనిపించని సూక్ష్మ శరీరం (మనం చనిపోయాక పరలోకానికి వెళ్ళేది). చిదాభాస = బుద్ధిలో ప్రతిబింబించిన ఆత్మ చైతన్యం. ప్రాతీతికము = భ్రమ వల్ల లేదా తాత్కాలికంగా కనిపించేది. బాధితము = జ్ఞానం కలిగినప్పుడు నశించిపోయేది (తొలగిపోయేది).

ఇది చిన్న వ్యాసమే అయినా ఆధ్యాత్మిక సంశయ విచ్ఛిన్న వ్యాసం. వ్యాస కర్త శ్రీ శాస్త్రుల విశ్వ నాథ శాస్త్రి గారికి జయహో. స్వస్తి.



ప్రాచీన ధర్మ నిర్ణేతలు – మనువు

ధర్మశాస్త్ర ప్రణేతలు, ధర్మనిరతులునగు ప్రాచీన మహర్షులలో ప్రధానంగా పదునెనిమిది మంది పేర్కొనబడ్డారు. వారు :

1. మనువు, 2. బృహస్పతి, 3. దక్షుడు, 4. గౌతముడు, 5. యముడు, 6. అంగిరసుడు, 7. యోగీశ్వరుడు (యాజ్ఞవల్క్యుడు), 8. ప్రచేతసుడు, 9. శాతాతపుడు, 10. పరాశరుడు, 11. సంవర్తుడు, 12. ఉశనసుడు, 13. శంఖుడు, 14. లిఖితుడు, 15. అత్రి, 16. విష్ణువు, 17. ఆపస్తంబుడు, 18. హారీతుడు.

వీరు గాక వసిష్ఠుడు, నారదుడు మొదలగు వారు కూడా స్మృతికర్తలుగా కీర్తించబడ్డారు. దీనికి సంబంధించిన శ్లోక పాదం:"వసిష్ఠో నారదశ్చైవ సుమంతుశ్చ పితామహాः"

వీరిలో మూర్ధన్యుడు మనువు. ఇతడు స్వాయంభువ మనువు. స్వయంభువగు బ్రహ్మకు పుత్రుడగుటచే మహాభారతాది సంహితలలో కీర్తించబడినాడు. ఇతడు బ్రహ్మదేవుని వలన ప్రవృత్తి, నివృత్తి లక్షణాత్మకమైన కర్మ-జ్ఞాన యోగరూపమగు వైదిక ధర్మమును గ్రహించి, తన తరువాతి వారగు భృగువు మొదలగు పదుగురు మహర్షులకు ఉపదేశించెను.

మనుస్మృతి – సంస్కరణలు

మనూపదిష్టమైన ధర్మశాస్త్రమునకు నాలుగు సంస్కరణలు జరిగినట్లు చారిత్రకుల అభిప్రాయం. క్రమముగా ఆ నాల్గింటికి భృగువు, నారదుడు, బృహస్పతి, అంగిరసుడు అనువారు సంస్కర్తలైరి. ప్రస్తుతం మనకు లభ్యమవుతున్న 'మనుస్మృతి' భృగు ప్రోక్తమైనది. ఇది 12 అధ్యాయములలో విభజింపబడి, దాదాపు 2,600 శ్లోకములతో విరాజిల్లుతోంది.

ఈ స్మృతి సకల వైదిక శిష్యజనులచే శిరసావహించబడటమే గాక, ప్రపంచంలోని సమస్త నాగరిక మానవ జాతులకు ఉపయోగపడే పెక్కు అంశములతో నొప్పి, వారి ప్రశంసలకు పాత్రమైనది. ఈ స్మృతి ధారాళమైన ఆర్షభాషలో, ప్రసన్న గంభీర శైలిలో ఉండి పఠితలకు స్ఫూర్తిని ఇస్తుంది. ఇందులో ప్రతిపాదించబడిన సిద్ధాంతములు గౌతమ, బోధాయన, ఆపస్తంబాది మహర్షులు సూత్రించిన విషయములతో ఏకవాక్యతను కలిగి ఉండటం విశేషం.

ధర్మ నిర్ణయం

ధర్మశాస్త్రములలోకెల్లా ప్రాధాన్యము వహించిన ఈ మనుస్మృతి యందు ప్రతిపాద్యమగు విషయం 'ధర్మము'. ఇతర ప్రమాణాలచే తెలియరానిది, స్వర్గాది భోగములకు మరియు మోక్షమునకు పరమ సాధనమైన ధర్మము కేవలం శాస్త్రము ద్వారానే లభ్యమవుతుంది.

అచ్చటచ్చట ధర్మపత్నిని కూడుట మొదలైన కామ విషయములు కూడా ప్రతిపాదించబడినప్పటికీ, "ఋతు కాలాభిగామీ స్యాత్" అని నియమములను బోధించుట చేత అవియు ధర్మసమ్మతములై ధర్మములే అగుచున్నవి. అట్లే, "ఋతామృతాభ్యాం జీవేత" అని నియమ శాస్త్రమును

ఉపదేశించుట చేత, ఇందు ప్రతిపాదించబడిన జీవికాది ఆర్థిక విషయములు సైతము ధార్మికములే అగుచున్నవి.

మనుధర్మశాస్త్ర ప్రాశస్త్యం

ఇక మోక్షోపాయముగా ప్రతిపాదింపబడిన ఆత్మజ్ఞానము సైతము నివృత్తి లక్షణాత్మకమగు ధర్మమే యగుచున్నది. ఈ విధముగా ఈ మనుధర్మశాస్త్రమున ధర్మార్థకామమోక్షములను పురుషార్థ చతుష్టయము ప్రతిపాదింపబడినది. ఇయ్యది స్వాయంభువ మను ప్రణీతమై, పౌరుషేయమయ్యు (మానవ నిర్మితము), అందలి వచనములెల్ల వైదిక శిష్టజనులచే పరమ ప్రమాణముగా అంగీకరింపబడుచున్నవి. ఇది వేదార్థమును చక్కగా ప్రకాశింపజేయుట చేతను, వేద మూలకమగుట చేతను వేద వచనముల వలెనే ప్రమాణములై అలరారుచున్నవి.

వేదములలో మనువు ప్రశంస

మనువు యొక్క మాహాత్మ్యము ప్రాచీన వేద వాఙ్మయంలో ఇలా చాటబడింది :

తాండ్య మహా బ్రాహ్మణము : "మనుర్వై యత్కించిదవదత్తద్భేషజం" (మనువు చెప్పినదంతా ఔషధం వంటిది).

తైత్తిరీయ సంహిత : "యద్వై కించన మనురవదత్తద్భేషజం" అను వాక్యము ద్వారా మనువు చెప్పినదెల్ల పరమోపాదేయమైనదని, హితకరమైనదని కొనియాడబడినది.

ఇతర స్మృతుల అభిప్రాయం

బృహస్పతి మహర్షి మనుస్మృతి ప్రాధాన్యాన్ని వివరిస్తూ, వేదార్థమును వెల్లడించుటలో మనువచనములు పరమోపాదేయ ములని పేర్కొన్నాడు. అంతేకాక, మనుస్మృతికి వ్యతిరేకముగా పలుకు ఏ స్మృతి వచనములైనను ప్రమాణములు కావు అని కచ్చితంగా చెప్పెను. తర్క వ్యాకరణాది శాస్త్రములన్నీ పురుషార్థము లను ప్రతిపాదించు మనుస్మృతికి అనుగుణంగానే ఉండాలని ఆయన వాకొనెను.

పురాణ మరియు భారత వచనం

బ్రహ్మాండ పురాణాది సంహితల ప్రకారం.. పురాణము, మనుధర్మశాస్త్రము, షడంగోపేతమైన వేదము మరియు ఆయుర్వేదము అను ఈ నాలుగింటిని ధర్మాధర్మములను శాసించుటలో స్వతంత్రములై అలరుచున్నవి. మహాభారతంలో ఈ క్రింది విధంగా చెప్పబడింది :

"పురాణం మానవో ధర్మః సాంగో వేదశ్చికిత్సితమ్ । ఆజ్ఞాసిద్ధాని చత్వారి న హంతవ్యాని హేతుభిః ॥"

(**తాత్పర్యం :** పురాణాలు, మనుధర్మం, సాంగవేదము, వైద్య శాస్త్రము – ఈ నాలుగూ ఆజ్ఞాసిద్ధములు. వీటిని కేవలం కుతర్కాలతో వ్యతిరేకించరాదు.)

ధర్మజ్ఞులెవరు?

ఈ విషయమును మనువు స్వయంగా ఇలా వెల్లడించెను:

"ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా । యస్తర్కేణాను సంధత్తే స ధర్మం వేద నేతరః ॥"

తాత్పర్యం : ఋషిప్రోక్తములగు ధర్మోపదేశమును, వేద శాస్త్రములకు విరోధము లేని తర్కము ద్వారా ఎవరైతే సమన్వయము చేస్తారో, అట్టి వారే నిజమైన ధర్మజ్ఞులు. కేవలం తర్కాన్ని మాత్రమే ఆశ్రయించే వారు ధర్మమును తెలుసుకోలేరు.

"అయమాత్మా బ్రహ్మ" ఇత్యాది మహావాక్యములను అనుసరించి ఆత్మయే బ్రహ్మము. బ్రహ్మము జగత్కారణత్వ రూప తటస్థ లక్షణమున నిర్వచింపబడుచున్నది. "యతో వా ఇమాని భూతాని జాయన్తే" మరియు "జన్మాద్యస్య యతః" అను శ్రుతి సూత్రములు ఈ విషయమున ప్రమాణములగుచున్నవి.

కాగా, జగదుత్పత్తి స్థితిలయములకు నిమిత్తోపాదాన ఉభయవిధ కారణ స్వరూపమగు బ్రహ్మమును ప్రతిపాదించుట, ఆత్మజ్ఞాన రూప పరమధర్మమును ప్రతిపాదించుటయే కాగలదు. కావున దానిని ప్రథమాధ్యాయమున తెలియజెప్పుట యుక్తము. అట్టి ఆత్మజ్ఞాన నిష్ఠ అలవడుటకు సాధనభూతములైన సంస్కారములను ద్వితీయాధ్యాయము నుండి ప్రారంభించి ఉపదేశించుట యుక్తతమము.

ద్వితీయాధ్యాయమున ధర్మ పరిభాషను ఇలా ఇచ్చి యున్నాడు :

"విద్వద్భిః సేవితః సద్భిర్నిత్యమద్వేషరాగిభిః ।
హృదయేనాభ్యనుజ్ఞాతో యో ధర్మస్తం నిబోధత ॥"

వేదవేత్తలు, ధార్మికులు, రాగద్వేషాదులు లేనివారైన సజ్జనులచే హృదయపూర్వకముగా స్వీకరింపబడి అనుష్ఠింప బడునది ధర్మమని దీని తాత్పర్యము.

ఇచట వేదవేత్తలు హృదయపూర్వకముగ అంగీకరించి, ధర్మబుద్ధితో అనుష్ఠించునది ధర్మమని ధర్మ పరిభాషను తెలుపుటచే,

అవిచ్ఛిన్న శిష్య పరంపరగా వెలువడిన వేదార్థమే శ్రేయస్సాధనమని మనువు అభిప్రాయపడినట్లు స్పష్టము. ఇట్లు వేద ప్రమాణకములై, శ్రేయస్సాధనములైన కర్మలు లేక జ్ఞానము ధర్మమని ధర్మలక్షణం పర్యవసన్నమైనది.

వేదము, స్మృతి, సదాచారము (శిష్టాచారము), ఆత్మ సంతోషము అను ఈ నాలుగూ దేనిని ఆమోదించునో అది ధర్మమని మరియొక లక్షణము ధర్మ విషయమున చెప్పబడినది. ఇట్టి వేదోక్తమగు ధర్మమునకు భూమండలములోని సమస్త దేశములందలి వివిధ జాతులు వ్యాప్తి రూపమున పాత్రములయ్యు, విశేషించి దాని వికాసమునకు తావలములైన బ్రహ్మావర్తము, ఆర్యావర్తము, మధ్యదేశము మున్నగు పవిత్ర భూభాగముల ఎల్లలు, లక్షణములు నిర్దేశింపబడినవి.

వైదిక ధర్మమును జగత్తులోని సమస్త మానవజాతులు ఆశ్రయించి అభ్యుదయ నిశ్రేయసములను అందవలయుననియు, ఆర్యావర్తాది పవిత్ర భూభాగమున జన్మించిన వేదవిదులైన బ్రాహ్మణోత్తముల వలన తమ తమ అనుష్ఠింపవలసిన ధర్మములను తెలిసికొనవలయుననియు ఈ క్రింది శ్లోకమున వివరింపబడినది:

"ఏతద్దేశప్రసూతస్య సకాశాదగ్రజన్మనః ।
స్వం స్వం చరిత్రం శిక్షేరన్ పృథివ్యాం సర్వమానవాః ॥"

తరువాత నిషేకాని సంస్కార కర్మలు వర్ణాశ్రమముల వారికి అవశ్య కర్తవ్యములనియు; అందు గర్భాధానము, జాతకర్మ, చూడాకరణము, మౌంజీబంధనము (ఉపనయనము) అను సంస్కారములు శరీరమునకు సంబంధించిన బీజ గర్భ సముద్భూతములైన దోషములను తొలగించుననియు వివరించారు. వేదాధ్యయనము, మద్య మాంసాది పరిత్యాగ రూపములైన వ్రతములు, బ్రహ్మచర్యము మొదలైనవి శరీరమును బ్రహ్మప్రాప్తికి సాధనముగా మార్చివేయునని చెప్పియున్నాడు. బ్రహ్మచర్యము నెరుపుచున్న విద్యార్థుల నియమములను మనువు చక్కగా తెలిపినాడు. వానిని ఈ కాలపు విద్యార్థులు తప్పక గ్రహింపవలసి యున్నది.

మనుస్మృతి : విద్యార్థి-ఉపాధ్యాయ సంబంధం మరియు ఆహార నియమాలు.

విద్యార్థి, ఉపాధ్యాయ వర్గములకు మధ్య పరస్పర అనురాగ గౌరవ ప్రపత్తులు నశించిపోవుచున్న ప్రస్తుత కాలమున, మనుస్మృతి లోని ఉపదేశములు ఎంతయు అవసరమగుచున్నవి. ఐదవ అధ్యాయమున చర్చించిన భక్షాభక్ష ప్రకరణము మరియు శుద్ధి ప్రకరణము కూడా మిక్కిలి ఉపాధేయమై ఉన్నవి.

మాంసాహారమును లౌకిక దృష్టితో పరిశీలింపగా, అది పౌష్టికము మరియు రుచ్యము అనుట సత్యమే. అయినప్పటికీ, ధార్మిక దృష్టితో పరిశీలిస్తే దాని ఉత్పత్తి శుక్ర శోణితముల నుండి జరుగుట, అది పొందుటకు ప్రాణి వధ మరియు బంధనములు మున్నగునవి అనివార్యమగుట గమనార్హం. పర్యవసానమున అది పాప హేతువగుట చేత, తదుపయోగము దుఃఖదాయకమే అవుతున్నదని స్మృతి వాక్యములు తెలుపుచున్నవి.

నాకృత్వా ప్రాణినాం హింసాం మాంసం సంభవతి క్వచిత్।
న చ ప్రాణివధః స్వర్గ్యస్తస్మాన్మాంసం వివర్జయేత్ ॥

భావము : ప్రాణులను హింసించకుండా మాంసం లభించదు. ప్రాణి వధ స్వర్గ ప్రాప్తికి విరుద్ధము (పాప హేతువు). కావున, మాంసాహారమును వర్జించవలెను.

అలాగే మాంసము యొక్క ఉత్పత్తిని వివరిస్తూ చెప్పబడిన మరొక శ్లోకము (మనుస్మృతి 5.49):

సముత్పత్తిం చ మాంసస్య వధబంధౌ చ దేహినామ్ ।
ప్రసమీక్ష్య నివర్తేత సర్వమాంసస్య భక్షణాత్ ॥

భావము : మాంసం యొక్క ఉత్పత్తిని (బీభత్సమైన పుట్టుకను), ప్రాణులకు కలిగే వధాబంధనములను (చంపుట, కట్టేయుట) ఆలోచించిన వారు సర్వవిధాల మాంస భక్షణ నుండి విముక్తులు కావాలి.

వర్షే వర్షేఽశ్వమేధేన యజేత శతయోజనమ్ ।
మాంసాని చ న ఖాదేద్యస్తయోః పుణ్యఫలం సమమ్ ॥

ప్రతి ఏటా ఒక అశ్వమేధ యాగం చొప్పున, నూరేళ్ల పాటు వంద యాగాలను నిర్వహించిన వ్యక్తికి ఎంతటి పుణ్యఫలం దక్కుతుందో ... తన జీవితాంతం మాంస భక్షణను విడనాడిన ధీరుడికి అంతటి పుణ్యఫలం లభిస్తుంది. ఈ పోలిక ద్వారా మనువు మాంస విసర్జనలో ఉన్న విశిష్టతను, అహింసా ధర్మంలోని మహోన్నత శక్తిని లోకానికి ఉద్ఘాటించారు."

శుద్ధి ప్రకరణము - అంతఃశుద్ధి వివేచన

మనువు తన 'శుద్ధి ప్రకరణము'నందు బాహ్య శుద్ధికంటే అంతఃశుద్ధికి మిన్నయైన ప్రాధాన్యతను ఇచ్చారు. "జ్ఞానం తపోగ్నిరాహారో..." అన్న సూక్తిని అనుసరిస్తూ - జ్ఞానము, తపస్సు, అగ్ని, సదాచారము, గంగ మృత్తిక (మట్టి), మనస్సు, జలము, వాయువు, సూర్యరశ్మి మరియు కాలము అనునవి ప్రాణికోటి యొక్క శరీరేంద్రియాలకు, మనఃప్రాణాలకు వైజ్ఞానికముగాను,

ఆధ్యాత్మికముగాను అత్యుత్తమ శుద్ధికారకాలని ఆయన నిరూపించారు. కేవలం జలముతో శరీరం శుద్ధి అవుతుందేమో కానీ, సత్యంతో మనస్సు, విద్యతో ఆత్మ శుద్ధి చెందుతాయని మనువు ప్రాశస్త్యాన్ని చాటారు.

షష్ఠాధ్యాయము - వానప్రస్థ, సన్యాస ధర్మాలు :

ఆరవ అధ్యాయమున వానప్రస్థ మరియు పారివ్రాజ్య (సన్యాస) ధర్మాలను మనువు అత్యద్భుతంగా ప్రతిపాదించారు. నిండు యవ్వనం వరకు విద్యాభ్యాసంలో నిమగ్నమై, గృహస్థాశ్రమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, వయస్సు మళ్ళిన తదుపరి (ప్రాయము పశ్చిమ మార్గమున ప్రవేశించగానే) ప్రాపంచిక భోగాలను త్యజించాలని ఆయన బోధించారు. జగత్ కల్యాణమే ధ్యేయంగా, సర్వ భూతాలకు అభయాన్ని ప్రసాదిస్తూ, సమస్త ధర్మాధర్మాలకు అతీతమైన 'జ్ఞాననిష్ఠ' ద్వారా జన్మను సార్థకం చేసుకోవడమే మానవ జీవిత పరమార్థమని మనుధర్మం చాటిచెబుతోంది.

శుద్ధి ప్రకరణము - జ్ఞాన వైరాగ్యములు

శుద్ధి హేతువులను వివరిస్తూ మనువు "జ్ఞానం తపోగ్ని..." అని ప్రబోధించారు. "శరీరానికి, ఇంద్రియాలకు, మనఃప్రాణాలకు వైజ్ఞానికంగాను, ఆధ్యాత్మికంగాను శుద్ధిని చేకూర్చే ద్రవ్య-భావములను మనువు అద్భుతంగా ఉదాహరించారు. జ్ఞానము, తపస్సు, అగ్ని, సదాచారము, గంగామృత్తిక (గంగానది మట్టి), జలము, వాయువు, సూర్యుడు మరియు కాలము - ఇవన్నీ ప్రాణకోటికి పరమ పవిత్రమైన శుద్ధికారకాలు. మనసు నీటితో, బుద్ధి జ్ఞానంతో, ఆత్మ సత్యంతో శుద్ధి చేయబడతాయని ఆయన అంతరార్థం."

షష్ఠాధ్యాయము - వానప్రస్థ, పారివ్రాజ్య ధర్మాలు

మానవ జీవిత పరమార్థాన్ని వివరిస్తూ ఆరవ అధ్యాయంలో ఇలా పేర్కొన్నారు :

"నిండు యవ్వనం వరకు విద్యాభ్యాస నిరతుడై, గృహస్థాశ్రమ ధర్మాలను సంపూర్ణంగా నిర్వర్తించి, వయస్సు మళ్ళిన తర్వాత (జీవితం పశ్చిమ దశకు చేరుకోగానే) కామభోగాలను విడనాడాలి. జగత్ కల్యాణార్థమై సర్వభూతాలకు అభయాన్ని ప్రసాదిస్తూ, ధర్మాధర్మాలకు అతీతమైన జ్ఞాననిష్ఠతో జన్మను సార్థకం చేసుకోవాలి. స్వాధ్యాయే నిత్యయుక్తః స్యాద్దైవే చైవేహ కర్మణి । దైవే కర్మణి యుక్తో హి బిభర్తీదం చరాచరమ్ ॥" (అంటే: నిరంతరం స్వాధ్యాయంలోనూ, దైవచింతనలోనూ ఉండేవారు ఈ చరాచర జగత్తుకు మేలు చేస్తారు.)..' వంటి శ్లోకాల ద్వారా నిరంతర వేదాధ్యయనం, తపస్సు ద్వారానే మోక్షం సిద్ధిస్తుందని మనువు మానవజాతికి దిశానిర్దేశం చేశారు."

యో దత్త్వా సర్వభూతేభ్యః ప్రవ్రజత్యభయం గృహాత్ ।
తస్య తేజోమయా లోకా భవంతి బ్రహ్మవాదినః ॥

(ఏ పుణ్యాత్ముడైతే సర్వ ప్రాణులకు అభయాన్ని ఇచ్చి (ఎవరికీ తన వల్ల భయం కలగదని ప్రతిజ్ఞ చేసి) గృహాన్ని వదిలి సన్యాసం స్వీకరిస్తాడో, ఆ బ్రహ్మజ్ఞాని ప్రకాశవంతమైన ఉత్తమ లోకాలను పొందుతాడు.)

అనే శ్లోక పరమార్థాన్ని అనుసరిస్తూ మనువు వానప్రస్థాశ్రమ ధర్మాలను ఇలా ప్రబోధించారు :

"గృహస్థాశ్రమ బాధ్యతలు తీరిన పిమ్మట, మానవుడు వానప్రస్థుడై అరణ్యములకు ఏగవలెను. ఆ సమయంలో తన భార్యను పుత్రుల రక్షణలో ఉంచవచ్చు లేదా ఆమె ఇష్టపడితే తన వెంట నిడుకొని వెళ్ళవచ్చు. వనవాసము చేయుచున్ననూ, అహింసా మార్గమున పయనిస్తూ, కేవలం కందమూల ఫలములను భుజిస్తూ పంచమహాయజ్ఞాలను నిర్వర్తించాలి. అరణ్యమున ఉన్నప్పటికీ, గృహస్థుని వలెనే అతిథి సత్కారములలో ఏమరపాటు (ప్రమాదము) లేకుండా ఉండాలి.

నిరంతరం జప-తప-స్వాధ్యాయములలో నిమగ్నమై, సర్వ భూతముల పట్ల దయామయుడై మెలగాలి. ఇట్లు వానప్రస్థాశ్రమమున కృతకృత్యుడైన సాధకుడు, సర్వ ప్రాణులకు 'అభయ ప్రదానము' గావించి, సర్వకర్మలను సన్యాసము చేసి (సర్వకర్మ సన్యాసము), తత్త్వ స్వరూపమైన బ్రహ్మలోక ప్రాప్తిని పొంది శాశ్వతానందాన్ని అనుభవిస్తాడు."

ప్రస్తుత సామాజిక స్థితిగతులు

"నేడు మనువు ప్రబోధించిన ఏతాదృశ పవిత్ర ఆశ్రమ ధర్మాలు విస్మృతికి లోనైనవి. నేటి స్త్రీపురుషులు జీవితాంతం కామోపభోగ లంపటులై, అదుపులేని సంతాన భారంతో సతమతమవుతున్నారు. ఆ భారాన్ని తగ్గించుకోవడానికి 'భ్రూణ హత్య' వంటి కృత్రిమ, అమానవీయ మార్గాలను ఆశ్రయిస్తున్నారు. ఇది 'పునర్ దరిద్రః పునరేవ పాపి' (మళ్ళీ మళ్ళీ దరిద్రం, మళ్ళీ మళ్ళీ పాపం) అన్నట్లుగా ఒక దౌర్భాగ్య పరంపరగా దాపురించింది. ఈ నైతిక పతనానికి మనువు నిర్దేశించిన ధర్మ మార్గమే సరైన పరిష్కారం."

రాజధర్మ ప్రకరణము (ఏడవ అధ్యాయము)

"మనుస్మృతి ఏడవ అధ్యాయంలో రాజధర్మం విపులంగా నిరూపించబడింది. రాజును ఇంద్ర, వాయు, యమ, సూర్య, అగ్ని, వరుణ, చంద్ర, కుబేరుల అంశలతో నిర్మితమైన సర్వతేజో మయమూర్తిగా మనువు అభివర్ణించారు.

యస్య ప్రసాదే పద్మా శ్రీర్విజయశ్చ పరాక్రమే ।
మృత్యుశ్చ వసతి క్రోధే సర్వతేజోమయో హి సః ॥

శ్లోకంలో రాజును ఒక సాధారణ మనిషిగా కాకుండా, ఒక శక్తి స్వరూపంగా ఉద్ఘాటించారు. రాజు యొక్క ప్రసాదం (దయ) ఉంటే రాజ్యానికి ఐశ్వర్యం లభిస్తుంది, రాజు పరాక్రమి అయితేనే దేశానికి రక్షణ మరియు విజయం దక్కుతాయి, అలాగే రాజు కోపం (దండనీతి) వహించినప్పుడే దుష్టులకు మృత్యువు వంటి భయం కలిగి సమాజంలో శాంతి నెలకొంటుంది. అని మనువు చెప్పాడు.

ధర్మ రక్షణ - ప్రభుత్వ బాధ్యత

"ప్రభుత్వము (రాజు) ఎంతటి శక్తి సంపన్నమైనదైనప్పటికీ, ధర్మమును అతిక్రమిస్తే అది ఇష్ట ప్రాప్తిని, అనిష్ట నివృత్తిని కోల్పోక తప్పదు. కావున ధర్మమును ఎన్నడూ విస్మరించరాదు.

ధర్మ ఏవ హతో హంతి ధర్మో రక్షతి రక్షితః ।
తస్మాద్ధర్మో న హంతవ్యో మా నో ధర్మో హతో వధీత్ ॥

అనే శ్లోకంలో మనువు ఉద్ఘాటించినట్లుగా - ధర్మాన్ని మనం నాశనం చేస్తే, ఆ ధర్మమే మనల్ని నాశనం చేస్తుంది; ధర్మాన్ని మనం రక్షిస్తే, ఆ ధర్మమే మనల్ని కాపాడుతుంది."

2. సాక్ష్య విధి - అంతరాత్మ ప్రబోధము (ఎనిమిదవ అధ్యాయము)

"సాక్ష్యమును గురించి ప్రస్తావిస్తూ, అబద్ధం చెప్పేవారిని మనువు యమో వైవస్వతస్తస్య రాజా యస్తవ హృది స్థితః । తేన చేదవివాదస్తే మా గంగాం మా కురూన్ గమః .' అనే శ్లోకం ద్వారా హెచ్చరించారు. వివస్వతుని కుమారుడైన యమధర్మరాజు (లేదా సర్వాంతర్యామి అయిన పరమాత్మ) నీ హృదయమున నిత్యం జాగరూకుడై నివసిస్తున్నాడు. న్యాయస్థానంలో నీవు యదార్థమును పలికినచో, ఆ పరమాత్మతో నీకు ఏ వివాదము ఉండదు. అట్టి సందర్భంలో నీవు ప్రత్యేకంగా గంగను గానీ, కురుక్షేత్రాది పుణ్య



క్షేత్రాలను గానీ సేవించవలసిన పనిలేదు. ఎందుకంటే, సత్యకథనము (యదార్థము చెప్పడం) అనేది సర్వ పుణ్యములను ప్రసాదించే పరమ పవిత్ర కార్యము. అంతరాత్మకు విరుద్ధంగా పలకకుండా ఉండటమే మహా పుణ్యమని మనువు ఇక్కడ చాటిచెప్పారు."

తొమ్మిదవ అధ్యాయము: కుటుంబ మరియు రాజ్య ధర్మాలు

"తొమ్మిదవ అధ్యాయంలో పాతివ్రత్య ప్రభావము, నియోగం వంటి పద్ధతులపై వివేచన, మరియు దాయభాగ విచారణ (ఆస్తి పంపకాలు) విపులంగా చర్చించబడ్డాయి. ముఖ్యంగా 'స్త్రీ ధనము' మరియు దాని ఉత్తరాధికార బాధ్యతల గురించి మనువు స్పష్టమైన నియమాలను విధించారు. ఇదే అధ్యాయంలో రాజ్యానికి సంబంధించిన సప్తాంగములు (స్వామి, అమాత్య, రాష్ట్ర, దుర్గ, కోశ, దండ, మిత్ర) మరియు మిశ్రజాతుల లక్షణాలను వివరించారు. యవనులు, శకులు వంటి వివిధ జాతులు అనుసరించాల్సిన ధర్మాలను, చాతుర్వర్ణాల విశేషాధికారాలను కూడా ఇక్కడ నిరూపించారు."

పదవ మరియు పదకొండవ అధ్యాయములు: విపద్ధర్మ మరియు ప్రాయశ్చిత్తము

"పదవ అధ్యాయంలో విపత్కాలంలో (ఆపద సమయాల్లో) బ్రాహ్మణాది వర్ణాలు అనుసరించాల్సిన జీవనోపాధి మార్గాలను వివరించారు. సంపద ప్రాప్తికి అవసరమైన ఏడు ఉపాయాలను (విద్య, శిల్పం, భృతి మొదలైనవి) సూచించారు. పదకొండవ అధ్యాయం ప్రధానంగా దాన ప్రకరణము మరియు ప్రాయశ్చిత్త ప్రకరణము గురించి వివరిస్తుంది. మానవుడు చేసిన పాపాలకు ఏ విధమైన ప్రాయశ్చిత్తాలు చేసుకోవాలో, పశ్చాత్తాపం ద్వారా మనస్సును ఎలా శుద్ధి చేసుకోవాలో ఇక్కడ చర్చించారు."

పన్నెండవ అధ్యాయము: కర్మఫలం మరియు మోక్ష మార్గం

"చివరిదైన పన్నెండవ అధ్యాయంలో కర్మకాండపై అద్భుతమైన వివేచన జరిగింది. క్షేత్రజ్ఞుడు (ఆత్మ), భూతాత్మ మరియు జీవుడి ప్రయాణాన్ని వివరిస్తూ, కర్మఫలాల వల్ల కలిగే నరక బాధలను హెచ్చరించారు. సత్త్వ, రజస్, తమో గుణాల ప్రభావం వల్ల జీవుడు పొందే గతులను వివరించారు. ముఖ్యంగా ప్రవృత్తి, నివృత్తి ధర్మాల మధ్య వ్యత్యాసాన్ని చూపుతూ – ఫలాపేక్ష లేకుండా చేసే 'నివృత్తి ధర్మము' మోక్షానికి (నిశ్రేయసము) ఎలా దారి తీస్తుందో మనువు ఇక్కడ అమూల్యంగా ప్రతిపాదించారు."

వేదమే పరమ ప్రమాణం (వేద ప్రామాణ్యం)

"ధర్మాధర్మ విచక్షణలో వేదమే అద్వితీయమైన నేత్రము వంటిది. అది నిత్యము, అపౌరుషేయము మరియు అచింత్య రచనా రూపమైనది. మీమాంసాది తర్క న్యాయాల సహాయం లేకపోయినా, భూత-భవిష్యత్-వర్తమాన కాలాలకు వేదమే స్వతంత్ర ప్రమాణమని మనువు నిరూపించారు. ఇతర తర్క న్యాయాలన్నీ వేదానుసారంగా ఉన్నప్పుడే ప్రామాణ్యాన్ని పొందుతాయి. పితృదేవమనుష్యాణాం వేదశ్చక్షుః సనాతనమ్ । అశక్యం చాప్రమేయం చ వేదశాస్త్రమితి స్థితిః అను శ్లోకం ద్వారా పితృదేవతలకు, దేవతలకు మరియు మనుష్యులకు వేదమే సనాతనమైన జ్ఞాననేత్రమని ఆయన ప్రబోధించారు."

తర్కము మరియు వేద బాహ్య స్మృతులు

"వేదానికి అనుకూలమైన తర్కమే సరైన ప్రమాణం; వేద విరుద్ధమైన తర్కం అప్రమాణం. యా వేదబాహ్యాः స్మృతయో యాశ్చ కాశ్చ కుదృష్టయः । సర్వాస్తా నిష్ఫలాः ప్రేత్య తమోనిష్ఠా హి తాः స్మృతాः...' అను శ్లోకంలో వేద బాహ్యమైన సిద్ధాంతాలన్నీ అశాశ్వతాలని, అవి తమఃప్రధానమైనవని మనువు హెచ్చరించారు. వేద మూలము లేని విద్యలు మనుష్యుడిని ఉన్నత స్థితికి చేర్చలేవని ఆయన భావం."

ఫలశ్రుతి మరియు ముగింపు

"అంతమున, సకల శాస్త్రార్థ పారంగతుడైన స్వయంభువ మనువు ముఖారవిందం నుండి వెలువడిన ఈ ధర్మ సంహితను ఎవరైతే సవిస్తారంగా పఠిస్తారో, వారు సర్వపాపముల నుండి విముక్తులవుతారు. అట్టి సాధకులు అంతిమంగా బ్రహ్మలోక ప్రాప్తిని పొంది, శాశ్వతానందాన్ని అనుభవిస్తారని 'మనుః స్వాయంభువో దేవాः సర్వశాస్త్రార్థపారగः' అనే సందర్భంలో గ్రంథ సమాప్తి గావించబడింది."



హిందూ శబ్ద నిర్వచనము

పాశ్చాత్యులు కొందఱు హిందూ శబ్దమును "డాక్యూ" (దస్యు) అను నర్థమున ప్రయోగించిరి గాన మనమా శబ్దమును వాడరాదని కొందఱు అనుచున్నారు. కానీ యీ యభిప్రాయము సరియైనది కాదు. ఎవరో ఒకరు అట్లు ప్రయోగించినను అనేకములగు ప్రాచీన దేశ గ్రంథములలో హిందూ శబ్దము మిక్కిలి ఉత్కృష్టార్థమున ప్రయోగింపబడినది. పారశీ సంప్రదాయమున వెలసిన "శా తీర్" అను గ్రంథమున "గుస్తాస్ప్" అను చక్రవర్తి తన గురువగు "జర్దుష్టుని" తో శాస్త్రార్థములు సలుపుటకు భారత దేశము నుండి "వ్యాసుడు" అను నొక బ్రాహ్మణ మునిని పిలిపించెననియు, నాతడు మిక్కిలి ఉదారమగు బుద్ధిమంతుడై యుండెడివాడని

"అక్బర్ నామా" అనే వ్యాస నామ అజాం -ద్ ఆ మద్ దానాకి అకల్ చునా నస్" అనునాయతులో వివరింపబడి నది. ఇదే గ్రంథమున 163వ అధ్యాయము లోని క్రింది ప్రశంస లభించుచున్నది:

"చూ వ్యాస హిందీ బల రవ ఆమద్ గుస్తాస్ప్ జరస్తర్ భ రవ్యానంద"

వ్యాసుడను హిందూ మహాశాంతుడు బలరావము నల్గున రాజధానికి విచ్చేసినప్పుడు ఈ ఇరాన్ దేశమునకు అప్పటి చక్రవర్తియైన గుస్తాస్పుడు తన ప్రధాన పండితుడగు జరథుష్ట్రుని పిలిపించెను. అతని సమక్షమున బహు నాట్య పూర్వకముగ వ్యాసుడు ప్రసన్నమకై అమ... "నేను హిందూ నిజాద్" (నేను హిందూ దేశమున పుట్టిన హిందువును) అని తన పరిచయము గావించుకొన్నట్లును, ఆ పిమ్మట వారిరువురకు శాస్త్రవాదములు జరిగినవనియు, అందు వ్యాసుడు జరథుష్ట్రుని పరాజితుని చేసినట్లును, తదనంతరమతడు తిరిగి భారతదేశమునకు తరలిపోయెననియు "బ హిందూ వా గస్తా" ఇత్యాదిగా గ్రంథమున చెప్పబడుచున్నది.

చైనా యాత్రికుని వివరణ

చైనా యాత్రికుడు హుయాన్ చాంగ్ (Hiuen Tsang) భారతదేశమును సందర్శించినప్పుడు దాని విషయమై వ్రాసిన తన ప్రయాణ కథనములలో ''ఇందు'' అను శబ్దమును ప్రయోగించియున్నాడు. దానికి మూలము "ఇందు" అను సంస్కృత శబ్దమని అతని అభిప్రాయము. చంద్రుని వలె సర్వ దేశములకు భారతదేశము జ్ఞానకాంతిని ప్రసాదించునదగుటచే ఆ శబ్దము అన్వర్థమనియు (తగినదనియు) అతడు అభిప్రాయపడెను. ప్రాచీన

భారతదేశమునకు చెందిన ప్రసిద్ధ కవులు పెక్కుమంది మిర్చి అలాయుద్దీన్ ఖిల్జీ లోని శబ్దమును ప్రయోగించిరి.

"అటలీ కాటి మహా పాట అటలీ తారా గధ స్థానమ్ । అటలీ నగరీ అజ్మీర్ అటలీ పాండవ స్థానమ్ । దురి పాండూ రాజా రూమ్ మదీ నధ్యాయ్ జుపై బాప్"సకల జగత్ మే భాల సా పంధ గా జే. జినే ధర్మ హిందూ సభ భండే భాజే. ధన

హిందూ పృథ్వీరాజ జనే రజవహ ఉజారియే. (పృథ్వీరాజ్ రాసో)

హిందున కే చోటీ రోటీ రాఖీ హై సిపాహిన కే, కాంధే మే జనైఊ రాఖే మాలా రాఖీ కర మే" (భూషణ్).

(మేరుతుంగ): "ఏనం చ దూషయంత్యేవ స హిందూ: శ్రోత్రియ ప్రియ:"

(కాళికా పురాణం): "అత ఏవ యవనై: కాలేన హిందవో వింధ్య మావిశన్"

ఇది భవిష్య పురాణం మరియు శివపురాణం లోని శ్లోకాల ప్రస్తావన.

"సప్త సింధు స్థితైవచ మహత్ హిందూ యావనిచ".

భవిష్య పురాణం (ప్రతిసర్గ పర్వం 5/36): "వినశే తపసావాప్యాన్ దైవికాన్ దుష్టమానసాన్ । తైరభి: శత్రువర్గాంశ్చ స హిందురభిధీయతే".

శివుడు పార్వతీదేవితో ఇట్లు నుడువుచున్నాడు: "బ్రహ్మలోక కలియుగమున హిందూ ధర్మ విధ్వంసకులుగా రాజన్యులెందరో పుట్టగలరు. హీనమైనదానిని దూషించువారు హిందువులని చెప్పబడుదురు".

రామకోశం:

"హిందూ దుష్టో న భవతి నాపి విదూషక: ।
సద్ధర్మ పాలకో విద్వాన్ శ్రౌత ధర్మ పరాయణ:".

భావం: దుష్టులను, మనుష్యులను చంపువాడు అనాక్యము గుననియు, సద్ధర్మమును పరిపాలించువాడు, శ్రౌత ధర్మ పరాయణుడు, విద్వాంసుడు 'హిందువు' అని చెప్పబడుచున్నాడు.

అద్భుతకోశం:

"హీనం దూషయతి ఇతి హిందూ: జాతి విశేష: హిందూ హిందూకౌ సంసిద్ధౌ దుష్టానాంచ విధూషణే".

(అద్భుత కోశము)

మేదినీ కోశం : "హిందూశ్చ హిందవ:". దుష్ట హింస చేసేవాడు హిందువు అని పేర్కొనబడింది. ధర్మభ్రష్టులను, పతితులను దూషించువాడు అనగా జాతి బహిష్కృతుడు అనియు వాడు చండాలుడు అనియు పిలువబడుచున్నాడు.

వేదములు, రామాయణము, మహాభారతము పురాణేతి హాసముల ద్వారా పైన చెప్పిన లక్షణములన్నియు సంపన్న మగుచున్నవి. శ్రీరాముడు రావణాది దుర్జనులను సంహరించెను. శ్రీకృష్ణుడు అట్లే గావించెను. అట్టి వారు ధర్మభ్రష్టులను తన శత్రువులను సైతము బహిష్కరించెను.

ఈ విధముగ మేరు తంత్రము, కాళికా పురాణము, మరియు కోశము మున్నగు గ్రంథములలో హిందూ శబ్దము కానవచ్చు చున్నది. ఆ మేరు తంత్ర గ్రంథమున హిందూ శబ్ద భాష్యములు స్పష్టముగా ఉన్నవి. తంత్రమును ఆధునిక గ్రంథమనుటకు వీలు పడదు.

ఏలననగా ఇది ప్రాచీన గ్రంథము. ఋషులకు భవిష్య జ్ఞానము కరతలామలకము. కావున వారు తమ యోగ ప్రజ్ఞతో రామాయణాది పురాణ గాథలను ముందే రచించిరి. సారాంశమే మనగా వేదముల వలెనే పురాణ ఇతిహాసములలో కూడా పైన చెప్పిన లక్షణములే ఉన్నవి. వేదములలో అనుష్ఠాన కార్యములు ఏ విధంగా అయితే వివరించబడినవో, పురాణాదులలోనూ అదే విధంగా అనుష్ఠాన కార్యములు ఉన్నవని తెలియజేయుటయే దీనిలోని విశేషము.

అనగా ఈ విధముగ పై పురాణ వచనముల ఆధారముగా హేనందూష అనియు, సదాచార భ్రష్టులనియు, జాతి బహిష్కృతులనియు, హింసను చేయువాడనియు 'హిందూ' శబ్దమునకు అర్థము చెప్పబడుచున్నది.

దండించువాడు హిందువనబడును. ఈ లక్షణములన్నియు వర్ణాశ్రమానుసారముగా ఉండువాని యందు చక్కగా పొసగుచున్నవి. సింధు శబ్దము నుండి ఉత్పన్నమైన హిందూ శబ్దమునకు శాస్త్రోక్త గాథలతో సంబంధము లేకపోయినను, ఎలాగైతే కాలక్రమేణా ఆ దేశమున గల ధర్మానుయాయులై ఉండుట చేత వారి నుండి వచ్చిన దేశమును బట్టి ఆ పేరు స్థిరపడటం సహజము. దీనిని బట్టి 'హిందూ' శబ్దము ముఖ్యముగా వర్తించుట సహజము.

దేశదృష్టిని అనుసరించి సంప్రదాయం ప్రకారం ధర్మశాస్త్రము లలో బ్రహక్తి లేని వారైననూ హిందువులే కానీ, వారు మాతృ ధర్మమును స్మరించుకొని హిందువులని పిలువబడుట యుక్తమే. ఈ దృష్టిననుసరించియే విదేశీయులు భారతదేశాన్ని "హిందూ స్థానము" అని పిలిచినప్పుడు వారు, ఇతర ఇస్లామీయ దేశాలలో హిందువులనే పిలుస్తారు కానీ భారతదేశమున అట్లు కాదు. మహమ్మదీయులకంటే మునుపు లేని ఏ ధర్మములకంటే భిన్నంగా హిందువు అనే శబ్దం ఉచ్చరించబడుతున్నది. కొందరు హిందూ శబ్దార్థమునకు "గైర్ ముస్లిం" (ముస్లిం కానివారు) అనే అర్థమును

చెప్పుటకు సాహసించుచున్నారు. ఇది ధర్మదృష్టికి పొరపాటు. ఇది అత్యంత అవమానజనకము.

ప్రభుత్వ శాసన దృష్టిలో (Transcribed Text)

ప్రభుత్వ శాసన దృష్టిలో :- హిందువులకంటే హిందువుల ద్వారా శాసింపబడు ప్రజా సముదాయము విశేషము (అనగా జైనులు, బౌద్ధులు, సిక్కులు మున్నగు వర్గ విశేషములతో కూడిన సమస్త వర్ణ ధర్మముల వారు) గ్రహింపబడుదురు. మరియు శాసనము (దాయభాగములు) హిందువుల శాస్త్రాధారముగా జరుగుచుండును. హిందూ లా (Hindu Law) కు ముఖ్య ధార గ్రంథములు దాయభాగము, మితాక్షర, వ్యవహారమయూఖము మున్నగు నిబంధములు. వానికి ఆధారములు మన్వాది స్మృతులు, వానికి మూలములు వేదములు.

జైనులు, బౌద్ధులు వేద ప్రామాణ్యమును కూటస్థ పరబ్రహ్మ పరమాత్మను మరియు సంధ్యోపాసన - యజ్ఞయాగాది శ్రౌత స్మార్త ధర్మములను అంగీకరింపరు. కానీ వ్యావహారికములగు దాయవిభాగాదులను జ్యోతిష - దైవిక - పునర్జన్మాది వ్యవస్థలను విరోధింపకుండుటయే గాక యామోదించు వారు నగుటచే హిందూ సంప్రదాయానుయాయులై యున్నారు.

రాజనీతి దృష్టిలో :- నేటి రాజకీయవాదులు ప్రజా బాహుళ్యాదరమును కోరుచుండుట సహజము. వారి దృష్టి ననుసరించి మేము హిందువులము అని చెప్పుకొనగల ప్రతివారు హిందువులే. కావున హిందూస్థానమున వసించు ప్రతి వ్యక్తిని హిందూ వ్యక్తిగా రూపొందింప ప్రయత్నింతురు.

ఆర్య సమాజ దృష్టిలో :- దయానంద సరస్వతుల వారు మొదలగు వారు అనేక సందర్భములందు హిందూ జాతిని ముఖ్యముగా ఆర్యజాతి అని చెప్పుచుండిరి. ఈనాడును "కృణ్వంతో విశ్వమార్యం" అని ఘోషించుచు సంపూర్ణ ప్రపంచమును ఆర్యజాతిగా రూపొందింప ప్రయత్నించుచున్నారు. కానీ వారి ఆర్యత్వము గూడ హిందూత్వమును సమర్థించలేకపోయినది. హిందూత్వ సిద్ధికి వారు కొన్ని స్వాభావికములగు వైదిక సంస్కారములను అపేక్షించుదురు. భారత భూమి పితృభూమి కాని వారును దానిని పితృభూమిగా భావించి దానిని స్వీకరించు వారును హిందువులని నిర్వచించబడుచున్నది. పై వాక్యములను అనుసరించి వాస్తవముగా మాతృభూమి భారతదేశము అయ్యుండి ముస్లింలు, క్రైస్తవులుగా రూపొందిన వారి యందు హిందూత్వము వ్యాప్తమైనది. అనగా హిందువులు కాని వారి యందు హిందూత్వము సంక్రమించినదని తాత్పర్యము.

ఇక భారతదేశమున జన్మించి పితృభూమి అని చెప్పుకొన్ననూ నాస్తికులుగా పుణ్యభూమిని అంగీకరింపని హిందువుల యందు వ్యాప్తియైన లక్షణమునకు భంగము కలుగును. అనగా హిందువులైన వారి యందును హిందూత్వ లక్షణము పట్టు పడదని తాత్పర్యము. పితృభూమిత్వము, పుణ్యభూమిత్వము అను వానిని కేవల వైయక్తిక స్వతంత్ర లక్షణములుగా భావించినను, పితృ భూమిత్వము నాస్తికాన్న ముసల్మానుల యందును పుణ్య భూమిత్వమును అంగీకరించు ఒకానొక హిందూ సమాజముగా అన్వయిస్తే అతివ్యాప్తి -అ వ్యాప్తి దోషములు తప్పవు.

పుణ్యత్వం ప్రత్యక్ష వస్తువు కాదు. కావున పుణ్య-పాప నిశ్చయము వేదాది శాస్త్రాధీనమైన విషయము. కానీ హిందూ మహాసభ వారు ఏ శాస్త్రమును ప్రమాణముగా భావింపరు. శాస్త్రముతో పనిలేకయే వారి ముఖ్యాశయములైన కొన్ని సంస్కారములు హిందూత్వమునకు ఆధారములు. పై పరామర్శ వలన హిందూత్వము భావించుటలో ఏ సత్ దృక్పథము కనబడదు.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘము, జనసంఘము మున్నగు వారి దృష్టి:- రా. స్వ. సే. సం. (RSS) వారు హిందూత్వ సిద్ధికి కొన్ని సంస్కారములు అవసరమని తెలుపుచున్నారు. కానీ ఆ సంస్కారములకు ఆధారభూతముగ ఏ శాస్త్రమును ప్రమాణముగ వారు పూర్తిగా అంగీకరింపకున్నారు. శాస్త్ర విధి నియమములు గాని వారి అభీష్టములైన కొన్ని సంస్కారములు మరియు ఆశయములు హిందూత్వ సాధకములు.

సంఘ సంస్కర్తల దృష్టి :- కొందరు సంఘ సంస్కర్తలగు హిందూ నాయకులు సంపూర్ణ భారతదేశమును హిందూ జాతిగా రూపొందించవలయుననియు, దానిని ఏకరాజ్యముగా తీర్చిదిద్ద వలయుననియు భావించుచున్నారు. అధిక సంఖ్యాకులను హిందువులుగా పరిగణించే క్రమంలో వేదాది శాస్త్రములను ప్రమాణముగా భావింపని వారిని గూడ హిందువులుగానే స్వీకరిస్తారు.

జైనులను, బౌద్ధులను కూడా కలుపుకుని హిందూ శబ్దం ద్వారా వ్యవహరింపబడు వివిధ ధర్మ శాఖల వారు ఉన్నారు. శైవులు, వైష్ణవులు, శాక్తేయులు, సౌరులు, గాణాపత్యులు, ద్వైత - అద్వైత - విశిష్టాద్వైత మతస్థులు, సనాతనులు, సామాజికులు (దయానంద పంథీయులు), నానక్ పంథీయులు, కబీర్ పంథీయులు వీరందరూ హిందువులే. వీరి అంతిమ భావనను అనుసరించి "భారత దేశ ప్రసిద్ధ ధర్మ ప్రాధాన్యతను అనుయాయులై ఉండుటయే హిందూత్వము". అనగా భారతదేశమున

ప్రసిద్ధి చెందిన ధర్మ మార్గములలో ఏదో ఒక ధర్మ మార్గమును అవలంబించి ఉండువాడు హిందువు అని లక్షణము చెప్పవచ్చును

పై చెప్పిన విభిన్న సంప్రదాయములకు అనుగుణముగా చూపే లక్షణము:

"గోషు భక్తిః భవేత్ యస్య ప్రణవాది దృఢమతిః। పునర్జన్మని విశ్వాసః స వై హిందురితి స్మృతః॥" అనగా గోవు యందు భక్తి, ప్రణవము (ఓంకారము) మొదలగు వాటి యందు దృఢమైన బుద్ధి, మరియు పునర్జన్మ యందు విశ్వాసము కలవాడు హిందువు అని నిష్కర్షగా చెప్పవచ్చును.

లక్షణ స్వరూపము:

లక్ష్యము సర్వసాధారణముగా బ్రహ్మర్షులు గురించు లక్ష్యానుసారి లక్షణ ప్రణయనముండును. గోవు, గుఱ్ఱము మొదలైనవి సర్వత్ర ప్రసిద్ధములు కావున వాని యందు విషయమున అవ్యాప్తి, అతివ్యాప్తి, అసంభవ మున్నగు దోషములు లేకుండగ లక్షణ పరిష్కారము గావింపవలయునన్న లక్ష్యమునను సరించుటయే మార్గము. కావుననే "సాస్నాదిమత్త్వం గోత్వం" అను గోలక్షణ నిర్ణయము గంగాడోలు సాస్నయందురు. గంగాడోలు ఉండిన గిట్టలు, కొమ్ములు గల జంతువు గోవు అని తాత్పర్యము. అట్లే ఒక శృంగము ఉండుట అశ్వ లక్షణము ఇత్యాదికము.

ఇక లక్ష్యము సర్వసాధారణముగా అప్రసిద్ధమగుచో లక్షణానుసారముగా లక్ష్యమును గ్రహించవలసియుండును. ఉదాహరణమునకు సంస్కృత శబ్దములు సర్వసాధారణముగా అప్రసిద్ధములే కదా. కావుననే వానిని లక్షణానుసారము ద్వారా గ్రహించవలసియుండును. కావుననే పాణిని, కాత్యాయన, పతంజలి ప్రభృతులు మహాకావ్యములలో గాంచిన లక్షణములను అనుసరించి "రామః, గౌః, భవతి, పంచగవం" ఇత్యాది శబ్దముల సాధుత్వమును నిరూపించియున్నారు. మనకు గూడ ఇప్పుడు ఉన్నది కాగా లక్షణానుసార శబ్దములు సాధువులనియు, తద్విరుద్ధములైనవి అసాధువులనియు ఒప్పక తప్పదు. ఇట్లే బాల వ్యాకరణాదులు గూడ శాస్త్రీయ లక్షణానుసారముగానే గ్రహింప బడవలసియుండును గాని లక్ష్యానుసారముగా గాదు.


అన్యాయాదులు పైపైని చూచినంతనే భ్రమను కలిగించు చున్నవి. కావుననే అట్టివి గ్రహించుట కష్టము. గ్రహింపదగిన గోవు, అశ్వము మొదలైన వానికంటే "శృంగిత్వము" (కొమ్ములు కలిగి ఉండుట) అనునది ఉభయ సాధారణ విషయమగుటచే, "ఏకశృంగిత్వే సతి నిర్ణీతత్వం" అని పరిష్కారాంతరము చేర్చి నిరూపించవలసి వచ్చెను. పరంపరగా శాస్త్రములో లక్ష్యమును చెప్పినప్పటికిని బోధపడని దాని తాత్పర్యము ఒక వ్యక్తి యందు ఉండు లక్షణమును గాని, గుణత్వమును గాని తెలిసిన పిమ్మట ఆ వ్యక్తిని గుర్తించుటయందు ఉన్న ముక్తియందు గాని ఆయా తర్కముల యందు లక్షణమును గ్రహించవలసి యుండునని తాత్పర్యము.

శాస్త్రానుసారి యందు లక్ష్యము. వాస్తవము విచారింప కుండనే బైబిలు మొదలైన ధర్మ గ్రంథములను శంకించి తత్త్వము కాదనుట నైష్ఠికులు అనుసరించువారు. ఏ పుణ్య సమయముల యందో సత్యము అని చెప్పబడు చున్నారో అట్టి వేదాది శాస్త్రములను అనుసరించి వేదాది శాస్త్రీయ ధర్మములను నిష్ఠతో నాచరించు వారు అందు వలని చెడ్డ ఫలితములకు లోబడరు. కాగా "వేదాది శాస్త్రీయ ధర్మ పఠనాది ఫలిత కాల సరణి నివృత్త సత్వ హిందూత్వం" అని హిందుత్వ లక్షణము పర్యవసన్న మగుచున్నది.

"వేద శాస్త్రీయ ధర్మం వేదాద్యుక్త కాల నిర్ణీత త్వాత్ ఆ స్మాత్కార సుప్రయుక్త సర్వ జంతు ప్రవృత్తిత్వం" అని నిర్వచింపగా లక్షణముతో పాటు ఫలమును గూడ నిశ్చయింప బడుచున్నది. ఇతర సంప్రదాయములందు జన్మనా వర్ణ వ్యవస్థయా కర్మిణాం కర్తవ్యతయా అనునాచారయుత వర్ణ క్రమ వ్యవస్థ యందు అంతరము కనికని వచ్చును. కానీ వేదాది శాస్త్రముల ననుసరించి బాల్యకాది చాతుర్వర్ణ్యములు అనునవి లోకమునందు లక్షణములుగా సుజన సమాజమునకు ఉపయోగపడుననుట నిజము. జన్మనా వర్ణము కర్మగా దాని యందు లక్ష్య (గ్రామ్యధర్మ) మనియు బోధపడును.

ఇట్లు

ఆచార్య శిరోమణి శాస్త్రుల విశ్వనాథశర్మ భాషాప్రవీణమ్ బీఓయల్ శివం ఏట వయా తూపురాని జి. మెదక్ ఆనంద మార్గశీర్ష శు. ప్రతిపద. ఆదివారము



విశ్వ సంస్కృత శతాబ్ది గ్రంథములో శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారి రచనా విశ్వ రూపము

నన్ను రక్షించు, నేను నీ నిధిని/సంపదను - అను లోగో కలిగిన అఖిల భారత సంస్కృత సాహిత్య సమ్మేళన గ్రంథం శ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మశాస్త్రి రచనా నికషోపలము. నాగరిక లిపిలో ముద్రించిన ఈ పుస్తకములో మొదటి పుట తీయగానే ప్రాంతీయ సంపాదకుడు మరియు గ్రంథకర్త: 2. శాస్త్రుల విశ్వనాథ శర్మా సాహిత్య శిరోమణిః ఆయుర్వేదాచార్యః బి.ఓ.ఎల్.సాహిత్య శిరోమణి, ఆయుర్వేదాచార్య బి.ఓ.ఎల్. వేదాంత మరియు వ్యాకరణ శాస్త్రాలలో నిష్ణాతులు, ఆంధ్ర భాషా ప్రవీణులు. శివంపేట, మెదక్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. అని కనిపించి పులకరింపచేస్తుంది.

ఆనాటి అఖిల భారతీయ సంస్కృత సాహిత్య సమ్మేళనం - ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యవర్గ వివరాలను పరిశీలిస్తే, ఆ కాలపు ప్రముఖ విద్యావేత్తలు మరియు పండితులు ఇందులో కీలక బాధ్యతలు నిర్వహించినట్లు తెలుస్తుంది.

కార్యవర్గ వివరాలు:

ఈ శాఖకు అధ్యక్షులుగా హిమాయత్ నగర్ (హైదరాబాద్)కు చెందిన డాక్టర్ కె. రంగాచార్య వ్యవహరించగా, సమన్వయకర్తగా శిరోమణి కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి బాధ్యతలు చేపట్టారు. సికింద్రాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజీకి చెందిన పి. జి. లాలే కార్యదర్శిగా సేవలందించారు. వీరికి సహాయ కార్యదర్శులుగా భాగవతం రామరాయ శర్మ మరియు సంస్కృత, ఆంగ్ల భాషల్లో నిష్ణాతులైన పెరుంబుదూరు లక్ష్మణ మూర్తి శర్మ సహకరించారు.

సభ్యులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖులు ఉండటం గమనార్హం. అందులో ఉస్మానియా ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు సంస్కృత విభాగాధిపతి ఆర్యేంద్ర శర్మ, సంస్కృత ఆచార్యులు శిరోమణి చలమచర్ల రంగాచార్య ముఖ్యులు. అలాగే రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల సంస్కృత అధ్యాపకురాలు కె. శ్రీ కమల, శిరోమణి శాస్త్రుల విశ్వనాథ శర్మ మరియు వ్యాకరణ, సాహిత్యాలలో ఆచార్యులైన డాక్టర్ హర్షనాథ్ మిశ్ర వంటి దిగ్గజాలు ఈ సమ్మేళనంలో సభ్యులుగా ఉండి సంస్కృత సాహిత్య వికాసానికి కృషి చేశారు.

ఈ గ్రంథ ప్రధాన సంపాదకీయంలో అఖిల భారతీయ సంస్కృత సాహిత్య సమ్మేళనం యొక్క చరిత్ర, లక్ష్యాలు మరియు ఈ విశిష్ట గ్రంథ ప్రచురణ నేపథ్యాన్ని వివరిస్తూ "ఈ మహాగ్రంథ రచయిత అయిన శ్రీ విశ్వనాథ శర్మ శాస్త్రుల గారికి నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. వారి అసాధారణ పాండిత్యం మరియు అసమానమైన కృషి వల్లనే ఈ గ్రంథం నేడు ఈ రూపంలో సంస్కృత ప్రపంచం సంతోషించేలా మన ముందుకు వచ్చింది." అని ఆనాటి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం, ఢిల్లీ.

ప్రిన్సిపాల్ మరియు ప్రధాన సంపాదకుడు మండన మిశ్ర గారు వ్రాసారు. ఈ వాక్యాలు విశ్వనాథశాస్త్రిగారి అభిమానులమయిన మనకు గర్వ కారణం.

వేదము వేంకటరాయ శాస్త్రి, వేదాంతం లక్ష్మీపతి శాస్త్రి, వేదాల తిరువేంగళాచార్య వర్యులు, వేదాల రామానుజ స్వామి, వేమూరి రామబ్రహ్మ శాస్త్రి, వేమూరి వేంకట నారాయణార్యులు, వేంపరాల సాంబశివ శాస్త్రి, వేంపరాల సూర్యనారాయణ శాస్త్రి, వేలాదుతి మల్లికార్జున శాస్త్రి, వేలూరి శివరామ శాస్త్రి, వెల్లాలు

శంకర శాస్త్రి, వెల్లాలు సదాశివ శాస్త్రి, వ్యాకరణం లక్ష్మీకాంతావధాని.

శ-ష వర్గీయులు:

శనగవరపు పరదేశి శాస్త్రి, శనగవరపు శేషశాస్త్రి, శాస్త్రుల శంకర శాస్త్రి, శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి, శిష్ట కృష్ణమూర్తి శాస్త్రి, శేషాచార్యులు, శేట్లూరు నారాయణాచార్యులు, శొంఠి భద్రాద్రి రామశాస్త్రి, శిరోమణి శ్రీనివాస సోదర కవులు, శ్రీనివాసాచార్యులు.

శ్రీపాద అన్వయం: శ్రీపాద లక్ష్మీనృసింహ శాస్త్రి, శ్రీపాద సుబ్బావధాని, శ్రీపాద కృష్ణమూర్తి ఘనపాఠి, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి (ఆస్థాన కవి), శ్రీపాద రామశాస్త్రి, శ్రీపాద వేంకటేశ్వరులు. శ్రీరఘువర శాస్త్రి, శ్రీరంగం సుబ్బారాయ మహాభాగులు, శ్లిష్ట నరసింహ శాస్త్రి.

స-హ వర్గీయులు:

సంకర్షణాచార్యులు, సంగనభట్ల రామప్పడు (బాలసరస్వతి బిరుదాంకితులు), స. నరహరి సోమయాజి, స. నరహరి శాస్త్రి శ్రౌతి, స. రామకృష్ణయ్య ఘనపాఠి, స. మహాదేవ శ్రౌతి, సంతాన గోపాలాచార్యులు.

సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి, స. విశ్వనాథ శాస్త్రి, స. లక్ష్మీనారాయణ అవధాని, సంకపల్లి రామశాస్త్రి, సముద్రాల నారాయణాచార్యులు, స. కృష్ణమాచార్యులు, స. లక్ష్మీనారాయణ చార్యులు.

శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ (భారత మాజీ రాష్ట్రపతి), సర్వేశ్వర సోమయాజి, సామవేదం అప్పన్న శాస్త్రి వర్యులు, సిరిసిల్ల రాధాకృష్ణయ్య ఘనపాఠి, సీతారామ శుక్ల దశగ్రంథి, సూరి భగవంతం (ప్రముఖ శాస్త్రవేత్త), సూరి శోభనాద్రి శాస్త్రి, సూరి రామకోటి శాస్త్రి, సూర్యనారాయణ శాస్త్రి, స్వయంభట్ల సీతారామయ్య అవధాని.

హస్తాలపురం చిన్న నరసింహ శాస్త్రి, హస్తాలపురం పెద్ద నరసింహ శాస్త్రి, హారతి నరసింహాచార్యులు, హారతి దీక్షాచార్యులు, హోసదుర్గం కృష్ణమాచార్యులు, హోతా వేంకటరామ శాస్త్రి.

విశేషాలు:

1. కావ్యకంఠ గణపతి శాస్త్రి: వీరు రమణ మహర్షి శిష్యులు మరియు అసాధారణమైన మేధావి. సంస్కృతంలో వేల శ్లోకాలు ఆశువుగా చెప్పగల 'కావ్యకంఠ' బిరుదు పొందిన మహనీయులు.

2. వేదము వేంకటరాయ శాస్త్రి: ఆంధ్రదేశంలో నాటక విమర్శకు, సంస్కృత సాహిత్య పరిశోధనకు వీరు చేసిన కృషి అద్వితీయం. 'ప్రతాపరుద్రీయం' వీరి ప్రసిద్ధ నాటకం.

3. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్: భారత మాజీ రాష్ట్రపతి మరియు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తత్వవేత్త. సంస్కృత గ్రంథాలలోని సారాన్ని ఆంగ్లంలోకి అనువదించి భారతీయ తత్వాన్ని ప్రపంచానికి చాటారు.

4. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి: వీరు ఆంధ్రప్రదేశ్ తొలి ఆస్థాన కవి. సంస్కృత, తెలుగు భాషల్లో వందకు పైగా గ్రంథాలు రచించారు.

5. సూరి భగవంతం: వీరు ప్రముఖ శాస్త్రవేత్త (Scientist). సంస్కృత భాషా పరిజ్ఞానంతో విజ్ఞాన శాస్త్రాన్ని సమన్వయం చేసిన వారు.

6. వేద పండితులు: విష్ణుభొట్ల, సంగనభట్ల, శ్రీపాద వంటి వంశాలు ఆంధ్రదేశంలో వేదవిద్యను పరంపరగా కాపాడారు.

దీనితో ఈ గ్రంథంలోని అనుక్రమణిక (Table of Contents) పూర్తయింది. ఈ పుస్తకం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రాంతాలలోని సంస్కృత వైభవాన్ని అక్షరబద్ధం చేసిన ఒక అమూల్యమైన విజ్ఞాన సర్వస్వం.

'విశ్వ సంస్కృత శతాబ్ధి గ్రంథం – ఆంధ్ర రాజ్య విభాగం' యొక్క ప్రారంభ పుట.

దీనిని 'మంగళాచరణమ్' అంటారు, అంటే ఏ శుభ కార్యమైనా నిర్విఘ్నంగా జరగాలని దేవతలను స్తుతించే ప్రార్థన అయిదు శ్లోకాలు శ్రీ శాస్త్రుల విశ్వ నాథ శర్మ వ్రాసారు,

ఈ ఐదు శ్లోకాల యొక్క తెలుగు తాత్పర్యం మరియు విశేషాలు

మంగళాచరణము - తాత్పర్యము

1. గణపతి స్తుతి

మాతామహమహాశైలం మహాస్తదపితామహమ్...

భావం: పార్వతీదేవికి తండ్రి అయిన హిమవంతుడనే పర్వతానికి మనవడు, (పరమశివుడు తండ్రి కాగా) బ్రహ్మదేవుడికి కూడా పూజ్యుడైన వాడు, జగత్తుకు కారణభూతుడు మరియు కంఠం పైభాగం నుండి ఏనుగు ముఖం కలిగిన ఆ దివ్య తేజస్సు

(వినాయకుడికి) నేను నమస్కరిస్తున్నాను.

2. పార్వతీ పరమేశ్వర స్తుతి

అన్యోన్యసుఖసమ్భిన్నమన్యన్యాసక్త విగ్రహమ్...

భావం: ఒకరి సుఖం మరొకరిలో లీనమై, ఒకరి రూపం మరొకరితో పెనవేసుకున్న (అర్ధనారీశ్వర రూపం), శబ్దము-అర్థము వలె విడదీయలేని ఆ ఆది దంపతులకు (పార్వతీ పరమేశ్వరులకు) మేము నమస్కరిస్తున్నాము.

3. శ్రీవేంకటేశ్వర స్తుతి

శ్రీశేషాచలసంశ్రయం శ్రుతిశిరఃసీమన్తినీ గోచరం...

భావం: శేషాచల కొండలపై నివసించేవాడు, వేదాంత (ఉపనిషత్తుల) ద్వారా తెలుసుకోదగినవాడు, సత్య-జ్ఞాన-ఆనంద స్వరూపుడు, భక్తుల కోర్కెలు తీరుస్తూ అభయాన్ని ప్రసాదించేవాడు మరియు సృష్టి స్థితి లయలకు కారకుడైన ఆ శ్రీవేంకటేశ్వరుని భజిస్తున్నాను.

4. సరస్వతీ దేవి స్తుతి

యామర్థో హ్యనుధావతి ప్రతిపదం యార్థాశితా రాజతే..

భావం : ఏ దేవిని అనుసరిస్తూ అర్థము నడుస్తుందో (మాట వెంట భావం ఉన్నట్లు), ఎవరిని ఆశ్రయించి అర్థము ప్రకాశిస్తుందో, ఎవరి కోసం మునులు నిరంతరం తపిస్తారో, శరత్కాల చంద్రుని వలె వెల్లగా ప్రకాశించే ఆ శారదా దేవికి వందనం.

5. జగద్గురు శంకరాచార్య స్తుతి

ఆకైలాసమథా చ శృఙ్గగిరిమధ్యాసీనమామ్నాయ...

భావం : కైలాసం నుండి శృంగేరి పీఠం వరకు అధిష్టించి, వేద విజ్ఞానంతో లోకంలోని నాస్తికత్వాన్ని, అజ్ఞానాన్ని పారద్రోలిన వాడు, లోక కల్యాణకారి అయిన ఆ శంకరాచార్య రూపంలో ఉన్న పరమశివుని శరణు వేడుతున్నాను.

ముఖ్య గమనికలు:

- ఈ శ్లోకాలు ఆంధ్రదేశంలోని ప్రధాన దేవతలను (తిరుపతి వేంకటేశ్వరుడు) మరియు ఆధ్యాత్మిక గురువులను (శంకరాచార్యులు) స్మరిస్తూ రాయబడ్డాయి.
- కాళిదాసు వంటి మహాకవుల శైలిలో (శబ్దార్థాల కలయిక గురించి) రెండవ శ్లోకం సాగింది.
- ఈ గ్రంథం ఆంధ్రదేశపు సంస్కృత వైభవాన్ని చాటిచెప్పే సంకల్పంతో మొదలైందని ఈ ప్రార్థన ద్వారా అర్థమవుతోంది.

6. గురు స్తుతి (హరిహరానంద సరస్వతి):

ధర్మోద్ధారకమాదిశఙ్కరగురోః పర్యాయమాసేతుశీ...
భావం: ధర్మాన్ని ఉద్ధరించడంలో ఆదిశంకరాచార్యుల అంతటి వారు, కన్యాకుమారి (సేతువు) నుండి హిమాలయాల వరకు ప్రసిద్ధులు, వేద శాస్త్రాలలో నిష్ణాతులు, రాధాకృష్ణుల భక్తిలో లీనమైనవారు మరియు మందహాసంతో కూడిన ముఖారవిందం కలిగిన మా గురువులైన హరిహరానంద సరస్వతి (కరపాత్రి స్వామి) గారికి నమస్కరిస్తున్నాను.

7. సంస్కృత సాహిత్య సమ్మేళన ప్రశంస

భావం: ప్రపంచమంతటా ఆనందాన్ని పంచుతున్న ఈ గొప్ప 'సంస్కృత సాహిత్య సమ్మేళనం' సూర్యచంద్రులు ఉన్నంత కాలం వర్ధిల్లాలి.

8. గ్రంథ ప్రశంస:

శ్రీమల్లాలబహదూరాఖ్యవిబుధాధ్యక్ష్యే ప్రవృత్తః పురా...
భావం: గతంలో లాల్ బహదూర్ శాస్త్రి గారి అధ్యక్షతన ప్రారంభమైన ఈ 'విశ్వ సంస్కృత శతాబ్ది గ్రంథ' పరంపరలో భాగంగా, పండితుల సంతోషం కోసం కూర్చబడిన ఈ 'ఆంధ్ర ప్రవిభాగం' (ఆంధ్రప్రదేశ్ భాగం) లోని గుణదోషాలను విజ్ఞులైన పండితులు గ్రహిస్తారని ఆశిస్తున్నాను.

9. ఆంధ్ర సంస్కృత వైభవం:

ఆపస్తమ్బ మహర్షిమణ్డలసముద్బుద్ధాం విపశ్చిద్వర...
భావం: ఆపస్తంబుడు వంటి మహర్షుల ద్వారా ఉద్భవించి, కుమారిల భట్టు, మల్లినాథ సూరి, విద్యారణ్య స్వామి వంటి పండితుల ద్వారా పెంచి పోషించబడి, జగన్నాథ పండిత రాయలు వంటి వారి ద్వారా విక్రమించిన ఈ ఆంధ్రదేశపు అమరవాణి (సంస్కృతము) అనే గంగలో విజ్ఞులు ఓలలాడుదురు గాక.

క్షమాపణమ్ (క్షమాపణ కోరుట)

10. పొరపాట్లపై విన్నపం:

భావం : తెలియక గానీ, భ్రమ వల్ల గానీ ఎవరైనా గొప్ప పండితుల లేదా సంస్థల వివరాలు ఇందులో సరిగ్గా వర్ణించబడక



పోయినా, లేదా సమాచారం అందక వదిలివేసినా... దివ్య చరిత్రలు కలిగిన ఆ మహనీయులందరికీ చేతులు జోడించి క్షమాపణలు వేడుకుంటున్నాను.

కృతజ్ఞతావిష్కరణమ్ (కృతజ్ఞతలు)

11. సహాయం చేసిన వారికి ధన్యవాదాలు:

భావం : మా ప్రార్థన మన్నించి తమ జీవిత చరిత్రలను, సంస్థల వివరాలను, విశేషాలను సంతోషంగా మాకు అందించిన విజ్ఞులైన పండితులందరికీ మేము జీవితాంతం రుణపడి ఉంటాము. ఈ గ్రంథం వారికి మా ఆశీస్సులతో కూడిన కృతజ్ఞతాపూర్వక అంజలి.

ముఖ్య విశేషాలు:

- **లాల్ బహదూర్ శాస్త్రి :** భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారు సంస్కృత భాషాభిమాని. ఆయన అధ్యక్షతన ఈ బృహత్ కార్యం ప్రారంభమైందని 8వ శ్లోకం ద్వారా తెలుస్తోంది.
- **ఆంధ్ర సంస్కృత గంగ :** ఆంధ్రదేశంలోని సంస్కృత భాషను 'గంగ'తో పోల్చడం ఇక్కడి పండిత పరంపర యొక్క పవిత్రతను సూచిస్తుంది.
- **నమ్రత :** గ్రంథకర్తలు పండితుల పట్ల తమకున్న గౌరవాన్ని, నమ్రతను 'క్షమాపణ' శ్లోకం ద్వారా వ్యక్తపరిచారు.

ముగింపు

మొత్తం 473 పుటలు కలిగిన ఈ విశిష్ట గ్రంథంలో ఏ విషయాలు ఉన్నాయో, ఏ ఏ రచయితలని ప్రస్తావించారో గ్రంథ కర్త శ్రీ శాస్త్రుల విశ్వ నాథ శర్మ గారిగురించి, గ్రంథం గురించి పెద్దల అభిప్రాయాలేమిటో వాచవిగా సంస్కృతమునుండి తెలుగులోకి అనువదించి ఈ వ్యాసంలో తెలియచేసాను. ఈ గ్రంథంలో పేర్కొన్న గ్రంథాలపై , వ్యక్తులపై శ్రీ విశ్వనాథ శర్మగారి రచనా వైభవాన్ని ఈ సంచికా వ్యాసంలో ప్రస్తావించటం అసాధ్యం. అలాచేస్తే అది మరలా వందలాది పుటల గ్రంథ మవుతుంది. అందుకే నన్ను నేను నిగ్రహించుకొంటూ శ్రీ శ్రీ విశ్వ నాథ శర్మగారి రచనా శేముషికి నమస్కరిస్తూ సెలవు.



శ్రీ శోభకృత్ సంవత్సర క్షయాధిమాస మీమాంస: శాస్త్రుల విశ్వనాథశర్మ గారి పరిశోధనా వైభవం

భారతీయ సనాతన ధర్మంలో కాల నిర్ణయం అనేది కేవలం భౌతికమైన కాల గణన మాత్రమే కాదు, అది ఒక ఆధ్యాత్మిక ప్రక్రియ. వేద పురుషుని ఆరు అంగాలలో జ్యోతిష్యం 'చక్షువు' (కన్ను) వంటిదని ఆర్యోక్తి. ఈ విశిష్టమైన శాస్త్రం సూర్యచంద్రుల గమనాన్ని, నక్షత్రాల స్థితిగతులను వివరిస్తూ మానవ జీవితంలోని శుభాశుభాలను నిర్ణయిస్తుంది. ఈ నేపథ్యంలో, 1963వ సంవత్సరంలో (శ్రీ శోభకృత్ నామ సంవత్సరం) సంభవించిన అత్యంత అరుదైన ఖగోళ సంఘటనలు – క్షయ మాసం మరియు అధిమాసం – గురించి బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథశర్మ గారు సాగించిన "వర్తమాన శోభకృద్వత్సర క్షయాధిమాస మీమాంస" అనే పరిశోధన ఒక చారిత్రక మైలురాయిగా నిలిచింది. ఈ నివేదిక విశ్వనాథశర్మ గారి అపారమైన పాండిత్యాన్ని, వారి శాస్త్రీయ దృక్పథాన్ని మరియు ఆనాటి పంచాంగ వివాదాలను వారు పరిష్కరించిన తీరును సమగ్రంగా విశ్లేషిస్తుంది.

జ్యోతిష శాస్త్ర ప్రాధాన్యత మరియు కాలపురుషుని తత్వము

సృష్టిలో కాలం అనేది అనాది మరియు అనంతం. కాల గమనాన్ని గుర్తించి, దానిని విభజించి, మానవ జీవన యానానికి అన్వయించడం జ్యోతిష శాస్త్ర ప్రధాన ఉద్దేశ్యం. వేద కాలం నుండి భారతదేశంలో ఖగోళ పరిశీలనలు అత్యంత నిశితంగా సాగాయి. యజ్ఞయాగాదులు, పండుగలు, మరియు నిత్య కర్మలు సరైన సమయంలో నిర్వహించినప్పుడే ఆ కర్మలకు పరిపూర్ణ ఫలితం దక్కుతుందని తైత్తిరీయ సంహిత వంటి వేద గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. కాల నిర్ణయం కోసం ప్రాచీన మహర్షులు సూర్య సిద్ధాంతం వంటి మహోన్నత గ్రంథాలను అందించారు.

సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశిలోకి ప్రవేశించడాన్ని సంక్రాంతి అని అంటారు. ఈ సంక్రాంతి సమయానికి, చంద్రుని గమనం ఆధారంగా ఏర్పడే అమావాస్యలకు మధ్య ఉన్న సంబంధమే అధిమాస మరియు క్షయ మాసాలకు మూలకారణం. సాధారణంగా ప్రతి 32 నెలల, 16 రోజుల, 8 ఘడియలకు ఒకసారి అధిమాసం సంభవిస్తుంటుంది. కానీ ఒకే సంవత్సరంలో అధిమాసం మరియు క్షయ మాసం రెండూ రావడం అనేది అత్యంత అరుదైన ఖగోళ వింత. ఇటువంటి క్లిష్ట సమయంలో పండుగలు ఎప్పుడు జరుపుకోవాలనే విషయంలో సామాన్య ప్రజలలోనే కాకుండా పండితులలో కూడా గందరగోళం ఏర్పడటం సహజం. ఈ గందరగోళాన్ని తొలగించడానికి విశ్వనాథశర్మ గారు తన మేధస్సును దైవ ప్రేరణతో జోడించి ఈ మీమాంసను రూపొందించారు.

బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథశర్మ గారు: ఒక నిగర్వి మరియు శాస్త్ర కోవిదుడు

ఏదైనా ఒక శాస్త్రం మీద అధికారం సంపాదించాలంటే అంకితభావం ఎంత ముఖ్యమో, ఆ పాండిత్యాన్ని వినయంతో ప్రదర్శించడం అంతకంటే ముఖ్యం. విశ్వనాథశర్మ గారి రచనలో మనకు ఈ రెండు లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. వారు తనను తాను "అల్పుడనైన నాచేత" అని సంబోధించుకోవడంలోనే వారి నిగర్వి స్వభావం వ్యక్తమవుతోంది. జ్యోతిష శాస్త్రమనే అపారమైన సముద్రంలో తాను కేవలం ఒక చిన్న విద్యార్థినని చెప్పుకుంటూనే, వారు చూపిన విశ్లేషణలు మహామహోపాధ్యాయులను సైతం ఆశ్చర్యపరిచాయి.

సికింద్రాబాద్‌లోని శ్రీ మున్నాలాల్ సంస్కృత కళాశాల పూర్వ ప్రధానాచార్యులుగా వారు చేసిన సేవలు అనన్యం. శాస్త్రం కేవలం పుస్తకాలకే పరిమితం కాకూడదని, అది లోక కళ్యాణం కోసం ఉపయోగపడాలని వారు విశ్వసించారు. శోభకృత్ సంవత్సరంలో ఏర్పడిన పంచాంగ సంక్షోభాన్ని పరిష్కరించడం ద్వారా వారు ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. వారి పరిశోధనలో ఎక్కడా వ్యక్తిగత విమర్శలకు తావు లేకుండా, కేవలం శాస్త్ర ప్రమాణాలను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోవడం వారి పరిణతికి నిదర్శనం.

క్షయాధిమాసాల నిర్వచనం మరియు ఖగోళ ప్రక్రియ

విశ్వనాథశర్మ గారు తన గ్రంథంలో జ్యోతిష శాస్త్రంలోని అత్యంత క్లిష్టమైన పారిభాషిక పదాలను సులభంగా వివరించారు. కాల గణనలో సూర్య చంద్రుల గమనం మధ్య ఉండే వ్యత్యాసం వల్ల ఈ ప్రత్యేక మాసాలు ఏర్పడతాయి. సౌర సంవత్సరానికి (365 రోజులు) మరియు చాంద్ర సంవత్సరానికి (354 రోజులు) మధ్య ఉండే 11 రోజుల వ్యత్యాసాన్ని సర్దుబాటు చేయడానికి అధిమాసం అనే ప్రక్రియను మన మహర్షులు రూపొందించారు.

మాసము యొక్క రకము	శాస్త్ర నిర్వచనము	ఫలితము
అధిమాసము	ఒక చంద్ర మాసంలో సూర్య సంక్రాంతి జరగకపోవడం	మల మాసంగా పరిగణించబడుతుంది; శుభకార్యాలు నిషిద్ధం
క్షయ మాసము	ఒక చంద్ర మాసంలో రెండు సూర్య సంక్రాంతులు సంభవించడం	అహంస్పతి అని పిలుస్తారు; ఒక మాసం లోపించినట్లు భావిస్తారు
నిజ మాసము	సూర్య సంక్రాంతితో కూడిన అసలైన మాసం	శుభకార్యాలకు అత్యంత పవిత్రమైనది పండుగలు,

విశ్వనాథశర్మ గారి విశ్లేషణ ప్రకారం, క్షయ మాసం అనేది సాధారణంగా 141 ఏళ్లకు లేదా 19 ఏళ్లకు ఒకసారి మాత్రమే వస్తుంది. ఇలాంటి సమయంలో సంవత్సరంలో ఒక నెల తగ్గి, దానిని భర్తీ చేయడానికి రెండు అధిమాసాలు వస్తాయి. శోభకృత్ సంవత్సరంలో ఆశ్వయుజం అధిమాసంగా, మార్గశిర-పుష్య మాసాలు కలిసి క్షయ మాసంగా మారడాన్ని వారు గణితాధారితంగా నిరూపించారు.

సాయన - నిరయణ సిద్ధాంతాల ఘర్షణ మరియు సమన్వయం

భారతీయ పంచాంగ గణితంలో సాయన (Sayana) మరియు నిరయణ (Nirayana) పద్ధతుల మధ్య ఉన్న వివాదం చాలా పాతది. సాయన పద్ధతి భూమి యొక్క అక్షం వంగి ఉండటం వల్ల కలిగే అయనాంశలను (Precession of Equinoxes) పరిగణనలోకి తీసుకుంటుంది. ఇది ఆధునిక ఖగోళ శాస్త్రానికి మరియు ప్రత్యక్ష పరిశీలనకు దగ్గరగా ఉంటుంది. దీనినే 'దృగ్గణితం' అని కూడా అంటారు. మరోవైపు, నిరయణ పద్ధతి లేదా సూర్య సిద్ధాంతం ప్రాచీన కాలం నుండి వస్తున్న స్థిర నక్షత్ర మండలం ఆధారంగా కాలాన్ని లెక్కిస్తుంది.

విశ్వనాథశర్మ గారు ఈ వివాదాన్ని అత్యంత నేర్పుతో పరిష్కరించారు. వారు శ్రీ విద్యారణ్య స్వామి వారి 'గణితప్రభ' సూత్రాలను ఉటంకిస్తూ ఈ క్రింది విధంగా విభజన చేశారు :

1. లౌకిక మరియు ఖగోళ విషయాలకు (దృష్టము): గ్రహణాలు, గ్రహాల ఉదయాస్తమయాలు వంటి కంటికి కనిపించే విషయాలను లెక్కించడానికి దృగ్గణితం (సాయన) వాడాలి. ఎందుకంటే ఆకాశంలో గ్రహం ఎప్పుడు కనిపిస్తుందో అదే సమయం ముఖ్యం.

2. ధార్మిక మరియు నిత్య కర్మలకు (అదృష్టము): పండుగలు, వ్రతాలు, తిథులు వంటి పుణ్యఫలాన్ని ఇచ్చే పనులకు

సూర్య సిద్ధాంతం (నిరయణ) మాత్రమే వాడాలి. ఎందుకంటే ఇవి మహర్షులు నిర్దేశించిన ఆగమ ప్రమాణాల మీద ఆధారపడి ఉంటాయి.

విశ్వనాథశర్మ గారి ఈ సమన్వయ వైఖరి ఆనాడు పండితుల మధ్య ఉన్న చీలికను తొలగించడానికి సహాయ పడింది. కేవలం కంటికి కనిపిస్తోంది కదా అని శాస్త్ర నియమాలను పక్కన పెట్టడం కానీ, లేదా కేవలం పాత లెక్కలనే పట్టుకు కూర్చోవడం కానీ సరైనది కాదని వారు నిరూపించారు. ఈ విజ్ఞత కలిగిన పద్ధతినే "బీజ సంస్కారం" అని పిలుస్తారు, అంటే పాత లెక్కలను ఆధునిక స్థితికి అనుగుణంగా శాస్త్ర పరిధిలో సరిచేయడం.

శోభకృత్ సంవత్సర గణిత విశ్లేషణ: ఒక లోతైన పరిశీలన

విశ్వనాథశర్మ గారు 1963వ సంవత్సరపు పంచాంగాన్ని అత్యంత సూక్ష్మంగా విశ్లేషించారు. సూర్య సిద్ధాంతం ప్రకారం ఆ సంవత్సరం ఆశ్వయుజ అమావాస్య నాటికి సంక్రాంతి జరగలేదు, కాబట్టి అది అధిమాసం అయ్యింది. అదేవిధంగా మార్గశిర మాసంలో ధనుస్సు మరియు మకర సంక్రాంతులు రెండూ సంభవించడం వల్ల అది క్షయ మాసంగా మారింది.

ఈ గణితాన్ని నిరూపించడానికి వారు ఘడియలు మరియు విఘడియల లెక్కలను వాడారు. భారతీయ కాలమానం ప్రకారం: $1 ఘడియ = 24 నిమిషాలు$. $60 ఘడియలు = 1 రోజు$ (అహోరాత్రం).

వారు తన గణితంలో సూర్యుని 'అతిచార గతి' (సాధారణం కంటే వేగంగా ప్రయాణించడం) గురించి ప్రస్తావించారు. సూర్యుడు ఇలా వేగంగా ప్రయాణించినప్పుడు ఒకే నెలలో రెండు రాశులను దాటడం వల్ల క్షయ మాసం ఏర్పడుతుంది. ఈ గణితం కేవలం అంకెలతో కూడినది కాదు, దీనికి ధర్మశాస్త్రాలైన 'నిర్ణయసింధు' మరియు 'ధర్మసింధు'ల మద్దతు కూడా ఉందని వారు నిరూపించారు.

జగద్గురు శ్రీ అభినవ విద్యాతీర్థ స్వామి వారి ఆశీస్సులు మరియు ప్రామాణికత

విశ్వనాథశర్మ గారి పరిశోధనకు అత్యున్నతమైన ఆమోద ముద్ర శృంగేరి శారదా పీఠం నుండి లభించింది. జగద్గురు శంకరాచార్య శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారు ఈ మీమాంసను పూర్తిగా పరిశీలించి, ఇది సందేహ రహితంగా ఉందని ధ్రువీకరించారు. జగద్గురువులు స్వయంగా తర్క మరియు మీమాంస శాస్త్రాల్లో అగ్రగణ్యులు కావడంతో, వారు ఇచ్చిన సమ్మతి ఈ గ్రంథానికి తిరుగులేని ప్రామాణికతను తెచ్చింది.

శృంగేరి పీఠం కార్యదర్శి లక్ష్మీనారాయణ శాస్త్రి గారు పంపిన లేఖలో ఒక గొప్ప వాక్యం ఉంది: "బంగారానికి తావి అబ్బినట్లు". అంటే విశ్వనాథశర్మ గారి గొప్ప పరిశోధనకు జగద్గురువుల ఆశీస్సులు తోడవ్వడం వల్ల అది మరింత ప్రకాశవంతమైందని అర్థం. పీఠం వారు కేవలం మెచ్చుకోవడమే కాకుండా, అందులో ఉన్న చిన్న చిన్న ముద్రణ దోషాలను కూడా సరిచేసుకోమని సూచించడం వారి సూక్ష్మ పరిశీలనకు నిదర్శనం.

కాశీ విద్వత్ పరిషత్తు మరియు రాజేశ్వర శాస్త్రి ద్రావిడ గారి పాత్ర

కాశీ (వారణాసి) భారతదేశపు విద్యా రాజధాని. అక్కడ ఉన్న విద్వత్ పరిషత్తు ఏ నిర్ణయం తీసుకున్నా అది దేశవ్యాప్తంగా శిరోధార్యం అవుతుంది. విశ్వనాథశర్మ గారు స్వయంగా కాశీ వెళ్లి అక్కడ ఉన్న పండితులకు తన పరిశోధనను వివరించారు. ప్రసిద్ధ పండితులు మరియు పద్మభూషణ్ పురస్కార గ్రహీత రాజేశ్వర శాస్త్రి ద్రావిడ గారు శర్మ గారి నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

రాజేశ్వర శాస్త్రి ద్రావిడ గారు తన లేఖలో ఒక కీలకమైన విషయాన్ని చెప్పారు. "మా గురు పరంపర ద్వారా లభించిన సూర్య సిద్ధాంత మార్గాన్నే మేము అనుసరిస్తాము" అని చెబుతూనే, ఇతర పద్ధతులు పాటించే వారిని ద్వేషించకూడదని సూచించారు. ఇది పండితులకు ఉండవలసిన సహనం మరియు విశాల దృక్పథాన్ని సూచిస్తుంది. వారి కుమారుడు గణేశ్వర శాస్త్రి ద్రావిడ గారు కూడా నేడు అదే పరంపరను కొనసాగిస్తూ అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ వంటి మహోన్నత కార్యాలకు ముహూర్తాలను నిర్ణయించడం విశేషం. కాశీలోని 'సాంగవేద విద్యాలయం' మరియు 'కాశీరాజ న్యాసం' వంటి సంస్థలు కూడా శర్మ గారి మీమాంసను ప్రామాణికంగా స్వీకరించడం ఆయన మేధస్సుకు నిదర్శనం.

ధర్మశాస్త్ర దృక్పథంలో మాసకృత్యాలు మరియు కార్య-అకార్య విచారణ

విశ్వనాథశర్మ గారి గ్రంథం కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాలేదు, అది ఒక ఆచరణాత్మక గైడ్ (Guide) గా పనిచేసింది. అధిమాసం మరియు క్షయ మాసాల్లో ఏ పనులు చేయాలో, ఏవి చేయకూడదో వారు ఒక పట్టికలాగా వివరించారు.

మాసము	స్వభావము	చేయదగిన పనులు	చేయకూడని పనులు
సంసర్పము (ఆశ్వయుజ అధిమాసం)	మల లక్షణాలు లేని అధిమాసం	నిత్య కర్మలు, దైవ ప్రార్థన	కొన్ని ప్రత్యేక కామ్య కర్మలు
నిజ ఆశ్వయుజము	పవిత్ర మాసం	శరన్నవరాత్రులు, విజయదశమి, దీపావళి	ఏవీ లేవు; సర్వ కార్య శుభప్రదం
అహంస్పతి (మార్గశిర-పుష్య క్షయం)	రెండు మాసాల కలయిక	రెండు మాసాల పండుగలు (సంక్రాంతి, ఏకాదశి)	వివాహాలు, గృహప్రవేశాలు
మల మాసము (క్రోధి చైత్రం)	అశుభ మాసం	కేవలం నిత్య కర్మానుష్ఠానాలు	అన్ని రకాల శుభకార్యాలు నిషిద్ధం

శరన్నవరాత్రులు ఎప్పుడు చేయాలి? అనే ప్రశ్న ఆనాడు పెద్ద వివాదంగా మారింది. విశ్వనాథశర్మ గారు 'ధర్మసింధువు' ఆధారంగా అది "నిజ ఆశ్వయుజ మాసం" లోనే చేయాలని తేల్చి చెప్పారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ప్రజలు ఒకే రోజు పండుగ జరుపుకోవడానికి అవకాశం కలిగింది.

పితృ కార్యాలు మరియు జన్మదిన నిర్ణయ సూత్రాలు

క్షయ మాసంలో పితృ కార్యాలు (శ్రాద్ధ కర్మలు) నిర్వహించడం చాలా కష్టమైన విషయం. ఎందుకంటే రెండు మాసాలు కలిసిపోవడం వల్ల తిథి గందరగోళం ఏర్పడుతుంది. దీనికి శర్మ గారు ఒక అద్భుతమైన శాస్త్ర నియమాన్ని వివరించారు. ఒక తిథిని రెండు భాగాలుగా విభజించి, సంఘటన (జననం లేదా మరణం) ఏ భాగంలో జరిగిందో చూసి మాసాన్ని నిర్ణయించాలి.

అయితే, శ్రాద్ధం విషయంలో అపరాహ్ణ వ్యాప్తి (మధ్యాహ్నం తర్వాత సమయం) చాలా ముఖ్యం. ఒకవేళ తిథి వ్యాప్తి లేకపోయినా, ఆస్తికులు శ్రాద్ధాన్ని వదిలివేయకూడదని శ్రీ విద్యారణ్య స్వామి వారు చెప్పినట్లు శర్మ గారు గుర్తు చేశారు. శాస్త్రం అనేది ప్రాణాన్ని కాపాడే వైద్యుని వంటిది, అది అపత్కాలంలో మార్గాన్ని చూపుతుంది కానీ ధర్మాన్ని వదిలివేయమని చెప్పదు.

పంచాంగ సంస్కరణలు మరియు సంప్రదాయాల పరిరక్షణ

భారత ప్రభుత్వం 1952లో ప్రొఫెసర్ ఎం.ఎన్. సాహా అధ్యక్షతన 'క్యాలెండర్ సంస్కరణల కమిటీ'ని నియమించింది. దేశవ్యాప్తంగా ఒకే రకమైన పంచాంగాన్ని తేవాలనేది వారి ఉద్దేశ్యం. కానీ జ్యోతిష్యం అనేది కేవలం విజ్ఞాన శాస్త్రమే కాదు, అది ఒక సంప్రదాయం. కేవలం భౌతికమైన లెక్కల కోసం మన ప్రాచీన సిద్ధాంతాలను వదులుకోవడం సరైనది కాదని విశ్వనాథశర్మ గారి వాదన.

వారు ఆధునిక పంచాంగ కర్తలను విమర్శిస్తూ ఒక ముఖ్యమైన విషయం లేవనెత్తారు. గ్రీన్విచ్ పంచాంగాలను అనుసరించే వారి మధ్య కూడా ఏకాభిప్రాయం లేదని, ఒక్కొక్కరు ఒక్కో అయనాంశను వాడుతున్నారని వారు ఎండగట్టారు. దీనివల్ల ప్రజలలో అయోమయం పెరుగుతుందే తప్ప తగ్గదు. అందుకే మహర్షులు ఇచ్చిన సూర్య సిద్ధాంతమే "పరమ సూక్ష్మమైనది" అని వారు ఘంటాపథంగా చెప్పారు.

సామాజిక మరియు ఆధ్యాత్మిక ప్రభావాలు

ఖగోళ మార్పులు కేవలం కాలెండర్ మీద మాత్రమే కాకుండా మానవ సమాజం మీద కూడా ప్రభావం చూపుతాయని మన శాస్త్రాలు చెబుతున్నాయి. సూర్యుడు వక్రగతిలో ఉన్నప్పుడు లేదా క్షయ మాసాలు ఏర్పడినప్పుడు దేశంలో అశాంతి, యుద్ధాలు సంభవించే అవకాశం ఉందని పురాణోక్తులు ఉన్నాయి. విశ్వనాథశర్మ గారు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూనే, ప్రజలను భయపెట్టకుండా ఆధ్యాత్మిక మార్గాన్ని సూచించారు.

మనం చేసే ధర్మానుష్ఠానాలు, సూర్య భగవానుని ఆరాధన మనల్ని ఏ విపత్తు నుండి అయినా కాపాడుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జ్యోతిష్యం అనేది మనల్ని భయపెట్టడానికి కాదు, మనల్ని అప్రమత్తం చేయడానికి మరియు దైవచింతన వైపు నడిపించడానికి అని వారు నిరూపించారు. వారి రచనలో దేశభక్తి మరియు ధర్మభక్తి రెండూ కలిసి కనిపిస్తాయి.



ముగింపు : విశ్వనాథశర్మ గారి కృతజ్ఞతా భావం మరియు లోక కల్యాణం

బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథశర్మ గారి "శ్రీ శోభకృత్ సంవత్సర క్షయాధిమాస మీమాంస" అనేది కేవలం ఒక పరిశోధనా పత్రం కాదు, అది ఒక పండితుని జీవిత కాల సాధన. కాశీ నుండి కంచి వరకు అందరి పండితుల ఆమోదం పొందడం అనేది సామాన్యమైన విషయం కాదు. వారి విజ్ఞత వల్ల ఆనాడు పండుగల విషయంలో ఏర్పడిన గందరగోళం తొలగిపోయి, ప్రజలు శాంతియుతంగా తమ ధర్మకార్యాలను నిర్వహించుకోగలిగారు.

చివరగా వారు పండితులకు విజ్ఞప్తి చేస్తూ, తన రచనను సహృదయంతో పరిశీలించమని కోరడం వారి మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం. జ్యోతిష శాస్త్రం పట్ల వారికి ఉన్న నిబద్ధత, సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యత ఈ గ్రంథంలోని ప్రతి అక్షరంలోనూ కనిపిస్తుంది. విశ్వనాథశర్మ గారి వంటి పండితులు ఉన్నంత కాలం సనాతన ధర్మం మరియు మన సంప్రదాయ శాస్త్రాలు సురక్షితంగా ఉంటాయి. వారి ఈ పరిశోధన నేటి తరానికి మరియు భవిష్యత్ తరాల పంచాంగ కర్తలకు ఒక దిక్సూచిగా నిలుస్తుంది. సూర్య సిద్ధాంతాన్ని గౌరవిస్తూ, ఆధునిక శాస్త్రాన్ని సమన్వయం చేసిన వారి ఈ 'మీమాంస' అజరామరమైనది

స్వస్తి

ఓం తత్ సత్

శతజయన్త్యుత్సవము

సంస్కృతభాషాపోషకులు, వేదవిద్యాప్రవర్తకులు, సాక్షాత్సరస్వతీకృపాలబ్ధధీమణులు, సకలజనహితైషులు , నా అభిమాన గురుదేవులైన స్వర్గీయ శాస్త్రుల విశ్వనాథ శర్మ గారి శతజయన్త్యుత్సవ సభ

శివంపేట యందు అత్యంత వైభవంగా ప్రారంభమైందని తెలిసి మనసాశ్రద్ధాస్మరణపూర్వక కృతజ్ఞతాంజలి సమర్పించాను, శ్రీశర్మగారివంటి విద్వన్మూర్తులు యుగానికొక్కరే అవతరిస్తారు,

శ్రీగోకర్ణ క్షేత్రరాజంలో (1979) లోమొదటి సారి వారిని దర్శించుకోవడంతో,అందరివలెనే నా జీవనగతిలోనూ మంచి మలుపు, వారి షష్ట్యబ్దపూర్తి సభ, తత: అష్టావధానమందు దత్తపది పృచ్ఛకత్వం పొందుట నా భాగ్యంగా తలుస్తున్నాను, కానీ ఈ ఉత్సవంలో ప్రత్యక్షంగా పాల్గొన లేకపోతున్నందున

విచారిస్తూ, వారి దివ్యాశీస్సులు మనందరికి లభించాలని ప్రార్థిస్తూ....

వేద సంస్కృత వాఙ్మయనిధి

బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారు శివం పేట వారి సంస్మరణ సందర్భముగా

శ్లో॥ విద్వచ్ఛాస్త్రుల వంశవార్ధి శశినం ప్రజ్ఞా విశేషాన్వితం
శ్రీమచ్ఛంకర దేశికేంద్ర విహిత జ్ఞాన ప్రచారాంకితం।
నానా శాస్త్ర విశారదం సురుచిరం నవ్యప్రభా భాసురం
వందే సంస్కృత వేదవాఙ్మయ తనుం శ్రీవిశ్వనాథం
గురుం ॥

శ్లో॥ భక్తాభీష్ట వరప్రదాన నిరతాం సౌభాగ్య భాగ్యాన్వితాం
బ్రహ్మశ్రీ వరవెంకటేశ్వర నుతాం శ్రీ వామనేనార్చితాం।
నానా రాష్ట్ర సమాగతైః బుధవరైః సంస్తూయమానాం
శివాం
వందే తాం బగళాముఖీం భగవతీం
జ్ఞానప్రదాం శాంకరీం ॥

అవధాని తిలక, **ముత్యంపేట గౌరీశంకర శర్మ,**
ముదిగొండ అమర నాథశర్మ నాచారం



శ్రీరాజోపచార పూజా కల్ప గ్రంథం : శ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ పాండిత్య ప్రకర్ష – ఒక విశ్లేషణ

మానవ జన్మ సార్థకతకు భగవదారాధన, భగవన్నామ సంకీర్తన ప్రధాన సాధనాలని ప్రాచీన కాలం నుండి భారతీయ మహర్షులు, కవులు చాటుతూనే ఉన్నారు. "చేతులారంగ శివుని బూజింపడేని, నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని" అని మహాకవి బమ్మెర పోతనామాత్యుడు భాగవతంలో పేర్కొన్న వాక్యాలు భక్తి మార్గంలోని ప్రాధాన్యతను నొక్కి చెబుతున్నాయి. భగవంతుడిని ఆరాధించే పద్ధతులు అనేక రకాలుగా ఉన్నప్పటికీ, అందులో 'పూజ' అనే ప్రక్రియకు ఒక విశిష్టమైన స్థానం ఉంది.

సాధారణంగా షోడశోపచార పూజ (పదహారు ఉపచారాలు) ప్రాచుర్యంలో ఉండగా, భగవంతుడిని ఒక సార్వభౌముడిగా, చక్రవర్తిగా భావించి చేసే అత్యంత వైభవోపేతమైన పూజనే 'రాజోపచార పూజ' అని పిలుస్తారు. ఈ రాజోపచార పూజా విధానాన్ని అత్యంత శాస్త్రీయంగా, వేద వేదాంగాల మేళవింపుతో క్రోడీకరించి, 'శ్రీరాజోపచార (దేవోపచార) పూజా కల్పః' అనే అద్భుతమైన గ్రంథాన్ని శాస్త్రుల విశ్వనాథ శర్మ గారు రచించారు

1960లో ప్రథమ ముద్రణ పొందిన ఈ గ్రంథం, నాటి ఆధ్యాత్మిక పరిస్థితులను, సంప్రదాయ రక్షణ ఆవశ్యకతను ప్రతిబింబిస్తుంది. ఈ పరిశోధనా వ్యాసం ఆ గ్రంథంలోని నిగూఢార్థాలను, శాస్త్రీయతను మరియు రచయిత పాండిత్యాన్ని సామాన్య పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

గ్రంథకర్త మరియు చారిత్రక నేపథ్యం

ఈ గ్రంథ రచయిత శాస్త్రుల విశ్వనాథ శర్మ గారు సాహిత్య, వ్యాకరణ, వేదాంత శాస్త్రాలలో నిష్ణాతులు. శ్రీ శృంగేరీ శారదా పీఠాధీశ్వరులైన శ్రీశ్రీశ్రీ అభినవ విద్యారణ్య మహాస్వామి వారు, మరియు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి వారు మహాపండితులు శ్రీ శాస్త్రుల విశ్వనాథశర్మ గారి ఇంట్లో 3 రోజుల పాటు విడిది చేసినారంటే, ఆ మహనీయుడి గొప్పతనాన్ని వేరుగా చెప్పనవసరం లేదు. శృంగేరి శారదాపీఠ ఆస్థాన పండితుడు శ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మగారు.

వీరి గురించి భాగవతుల రామారావు గారు తెలంగాణా మాసపత్రికలో (మే 2016) ఇలా వ్రాసారు.

విభిన్న రంగాలలో సమర్థుడుగా ఓ వెలుగు వెలిగిన మహోన్నత వ్యక్తి శాస్త్రుల విశ్వనాథశర్మగారు. ఆయన సాహిత్య, వేదాంత, మీమాంస, వ్యాకరణ శాస్త్రాలతోపాటు, ఆయుర్వేదం, కవిత్వం, అష్టావధానం మొదలైన అనేక విషయాలలో లబ్ధప్రతిష్ఠుడు. ఆంధ్రదేశాన పురోహిత బ్రాహ్మణ వేదవిద్యా పరిషత్, తదితర సంస్థలను స్థాపించి ప్రఖ్యాతిగాంచారు.

విశ్వనాథ శర్మ మెదక్ జిల్లా శివంపేట గ్రామంలో 1926లో జన్మించారు. అన్నపూర్ణమ్మ, గుండయ్య శాస్త్రి వీరి తల్లిదండ్రులు. విశ్వనాథ శర్మ మూడవయేటనే తండ్రి

మరణించడంతో మేనమామ, మేనబావల సంరక్షణలో పెరిగారు. ప్రాథమిక వేదవిద్య, స్మార్తజ్యోతిషాలు ఇంటిలోనే అద్దంకి తిరుమలాచార్యుల వద్ద నేర్చుకున్నారు. ఆ తరువాత అన్నగారైన అనంతరామ శర్మతోబాటు మున్నాలాల్ కళాశాలలో చేరి ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు.

ఆనాటి తెలంగాణలోని బ్రాహ్మణులు కొంత వేదం, స్మార్తం, జ్యోతిషం నేర్చుకొని పౌరోహిత్యం, భూములు వుంటే వ్యవసాయం చేసేవారు. విశ్వనాథ శర్మకి చిన్నతనంలోనే వేదాధ్యయనం, శాస్త్రాధ్యయనం చేయాలనే సంకల్పం, పట్టుదల కలిగాయి. అందుకు ఆనాటి మద్రాసులోని మైలాపూర్ సంస్కృత కళాశాలలో చేరాలని భావించారు. కానీ, అక్కడ నిజాం రాష్ట్రం వారికి ప్రవేశం వుండేది కాదు. తెలిసిన పెద్దల సలహాతో సికింద్రాబాద్ వాసిగా (అప్పుడు సికింద్రాబాద్ లష్కర్‌లపై ఆంగ్లేయుల ఆధిపత్యం వుండేది) చెప్పుకొని సాహిత్య శిరోమణి విభాగంలో చేరారు. వీలున్నప్పుడల్లా వేదాంత మీమాంస తరగతులలో కూర్చొని వాటిలోనూ ప్రావీణ్యం సంపాదించారు.

మద్రాస్‌లో ఉన్నప్పుడే పూజ్యశ్రీ హరహరానంద స్వామి (కరపాత్ర స్వామి) రావడం, వారి ప్రభావానికి లోనై వారివద్ద శ్రీమద్భాగవత, వాసుదేవాష్టాక్షరీ ఉపదేశాలను పొందారు. ఆ తర్వాత వారికి చాలా సన్నిహితులైన వారు చేపట్టిన ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని, వారివద్ద శ్రీ విద్యాసంపూర్ణ పాదుకాంత దీక్షను కూడా పొందారు.

బ్రాహ్మణుల ఉద్ధరణకు కంకణం, సాహిత్య శిరోమణి పూర్తిచేసి వచ్చిన తరువాత వారికి అప్పటి తెలంగాణా పరిస్థితులు బాగా అవగాహనకు వచ్చాయి. దేశపాండ్యాలు, దేశముఖ, భూస్వాములు బ్రాహ్మణులను సేవకులుగా చూసేవారు. ఒకప్పుడు పాలకులను శాసిస్తూ, లోకకల్యాణాన్ని కొనసాగించిన బ్రాహ్మణులను ఈ దుస్థితి నుంచి ఉద్ధరించి, వారికి సమాజంలో తిరిగి సముచిత స్థానం కల్పించాలని విశ్వనాథ శర్మ కంకణం కట్టుకున్నారు. దానికి అనుగుణంగానే వేదవిద్యా పీఠాన్ని, పురోహిత బ్రాహ్మణ పరిషత్తును స్థాపించి పాఠశాలలను, శిక్షణా తరగతులను నిర్వహించారు.

పురోహితులపై సమాజంలో వున్న చిన్నచూపును తొలగించడానికి సభలు, సమావేశాలు, నిర్వహించారు. పౌరోహిత్య మీమాంస అనే గ్రంథాన్ని ప్రచురించి పురోహితులు, పౌరోహిత్యంప్రాశస్త్యాన్ని చాటిచెప్పారు. పురోహితులలో సక్రమమైన అధ్యయనం, శిక్షణ, సంప్రదాయ జ్ఞానం లేకపోవడం కూడా చిన్నచూపునకు కారణమని భావించి, పాఠశాలలు స్థాపించి పురోహితులకు తగిన శిక్షణ ఇచ్చే విధానాన్ని రూపొందించారు. 1972లో కొన్ని మాసాలు ఈశ్వరపురం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో, ఆ తరువాత మెదక్‌లో, శివంపేటలోని తమ ఇంట్లోనే పాఠశాలలను నిర్వహించారు. ముగ్గురు విద్యార్థులతో, ఇద్దరు ఉపాధ్యాయులతో ప్రారంభమై ఆరుగురు ఉపాధ్యాయులతో, వందమంది విద్యార్థులతో సుమారు రెండు దశాబ్దాలపాటు పాఠశాలను నిర్వహించారు. ఈ పాఠశాలలో వేదం, సంస్కృతం, స్మార్తంతో పాటు కొంత ఆంగ్లభాష కూడా బోధించేవారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గుర్తింపుతోబాటు దీనికి కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయం కూడా అందేది.

విశ్వనాథ శర్మ నిర్యాణం తరువాత వారి కుమారులు కూడా కొంతకాలం ఈ పాఠశాలను నిర్వహించారు. కానీ, విద్యార్థులు లేకపోవడంతో చివరకు మూసివేయవలసి వచ్చింది.

హిందీలో భూషణ్ పరీక్ష, వ్యాకరణ అద్వైత శాస్త్రాలలో బి.ఓ.ఎల్ పట్టాలను సాధించారు. ఏ శాస్త్రంలోనైనా, ధర్మా చరణలోనైనా సందేహాలు వస్తే పండిత సభలను ఏర్పాటుచేసి చర్చించి, నిర్ణయాలు తీసుకునేవారు. చాలా అరుదుగా వచ్చే క్షయమాసం వారికాలంలో వచ్చినప్పుడు కొన్ని విభేదాలు, వివాదాలు తలెత్తాయి. అప్పుడు పండిత పరిషత్తును ఏర్పాటుచేసి కూలంకషంగా చర్చించి, సరైన నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే, బాలశబ్దార్థ విచారము, వివాహంలో వధూవరుల దీక్ష, మూర్తిపూజ, తదితర అంశాలపై పండిత సభలు నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ లాల్‌బహదూర్ శాస్త్రి విద్యాపీఠ ప్రణాళికలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృత శతాబ్ది గ్రంథాన్ని (1970) ఎంతో శ్రమకోర్చి ప్రచురించారు. ప్రతి రాష్ట్రంలోనూ సంస్కృతం, ప్రాచీన చరిత్రను సంగ్రహంగాను, ముందు వంద సంవత్సరాల లోని సంస్కృత వైభవాన్ని విపులంగాను సంకలనం చేయటం ఈ ప్రణాళిక ఉద్దేశం. విశ్వవిద్యాలయాలు, పరిశోధక సంస్థలు, కళాశాలలు, విద్యాసంస్థలు సంస్థానాలు, పండితులు, రచయితలు, కవులు, ముద్రిత, అముద్రిత గ్రంథాలు మొదలైనవి అన్నీ ఈ గ్రంథంలో చోటుచేసుకున్నాయి. ఈ కార్యభారాన్ని వహించడానికి ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో ప్రణాళికా కార్యదర్శి ఆచార్య మండనమిశ్రుల ప్రోద్బలంతో ఈ భారాన్ని తానే వహించి 500 పేజీల గ్రంథాన్ని విశ్వనాథ శర్మ ప్రచురించారు. ఇది ఆంధ్రప్రదేశంలోని సంస్కృత సంపదకు ఆయన అందించిన మహోజ్జ్వల ఆభరణం.

శృంగేరి ఆస్థాన పండితునిగా... ఇన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ రచనావ్యాసంగాన్ని మాత్రం ఆయన విడనాడలేదు. శాస్త్రార్థ చర్చల్లోనూ భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో పాల్గొనేవారు. వీరి అసమాన శేముషీ వైభవాన్ని, పాండిత్య ప్రకర్షను, ధర్మనిష్ఠను గమనించి శ్రీ శృంగేరి స్వామివారు తమ ఆస్థాన పండితునిగా గౌరవించారు. 1961లో అష్టగ్రహ కూటమి సందర్భంగా ఫీలుఖానాలో జరిగిన బ్రహ్మాండమైన యజ్ఞకార్యక్రమంలో విశ్వనాథశర్మను ఏనుగుపై ఊరేగించి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా వీరిని వరించింది. మెదక్ మండల సాహిత్య పరిషత్ వారు వీరిని 'అభినవ విద్యారణ్య' బిరుదుతో సత్కరించారు. శారదా బిల్లు, హిందూకోడ్ బిల్లులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో కూడా ఎంతో చురుకుగా పాల్గొన్నారు.

విశ్వనాథ శర్మ అనేక కార్యక్రమాలలో తీరిక లేకుండా గడిపినప్పటికీ, అనేక గ్రంథాలను కూడా రచించారు. వీటిలో ముఖ్యమైనది నామసహస్రి. ఇది విష్ణుసహస్రనామాలకు శంకరభాష్యాన్ని అనుసరించి చేసిన పద్యానువాదం. ఇది ఇంకా ముద్రణకు నోచుకోలేదు. ఇవిగాక, రాజోపచారపూజ, న్యాయ మీమాంస, ఏడుపాయల దుర్గాభవానీ సుప్రభాతం, ఏడుపాయల దుర్గాభవాని మహాత్మ్యం, రఘువంశం మొదటి మూడు సర్గల పద్యానువాదం (ఆంధ్ర రఘువంశావతరణం), మాండూక్యోపనిషత్తు అనువాదం వీరి రచనలలో కొన్ని. విశ్వనాథశర్మ 1985 మే 5వ తేదీన పరమపదించారు.

'ధర్మ సమ్రాట్' గా పిలువబడే శ్రీ కరపాత్ర స్వాముల వారి (1907-1982) ఆదేశాల మేరకు ఈ రాజోపచార పూజా కల్ప గ్రంథ రచన జరిగింది. స్వామి కరపాత్ర గారు సనాతన ధర్మ పునరుద్ధరణ కోసం అఖిల భారత రామ రాజ్య పరిషత్తును స్థాపించడమే కాకుండా, ధర్మ సంఘం ద్వారా అనేక యజ్ఞ యాగాదులను నిర్వహించారు.

రాజోపచార పూజ అనేది పూర్వ కాలం నుండి మంత్రపుష్పాంతమున వేద, శాస్త్ర, పురాణ, సంగీత, నాట్యాది విద్వద్గోష్ఠులతో జరుగుతూ ఉండేది. అయితే కాలక్రమేణా ఈ ప్రక్రియకు సంబంధించిన మంత్రాలు, శ్లోకాలు తప్పుల తడకలుగా మారడం, సమగ్రమైన కల్పం (విధి విధానం) అందుబాటులో లేకపోవడం వల్ల పండితులకు, భక్తులకు తీవ్రమైన ఇబ్బంది కలిగేది. ఈ కొరతను తీర్చడానికి, సంప్రదాయానుగుణంగా ఒక చక్కని కల్పాన్ని సిద్ధం చేయమని శాస్త్రుల కృష్ణశర్మ గారు తన మరిదైన విశ్వనాథ శర్మ గారిని పురమాయించారు. భగవత్కటాక్షంతో ఆయన ఈ కల్పాన్ని అత్యంత ఉదాత్తమైన శైలిలో రూపొందించారు.

రాజోపచార పూజ : భావన మరియు విశిష్టత

సనాతన ధర్మంలో పూజ అనేది కేవలం బాహ్యమైన క్రతువు మాత్రమే కాదు, అది ఒక ఆధ్యాత్మిక యాత్ర. రాజోపచార పూజలో భగవంతుడిని 'రాజరాజేశ్వరుడిగా' లేదా 'జగన్నాథ'గా భావించి, ఒక చక్రవర్తికి సమర్పించే అత్యున్నత గౌరవ మర్యాదలను దైవానికి అర్పిస్తారు. ఈ పూజలో ఉపయోగించే ప్రతి అంశం – అది వేద మంత్రం కావచ్చు, లేదా ఒక కళా ప్రదర్శన కావచ్చు – భగవంతుని సార్వభౌమత్వాన్ని చాటుతుంది.

ఈ గ్రంథంలో మొత్తం 25 ఉపచారాలను పేర్కొన్నారు. సాధారణంగా షోడశోపచారాలలో ఉండే స్నాన, వస్త్ర, ఆభరణాదుల కంటే ఇవి భిన్నమైనవి. ఇక్కడ 'వాఙ్మయీ పూజ'కు అంటే శబ్ద రూపమైన పూజకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడింది. జ్ఞాన యజ్ఞం ద్వారా భగవంతుడిని తృప్తి పరచడమే రాజోపచార పూజలోని ప్రధాన రహస్యం. ఈ 25 ఉపచారాలక్రమాన్ని ఈ క్రింది పట్టికలో చూడవచ్చు :

క్రమ సంఖ్య	ఉపచారము	స్వభావము
1-4	చతుర్వేదములు	ఋక్, యజుస్, సామ, అథర్వ వేదములు
5-10	షడంగములు	శిక్ష, వ్యాకరణ, ఛందస్సు, నిరుక్త, జ్యోతిష, కల్పములు
11-12	మీమాంసలు	పూర్వ మీమాంస మరియు ఉత్తర మీమాంస (వేదాంతం)
13-14	తర్క/వైద్యము	న్యాయ శాస్త్రం మరియు ఆయుర్వేదం
15-17	సాహిత్యము	కావ్యము, ఇతిహాసము, పురాణము
18-20	కళలు	సంగీతము, నాట్యము, సువాద్యము
21-25	ఇతరములు	ఆశుకవిత, చూర్ణిక, పంచాంగము, వేదగోష్ఠి, ఉత్తర నీరాజనము

చతుర్వేద సేవ : జ్ఞాన మూలాలకు అర్చన

వేదాలే భగవంతుని శ్వాస అని మన పురాణాలు చెబుతున్నాయి. అందుకే రాజోపచార పూజలో మొట్టమొదటిగా నాలుగు వేదాల ద్వారా దైవాన్ని స్తుతిస్తారు. ఈ గ్రంథంలో ప్రతి వేదానికి సంబంధించి ఒక సంస్కృత శ్లోకాన్ని, ఆపై దైవ సంబోధనలను విశ్వనాథ శర్మ గారు అద్భుతంగా పొందు పరిచారు.

ఋగ్వేద సేవ

ఈ శ్లోకంలో కవి ఋగ్వేదము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

నిశ్శ్వాసత్వాత్తవ పరమ! (జనని) యస్సచ్చిదానందసింధోః
శ్రీమాన్నిత్యో భ్రమవిరహితోఽపౌరుషేయః పురాణః ।
ఋగ్భిశ్శంసా ప్రవణ ఋషిసంవేద్య తత్త్వాభిరుద్య
న్నాద్యామ్నాయో భజతి విధివద్బ్రహ్మణా ప్రేరితస్త్వామ్ ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ (మి)! ఋతంభరప్రజ్ఞా సముల్లసిత ఋషి మండల శంసిత! (తే) ఋతానృతాతీత స్వభావ! (వే) ఋగ్వేద ప్రియతమ (మే) ఋగ్వేద సేవామవధారయ

తాత్పర్యము : శ్రేష్ఠుడా! (ఓ పరమేశ్వరా!) జనని = మాతా! (ఓ పరమేశ్వరీ!) సత్యజ్ఞాన సంతోష సముద్రమయిన గౌరవనీయుడవైన, నీచే ప్రేరేపింపబడి నీయొక్క నిట్టూర్పులవలన ఋగ్వేదం పుట్టింది.

ఈ ప్రపంచము నిత్యమైనదను శాశ్వత భ్రమను విడిపించే ఛందోబద్ధమగు ఆ ఋగ్వేద మంత్రములతో నీయందు విన మ్రులైన ఋషులచే మాటలతో స్తోత్రములు చేయబడుచున్నవి.

ఆ ఋగ్వేదం తెలిసికొనదగినది. అనుభవింపదగినది. అది మనుష్యనిర్మితము కానిది; దైవనిర్మితమైనది; సర్గము, ప్రతిసర్గము అను లక్షణములు కల పురాణ తత్త్వములకుకల ఉత్తుంగ భావములతో వేదములలో మొదటిదయిన ఆ ఋగ్వేదం శాస్త్ర ప్రకారంగా నిన్ను సేవించుచున్నది.

ఓ దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతా చక్రవర్తీ! సత్యమైన జ్ఞానం సహజంగా ఉన్న ఋషులచే పొగడబడినవాడా! సత్యము, అబద్ధములకు అతీతమైనవాడా! ఋగ్వేదమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన ఋగ్వేద సేవను స్వీకరించు.

(పూజనీయదేవత పరమేశ్వరి అయినచో కుండలీకృత భాగాలను చేర్చాలి. పరమేశ్వరు డయినచో ఆ భాగాలను వదిలి కల్పం చెప్పుకోవాలని రచయిత ప్రారంభంలో చెప్పారు. అందువలన పరమేశ్వరుడు పూజనీయదేవత అయినచో దేవదేవోత్తమ (దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా!) అని, పూజనీయ దేవత పరమేశ్వరి అయినచో దేవదేవోత్తమే (దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తమురాలా!) అని సంబోధనలు మార్చుకోవాలి. ఈ పద్ధతిని మిగతా సంబోధనల లోనూ అనుసరించాలి.

విశేషాలు : 1. నిశ్శ్వాసత్వాత్ : పరమశివుని నిట్టూర్పు వల్ల వేదాలు, శివుడు స్మరించడం వల్ల పురాణాలు జనించాయని కథ. అందువలన ఈ శ్లోకంలో ఇదే విషయాన్ని కవి పేర్కొన్నారు.

2. సచ్చిదానందం : సత్+చిత్+ఆనందం. సత్యం, జ్ఞానం, ఆనందం కలసి పరమాత్మస్వరూపం. భూత, భవిష్యత్, వర్తమానాల వల్ల మార్పు చెందనిదీ, ఎప్పుడూ ఒకే విధంగా ఉండేదీ సత్/సత్తు. సచ్చిదానందంలో రెండవదైన చిత్/చిత్తు అంటే ఎరుక. నిరుపాధికం, నిరతిశయం, నిరుపమానం అయి ఎప్పటికీ ఉండే సుఖానుభూతి ఆనందం. దీపానికి ఎరుపు తెలుపుల మిశ్రమ వర్ణం, వేడి, కాంతి ఎలా స్వాభావికంగా కలసి ఉంటాయో అలా సత్తు, చిత్తు, ఆనందం మిళితమై ఉంటాయి. అవి అభిన్నం.

3. పురాణం : సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము అను నైదు లక్షణములు గల గొప్ప గ్రంథము. (పురాణములు పదునెనిమిది. అవి బ్రహ్మ, పద్మ, విష్ణు భాగవత నారదీయ మార్కండేయ యాగ్నేయ భవిష్యత్ బ్రహ్మవైవర్త లింగ వరాహ వాయు స్కాంద వామన కూర్మ మత్స్య గరుడ బ్రహ్మాండములు.)

విధి : చేయవలసిన పని. వేదం చెప్పిన పద్ధతి. త్రివిధమైన విధులు : 1. అపూర్వవిధి, 2. నియమవిధి, 3. పరిసంఖ్యావిధి.

4. ఛందస్సు : ఇది మందాక్రాంతము 17 అక్షరములు ఉండును. 27 మాత్రలు ఉండును. ప్రతి పాదములోను మ,భ,న, త, తగా (గగ) గణములుండును.

యజుర్వేద సేవ

ఈ శ్లోకంలో కవి యజుర్వేదము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

ఆమ్నాయజ్ఞైర్ ఋషిభిరధ యచ్ఛోదనాలక్షణత్వా
ద్ధర్మస్యస్రోఽథ్వర ఇతి నుతః ప్రాణ్యనుగ్రాహకస్సన్

వేదస్సోఽయం భజతి పరమో యాజుషస్త్వాం యజుర్భి
ర్యజ్ఞాత్మత్వం తవ విశదయన్ యజ్వనాం కర్మదర్శీ ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి) యజ్ఞభూమి సముద్ధరణాదృతయజ్ఞపురుషానుజన్మదీక్షాదీక్షిత! (తే) యజ్వలోకసంగ్రహార్థానుష్ఠీయమానయజనాది షట్కర్మకలాప(పే)! యజ్ఞస్వరూప(పే)! యజుర్వేద ప్రియతమ(మే)! యజుర్వేద సేవామవధారయ!

తాత్పార్యము : ఓ పరమపురుషా! యజుర్వేదము సర్వమైన లక్షణములు కలిగిన ధర్మమును ప్రేరేపించు లక్షణములు కలిగిన యజ్ఞములలో, ఋషుల చేత తెలుసుకొనబడి, విధ్యుక్తముగా యజ్ఞము చేసినవారిచే చదువబడుచున్నది.

ఆ యజుర్వేదం జీవులను అనుగ్రహించునది. శ్రేష్ఠుడు, యజ్ఞాత్మకుడు, కర్మదర్శి అయిన నిన్ను - యజ్ఞాది కర్మకాండను నిర్వహించే వారిచే, తన యజుస్సులచేత విశదీకరింపచేస్తూ యజుర్వేదం సేవించుచున్నది.

ఓ దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతా చక్రవర్తీ! యజ్ఞ కార్యక్రమంలో మహావేది వున్న ప్రదేశాన్ని నాగలితో దున్ని దేవతల రాజైన ఇంద్రుడిని (అనుజన్ముడు) యాగానికి ఆహ్వానించే కార్యక్రమం జరుగుతుంది. యజ్ఞాది క్రియారంభమునందు ఆచార నియమము కలయజ్వలచే సోమముగల యజ్ఞమునందు దీక్ష వహింప చేయువాడా! విధ్యుక్తముగా యజ్ఞము చేసినవారిచే చక్కగా గ్రహించుట కొరకు ఆచరింపచేయ బడిన 1. అధ్యాపనము, 2. అధ్యయనము, 3. యజనము, 4. యాజనము, 5. దానము, 6. ప్రతిగ్రహము అను ఆరు కర్మలు కలిగినవాడా! యజ్ఞస్వరూపుడా! యజుర్వేదమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన యజుర్వేద సేవను స్వీకరించు.

వి: అథ : ప్రస్థానత్రయంలో ఒకటైన బ్రహ్మసూత్రాలలో మొదటిది అథ శబ్దంతో ప్రారంభమవుతుంది. (అథాతో బ్రహ్మ జిజ్ఞాసా) ధర్మ శాస్త్ర గ్రంథాలు సైతం అథ శబ్దంతో ప్రారంభం అవుతున్నాయి. (అథాతో ధర్మ జిజ్ఞాసా) శ్రీకారంతో ప్రారంభించడం శుభప్రదమని భావించడం తెలిసిన సంగతే. అథ శబ్దం కూడా అట్టిదేనని పండితుల భావన.

లక్షణత్వాత్ :

లక్షణము వలనను, ప్రమాణమువలనను వస్తుసిద్ధి కలుగును.

-(లక్షణ ప్రమాణాభ్యాం వస్తుసిద్ధిః) అనఁగా ఒకవస్తువును తెలిసికొనుటకు మొట్టమొదట దాని లక్షణములను, ఆ తరువాత ఆలక్షణములు ప్రత్యక్షములుగ ప్రమాణమును కావలసి యుండును. అట్లే - పృథివిని "గన్ధవతీ పృథివీ" అని గంధవత్త్వ లక్షణమును ఆగంధవత్త్వమును మనకు ప్రత్యక్షముగ నను భవములో నుండుటను బట్టి మనము తెలిసికొనుచున్నాము. పరమేశ్వరుని భక్తులు సర్గాది హేతుత్వరూపేశ్వరలక్షణము శ్రుతి ప్రమాణముల వలన తెలిసికొనుచున్నారు.

ధర్మ లక్షణాలు : ధర్మలక్షణాలుగా పదింటిని చెపుతారు. అవి: 1. ధృతి, 2. క్షమ, 3. దమం, 4. ఆస్తేయం, 5. శౌచం, 6. ఇంద్రియ నిగ్రహం, 7. ధీ, 8. విద్య, 9. సత్యం, 10. అక్రోధం.

కర్మలు:

1. అర్థకర్మ (దర్శపూర్ణ మాసాదికము),

2. గుణకర్మ (ఇడా భక్షణాదికము),

"ఆత్మగతా పూర్వజననం కర్మ అర్థకర్మ గుణకర్మ సంస్కారజనకమ్"

(మీమాంసా-న్యాయప్రకాశము)

1. సంచితము, 2. క్రియమాణము, 3. ప్రారబ్ధము.

"సంచితం వర్తమానం చ ప్రారబ్ధమితి భేదతః" (దేవీ భాగవతం 6-10-8)

1. పశురక్షణ, 2. దానము, 3. యజ్ఞము, 4. అధ్యయనము, 5. వాణిజ్యము, 6. కుసీదము.

"పశూనాం రక్షణం దానమిజ్యాధ్యయమేవ చ, వణిక్పథం కుసీదం చ" (మనుస్మృతి 1-90)

యజుర్వేదం : ఋక్ యజుస్సామ అథర్వణ వేదాలు నాలుగింటిలో రెండవది. ఋగ్వేదంలో మంత్రాలు ఋక్కులు. సామవేదంలో సామలు. ఇవి రెండూ కానివి యజుర్వేద మంత్రాలు. "శేషే యజుః" అని సూత్రం. ఇవి 109 వరకు ఉన్నాయంటారు. యజుర్వేద మంత్రాలు రెండు భాగాలు. ఒకటి శుక్ల యజుర్వేదం, రెండవది కృష్ణ యజుర్వేదం. శుక్ల యజుర్వేదానికి వాజసనేయ సంహిత అనే పేరు కూడా ఉంది. వాజసని అంటే సూర్యుడు. సూర్యుడి నుంచి యాజ్ఞవల్క్య మునిగ్రహించినది గనుక వాజసనేయం అనే పేరు వచ్చింది. వేద విభజన చేసిన వ్యాసుడి నుంచి వైశంపాయనుడు

యజుర్వేదం నేర్చుకొన్నాడు. వైశంపాయనుడి నుంచి యాజ్ఞవల్క్యుడు తెలుసుకొన్నాడు. కాని, వైశంపాయనుడికీ, యాజ్ఞవల్క్యుడికీ మధ్య ఏదో వివాదం రావడం వల్ల యాజ్ఞవల్క్యుడు తాను నేర్చిన వేదాన్ని వదలి వేయవలసి వచ్చింది. (మంత్రాలను కక్కవలసి వచ్చిందనీ, అలా కక్కిన మంత్రాలను దేవతలు తిత్తిరి పక్షుల రూపంలో వచ్చి తినివేశారనీ ఒక కథ ఉంది. కక్కిన మంత్రాలు నల్లగా ఉండటం వల్ల వాటి సంహితకు కృష్ణ యజుర్వేదం అనే పేరు వచ్చిందంటారు. ఏదో ఒక గూఢార్థంతో ఈ కథను ప్రచారంలోకి తెచ్చి ఉంటారు. యాజ్ఞవల్క్యుడు వదలు కొన్నప్పటికీ ఆయన నుంచి అప్పటికే తెలుసుకొని ఉన్న కొందరు శిష్యులు వాటిని భద్రపరచి ఉంటారు.) నేర్చుకొన్నది పోయినందుకు బాధబడిన యాజ్ఞవల్క్యుడు సూర్యుడిని ఉపాసించి తిరిగి యజుర్వేదాన్ని సంపాదించాడు. అదే శుక్ల యజుర్వేదం (శుక్ల అంటే తెలుపు. కృష్ణ అంటే నలుపు) యజుర్వేదం అలా రెండు శాఖలుగా వ్యాప్తిలోకి వచ్చింది. వైశంపాయనుడు నేర్పినది కృష్ణయజుర్వేదమని, సూర్యుడు చెప్పినది శుక్ల యజుర్వేదమని రెండు శాఖలు వాడుకలోకి వచ్చాయి. యజుర్వేదం అనే శబ్దం యజుస్, వేదం అనే రెండు పదాల కలయిక. యజుస్ శబ్దం యజ్ అనే ధాతువు నుంచి ఏర్పడింది. యజ్ఞం అనే శబ్దమూ యజ్ నుంచి వచ్చినదే. యజ్ అంటే ఆరాధించడం, పూజించడం లాంటి అర్థాలు ఉన్నాయి. కర్మకాండను తెలియజేసే మంత్రాలు యజుస్సులు. యజ్ఞాలు ఎలా జరగాలో ఈ మంత్రాల వల్ల తెలుస్తుంది. యజుర్వేద మంత్రాలు సాధారణంగా గద్యరూపంలోనే ఉంటాయి. (ఋక్ పాదబద్ధా, గీతంతు సామ, గద్యం యజుర్మంత్రాః) బ్రాహ్మణాలతో కలసిన యజుర్వేద మంత్రాలు యజుర్వేద సంహిత. శుక్ల యజుర్వేదంలో మాధ్యందిన సంహిత, కణ్వ సంహితలు ఉన్నాయి. కృష్ణ యజుర్వేదంలో సంహిత, బ్రాహ్మణ భాగాల విభజన కనిపించదు. స్పష్టత లేకపోవడమే కృష్ణ శబ్దం (చీకటి) పొందడానికి కారణమై ఉండవచ్చునని ఒక అభిప్రాయం. కృష్ణ యజుర్వేంలో తైత్తిరీయ, కఠ, మైత్రాయణీ శాఖలు ఉన్నాయి. (పారమార్థిక పదకోశం).

యజుర్వేదం ప్రధానంగా యజ్ఞ యాగాదులకు సంబంధించిన కర్మకాండను వివరిస్తుంది. "యజ్ఞాత్మత్వం తవ విశదయన్ యజ్వనాం కర్మదర్శీ" అని పేర్కొంటూ, భగవంతుడు యజ్ఞ స్వరూపుడని, యజ్ఞం చేసే వారి కర్మలను పర్యవేక్షించేవాడని రచయిత వర్ణించారు. యజుర్వేద సేవ ద్వారా భగవంతునిలోని 'క్రియా శక్తి'ని ఆరాధించడం జరుగుతుంది.

సామవేద సేవ

ఈ శ్లోకంలో కవి సామవేదము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

తత్తన్మంత్రాత్మకవివిధసదైవతోపాధినిష్కాన్
శబ్దైః స్తోత్రైః ప్రఉగకముఖై స్వద్గుణానాజ్యముఖ్యైః ।
గాయన్నుచ్చైర్భజతి నిగమస్సో ద్య సామాభిధస్త్వాం
వేదానామస్మ్యహమితి పురా యం హి గీతాస్వవాదీః ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి) సర్వజ్ఞ సర్వశక్తే! సమస్త కల్యాణగుణ మహోదధే! సచ్చిదానంద స్వరూప(పే) సామవేద ప్రియతమ(మే)! సామవేద సేవామవ ధారయ!

తాత్పర్యము : ఓ పరమేశ్వరా! సామమను పేరు కల ఆ వేదము పూర్వము గీతలో "నేను వేదములలో సామవేదమై ఉన్నా"నని నువ్వు చెప్పుకొన్నావని అనేక మంత్రోచ్చారణలతో, హవిస్సులతో నిన్ను సేవించుచున్నది.

ఓ దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! సమస్తము తెలిసినవాడా!సకల శుభగుణములకు మహా సముద్రము వంటివాడా! దేవతా చక్రవర్తీ! సచ్చిదానంద స్వరూపుడా! (విపులార్థం విశేషాలలో ఉన్నది) సామవేదమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన సామవేద సేవను స్వీకరించు.

వి : ఉపాధి : ఆవరించినది. కప్పివేసినది. నామరూపాలు చైతన్యాన్ని కప్పి తగ్గించి చూపుతున్నాయి. చైతన్యం వాటిద్వారా ప్రసరిస్తుంటుంది. ఈ ఆవరణమూ ద్వారమే ఉపాధి. శరీరాదులాంటివే. వస్తువు కాభాస ఉపాధి. అదే దాన్ని కప్పుతుంది. అదే దాన్ని విప్పి చూపుతుంది. కప్పితే ఆవరణం. విప్పితే ద్వారం.

సామవేదము : భక్తి రసప్రధానమైనది సామవేదము. అటులనే భారతీయ కళలు కూడా భక్తిరస ప్రధానమైనవి. అందుకనే గీతాచార్యుడు, శ్రీకృష్ణ భగవానుడు "వేదానాం సామవేదో స్మి" అని బోధించటం జరిగినది. ఇతర వేదములకు జాతపాఠము, ఘనాపాఠము, క్రమ పాఠము మున్నగునవి ప్రచారములు కాగా, గానము కేవలము సామవేదము పైననే జరుగును. సామవేదము యొక్క శబ్దములలో ఉచ్చరించేటప్పుడు కొంత పరివర్తనం వస్తుంది. వీటిని భావాలు అంటారు. ప్రసిద్ధమైన ఎనిమిది భావములలో ఒకటి వికారము : ఏవో వర్ణముల స్థానముపై రెండవ వర్ణమొనర్చుట వికారము. ఉదా

: 'అగ్నే' స్థానములో 'ఓ గ్నా ఇ' అని ఉచ్చరించుట. అందుకే మనశ్లోకంలో కూడా ప్ర ఉగక అని ఉచ్చరించబడినది. (సామవేద భాష్యము వేదధర్మప్రచార ట్రస్టు (రి) హైదరాబాద్ 500060. భాష్యకర్త - విద్యా మార్తాండ రామనాథ వేదాలంకార్, వేద మందిరము, జ్వాలాపుర్ (హరిద్వార్) గారియొక్క సామవేద భాష్యభూమిక నుంచి గ్రహించడమైనది. (సేకరణ : ఆకెళ్ళ హేమ కాంత ప్రభాకరరావు)

అథర్వ వేద సేవ

అ : ఈ శ్లోకంలో కవి అథర్వవేదము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

ఆగ్నేయాది ప్రకృతి మహితా నస్త్రయోగాన్ బహూన్య
స్తాంస్తాం ధత్తేఽభ్యధిక మనుసంధాన సంహారయుక్తాన్ ।
యేన క్షుద్ర క్షపణ పటవోస్తర్బహిర్యాగ యోగా
స్సంవేద్యంతే భజతి పరిశిష్టోఽయ మాథర్వణస్త్వామ్ ॥

హే దేవదేవోత్తమ (మే) ! దేవతాసార్వభౌమ (మి)! అథర్వాంగిరః ప్రభృతి మహర్షి మండల సమభ్యర్చిత! (తే) అసీచర్మగదాచక్రశూలాద్యాయుధసమేత (తే) అనన్య తేజోఽభిభవ బ్రాహ్మపాశుపతాద్యస్త్రరాజ రాజిత (తే)! అథర్వవేద ప్రియతమ (మే)! అథర్వవేద సేవామవధారయ -

తా : సహజంగానే గొప్పవి అయిన అగ్నిని గలిగించు ఆయుధమయిన ఆగ్నేయము మొదలైన స్తోతృ యోగ్యమైన (శబ్దము కలిగించు) అనేక అస్త్రములతో బాణములను కూడు కొన్నది; కూర్పు, చంపడములతో కూడుకొని మిక్కిలి అధికంగా మేలును ఇచ్చుచున్నది; అథర్వ వేద బాణ ప్రయోగములచేత నీచులయిన అశుచులు లోపల బయటాచేసే యాగ యోగాలు తెలియబరుచబడుచున్నవి. వేదములలో చివరిది అని పేరు పొందిన ఈ మంత్రములయొక్క మొత్తముతో అథర్వణ వేదము నిన్ను సేవించుచున్నది.

ఓ దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! సమస్తము తెలిసినవాడా! అథర్వుడు, అంగిరుడు మొదలయిన మహర్షి సమూహములతో బాగా పూజింప బడువాడా! కత్తి, చర్మము, గద, చక్రము, శూలము మొదలయిన ఆయుధములతో కూడుకొన్నవాడా! సాటిలేని తేజస్సుతో జన్మించిన బ్రహ్మాస్త్రం, పాశుపతాస్త్రం మొదలయిన అస్త్ర విశేషములతో ప్రకాశించు వాడా! అథర్వ వేదమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈశ్లోకంతో చేసిన అథర్వవేద సేవను స్వీకరించు.

వి : అథర్వవేద శాఖలు : వేదములలో నాలుగవది. ఇందు ధనుర్వేదాయుర్వేదశాంతిక పౌష్టిక కర్మాది విషయములుండును. అథర్వ వేదంలో తొమ్మిది శాఖలు. ఇవి : పైప్పలవద, తైద, మౌద, శౌనకీయ, జాజల, జలద, బ్రహ్మవద, దేవదర్శ, చారణ వైద్యశాఖలు. (వేదసార రత్నావళి) ఉపనిషత్తులలో ముప్పది ఒక్క ఉపనిషత్తులను అథర్వణ వేదోపనిషత్తులని వర్గీకరించారు. అవి : 1. ప్రశ్నోపనిషత్తు, 2. అథర్వ శిఖోపనిషత్తు, 3. నృసింహ తాపిన్యుపనిషత్తు, 4. శరభోపనిషత్తు, 5. రామ తాపిన్యుపనిషత్తు, 6. అన్నపూర్ణోపనిషత్తు, 7. పాశుపతోపనిషత్తు, 8. దేవ్యుపనిషత్తు, 9. గణపత్యుపనిషత్తు, 10. కృష్ణోపనిషత్తు, 11. అథర్వశిరోపనిషత్తు, 12. నారద పరివ్రాజకోపనిషత్తు, 13. మహా నారాయణోపనిషత్తు, 14. శాండిల్యోపనిషత్తు, 15. సూర్యోపనిషత్తు, 16. పరబ్రహ్మోపనిషత్తు, 17. భావనోపనిషత్తు, 18. మహావాక్యోపనిషత్తు, 19. హయగ్రీవోపనిషత్తు, 20. మాండూక్యోపనిషత్తు, 21. బృహత్ జాబాలో పనిషత్తు, 22. సీతోపనిషత్తు, 23. రామ రహస్యోపనిషత్తు, 24. పరమహంస పరివ్రాజకోపనిషత్తు, 25. ఆత్మోపనిషత్తు, 26. త్రిపురాతపనోపనిషత్తు, 27. భస్మ జాబాలోపనిషత్తు, 28. గోపాలతపనోపనిషత్తు, 29. దత్తాత్రేయోపనిషత్తు, 30. గారుడనామ అథర్వణోపనిషత్తు, 31. ముండకోపనిషత్తు.

-ఇతర వేదాల్లో కన్నా భిన్నమైన విజ్ఞాన విషయాలు ఇందులో ఉండటం వల్ల, 'చిట్టచివరిది' అనే అర్థంలోనూ వ్యవహరిస్తారు. శాంతి, పుష్టి కర్మలు పుష్కలంగా ఉండటం ఈ వేదానికి గల ప్రత్యేకత. శాంతి కర్మలు అంటే చేసిన తప్పులను అపరాధాలను క్షమించి, ఏ ఘోరాలు జరగకుండా చూడమని ప్రార్థించేవి. అథర్వణ వేదంలో రోగాల్ని నివారించేవి, రాజనీతిని బోధించేవి, సామాజిక హితాన్ని కాంక్షించేవి ఎన్నో విషయాలున్నాయి. చేసిన తప్పుల్ని సరిదిద్దుకొనేవి, ఆయుష్యాన్ని పెంచేవి, శత్రువుల్ని దూరం చేసేవి- వాటితోపాటు, భౌతిక అంతరిక్ష విజ్ఞానాలకు సంబంధించిన అంశాలూ ఉన్నాయి. (శ్రీ అయాచితం నటేశ్వర శర్మ)

నీరు, నిప్పు, సూర్యచంద్రులు, పర్వతాలు, చెట్లు ఇవన్నీ ఈశ్వరమయాలు. అవి మనకు శాంతిని, శుభాన్ని కలిగిస్తాయని అథర్వణ వేదం చెబుతోంది.

5. శిక్షా

ఈ శ్లోకంలో కవి శిక్షావల్లి ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

వర్ణాన్మాత్రాః స్వరాన్యుచ్చయతి బహుధా వైదికాంస్తాం త్రికాంశ్చ
ప్రోక్తా చారణ్యకేషు ప్రవిలసతి పరా తైత్తిరీయేషు యావై ।
శిక్షా సేయం శ్రుతీనాం పదఘటిత విధాం సంహితా నిర్దిశన్తీ
త్వామారాధ్యాద్యధన్యా భవితుముపగతా ప్రాతిశాఖ్యేన యుక్తా॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి)! శిష్ట జనావనా ధృత శివ విరించి విష్ణ్వాదిస్వరూప! (పే) శిక్షాదివల్లీ త్రిత్రయానువర్ణితాశేషదివ్యానుభావ! (వే) శిక్షా ప్రియతమ! (మే) శిక్షా సేవామవధారయ -

తాత్పర్యము : ఓ భగవానుడా! (భగవతీ) అకారాది వర్ణములు, హ్రస్వ, దీర్ఘ, ప్లుతము అనేమాత్రలు, ఉదాత్త, అనుదాత్త, స్వరితాలనే స్వర భేదాలు బలం, సామం, సంతానం అను మూడింటిని చెప్పిన ఆ శిక్షావల్లి రూపమైన నిన్ను కొలిచెదను; అరణ్యమందు పఠింపదగిన వేదభాగములలో శ్రేష్ఠమైన ఆ శిక్షావల్లి వేదములయొక్క అక్షరములు పలికే పద్ధతిని వర్ణ సంయోగాన్ని నిర్దేశించుచున్నది. వేద శాఖలకు ప్రత్యేకంగా ఉన్న వ్యాకరణాలతో (వేద భాష్యం) కూడుకొని ఉన్న ఆ శిక్షావల్లి స్వరూపుడవైన నిన్ను ఆరాధించి ఇప్పుడు ధన్యుడను కాగలను;

ఓ దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! ఉత్తములచే ఆదరింపబడిన శివుడు, బ్రహ్మ, విష్ణువు మొదలైన దేవతల స్వరూపుడా! శిక్షావల్లి, ఆనందవల్లి, భృగువల్లి అనే మూడింటి లోను క్రమముగా వివరింపబడిన అఖిలమైన దివ్యమైన ప్రభావము కలిగినవాడా! శిక్షావల్లి యందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన శిక్షావల్లి సేవను స్వీకరించు.

వి : 1. శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అను వేదాంగములలో ఒకటి శిక్ష.

2. కృష్ణయజుర్వేదంలో తైత్తిరీయోపనిషత్తు ఉంది.

3. ఇది శిక్షావల్లి, ఆనందవల్లి, భృగువల్లి అనే మూడు అధ్యాయాలు

4. శిక్షావల్లిలో పన్నెండు అనువాకాలు ఉన్నాయి.

5. శిక్షను వైదిక సంస్కృతంలో 'శీక్షా' అంటారు.

6. అందుకే మన శ్లోకకారులు కూడా 'శీక్షా' అన్నారు.

7. శిక్ష అంటే విద్యాభ్యాసం. స్వరశాస్త్రం.

8. ఓం శీక్షాం వ్యాఖ్యాస్యామః । వర్ణః స్వరః । మాత్రా బలం । సామ సంతానః । ఇత్యుక్తః శీక్షాధ్యాయః ।

9. అకారము మొదలయిన వర్ణములు, ఉదాత్తము మొదలయిన స్వరభేదాలు; హ్రస్వ, దీర్ఘ, ప్లుతము అను మాత్రలు ఉచ్చరించేటప్పుడు చేయవలసిన బల ప్రయత్న విశేషం, అతి వేగంగాను, మందంగాను కాక మధ్యస్థ వృత్తిగా పలికే సామం, అలసత్వం లేకుండా అక్షరాలను పలికే సంతానం - శిక్షావల్లిలో ఉన్నాయి.

6 వ్యాకరణం

అ : ఈ శ్లోకంలో కవి వ్యాకరణం ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

యచ్ఛబ్దానుగమాదృతే న భవతి జ్ఞానం కిమప్యన్యతః
కృత్స్నం వ్యాకరణం మహాత్మన ఇతశ్శాబ్దస్య హి బ్రహ్మణః ।
త్వద్దక్కా నవపంచవార నినదాత్సమ్యక్సముద్భావితమ్
త్వామేవ ప్రతిపద్యతేఽఙ్గ మధునా పాణిన్యుపజ్ఞం శ్రుతేః ॥

హే దేవదేవోత్తమ ! (మే) దేవతాసార్వభౌమ! (మి)! వ్యావాచకభేదవర్జిత!(తే) వ్యాకరణాచార్యవర్ణ్యమాన వైభవ(వే)! వ్యాకృతా-వ్యాకృతస్వరూప! (పిణి) వ్యాకరణ ప్రియతమ! (మే) వ్యాకరణ సేవామవధారయ-

తాత్పర్యము : శివుడు తన తాండవము తరువాత ముక్తాయింపులో డమరుకం మీద పధ్నాలుగు అక్షరాల ధ్వనులు మ్రోగించాడు. ఆ డమరుకం లోంచి వెలువడిన పదునాలుగు అక్షర ధ్వనులతో పాణిని ప్రఖ్యాత వ్యాకరణం (షడంగాలలో ఒకటి) రచించాడు.

దేవతలకు దేవతలయినవారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! పదం, దాని అర్థం మధ్య సంబంధ భేదమును విడిచినవాడా (అనగా శిష్టపరంగా రెండింటికి తేడాలేదని భావం) వ్యాకరణములో వర్ణింపబడిన ఆచార్య వైభవము కలిగినవాడా! విశదీకరింప బడిన, విశదీకరింపబడని రూపము కలవాడా! వ్యాకరణమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన సేవను స్వీకరించు.

వి : 1. పాణిని పంజాబు ప్రాంతానికి చెందినవాడట. ఎప్పుడు మరణించాడో ఖచ్చితంగా తెలీదు కాని మరణించిన తిథి మాత్రము త్రయోదశి. అందుకే దానిని 'పాణినీయ అనధ్యాపక దినం"గా చెబుతారు. ఆ త్రయోదశి నాడు ప్రాచీన సంప్రదాయంలో పాఠ బోధన జరుగదు.

2. పరమశివుడు తనను గురించి తపస్సు చేసిన ముని కుమారుడు పాణినికి, బ్రహ్మ మానస పుత్రులైన సనక సనందాదులకూ ఉపదేశించిన సూత్రాలను మాహేశ్వర

సూత్రాలు అంటారు. ఇవి పధ్నాలుగు. పరమ శివుడు డమరుకం వాయించినప్పుడు వచ్చిన శబ్దాలనే వారు శివోపదేశాలుగా భావించారు. **సూత్రాలు : 1. అఇఉణ్, 2. ఋఌక్ 3. ఏఓఙ్ 4. ఐఔచ్ 5. హయవరట్ 6. లణ్ 7. ఞమఙణనమ్ 8. ఝభఞ్ 9. ఘఢధష్ 10. జబగడదశ్ 11. ఖఫఠథచటతవ్ 12. కపయ్ 13. శషసర్ 14. హల్. నందికేశ్వరుడు** వీటికి "కాశిక" అనే వ్యాఖ్యానాన్ని రచించాడు. పాణిని ఈ సూత్రాలు ఆధారంగా అద్భుత వ్యాకరణ శాస్త్రాన్ని రచించాడు. మాహేశ్వర సూత్రాలకు శ్రుతి ప్రమాణం లభించింది.

3. జ్ఞానం :

"జ్ఞానం తు ద్వివిధం ప్రోక్తం శాబ్దికం ప్రథమం స్మృతమ్।

అనుభవాఖ్యం ద్వితీయం తు జ్ఞానం తద్దుర్లభం మతమ్ ।
(దేవీభాగవతము 6-15-52)

జ్ఞానము

1.శాబ్దికము 2. అనుభవము అని రెండు విధాలు.

4. శాబ్ద్యాకాంక్ష శబ్దేనైవ పూర్యతే అని ఒక సంస్కృత న్యాయము క్రియాసంబంధమైన ఆకాంక్ష శబ్దముచేతనే పూరింపబడును.

5. ఉపజ్ఞా జ్ఞా = అవబోధనే. ఉపజ్ఞా శబ్దము ఉత్తర పదముగానున్న తత్పురుష సమాసమున నపుంసకమగును. ఉదా: పాణిన్యుపజ్ఞము వ్యాకరణము మొ॥

ఛందస్సు

యత్తద్బ్రాహ్మణ భాగవర్ణితమిత శ్శాంఖ్యాయనాద్యైః పురా
భాగైశ్చ ప్రతిపాదితం కతిపయైః శౌతాది సూత్రాంతరే ।
లోకే పింగళ ముఖ్యలక్షణ పరిజ్ఞేశ్చాపి విస్తారితం
ఛందస్త్వాం పరిసేవతే హ్యభయదం (దాం)
స్వచ్ఛందసంచారిణం (ణీం) ॥

తాత్పర్యము : ఛందస్సు యజ్ఞతంత్రములను, పురాణ గాథలను చెప్పు ధర్మగ్రంథములయిన వైదిక ధర్మగ్రంథములలో వర్ణించబడినది; ఋగ్వేద శాఖలయిన 1. శాకల 2. భాష్కల 3. అశ్వలాయన 4. శాంఖ్యాయన 5. మాండూక్యాయన మొదలైన వాటిలో ప్రతిపాదింపబడినది; వైదిక ధర్మగ్రంథము లయిన శ్రౌతాది సూత్రములలో కొన్ని ఛందో లక్షణాలు ప్రతిపాదింపబడినవి. లోకములో పింగళుడు మొదలైన ముఖ్య లక్షణ పూర్ణ జ్ఞానము కలవారితో కలిసి విస్తరింపబడిన ఛందస్సు భగవంతుని సేవించుచున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! తిరుగునదియు తిరుగనదియునైన సర్వజగత్తు జీవించుటకు ఆధారమైన వాడా! 1. ఋగ్వేదము, 2.యజుర్వేదము, 3. సామవేదము, 4. అథర్వవేదము అను నాలుగు వేదములందు ప్రతిపాదింపబడిన స్వరూపము కలవాడా! భయపడిన గోవులను, బ్రాహ్మణులను కాపాడుటలో ఆసక్తి కలిగినవాడా! ఛందమునందు ప్రేమకలిగిన వాడా! నేను ఈ శ్లోకంతో చేసిన ఛందో సేవను స్వీకరించు.

వి :

1. పద్య శ్లోక లక్షణము తెలిపెడి శాస్త్రము ఛందస్సు.

2. ఇది మంత్ర బ్రాహ్మణాత్మకమైన వేదరాశి.

3. అక్షర సంఖ్యా నియమం కలిగిన 26 వృత్తాలలో గాయత్రి ఒకటి. గాయత్రిలో నాలుగు పాదాలు, 24 అక్షరాలు ఉంటాయి. గాయత్రి ఛందస్సులో గాయత్రే గాక మరే దేవత మంత్రమైనా, స్తోత్రమైనా ఇమడవచ్చు.

4. వేద మంత్రాలని కూడా ఈ పదానికి అర్థం ఉంది. వేద మంత్రాలు ఛందస్సుల చేత తమను తాము సమాహితం చేసుకోవడం వల్ల వేదం "సంహిత" అయింది. 5. ఛందస్సులు ప్రజాపతి అంగాలు.

6. ఛందస్సులు ఇరువది యాఱు 1. 5. 2. 5,

3. 2,

5. 4.

సుప్రతిష్ఠ, 6. గాయత్రి, 7. ఉష్టిక్కు, 8. అనుష్టుప్పు, 9. బృహతి, 10. పక్తి, 11. . 18. , 19. , 20. 3, 21. , 22. , 23. 2,

12. 3, 13. , 14. 0, 15. , 16. . 17.

24. సంకృతి, 25. అభికృతి, 26. ఉత్కృతి (వృత్తరత్నాకరము 1-19)

7. సప్త ఛందస్సులుగా వీటిని చెబుతారు.

1. గాయత్రి, 2. ఉష్టిక్కు, 3. అనుష్టుప్పు, 4. బృహతి, 5. పంక్తి, 6. త్రిష్టుప్పు, 7. జగతి

8. ఛందస్త్వాం : ఛందస్సుచేత ఆచ్ఛాదితాలైన రక్ష

కలిగించుకోవడం. ఈ శ్లోకంలో "ఛందస్త్వాం" అని సమీప ప్రయోగముండుట చమత్కారం.

9. పింగళుడు 8 అధ్యాయాల ఛందశాస్త్రమును రచించెను. వేద మంత్రములకు సంబంధించిన ఛందస్సులే కాక లౌకిక ఛందస్సులు కూడ ఇక్కడ చెప్పబడినవి.

10. ఏకాదశ-బ్రాహ్మణములు :

1 తైత్తిరీయము, 2. శతపథము, 3. చతుర్వేదములు, 4. ఐతరేయము, 5. కౌషీతకము, 6. కృష్ణయజుర్వేదము, 7. శుక్ల యజుర్వేదము, 8. అంతర్యామి (విద్యార్థికల్పతరువు)

11. శ్రౌతసూత్రములు

కొందరు వ్యాఖ్యకారులు ద్రాహ్యాయణ శ్రౌతసూత్రము:

వ్యాఖ్యకారుడు - ధన్వి యొక్క "దీపిక". రుద్రస్కందుడు కూడా వ్యాఖ్యవ్రాసెనట.

లాట్యాయన శ్రోతసూత్రము : వ్యాఖ్యకారుడు- అగ్నిస్వామి. ఇది ఉత్తరభారతమునందు ప్రాచుర్యములో ఉన్నది.

అనుపదసూత్రము : ఇది మనదేశములో అలభ్యము. జర్మనీలో వ్రాతప్రతి కలదట.

నిధనసూత్రము : పతంజలి మహర్షి ప్రోక్తము.

కల్పసూత్రము : గార్గ్యమశక మహర్షి ప్రోక్తము. ఈ సూత్రము ద్రాహ్యాయణ, ఆపస్తంబ, బోధాయన, కాత్యాయన సూత్రములకంటే ప్రాచీనమట. దీని వ్యాఖ్యకారుడు "వరదరాజ"

ఉపగ్రస్థము : కాత్యాయన మహర్షి ప్రోక్తము. వ్యాఖ్యకారుడు వేంకటేశ పండితుడు.

క్షుద్రకల్పసూత్రము : ఆర్షకల్పసూత్రమునందుగల 17 అధ్యాయములలో మొదటి 11 అధ్యాయములను కల్పసూత్ర మందురు. మిగిలిన 6 అధ్యాయములను క్షుద్రకల్పసూత్ర మందురు. దీనికి "శ్రీనివాసచార్యా శతక్రతు తాతాచార్యార్" గారు రచించిన వ్యాఖ్యానము గలదు.

తాణ్యలక్షణము : పంచవిధసూత్రము కల్పానుపదము అనుస్తోత్రము (విశ్వనాథ అచ్యుతదేవరాయలు సామవేదీయ సర్వస్వము - ఏకాదశార్చిక పుస్తకం నుండి)

నిరుక్తం

మన్త్రబ్రాహ్మణవర్తినా మితరతః ప్రాసంగికానాం సతామ్
శబ్దానాం చ నిరుక్తి మాకలయతేవ్యుత్పత్సు లోకోయతః ।
యాస్కా చార్యముఖై శ్చిరాదధిగతం యన్నామలింగోదయం
త్వాం చాలింగమనామరూపమభినౌత్యజ్ఞం నిరుక్తంశ్రుతేః ॥

తా: ఓ భగవంతుడా! నిరుక్తము వేదములలోని మంత్రము లలో, బ్రాహ్మణములలో ఉన్నది. మంచి పండితులయొక్క శబ్దార్థముల అర్థనిర్వచనములను చేయుచున్నది. శబ్ద అర్థ నిర్ణయ ప్రావీణ్యమును ఇచ్చుచున్నది. యాస్కాచార్యునిచే రచింపబడిన వేద సంబంధమయిన నిరుక్తము నామ, లింగముల పుట్టుకను తెలుపుచూ ఆశ్చర్యకరముగా లింగాతీతుడవయిన, నామ రూపములు లేని నీ శరీరమును బాగా ప్రశంసించుచున్నది. దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! ఉపనిషత్తులందు సంచారము చేయువాడా! 1. నిత్యానిత్య వస్తువివేకం, 2. ఐహికాముష్మిక ఫలభోగ విరాగం, 3. శమదమాది షట్కసంపత్తి (శమం, దమం, ఉపరమ, ఉపరతి, తితిక్ష, శ్రద్ధ, సమాధి), 4. ముముక్షత్వం అను సాధన చతుష్టయ సంపదను ఇచ్చువాడా! (సాధన చతుష్టయ వివరణంలో విశేషాల్లో ఉంది) సర్వ పదాల అర్థ విచారము విషయముగా కలిగినవాడా! నిరుక్తమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన ఛందో సేవను స్వీకరించు.

వి :1. నిరుక్తమనగా చెప్పబడినది.

2. షడంగాలలో నిరుక్తము ఒకటి. షడంగాలు ఇవి. 1. శిక్ష (పాణిని), 2. వ్యాకరణం (పాణిని), 3. నిరుక్తం (యాస్కుడు), 4. జ్యోతిషం (ఆపస్తంభుడు), 5. కల్పం (ఆపస్తంభుడు),

3. వేదంలోని పదాలకు నిరుక్తం అర్థాన్ని చెబుతుంది.

4. నిరుక్తంలో పన్నెండు అధ్యాయాలు ఉన్నాయి. పూర్వషట్కం, ఉత్తర షట్కం అని రెండు విభాగాలు.

5. మొదటి విభాగంలో పర్యాయపదాలు ఉన్నాయి. ఇంకా ఒక ధాతువు నుండి పుట్టిన పదాల పట్టికలు ఉన్నాయి.

6. రెండో విభాగంలో భాష్యం ఉంది.

7. ఏకాదశ బ్రాహ్మణములు.

1. తైత్తిరీయము, 2. శతపథము, 3. చతుర్వేదములు, 4. ఐతరేయము, 5. కౌషీతకము, 6. కృష్ణయజుర్వేదము, 7. శుక్లయజుర్వేదము, 8. అంతర్యామి (విద్యార్థికల్పతరువు)

8. సాధన చతుష్టయ వివరణం.

1. సృష్టిలో ప్రతివస్తువు ఎప్పుడో ఒకప్పుడు నశించేదే

అని సులభంగానే తెలుస్తుంది. అంటే, అవన్నీ అనిత్యాలు. అనిత్యాలు ఉన్నప్పుడు నిత్యమైనది ఏదో ఉండాలి కదా అని జిజ్ఞాస కలుగుతుంది. ఆ విధంగా విచారణ చేయడం, తెలుసుకొనడం, నిత్యానిత్య వస్తువివేకం.

2. భోగాలని వేటిని గురించి భావిస్తున్నామో అవన్నీ అశాశ్వతమైనవే. మనం గమనిస్తున్న ఈ లోకంలోని భోగాలేగాక స్వర్గాది లోకాలలోని భోగాలూ అంతే అనే వైరాగ్య భావన రావడం ఇహాముత్రార్థ భోగ విరాగం.

3. శమదమాది ఆరు సంపదలలో శమం అంటే అంతరింద్రియ నిగ్రహం, దమం అంటే బహిరింద్రియ నిగ్రహం, ఉపరమ/ ఉపరతి అంటే విషయ వాసనలను విరమించుకోవడం.

4. తితిక్ష అంటే వాతావరణ తీవ్రతలను, ఇతర బాధలను ఓర్చుకోవడం, శ్రద్ధ అంటే శాస్త్రాదుల పట్ల, దైవం పట్ల విశ్వాసం కలిగి వ్యవహరించటం, సమాధి అంటే ధ్యానవస్తువులో మనసు లీనం కావడం.

9. మోక్షాన్ని దృఢంగా కోరడమే ముముక్షత్వం. శ్రవణ మనన నిధిధ్యాసలు (నిధి ధ్యాసనం = శ్రవణ మననాల చేత తెలుసుకొన్న అర్థాన్ని/ విషయాన్ని ఏకాగ్రతతో నిరంతరం చింతన చేయడం) మోక్షనిధికి సాధనాలు.

జ్యోతిషమ్

అ: ఈ శ్లోకంలో కవి జ్యోతిష శాస్త్రం ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

శ్రౌతస్మార్త విధిప్రయుక్తమఖిలం సత్కర్మజాతం యతో
నిర్విఘ్నేహ్యధికారిణాం సుమనసాం కాలే ప్రవర్తేతయత్ ।
కల్యాణ ప్రచురం సమస్తశుభదం స్కన్ధత్రయోజ్జృంభితమ్
జ్యోతిశ్శాస్త్రమథోభజత్యతితమాం త్వాం జ్యోతిషాముద్భవమ్ ॥

తాత్పర్యము : ఓ భగవంతుడా! జ్యోతిశ్శాస్త్రము శ్రౌత, స్మార్తములు చేయుటలో ఉపయోగపడుతుంది. వివాహాది శుభకార్యములందు ముహూర్త నిర్ణయాదులలో అధికమైన పాత్ర వహిస్తుంది. శుభములను ఇచ్చునది; హోరా, గణిత, సంహితల నెడు మూడు స్కందములతో కూడుకొన్నది. అటువంటి జ్యోతి శ్శాస్త్రము చంద్రసూర్యాదిగ్రహ నక్షత్రములలో అవతారములు ఎత్తిన నిన్ను సేవించుచున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! జ్యోతిష్టోమం మొదలైన యజ్ఞములందు పూజింపబడినవాడా! గ్రహగత్యాది నిర్ణయశాస్త్రమునందు (జ్యోస్యమునందు) ప్రేమ కలిగినవాడా! సూర్యుని మధ్యలో ఉండువాడా! నేను ఈ శ్లోకంతో చేసిన జ్యోతిష సేవను స్వీకరించు.

వి : 1. శ్రౌత : శ్రోత అనగా శ్రుతికి సంబంధించినదని అర్థం. ముఖ్యంగా కర్మకాండ. దీనికి తోడు స్మార్త అని ఒక మాట ఉన్నది. వేదచోదితమైన యజ్ఞయాగాదులు శ్రౌతమైతే

స్మృతికారులు బోధించిన షోడశకర్మలు :

1. గర్భాదానము, 2. పుంసవనము, 3. సీమంతము, 4. జాతకర్మము, 5. నామకరణము, 6. అన్నప్రాశనము, 7. చౌలము, 8. ఉపనయనము, 9. ప్రాజాపత్యము, 10. సౌమ్యము, 11. ఆగ్నేయము, 12. వైశ్వదేవము, 13.గోదానము, 14. సమావర్తనము, 15. వివాహము, 16. అంత్యేష్టి) స్మార్తం క్రిందికి వస్తాయి.

2. జ్యోతిస్సులు : జ్యోతిస్సులనగా నక్షత్రములు. వానిని అధికరించి (చదివి) చేయబడిన గ్రంథం జ్యోతిషం. దానిని ఎరిగిన వాడు జ్యోతిషికుడు.

3. శ్రోత తుచ్ఛత్వం : తుచ్ఛం అంటే శూన్యం అనే అర్థం ఉంది. అందువల్ల వేదాంత గ్రంథాలు చెప్పే ప్రపంచ మిథ్యాత్వం శ్రాత తుచ్ఛత్వం అంటారు.

4. శ్రోత సత్యాత్మ దర్శనం : శ్రుతిలోనూ, ఉపనిషత్తుల లోనూ తెలియజేసిన పరిపూర్ణ ఆత్మజ్ఞానం.

5. శ్రోత స్మార్త క్రియా కల్పాలు : ఆపస్తంబీయ, అశ్వలాయనీయ, బోధాయనీయ కల్పాలు

6. శ్రోతసూత్రములు అనగా వైదిక ధర్మ గ్రంథములు

7. శ్రాతి కర్మలు : శ్రోత్రేంద్రియము ద్వారా, గురు బోధలయందు శ్రద్ధ, సహనము ఉన్నటువంటివాడు, అటువంటి బుద్ధి ఎవరికైతే ఉంటుందో వాడు శ్రౌతి. దర్శపూర్ణమాసలు, ఆధానం, అగ్నిష్టోమీయపర యాగం, అగ్నిష్టోమం మొదలైనవి శ్రౌతి కర్మలు. ఇవి చేసే యజమానికి మోత, ఉద్గాత, బ్రహ్మ అనే ఋత్విక్కుల సహాయం అవసరమవుతుంది.

8. అష్టాదశ-జ్యోతిశ్శాస్త్ర ప్రవర్తకులు:

1. సూర్యుడు, 2. పితామహుడు, 3. వ్యాసుడు, 4. వసిష్ఠుడు, 5. అత్రి, 6. పరాశరుడు, 7. కశ్యపుడు, 8. నారదుడు,

9. గర్గుడు, 10. మరీచి, 11. మనువు, 12. అంగిరసుడు, 13. లోమశుడు, 14. పులిశుడు, 15. చ్యవనుడు, 16. పవనుడు, 17. భృగువు, 18. శౌనకుడు.

9. దశవిధ మండలములు : వియన్మండలము, తమో మండలము, మేఘమండలము,

విద్యున్మండలము, తారామండలము, జ్యోతిర్మండలము, సూర్యమండలము, చంద్ర మండలము, వహ్నిమండలము, హిరణ్మయమండలము యీ పదింటిని దశవిధ మండలము లంటారు.

కల్పుఁ

తత్తచ్ఛాఖీయధర్మాన్ శ్రుతిసమధిగతాన్ శ్రౌతగృహ్యాదిభేదాన్
శిష్టాచారక్రమేణ స్ఫుటమభి విదధత్కల్ప సామాన్యసంజ్ఞమ్
సూత్రం హ్యంగై స్త్రిభిస్త్వైః ప్రతిపదగహనై రుజ్జ్వలైః కర్మముఖ్యైః
కర్మ బ్రహ్మాత్మమూర్తింకలయతి భవతో దేవ! (భవతీం దేవి!)
నైష్కర్మసిద్ధ్యై ॥

తాత్పర్యము : ఓ దేవుడా! (దేవి = ఓ దేవతా!) వేదభాగము లకు సంబంధించిన ధర్మములను పొంది శ్రౌత, గృహ్య మొదలయిన భేదములతో మంచి ఆచారాలను పాటింపచేయుచూ కల్పమను సాధారణమైన పేరును ధరించినది.

ఆ కల్పము మూడు విధాలయిన వేదాలకు (ఋగ్యజుస్సామ వేదాలకు) సంబంధించిన; అలతి అలతి మాటలతో ఎఱుగరాని ఒక్కొక పదమును ప్రకాశింపచేయు సూత్రములతో ఆశ్వలాయన సూత్రాలు, కాత్యాయన సూత్రాలు మొదలయిన విభాగాలతో వేదవిహిత కర్మల విధివిధానాలను తెలియజేయుచూ మీయొక్క కర్మ బ్రహ్మాత్మమూర్తిని ఆపేక్ష, ఆనందము అను రెండు లేకుండా ఉదాసీనతతో చేయు కర్మసిద్ధికొరకు రచయితనైన నాకు (శ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మగారికి) కలిగించుచున్నది;

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! కర్మబ్రహ్మ, మీమాంసక, ఆశ్వలాయన, కాత్యాయన, ఆపస్తంబుడు మొదలయిన మహర్షులు చెప్పిన కల్ప సూత్రాలతో ఏర్పాటుచేయబడిన ప్రభావము కలవాడా! అందమైన నిత్యనైమిత్తిక కామ్య కర్మలతో ఆరాధింపదగిన స్వరూపము కలిగినవాడా! (నిత్య కర్మలనగా, నిత్యమూ తప్పక చేయవలసినవి. ఉదా: సంధ్యావందనములు నిత్యకర్మలు. మన ఇష్టముతో నిమిత్తము లేకుండా ఆయా సందర్భములు వచ్చినపుడు తప్పక చేయవలసిన వాటిని నైమిత్తిక కర్మలు అంటారు. శ్రాద్ధములు, ఉపాకర్మ, గ్రహణ సమయములలో చేయు హోమములు మొదలైనవి నైమిత్తిక కర్మలు. మనముగా కోరి చేసే పూజలు, వ్రతాలు, గణ, రుద్ర, హోమములు కామ్యకర్మలు.) కల్పమునందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన కల్ప సేవను స్వీకరించు.

వి : 1. కల్పం అనే మాటకి మొదటి వివరణ ఇది. కొన్ని మన్వంతరాలు ఒక కల్పం. వేయి మహాయుగాలు ఒక కల్పం.. మహా యుగం అంటే కృత, త్రేత, ద్వాపర, కలియుగాలు అనే నాలుగు యుగాల కాలం. ఈ మహాయుగంలో చివరిదైన కలియుగం కొనసాగుతున్నది. సంధ్యావందనంలో "శ్వేతవరాహ కల్పం", "వైవస్వత మన్వంతరం", "కలియుగే ప్రథమపాదే" అనే కాలం గురుతులను చెపుతుంటాము. వర్తమాన కాలంలో సంధ్యావందనంలో చెప్పే 'శ్వేత వరాహ కల్పం...'లో ఇప్పటికి ఆరు మన్వంతరాలు గడిచాయి. ఇప్పుడు (అంటే విక్రమార్క/శాలివాహన/క్రీస్తు శకాలు జరుగుతున్నకాలం) ఏడవదైన వైవస్వత మన్వంతరం నడుస్తున్నది. కల్పాలు 18. అవి 1. కూర్మ, 2. మత్స్య, 3. శ్వేతవరాహ, 4. నృసింహ, 5. వామన, 6. స్కంధ, 7. రామ, 8. భాగవత, 9. మార్కండేయ, 10. భవిష్య, 11. లింగ, 12. బ్రహ్మాండ, 13. అగ్ని, 14. వాయు, 15. పద్మ, 16. శివ, 17. విష్ణు, 18.బ్రహ్మ కల్పాలు అని 18 కల్పాలు ఉన్నట్టు భవిష్య పురాణం తెలియజేస్తున్నది.

2. కల్పం అనే మాటకి రెండవ వివరణ ఇది. కల్పమనగా వేద విహిత కర్మల విధి విధానాలను తెలియజేసే శాస్త్రం. షడంగాలలో ఒకటి. దీనికే కల్పసూత్రాలు అని ఇంకొక పేరు. ప్రస్తుత శ్లోకంలోని కల్ప పదం ఈ రెండవ వివరణకు సంబంధించినది.

3. కల్పసూత్రాలు : షడంగాలలో ఒకటైన కల్పశాస్త్రమే కల్ప సూత్రాలు. ఇవి శ్రౌత, ధర్మ, గృహ్య సూత్రాలని త్రివిధాలు. వైదిక ధర్మాలను అనుష్ఠించడం కోసం మహర్షులు రూపొందించిన సూత్రాలు ఇవి. ఋగ్వేదులకు ఆశ్వలాయన సూత్రాలు, శుక్ల యజుర్వేదు లకూ, ప్రథమ శాఖ వారికీ కాత్యాయన సూత్రాలు, కృష్ణయజుర్వేదులకు ఆపస్తంబ సూత్రాలు, సామవేదులకు త్రాహియాయన సూత్రాలు, వైఖానసులకు వైఖానస సూత్రాలు (ఆపస్తంబ సూత్ర భేదం) అనుష్ఠించదగినవి. వాడుకలో ఉన్న సూత్రాలలో కొన్ని: ఆపస్తంబ, అగస్త్య, శాకల్య, బోధాయన, అగ్నివైశ్య, అశ్వలాయన, వాధూల, శాంభవీయ, శౌనకీయ, కౌండిన్య, కాత్యాయన, సత్యాషాఢ, కౌషీతకీ,

త్రాహియాయణ, హిరణ్యకేసి, జైమినీయ, వైఖానస, భారద్వాజ, మాధ్వందిన, శాండిల్య సూత్రాలు. 4. శిష్టత్వం/ శిష్టాచారం: 1. మంచి నడవడి శిష్టత్వం. మంచి ఆచారాలను పాటించడం శిష్టాచారం.

2. దానం, సత్యవ్రతం, తపస్సు, లోభరాహిత్యం, విద్య, యజ్ఞం, పూజ, దమం మొదలైన యోగ్యతలు కలిగిన సత్పురుషుల ప్రవర్తన, సదాచారం.

5. కలయతి : నీవెవరు? అన్న అర్జునుడి ప్రశ్నకు సమాధానముగా, శ్రీకృష్ణుడు తన ప్రవృత్తిని సర్వ శక్తివంతమైన కాలస్వరూపముగా, విశ్వ వినాశకారిగా తెలియచేస్తున్నాడు. 'కాల' అన్న పదం 'కలయతి' అన్న పదం నుండి వచ్చింది. అదే సమాన అర్థం 'గణయతి' అన్న పదానికి కూడా ఉంది. అంటే 'లెక్కించుట' అని అర్థం. సమస్త ప్రకృతి ఘటనలు అన్నీ కాలంలో కలిసిపోతాయి. మొట్టమొదటి అణుబాంబు తయారీలో పనిచేసిన ఓప్పెన్హైమర్ (oppenheimer) హిరోశిమా, నాగాసాకిల విధ్వంసం చూసిన పిదప, శ్రీకృష్ణుడు చెప్పిన కాలో స్మి లోకక్షయకృత్ ప్రవృద్ధి.... (గీత 11-32) శ్లోకాన్ని ఆంగ్లంలో "Time... I am the destroyer of all the worlds " అన్నాడట : (అంతర్జాల సౌజన్యంతో)

6. నైష్కర్మ్యము : నైష్కర్మ్యము అంటే ఆసక్తత లేక ఆపేక్ష, ఆనందము అను రెండు లేకుండా ఉదాసీనతతోకర్మ చెయ్యటము. నైష్కర్మ్యము వలన సమదర్శనము లేక సమత్వము కలుగుతుంది. దానివలన సాక్షిత్వము లభిస్తుంది.

11 పూర్వమీమాంసా

న్యాయానాంచ సహస్ర ముత్తమమథో బిభ్రద్యదుజ్జృంభతే
యద్వైద్వాదశ లక్షణాత్మకమిదం జైమిన్యుపజ్ఞం మహత్ ।
యత్ర్పాభాకరభట్టనామక శుభప్రస్థానయుగ్మాంచితమ్
తత్త్వాం వాక్యవిచార శాస్త్రమధునా పూర్వం భజత్యాదరాత్ ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి)! మీన కూర్మాద్యవతార్ సమాసాదిత జగత్కల్యాణ(ణే)! మితహితమేధ్యాశి యోగిజనమేయ స్వరూప(పే)! మీమాంసా ప్రియతమ! (మే) మీమాంసా సేవామవధారయ!

తా : ఓ భగవాసుడా! ఈ పూర్వమీమాంస అను శాస్త్రం అనేక తర్కశాస్త్రములలో ఉత్తమమైనది. అథాతో ధర్మజిజ్ఞాసా అను వాక్యముతో ప్రారంభించబడినది; 12 అధ్యాయాలుగా, 60 పాదాలుగా ఉన్నది. జైమిని అను మునిచే మొట్టమొదట తెలిసికొనబడినది.

కుమారిలభట్టు వ్రాసిన వ్యాఖ్య కుమారిలభాట్టము మరియూ, కుమారిలభట్టు శిష్యుడైన ప్రభాకరమిశ్రుడు గురువు గారు జైమినీయ పూర్వమీమాంసకు వ్రాసిన వార్తికావ్యాఖ్యలను పారమార్థిక విషయాలను బోధించు రెండు గొప్ప వ్యాఖ్యలు కలిగి ఈ పూర్వ మీమాంస అను వాక్యవిచార శాస్త్రము తత్త్వాత్మకమై నీ ఆదరము వలన పూర్వము, ఇప్పుడూ కూడా నిన్ను సేవించుచున్నది. (సహృదయులచే సేవింపబడు చున్నది.)

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! మత్స్యము, కూర్మము మొదలైన అవతారముల ద్వారా జగత్తునకు శుభమును అందించినవాడా! మితహితుడు, మేధ్యాశి, యోగిజనమేయుల స్వరూపములు కలిగినవాడా! మీమాంసయందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన మీమాంస శాస్త్ర సేవను స్వీకరించు.

వి : 1. ద్వివిధ దర్శనములు: 1. ఆస్తిక్య దర్శనములు (న్యాయ వైశేషికాదులు), 2. నాస్తిక్య దర్శనములు (చార్వాకాదులు).

2.షట్-దర్శనములు: 1. న్యాయము, 2. వైశేషికము, 3. వేదాంతము, 4. మీమాంస,

5.సాంఖ్యము, 6. యోగము. (ఇవి ఆస్తికదర్శనములు) "పాణినే ర్జైమినెశ్చైవ వ్యాసస్య కపిలస్య చ, 1 కణాదస్యాక్షపాదస్య దర్శనాని షడేవ హి" -ప్రతాపరుద్రీయమువ్యాఖ్య 1-21

3. కర్మకాండకు సంబంధించిన పూర్వ భాగాన్ని వివరిస్తుంది కనుక పూర్వమీమాంస అని పేరు వచ్చింది. మీమాంస అంటే వివేచించడం, వితర్కించడం, విచికిత్స చేయడం.

4. పూర్వమీమాంసా కర్త జైమిని. భారత రచయిత కూడా.

5. కర్మకాండను, యజ్ఞ యాగాలపై విశ్వాసాన్ని పునరుద్ధరించడమే జైమిని సూత్రాల ఉద్దేశం.

6. 12 అధ్యాయాలుగా, 60 పాదాలుగా ఉన్నాయి. మీమాంసా దర్శనములో 2500 సూత్రాలున్నాయి. దీనికి కర్మ మీమాంస, ధర్మ మీమాంస అనే పేర్లు కూడా ఉన్నాయి.

7. "అథాతో ధర్మజిజ్ఞాసా" (ఇప్పుడు ధర్మాన్ని గురించి వివేచన చేద్దాము) అని జైమిని పూర్వ మీమాంసా సూత్రాలు మొదలవుతాయి.

8. ఉపజ్ఞాం: మొట్టమొదట తెలిసికొనబడునట్టిది. జ్ఞా = అవబోధనే ఉపజ్ఞాం. (కృ.ప్ర.) ఉపజ్ఞాశబ్దము ఉత్తరపదముగా నున్న తత్పురుష సమాసమున నపుంసకమగును. ఉదా:- పాణిన్యుపజ్ఞము వ్యాకరణము మొ।। ఈ శ్లోకంలో "జైమిన్యుపజ్ఞం" అన్నారు.

9. ప్రాభాకర మనగా కుమారిలభట్టు శిష్యుడైన ప్రభాకర మిశ్రుడు గురువుగారు జైమినీయ పూర్వమీమాంసకు వ్రాసిన వార్తికవ్యాఖ్యను పెక్కు విషయములలో భేదించి తాను స్థాపించిన మతానికి ప్రాభాకర మను పేరు పెట్టాడు. కుమారిలభాట్టమునకు గురుమత మని, ప్రభాకరుని మతమునకు శిష్యమతమని ప్రఖ్యాతి.

10. "ఆంధ్రత్వ మాంధ్రభాషాచ ప్రాభాకర పరిశ్రమః తత్రాపి యాజుషీశాఖా నాల్పస్య తపసః ఫలమ్" (ఆంధ్రభాష, భట్టప్రభాకరుని పాండిత్యం, అందులో యాజుషశాఖలో పుట్టడం తపఃఫలం) అని అప్పయ దీక్షితులు అన్నారు.

11. ప్రస్థానత్రయం : ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మ సూత్రాలు అనే మూడు ఆధ్యాత్మిక గ్రంథాలు. (ఉపనిషత్తులను వేదాంతమనీ, బ్రమ్మ సూత్రాలను ఉత్తర మీమాంస అని కూడా అంటారు.) ప్రస్థానం అంటే గమనం అనే సామాన్యార్థంతో పాటు పారమార్థిక విషయాలను బోధించునది అని కూడా ఒక అర్థం ఉంది. 2. ఉపనిషత్తులు (వేదాంతం), భగవద్గీత, బ్రహ్మసూత్రాలు ఈ మూడింటి భాష్యాలు.

12. ప్రస్థానచతుష్టయము :

1. దశోపనిషత్తులు, 2. బ్రహ్మసూత్రములు, 3. భగవద్గీత, 4. భాగవతము. ఈ శ్లోకంలో కుమారిలభట్టు వ్రాసిన వ్యాఖ్య కుమారిలభాట్టము మరియూ కుమారిలభట్టు శిష్యుడైన ప్రభాకరమిశ్రుడు గురువుగారు జైమినీయ పూర్వమీమాంసకు వ్రాసిన వార్తికవ్యాఖ్యలను కలిపి ప్రస్థాన యుగ్మం అన్నారు.

13. వాక్యవిచార శాస్త్రము : పరా, పశ్యంతి, మధ్యమ, వైఖరీ అనే నాలుగు విధాలుగా వాక్కును విశ్లేషించే సందర్భంలోనే మరొక పద్ధతిలో కూడా వాక్య విభజన జరిగింది. ఉపనిషత్తులలోని వాక్యాలు ద్వివిధాలు. 1. అవాంతర వాక్యాలు, 2. మహా వాక్యాలు. తిరిగి అవాంతర వాక్యాలను ఐదు విధాలుగా వర్గీకరించారు. 1. గుణవాక్యాలు, 2. క్రియా వాక్యాలు, 3. జాతి వాక్యాలు, 4. విధి వాక్యాలు, 5. నిషేధ వాక్యాలు.

14. తత్వం : వేదాంత పరిభాషలో తరచు తటస్థపడే పదం. చాలా అర్థాలు ఉన్నాయి. అందులో కొన్ని. 1. బ్రహ్మం, 2. సత్యం/ యథార్థ స్థితి, 3. చేతస్సు /మానసం, 4. సృష్టికి తొలుదొలుత స్థితి. ఈ స్థితికి వివిధ సిద్ధాంతాల వారు తమ విశ్వాసాలకు అనుగుణమైన అర్థాలు చెప్పారు. అద్వైతులు బ్రహ్మం అన్నారు. ద్వైతులు స్వతంత్రమనీ, అస్వతంత్రమనీ అన్నారు. విశిష్టాద్వైతులు చిత్తు, అచిత్తు, ఈశ్వర రూపాలన్నారు. సాంఖ్యులు 24 పదార్థాల కూటమి అన్నారు.

12 ఉత్తరమీమాంసా

సత్యం జ్ఞానమనంతమాదికపదై స్తైస్తైః స్వరూపార్థదై
ర్భేదాపోహచణై రతన్నిరసనైర్యా తత్త్వమస్యాదిభిః ।
ధీరావిన్దత నేతినేతివిధయా శ్రుత్యంత సీమంతినీ
యాసాక్షాద్భజతే, భవంతమధునా (ధునాంబ భవతీం)
సర్వాపరోక్షం (క్షాం) శివమ్! (వామ్!)

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి)! వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థ విజ్ఞజనానుభూయమాన బ్రహ్మాత్మభావ! (వే) వేదోక్త ప్రవృత్తి నివృత్తి లక్షణ ధర్మద్వయా-మూలభూత(తే) వేదాంతశాస్త్ర ప్రియతమ! (మే) వేదాంతశాస్త్ర సేవామవధారయ!

తాత్పర్యము : ఓ భగవానుడా! (ఓ దేవతా!) ఈ ఉత్తర మీమాంసా శాస్త్రం (బ్రహ్మసూత్రాలు) సత్యము, జ్ఞానము, అనంతము మొదలైన పదముల భేదములు, ఊహలు ఆమోదములు తిరస్కారములు మొదలైన వాటితో పరమాత్మ (స్వభావము) ఆవిష్కరించుచున్నది.

విద్వాంసులు ఉపనిషత్తుల పాపటయైన ఈ ఉత్తర మీమాంసా శాస్త్రంలో ఇది కాదు, ఇది కాదు పద్ధతిలో లాభం పొందుచున్నారు. అటువంటి ఉత్తర మీమాంసా శాస్త్రం నిన్ను సేవించుచున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! వేదాంగ విజ్ఞానముతో బాగా నిశ్చయింపబడిన అర్థ నిపుణులచే అనుభవింపబడిన బ్రహ్మాత్మ భావము కలవాడా! వేదమునందు చెప్పబడిన ప్రాపంచిక విషయాలకు అనుకూలమగు ప్రవృత్తి మరియూ నివృత్తిమార్గ లక్షణ ధర్మములకు మూలభూతమైనవాడా! వేదాంతశాస్త్రమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతోచేసిన వేదాంతశాస్త్ర సేవను స్వీకరించు.

వి : 1. వేదాంతశాస్త్రం : వేదాంతశాస్త్రమనగా బ్రహ్మసూత్రాలు. ఇది వేదవ్యాస విరచితం.

వేదంలో జ్ఞానకాండకు సంబంధించినది. (కర్మకాండకు సంబంధించిన భాగం పూర్వ మీమాంస). మీమాంస అంటే విమర్శ. విచారణ చేయడం అని సామాన్యార్థాలు. వేదాలకు చివరి భాగాలైన ఉపనిషత్తుల అర్థాన్ని తెలియచేసేది గనుక ఉత్తర మీమాంస అని ఒక వివరణ. వేదాలలో చివరి భాగాలను తీసుకొని పైకి పరస్పరము విరుద్ధంగా కనిపించే వేద వాక్యాలకు/ఉపనిషద్వాక్యాలకు బ్రహ్మానికి సంబంధించినవిగా "బ్రహ్మ సూత్రాలు" రచించడం జరిగింది. అందుకే శ్లోకంలో శ్రుత్యంత సీమంతినీ అను పదబంధ ప్రయోగం జరిగింది.

2. "సత్యం జ్ఞానమనంతం" అనేవి బ్రహ్మస్వరూప లక్షణాలుగా బ్రహ్మసూత్రాలలో జన్మాద్యధికరణం సమాప్త మయింది. వాటి ప్రస్తావనను శ్లోకకర్త మొదట్లో తీసుకువచ్చాడు. 3. శరీరంతో ఉన్న జీవుని యథార్థస్వరూపాన్ని చర్చిస్తుంది కాబట్టి బ్రహ్మ సూత్రాలకు శారీరకమీమాంస అని ఇంకో పేరు. ఉపనిషత్తులు శ్రవణ ప్రధానమైతే బ్రహ్మ సూత్రాలు మనన ప్రధానము. మనన మంటే విచారణ.

4. బ్రహ్మసూత్రాలు నాల్గు అధ్యాయాలుగా ఉంది. ప్రతి అధ్యాయమూ నాలుగు పాదాలుగాను, ఒక్కొక్క పాదమూ కొన్ని అధికరణాలుగా, ఒక్కో అధికరణము కొన్ని సూత్రాలతోను ఉంది.

5. మొదటి అధ్యాయంలో 134 సూత్రాలు 39 అధికరణాలు సమన్వయాధ్యాయంగా చెప్పబడింది. బ్రహ్మమే ప్రపంచ సృష్టికి మూల కారణం. మరేది కాదని సమన్వయించి చూపాడు కాబట్టి సమన్వయాధ్యాయమని పేరు వచ్చింది. అథాతో బ్రహ్మ జిజ్ఞాసా అనే సూత్రంతో ఆరంభ మవుతుంది. కార్యరూపమైన ప్రపంచానికి నిమిత్తోపాదానాలు రెండూ పరమాత్మే. కనుకనే ప్రపంచానికెంత అతీతమో అంత దగ్గరగా ప్రపంచంలో ప్రతి అణువూ మృత్తికలాగా వ్యాపించి ఉన్నాడు. ఇదీ బాదరాయణులు చేసిన సమన్వయం.

6. రెండవ అధ్యాయంలో 157 సూత్రాలు 47 అధికరణాలుగ అవిరోధాధ్యాయం ఉంది. సువర్ణమొక్కటే, కంటెలు, కమ్ములు, కాసుల దండలు, ఒడ్డాణాలు దాని విభూతి లేదా విస్తారం. దీనికే సంస్థానమని పేరు పెట్టారు భగవత్పాదులు. సువర్ణ సంస్థాన మాభరణాలయినట్టే సంత్సంస్థానమే Constitution ఈ ప్రపంచం. మొదలగు విషయాలు ఇందులో ఉన్నాయి.

7. మూడవదైన సాధనాధ్యాయంలో 186 సూత్రాలు 67 అధికరణాలుగ పొందు పరచబడింది. సంసారము ఒక బంధం మానవుడికి. ఈ సమస్య నుంచి బయటపడాలంటే నేనా పరమాత్మనే అనే పరిపూర్ణజ్ఞానమందుకోవాలి. ఇటువంటి సాధనా చర్చ ఈ అధ్యాయంలో కనిపిస్తుంది.

8. నాల్గవదైన ఫలాధ్యాయంలో 78 సూత్రాలు, 38 అధికరణాలు ఉన్నాయి. వస్తుసిద్ధంగా ముక్తులమే మనం. బుద్ధిసిద్ధంగా కాకుండా పోయాము. మరలా వస్తువును గుర్తిస్తే అది వస్తుబుద్ధి కాబట్టి ఎప్పుడూ ముక్తులమే అనే ప్రత్యభిజ్ఞ కలుగుతుంది. ఆ జ్ఞానాగ్ని లో ఈ జ్ఞేయమంతా సమిధల లాగా కాలి బూడిద అయిపోతుంది. కాబట్టి అసలు సంసార బంధమనే ప్రశ్నే లేదు. దీనికే ప్రవిలాపన Through merger మని పేరు పెట్టారు. ఇదే జీవిత పరమార్థమైన మోక్ష ఫలం. (బ్రహ్మశ్రీ యల్లంరాజు శ్రీనివాసరావుగారి వాక్యాలను సంగ్రహీకరించటమైనది.)

9. స్వరూపార్థైః, అపోహచణైః రతన్, నిరసనైః మొదలగు పదాలలో ఈ శ్లోకంలో పై అధ్యాయ సూచనలు జరిగాయి.

10. నేతి నేతి వాదం : బ్రహ్మం అంటే 'ఇది కాదు', 'ఇది కాదు' అంటూ ఇవేవీకానిది బ్రహ్మం అని సిద్ధాంతీకరించే వాదం. సాక్షాత్తు వ్యాసమహర్షి ప్రవానిదిగా పేరున్న 'సిద్ధాంత తత్త్వదర్శనం'లో నేతి నేత్యస్తః' అనే సూత్రం ఈ వాదానికి ఒక అధారం. నిషేధ పూర్వకంగా ఇది కాదు, ఇది కాదు అంటూ అనిర్వచనీయమైనది ఏదో అదే బ్రహ్మం అని ఈ సిద్ధాంతం ప్రతిపాదిస్తుంది. (శ్రీ దువ్వూరి రామకృష్ణారావు సంపాదకత్వం వహించిన 'సంధ్యావందనమ్' అనే సాయణ భాష్యానుసరణ గ్రంథం నుంచి)

13 న్యాయః

అ : ఈ శ్లోకంలో కవి న్యాయశాస్త్రము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

శాస్త్రార్థానిహ ధర్మధర్మిక విమర్శార్థోపపన్నాన్ విదు
ర్యస్మాత్తత్ప్రవణం శ్రుతిప్రథిత సన్మార్గ ప్రతిష్ఠాపకం ।
శ్రీమన్మోని కణాద గౌతమ ప్రశస్తాచార్య సంభావితం
శాస్త్రం తద్ది విమర్శనేన భజతే త్వాం వై విమర్శోదయమ్ ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి)! న్యాయాన్యాయపథ ప్రవృత్త సజ్జన దుర్జనాధృత రక్షణ శిక్షణ (ణే)! న్యాయాన్యాయాతీత స్వభావ (వే) న్యాయశాస్త్ర ప్రియతమ (మే)! వేదాంతశాస్త్ర సేవామవధారయ!

తా : న్యాయశాస్త్రం 1.ప్రత్యక్షం, 2. అనుమానం, 3. ఉపమానం, 4. శబ్దం అను నాలుగింటిద్వారా ప్రఖ్యాతినొందిన వేదముయొక్క ఉత్తమ మార్గమును స్థాపించినది; వేదవ్యాఖ్యానము చేయువారయిన కణాదుడు, గౌతముడు మొదలగు వారిచే చక్కగా గుణదోషవివరణములు చేయుచూ విచారణతో భగవంతుడవైన నిన్ను సేవించుచున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! న్యాయ, అన్యాయ మార్గములలో మునిగిన మంచివారిని, చెడ్డవారిని ఆదరించి రక్షించి, శిక్షించువాడా! (మంచివారిని రక్షించి, చెడ్డవారిని శిక్షించునని భావం) న్యాయము, అన్యాయములకు అతీతమైన స్వభావము కలవాడా! న్యాయశాస్త్రమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన వేదాంతశాస్త్ర సేవను స్వీకరించు.

వి: 1. **న్యాయశాస్త్రం :** న్యాయాన్ని వేదానికి ఉపాంగంగా పేర్కొంటారు. మీమాంస ప్రమాణం ద్వారా సహాయపడితే, న్యాయం యుక్తుల ద్వారా సహాయపడుతుంది. న్యాయాన్ని తర్కమనీ, "అన్వీక్షికి" అని కూడా అంటారు.

2. న్యాయశాస్త్రాన్ని తర్కశాస్త్రమని కూడ అంటారు. దీనిని కూర్చినది గౌతమ మహర్షి

3. న్యాయశాస్త్రాన్ని రచించిన గౌతముడ్ని అక్షపాదుడని కూడ అంటారు. ఆయన ఎల్లవేళలా చింతనా పరుడై బాహ్య ప్రపంచాన్ని పట్టించుకొనేవాడు కాడట. ఈ రోజులలో కూడ పరిశోధనలలో నిమగ్నమైన ఆచార్యులనీ, శాస్త్రజ్ఞులనీ పరధ్యాన పరులంటారు. వారి పరధ్యానం పరిహాసానికి పాత్రమయింది కూడాను. గౌతము డటువంటి వాడే. ఒకసారి నడుస్తూ నూతిలో పడిపోయాడు. భగవంతుడతనిని రక్షించి మళ్లీ అటువంటి ప్రమాదం జరుగకుండా, ఆయన పాదాలకు కళ్లని పెట్టాడని ఇతిహాసం కూడా ఉంది. ఆయనకి తెలియకుండా వేసే అడుగుల వల్ల ఏ ఎదురుదెబ్బలూ తగులకుండా ఉండేట్టు ఆ కళ్లు నివారించేట్టు ఆశీర్వచనం చేశాడట భగవంతుడు. కాళ్లకే కళు కలిగియుండటం వల్ల ఆయన పేరు అక్షపాదుడు (కాళ్లల్లో కళ్లు కలవాడు) అయింది.

4. తర్కం (యుక్తుల) ద్వారా ఈ సృష్టికి కర్త పరమేశ్వరుడేనని నిరూపించటమే న్యాయశాస్త్రం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది ఈశ్వరుని ఉనికిని సహేతుకంగా ప్రతిష్ఠిస్తుంది. ఈ శాస్త్రానికి ముఖ్యమైన సాధనం తార్కిక పద్ధతి. (హేతు విచారణ పద్ధతి)

5. కణాదులు కూడ న్యాయశాస్త్రం రచించాడు. దానిని వైశేషిక మంటారు. వైశేషికానికి మరొకపేరు కూడా ఉంది. అది "ఔలూక్య దర్శనం" "ఉలూక"మంటే గుడ్లగూబ. ఇదే ఆంగ్లంలో Owl అయింది. కణాదునే ఉలూకమనే వారట. తన చింతనలో పరధ్యానంగా ఉంటూ నూతిలో గౌతముడు పడ్డాడు. కణాదుడు పగలంతా తన పరిశోధనలలో నిమగ్నమై భిక్షాటనం రాత్రిళ్ళు చేసుకునే వాడట అందువల్ల "గుడ్లగూబ" అన్న పేరు వచ్చింది. (భగవద్గీతలో కృష్ణభగవానుడు అజ్ఞాని రేయి, జ్ఞాని పగలు అని అన్నప్పుడు జ్ఞానులను గుడ్లగూబలుగా వర్ణికరిస్తాడు). కణాదుడు చెప్పిన సిద్ధాంతమవటం చేత వైశేషికాన్ని కణాదశాస్త్రమని కూడ అంటారు.

6. రెండు పదార్థాలు విభిన్నములని అన్నామంటే ఆ రెంటిలో ఏదో ప్రత్యేకత లుండటం వల్లే - ఒకదానిలోని లక్షణాలు రెండవ దానిలో లేకపోవటం వల్లనే. ఈ విశేషమే పరిశీలనకి మూలమవటం వల్ల ఆ పద్ధతిని వైశేషిక మంటారు. న్యాయశాస్త్రం శాస్త్రీయ పద్ధతిలో నడుస్తుంది. జీవుడు, జగత్తు, ఈశ్వరుడు, మోక్షము వంటి అధ్యాత్మిక విషయాలను ప్రస్తావించేటప్పుడు వైశేషికాన్ని చేరుతుంది. ఈ విషయాలనే వైశేషికులు "అపవర్గ" మంటారు. ఈ రెండూ తర్కాన్నీ, తత్త్వాన్నీ ఉపయోగిస్తాయి. తత్త్వాన్ని తర్కం ద్వారా బోధిస్తాయి.

7. మౌలిక సత్యాన్ని నాలుగు సాధనాల ద్వారా న్యాయశాస్త్రం చర్చిస్తుంది. 1. ప్రత్యక్షం, 2. అనుమానం, 3. ఉపమానం, 4. శబ్దం.

8. వీటిలో మొదటిది ప్రత్యక్షప్రమాణమనేది మనకి జ్ఞానేంద్రియాల వల్ల అనుభవ సిద్ధమయ్యేది. అంటే చూపు, వాసన, వినికిడి, రుచి ఇత్యాది .

9. రెండవది అనుమానం. పొగమాత్రమే కనబడుతున్నా మనకి ఆ కొండ మీద నిప్పు అంటుకొన్నది అని నిశ్చయించు కోవటానికీ ఏ సందేహమూ ఉండదు. దీనినే అనుమాన మంటారు. కొండ మీద మంట ఉండి ఉండాలని మనం నిశ్చయం చేసుకోవటానికి ఉపకరించే సాక్ష్యం పొగే. దీనిని సాధనమనిగాని, లింగమనిగాని, హేతువని గాని అంటారు.

10. ప్రత్యక్షంగా గోచరం కాని దానిని ఇతర సాక్ష్యాల సహాయంతో గుర్తించ గలగటానికి అనుమాన మొక్కటే సాధనం. పరమాత్మ, జీవాత్మలు మన జ్ఞానేంద్రియాలైన కళ్లు, చెవులు, నోరు, ముక్కు వంటి వాటి పరిధిలోకి రావు. మోక్షమనే అంతిమ స్థితి వాటి కందదు. దీనిని అనుమానం వల్లనే, హేతుబద్ధమైన

అనుమానం వల్లనే, గ్రహింపగలుగుతాం. తెలియని దానిని తెలిసినదాని సహాయంతో గ్రహించటమే అనుమానమంటే. 11. ఉపమానమంటే ఏమిటి? మనకి తెలియని దాని గురించి తెలిసిన దాని సహాయంతో తెలుసుకోవటం. "గవయమ్" అనే పశువుంది. కాని అదెట్లా ఉంటుందో మనకి తెలియదు. అది గోవువలె ఉంటుందంటారు. అడవి ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఆ వర్ణనకి సరిపోయిన ఒక పశువుని చూస్తాం. అదే "గవయమ్" కాబోలు ననుకుంటాం. ఇది ఉపమానం.

12. శబ్ద ప్రమాణం. వేదోక్తి, మహనీయుల ప్రవచనం, వేదాలు గాని, మహర్షుల వంటి మహనీయులుగాని ఏదైనా చెప్తే దానిని ప్రమాణంగా స్వీకరించాలి. అవి అసత్యాలెప్పటికీ కావు కనుక. నైయాయికులు (న్యాయశాస్త్రాన్ని అనుసరించేవారు) వేదాలు భగవంతుని పలుకులే అని నమ్ముతారు. ఆ కారణం చేతనే అవి ప్రమాణాలు. మనోవాక్కాయ కర్మలుగా సత్యవ్రతులైన మహనీయుల పలుకులు కూడ "శబ్ద ప్రమాణం"గా పరిగణింప బడుతాయి.

13. ఒక దక్షిణాత్యుడు తర్కశాస్త్రాన్ని అభ్యసించటానికి నవద్వీపం వెళ్లాడు. ఆ రోజులలో, ఈ శాస్త్ర పండితులు ఎందరో బెంగాలులో ఉండేవారని పేరు. దక్షిణ దేశం నుండి వెళ్లినాయన మంచి కవి. తన కావ్యాల వల్ల ఎంతో సంపదనార్జించాడు. ప్రామాణ్యవాదం గురించి ప్రత్యక్షంగా నేర్చుకుందామని నవద్వీపం వెళ్లాడు. ఎంత చదివినా బాగా అర్థం కాలేదతనికి. ఇంకా ప్రయత్నించాడు. దానితో అతని కవిత్వధార దెబ్బతిన్నది. ఎప్పుడూ తర్కంతోనే తంటాలు పడుతూండటం వల్ల అతని కవితలోని సొగసు సన్నగిల్లింది. అతను తీసికొని వెళ్లిన సొమ్ముకూడ ఖర్చయిపోయింది. రెండు విధాలా నష్టపోయాడు. ఎంతో దుఃఖించాడు. ప్రామాణ్యవాదం అర్థం కాకపోవటంతో, తనలో – మిగిలిన కవితాగంధంతో ఇట్లా అన్నాడు. "నా కవిత్వాన్నే అపహరించిన ప్రామాణ్యవాదానికొక నమస్కారం"! "నమఃప్రామాణ్యవాదాయ మత్కవిత్వాపహారిణే" (కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామివారి ఉపన్యాసములు ఆచార్యవాణి పుస్తకంలోని ద్వితీయ సంపుటము నుండి ఈ న్యాయ విశేషాలు సంగ్రహింపబడినవి.)

14. కణాద దర్శనం : కణాదుడనే ఋషి రచించినది కనుక దీనికి కణాద దర్శనం అని పేరు. వైశేషిక దర్శనంగా ఇది ప్రసిద్ధం. దీనికే ఔలూక్య దర్శనం అని కూడా ఒక పేరు ఉంది. పావురం వలె ఒక్కొక్క కణాన్ని, గింజలను ఏరుకొని తింటాడు కనుక కణాదుడనీ, ఉలూక మహర్షి కుమారుడు కనుక ఔలూక్యుడనే పేరు వచ్చిందనీ అంటారు. ఇతడు తపస్సు చేసినప్పుడు ఈశ్వరుడు ఉలూకం, అంటే గుడ్లగూబరూపంలో ప్రత్యక్షమైనాడు కనుక ఔలూక్యుడనే పేరు వచ్చిందని మరొక ఐతిహ్యం ఉంది. ప్రమాణం మొదలైన పదార్థాల తత్త్వజ్ఞానం వల్ల మోక్షం లభిస్తుందని గౌతమ ఋషి తమ న్యాయసూత్రం/శాస్త్రంలో చేసిన ప్రతిపాదనను ఆమోదిస్తూనే ఈ జగత్తులో ఎన్ని విధాలైన పదార్థాలు ఉన్నాయో, వాటి ధర్మాలేమిటో స్పష్టంగా తెలిస్తేనే గాని ఆత్మ స్వరూప జ్ఞానం కలగదనీ కణాదుడు భావించాడు. వాటి స్వరూపం తెలియాలనే అభిప్రాయంతో కణాదుడు ఏడు పదార్థాలను ప్రతిపాదించాడు. ఈ విశేషాన్ని బట్టి వైశేషికం అనే పేరు ప్రసిద్ధమైనదని ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు తమ "సర్వ దర్శన సంగ్రహం" గ్రంథంలో వ్రాశారు.

14 ఆయుర్వేదః

అ : ఈ శ్లోకంలో కవి ఆయుర్వేదము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

ఆద్యం సాధనమామనంత ఋషయో ధర్మస్యదేహం పురా
ప్రాహు స్తస్యహితాహితం తదుదితం దుఃఖంసుఖం ప్రాణినాం
ఆయుస్తస్య హితాహితం తదను తన్మానం చ యస్మిన్నసా
వాయుర్వేదఉపాస్త ఆదిపురుషం (జననీం) త్వాం వై
విరాడాత్మకం (త్మికాం)

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి)! ఆయుర్వేద సముద్ధరణాధృత ధన్వంతర్యవతార! (రే) అఖండ యోగైశ్వర్య విరాజమాన కాశ్యప పతంజలి ప్రభృతి మహర్షి మండలోద్ధారిత చికిత్సాది వివిధ ప్రస్థాన(నే) ఆయురారోగ్య ప్రదాయక! (యిని) ఆయుర్వేద ప్రియతమ! (మే)! ఆయుర్వేద సేవామవధారయ!

తాత్పర్యము : ధర్మము యొక్క మొదటి సాధనముగా శరీరమును పూర్వము ఋషులు చెప్పుదురు. ఆ శరీరములోని వాత, పిత్త, కఫాలనే త్రిదోషాలకు సంబంధించిన వివిధ విషయాలను, మేళ్లను, కీడులను చర్చించి శరీరానికి చక్కటి ఆయుర్వేద చికిత్సలు దేనియందు చెప్పబడినవో ఆ రోగచికిత్సను దెల్పెడు వైద్యశాస్త్రము మూలపురుషుడవైన లోకమే స్థూలదేహంగా కల నిన్ను సేవించుచున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు

సార్వభౌముడా! ఆయుర్వేదమును ఉద్ధరించుటకు ధన్వంతరి అవతారము ఎత్తినవాడా! సమస్తమైన యోగమను ఐశ్వర్యములతో ప్రకాశించే కాశ్యపుడు, పతంజలి మొదలైన మహర్షి సమూహములు ఉద్ధరించిన చికిత్సలు మొదలైన వాటి మార్గము కలవాడా! ఆయుర్వేదమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన ఆయుర్వేదసేవను స్వీకరించు.

1. ఆయుర్వేదం అనగానే గుర్తుకు వచ్చే మహర్షి ధన్వంతరి.

2. సముద్ర మథనం తర్వాత ధన్వంతరి ఒక చేతిలో అమృత భాండాన్ని, మరోచేతిలో శంఖాన్ని, ఇంకో చేతిలో చక్రాన్ని ధరించి దర్శనమిచ్చినట్లు పురాణాలు చెబుతున్నాయి.

3. సూర్యుని వద్ద (భాస్కరుడు) ధన్వంతరి ఆయుర్వేదం నేర్చుకున్నట్లుగా బ్రహ్మవైవర్త పురాణం. సూర్యుని 16 శిష్యుల్లో ధన్వంతరి ఒకరు.

4. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం. సృష్టిలోని ప్రతి వస్తువుకూ ఈ పంచ భూతాలే మూలాధారం. అందుకే శరీరాన్ని కూడా పంచభూతాత్మకంగా నిర్వచించింది ఆయుర్వేదం! ఈ పంచభూతాలు మన శరీరంలో వాత, పిత్త, కఫాలనే మూడు దోషాల రూపంలో ఉంటాయి. అందుకే ఆయుర్వేద వైద్యం యావత్తూ ఈ త్రిదోషాల ఆధారంగానే సాగుతుంది.

5. మన శరీర రక్షణకు – రస, రక్త, మాంస, మేధో, అస్థి, మజ్జ, శుక్రములనే ఏడుధాతువులు; స్వేదం మూత్రం, పురీషాలనే మూడు మలాలు... వాత, పిత్త, కఫాలనే త్రిదోషాలు... ఇవన్నీ కూడా సాధారణ స్థితిలో ఉండటం చాలా ముఖ్యం. అప్పుడే చక్కటి రక్షణ సాధ్యమవుతుంది. కానీ వీటిలో వాత, పిత్త, కఫాలనే త్రిదోషాలకు స్వతహాగా చెడిపోయే స్వభావం ఉంది. అంతేకాదు, మిగతావాటినీ చెడగొడతాయి. అందుకే వీటిని దోషాలన్నారు. ఈ దోషాలు సమానస్థితిలో ఉంటే శరీరాన్ని రక్షిస్తాయి. అవి వికృతి చెందితే వ్యాధులను కలిగిస్తాయి. అయితే ఈ దోషాలు ఎంత ప్రకోపించినా... సప్త ధాతువులు బలంగా ఉంటే ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలు తక్కువ. అందుకే ధాతుపుష్టి ముఖ్యం. దోషాలు వికృతి చెందటమే వ్యాధులకు మూలం కాబట్టి... వ్యాధులు రావటానికి మూలం దోషాలే కాబట్టి... వ్యాధి చికిత్స అన్నది మూలాలను సరిచేసేదిగా ఉండాలన్నది మౌలిక సూత్రం! ఇలా మూలాలను సరిచేసేదే శోధన చికిత్స.

6. ఆయుర్వేదం ప్రకారం చికిత్సలు రెండు రకాలు.

7. 1. శోధన చికిత్స, 2. శమన చికిత్స. శోధన చికిత్స వ్యాధికి కారణమైన దోషాలను తొలగించి, వాటిని సమావస్థకు తీసుకువచ్చేందుకు ఉద్దేశించినది. ఈ శోధన చికిత్సలో ముఖ్యమైనవే పంచకర్మ చికిత్సలు! ముందు ఈ శోధన చికిత్స చేసి, దోషాలను తొలగించిన తర్వాత అప్పుడు... ఔషధాలతో శమన చికిత్స చేస్తే... ధాతువులు వృద్ధిపొంది... వ్యాధి నుంచి సంపూర్ణమైన స్వస్థత చేకూరుతుంది. ధాతువులకు ధారణశక్తి పెరిగి, వ్యాధి తిరిగి రాకుండా ఉంటుంది.

(డా॥ యస్. మాణిక్య శర్మగారు ఈనాడు దినపత్రిక 31.07.2018 సుఖీభవలో వ్రాసిన వ్యాసంలోని కొన్ని భాగాలు ఆయుర్వేద పరిచయం కొరకు గ్రహించబడినవి.)

15 కావ్యమ్

అ : ఈ శ్లోకంలో కవి కావ్యము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

వ్యుత్పత్తిః ప్రభుసమ్మితాద్భవతి యా శబ్దప్రధానశ్రుతే
ర్యాచార్థప్రవణాత్పురాణవచనాదిష్టా సుహృత్సమ్మితాత్ ।
తామేషా సుకుమారకోమలధియో వ్యుత్పాదయంతీ పరా,
కావ్యశ్రీర్భజతే రసాత్మకతయా త్వాం వ్యంగ్యమర్యాదయా ॥

హే దేవదేవత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి)! కమనీయ కల్యాణ గుణాలంకార(రే)! కామకోటి సౌందర్య సౌకుమార్య సౌరస్య జలధే! కావ్యప్రియతమ!(మే) కావ్య సేవామవధారయ!

తాత్పర్యము : శబ్ద ప్రధానమయిన వేదము వలన ఏ కావ్యము శాస్త్రాదిజన్య పరిజ్ఞానము పొందించునో; మిత్రునివంటిదియు, అర్థప్రధానమగు పురాణవాక్యములవలన ఏది చాలాకాలమునకు ఇష్టమగునో – వాటన్నింటిని తనను చదవటం వలన కలిగిస్తూ కోమలమైన ఆలోచనలను పుట్టిస్తూ సరసత్వమును కలిగి శ్రేష్ఠమయిన కావ్యమనెడి లక్ష్మి నిన్ను ధ్వనితో తెలియదగిన అర్థపు మర్యాదతో సేవించుచున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! అందమైన శుభగుణముల అలంకారము కలవాడా! మోక్ష పర్యంతము సర్వ కామములను నెరవేర్చు (కామకోటి) సౌందర్యము, సౌకుమార్యము, రుచులకు సముద్రము వంటివాడా! కావ్యమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన కావ్యసేవను స్వీకరించు.

వి : 1. యద్వేదాత్ : ప్రభుసమ్మితాదధిగతం శబ్ద

ప్రమాణాచ్చిరం య చ్చార్థ ప్రవణాత్పురాణవచనాదిష్టం సుహృత్సమ్మితాత్ ।

కాంతాసమ్మితయా యయా సరసతా మాపాద్యకావ్యశ్రియా కర్తవ్యే కుతుకీ బుధో విరచిత స్తస్మై నమస్కుర్మహే ॥ రాజువంటిదియు శబ్దప్రధానము నగు వేదమువలన, చాలాకాలమునకు ఏది పొందబడునో, మిత్రుని వంటిదియు, అర్థప్రధానమగు పురాణవాక్యములవలన ఏది చాలాకాలమునకు ఇష్టమగునో భార్యవంటి ఏ కావ్యశ్రీచేత, సరసత్వమును పొందించి కర్తవ్యమునందు ఏది చేయదగినదో అట్టిదానియందు బుధుడు కౌతుకము కలవాడుగా చేయబడెనో అట్టి కావ్యశ్రీకొరకు వేడుకపడుచున్నాము) అను ప్రతాపరుద్రీయ శ్లోకానికి ఈ శ్లోకం చాలా సన్నిహితంగా ఉన్నది.

2. రామ కోటి - కామ కోటి : శ్రీ చంద్రశేఖరేంద్ర స్వామివారు (నడిచేదేవుడు) "రామకోటి", "కామ కోటి" పదముల మీమాంస చేస్తూ, లోగడ జరిగిన ఒక ఉదంతాన్ని క్రింది విధంగా వివరించారు. "దాదాపు 30 సంవత్సరముల క్రిందట మేము కాశీయాత్ర సల్పిన సందర్భంలో టాటానగర్ కొన్నాళ్ళు మకాం చేశాం, అప్పుడక్కడ ధనుర్మాస సభలు జరుగుతున్నాయి. బీహార్ పత్రికలు మేము అక్కడ ఉన్న విషయం కోసం ప్రకటిస్తూ, "కంచి కామకోటి పీఠాధిపతులు" అనడానికి మారు "రాంచిరామకోటి పీఠాధిపతులు" అన్నాయి! ఇంగ్లీష్ భాషలో 'క్' అనే అక్షరానికి, 'ఆర్' అనే అక్షరానికీ రూపసామ్యం ఉండటం వల్లనూ "కంచి కామ కోటి' అర్థం తెలియనందువల్లను వారు ఆ విధంగా ప్రచురించి ఉంటారు, కానీ ఇది చాలా చమత్కారంగా ఉంది. రాముడు విష్ణువు, కాముడు విష్ణుని పుత్రుడు, కానీ రాముడున్న చోట కాముడు ఉండడు, తొలగిపోతాడు. తులసీదాసుకూడా "రామచరితమానస్"లో "జహారామ్ హో వహఁ కామ్ నహీ" అన్నారు.

3. అయితే "రాముడు కాముడు" విషయం ఇలా ఉన్నా "రామ కోటి" "కామ కోటి" అనేటప్పటికి - కోటి అనే పదం చేరేసరికి సందర్భమూ, అర్థమూ కూడా మారిపోతుంది. "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహా" - అన్నట్టు మోక్ష పర్యంతమూ సర్వ కామములనూ నెరవేర్చునది కామకోటి, రాముడున్నచోట కాముడు కనపడడు, గానీ కామకోటి ఉన్నచోట రామకోటి ఉండటానికి అభ్యంతరం లేదు. అందువల్ల కామకోటి మఠం, రామకోటి మఠం కావడం మాకు సంతోషమే! (తెలుగు నాట చంద్రశేఖర వచో విభూతి ఆంధ్రప్రభ తేది: 17.10.1967)

16 ఇతిహాసః

స్త్రీశూద్ర ద్విజబంధవోనధికృతాస్సాంగేషు వేదేషుయే
యేఽల్పజ్ఞాశ్చ విశిష్య తాస్ప్రతిసముద్ధృతః పురాబ్రహ్మణః ।
శ్రీమద్వ్యాస పరాశరాదిమునిభిః పశ్చాత్సుసంపాదితః
సోఽయం భో ప్రతిపద్యతే ప్రతిపదం త్వాం చేతిహాసో మహాన్॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి) ఇతి కర్తవ్యతా విమూఢ విజయ ప్రతిబోధిత గీతామృత (తే) ఈశాన విష్ణు కమలాసన సమీడితానుభావ! (వే) ఇతిహాస ప్రియతమ! (మే) ఇతిహాస సేవామవధారయ!

తాత్పర్యము : ఓ భగవంతుడా! ఆ వేదములయందు, వేదాంగములయందు ఉన్న స్త్రీలు, శూద్రులు, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు చుట్టములు, అనధికృతులు మరియూ విశేషించి కొంచెము తెలిసిన వారి గురించి - వారి చరిత్ర ఇతి హాసములుగా భగవదనుభూతి కలిగిన వ్యాసుడు, పరాశరుడు మొదలగు మునులచేత రచింపబడినవి. ఆ ఇతిహాసములు నిన్ను ప్రతి పదములోను సాక్షాత్కరింపచేయుచున్నవి.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! ఇది కర్తవ్యము అని తెలియని మోహము పొందిన అర్జునుని గీతామృతముతో మేల్కొల్పినవాడా! శివుడు, విష్ణువు, బ్రహ్మ మొదలగువారిచే పొగడబడిన ప్రభావము కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన ఇతిహాస సేవను స్వీకరించు.

వి : 1. ధర్మార్థ కామ మోక్షాణాముపదేశ సమన్వితం పూర్వావృత్త కథాయుక్త మితిహాసం ప్రచక్షతే.

2. ధర్మార్థకామమోక్షములు అను నాలుగు పురు షార్థములు, ఉపదేశములు, పూర్వవృత్తాంత కథలతో కూడినది ఇతిహాసము.

3. రామాయణ భారతములను ఇతిహాసములుగా చెబుతారు. ఇవి ఛందోబద్ధము లయినప్పటికి కావ్యనాటకాదుల వలె కఠినశైలి కలవికావు. ఇవి సాక్షాత్తూ విధిరూపములుగా గాక చరిత్రములను చెబుతూ మనుష్యులకు తెలివి పుట్టించుచున్నవి.

4. వ్యాసుడు : కృష్ణద్వైపాయనుడని మరొకపేరు. తండ్రి పరాశరుని. తల్లి సత్యవతి. వేదములను ఇతడు విభజించి చక్కజేసి ఈ పేరును పొందెను. మఱియు ఇతడు భారతమును రచియించినదియెకాక పదునెనిమిది పురాణములను కావించి

బ్రహ్మసూత్రము మొదలయిన వేదాంత గ్రంథములను అనేకములను రచియించెను. ఇతని కొడుకు శుకుడు.

5. పరాశరుడు : ఇతడు వసిష్ఠుని పౌత్రుడు. శక్తి పుత్రుడు. వ్యాసుని తండ్రి. వుకుని పితామహుడు. ఇతఁడు తన తండ్రి అగు శక్తిని రాక్షసుడు ప్రింగెనని క్రోధముచే లోకములోని యెల్ల రాక్షసులు నాశము అగునట్లు సత్రయాగము ఒకటి చేసాడు. దానిని చూచి పులస్త్య పులహ క్రతువులు వసిష్ఠుని దగ్గరకు వచ్చి నీ పౌత్రుని సత్రయాగమును ఆపుమని వేడిరి. అంతట వసిష్ఠుని ఉపదేశమున ఇతడు ఆ సత్రమును ఆపాడు.

6. ఒకనాడు పరాశరుడు యమునానదిని దాటిపోవలసి పడవ రేవునకు పోయి పడవ ఎక్కిపోవుచు ఆ పడవను నడుపుచున్న దాశరాజు కూతురు అగు సత్యవతిని చూచి మోహించి ఆమెకు యోజనగంధిత్వమును అనుగ్రహించి చుట్టుపట్టులవారికి తమ క్రీడ కానరాకుండు నటుల ఒక చీకటిని కల్పించి ఆమెను కలసెను. అప్పుడు ఆమెయందు అతనికి సద్యోగర్భమున వ్యాసుడు పుట్టాడు.

17 పురాణం

యత్సర్గాది విశిష్టలక్షణ పురాణానీక నిర్మాణత
స్సంవ్యాస్యచ్ఛతి తచ్ఛిరాంసి, హి భవాన్ (భవతీ)
సచ్ఛాస్త్రయోనిస్స్వయం
తద్వైభాగవతాంతముజ్జ్వలమిదం బ్రాహ్మాధికం విస్తృతమ్
త్వామేవాద్య మహావిభూతిసహితం (తాం)
సమ్యగ్ధియాసేవతే ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి) పునరావృత్తి రహిత శాశ్వత బ్రహ్మలోకావాప్తి కర! (రి) పురాణ పురుషోత్తమ! (మే) పుణ్యాపుణ్యాతీత(తే)! పురాణ ప్రియతమ! (మే) పురాణ సేవామవధారయ!

తాత్పర్యము : ఓ భగవంతుడా! 1. సర్గ, 2. ప్రతిసర్గ, 3. వంశం, 4. వంశానుచరితం, 5. మన్వంతరం మొదలయిన లక్షణములతో, స్వయముగా చక్కటి శాస్త్రముల గనియై, ఈ పురాణము బ్రహ్మాధిక్యముతో (బ్రాహ్మము, పాద్మము, వైష్ణవము, శైవము, భాగవతము, నారదీయము, మార్కండేయము, ఆగ్నేయము, భవిష్యత్తు, బ్రహ్మవైవర్తము, లైంగము, వారాహము, స్కాందము, వామనము, కూర్మము, మాత్స్యము, గారుడము, బ్రహ్మాండము అని పదునెనిమిది పురాణములలో బ్రహ్మతో మొదలయిన పురాణముల సంఖ్య ఎక్కువగా ఉన్నందువలన బ్రహ్మాధిక్యమని ఒక అర్థం. బ్రహ్మ సంబంధముగా కలిగినదని ఇంకొక అర్థం) విస్తృతమై, నిన్ను మహైశ్వర్యముతో, చక్కని బుద్ధితో సేవించుచున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! మళ్ళీ మళ్ళీ పుట్టుట అనునది లేకుండా శాశ్వతమైన బ్రహ్మలోకాన్ని పొందించువాడా! పురాణాలలో వర్ణించిన పురుషోత్తముడా! పుణ్యానికి, పాపానికి అతీతమైనవాడా! పురాణమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన పురాణ సేవను స్వీకరించు.

1. 'సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణి చ ।
వంశానుచరితం చైవ పురాణం పంచలక్షణం ॥

2. పురాణం అంటే ప్రాచీనమైన అని ఒక అర్థం. "పురాపినవమ్ పురాణమ్" "పురానీయతే ఇతి పురాణమ్" "పురాభవమితి పురాణమ్" మొదలైనవి ఇతర నిర్వచనాలు.

3. పురాణం పంచలక్షణమని చెప్పినవాడు అమర సింహుడు. అవి

1. సర్గ, 2. ప్రతిసర్గ, 3. వంశం, 4. వంశానుచరితం, 5. మన్వంతరం.

4. సర్గ అంటే సృష్టిపుట్టుపూర్వోత్తరాలను తెలిపేది.

5. ప్రతిసర్గ అంటే కల్పాంతంలో జరిగే పునఃసృష్టి.

6. వంశం అంటే దేవతలు, రాక్షసుల, ఋషుల వంశ వృత్తాంతాన్ని వివరించేది.

7. వంశానుచరితం అంటే సూర్యచంద్ర వంశాలకు చెందిన రాజుల వృత్తాంతాన్ని తెలిపేది.

8. మన్వంతరం అంటే మనుకాల మధ్య చరిత్ర. పధ్నాలుగు మన్వంతరాలు ఉన్నాయి.

అవి. 1. స్వాయంభువ, 2. స్వారోచిష, 3. ఉత్తమ, 4. తామస, 5. రైవత, 6. చాక్షుస, 7. వైవస్వత, 8. సూర్య సావర్ణి, 9. ఇంద్ర సావర్ణి, 10. బ్రహ్మ సావర్ణి, 11. రుద్ర సావర్ణి, 12. రౌచ్యక సావర్ణి, 13. అగ్ని సావర్ణి (పాఠాంతరం ధర్మ సావర్ణి), 14. భౌచ్యక సావర్ణి.

9. పురాణాలు జ్ఞాపకం ఉండడం కోసం ఒక తేలిక సూత్రము పెద్దలు చెప్పారు.

10. 'మ' ద్వయం, 'భ' ద్వయం చైవ 'బ్ర'త్రయం, 'వ'చతుష్టయం ।

"అ" నా "ప" లిం "గ" కూ "స్కా"ని' పురాణాని పృథకపృథక్ ॥ (దేవీభాగవతం 1-3-21)

11. మద్వయం - మకారంతో రెండు పురాణములు ప్రారంభం అవుతాయి. అందులో ఒకటి మార్కండేయ పురాణము, రెండవది మత్స్య పురాణము.

12. భద్వయం - భ తో రెండు పురాణములు ప్రారంభ మవుతాయి. అవి భాగవత పురాణము, భవిష్య పురాణము

13. బ్ర త్రయం - 'బ్ర'తో మూడు పురాణములు ప్రారంభమవుతాయి. అవి బ్రహ్మ పురాణము, బ్రహ్మాండ పురాణము. బ్రహ్మవైవర్త పురాణము.

14. వచతుష్టయం - 'వ'కారంతో నాలుగు పురాణములు ప్రారంభమవుతాయి. అవి వరాహ పురాణము, విష్ణు పురాణము, వామన పురాణము, వాయు పురాణము

15. అనావలింగకూస్కాని అన్నప్పుడు ఒక్కొక్క అక్షరమునకు ఒక్కొక్క పురాణం వస్తుంది.

అగ్నిపురాణం, నా - నారదపురాణం, ప పద్మ పురాణం, లిం లింగ పురాణం, గ - గరుడ పురాణం, కూ కూర్మ పురాణం, స్కా- స్కాంద పురాణం.

18 సంగీతం

అ : ఈ శ్లోకంలో కవి సంగీతము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తేన్నారు.

యస్య స్ఫూర్తిలవాయ నాగ మృగ గో బాలాస్తథాయోగిన
స్సర్వే నాదతనో స్తువైవ హృదయే నిత్యం సముత్కంఠితాః ।
తద్వై తుంబురు నారదాది మునిభిస్సామ్నస్సముద్భావితం
త్వాం సంగీతమథో భజత్యతితమాం సప్తస్వరశ్రీయుతమ్ ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి) స్వరబ్రహ్మ విభూషిత సప్తతంత్రీ విశారద శారదోపాస్య! (సేయ) సకల గోగోపగోపికా సమ్మోహన సమాదృత స్వార్ణవ దర్శన(నే)! సంగీత ప్రియతమ! (మే) సంగీత సేవామవధారయ!

తాత్పర్యము : ఓ ఈశ్వరుడా! సంగీతశాస్త్రముయొక్క కొద్దిపాటి స్ఫూర్తికొరకు పాములు, జింకలు, ఆవులు, పిల్లలు అదే విధముగా యోగులు ఆ గంధర్వగురువయిన తుంబురుడు నారదుడు మొదలయిన మునులందరూ నాదతనువయిన నిన్ను సేవించి హృదయమునందు నిత్యము మిక్కిలి ఉత్కంఠ కలవారు అగుచున్నారు. ఆ సామవేదమునుండి పుట్టిన సంగీతము నిషాదము మొదలయిన ఏడు స్వరముల సంపదతో కూడుకొని నిన్ను సేవించుచున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతకు సార్వభౌముడా! స్వరబ్రహ్మలచే అలంకరింపబడిన ఏడు తంత్రుల వీణను మ్రోగించగల పండితులచే సేవ్యుడా! సకల గోగోప గోపికలను సమ్మోహన పరచగల, వారి ఆదరణకు నోచుకొన్న వేణుగానమందు బాగా కోరిక కలిగినవాడా! సమ్మతాధికారి సమర్చిత స్వార్ణవ దర్శన(నే)! శాస్త్ర సమ్మతాధికారులచేత (సన్యాసులు) త్యాగరాజ స్వామికి స్వార్ణవ గ్రంథ దర్శనము కలవాడా! (కొందరు సన్యాసులు త్యాగరాజ స్వామికి స్వార్ణవ గ్రంథమును సమర్పించారని ఒక కథ.) సంగీతమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన సంగీత సేవను స్వీకరించు.

వి: 1. వేనుడనే గంధర్వుడు సప్తతంత్రీ నిఃస్వనముల వీణను మోహనముగ మ్రోగించాడట.

2. గాయత్రి మంత్రమును సామగానములో నారదుడు మహతీవీణపై పలికించునని చెప్పుదురు. సరిగమపదని అను సప్తస్వరములు గాయత్రి మంత్రములోని వేనని స్వార్ణవ మను గ్రంథమున చెప్పబడినది.

3. కర, రుచి, దిక్, పక్షంబులు/గిరి, త్రిశత త్రివింశతియను గిరివాస యటుల్/పరగాయత్యక్షరములు/ సరిగమ పదని యటంచు సప్త స్వరముల్ అనగా గాయత్రి మంత్రములోని 2,6,10, 15,23,7 అక్షరములే సరిగమపదని అను సప్తస్వరాక్షరములై యున్నవి. త్యాగరాజు ఉపాసించినది. ఈ సప్తస్వర సుందరులను? ఈ సప్త స్వరములు "బ్రహ్మాభివ్యంజకములు" (భాగవతము 1-129)

4. ఈ సప్తస్వరములు పరతత్త్వమును గూర్చి తెలుపును. వెన్నెముకకు వీణా దండమని వేరొకనామము కలదు. అదియే నారదుని మహతీవీణ అనవచ్చును. ఈ వీణాదండము లేక వెన్నెముక లేక మహతీవీణయందు వీణను మీట నక్కరలేకయే తమంతతామే సప్తస్వరములు వినిపించుచున్నవి. అందులకే త్యాగరాజు "నాదతనుమనిశం శంకరం" అన్నారు. కావున భాగవతములో శుకాలాపాభిరామంబు అన్నారు. శుకాలాప శబ్దము నాదబ్రహ్మ విద్యను సూచించును. ఇది గాక

హంసోపనిషత్తునందు దశవిధ నాదములు చెప్పబడియున్నవి. ఈ నాదానుకరణమునే దేవాలయము నందలి ధక్క మొదలగు వాద్య ధ్వనులు సూచించును.

5. శ్రీ రమణమహర్షి మంత్ర జపము చేయునప్పుడు మంత్రమూలమైన నాదానుసంధానము చేయుమని బోధించెను. తారావిద్యలో గణపతి ముని ఉత్తీర్ణుడయ్యెను. తారా విద్య అనగా ప్రణవనాదము ఎడతెగక వినుట, ఉచ్చరించిన కాలమున మాత్రమే అది వినిపించును కదా? నిరంతరము వినుట ఎట్లు? రేచక పూరకములు సోహం భావముతో జరిపిన ఎడతెగక ఓంకార ధ్వని వినిపించును. కుండలినీశక్తి ప్రకోపించును. కాబట్టి "ఆలాప అభిరామ" మనగా నాదబ్రహ్మవిద్య సూచింపబడిన దనవచ్చును. (మహాభాగవత నవనీతము ప్రథమ భాగము గ్రంథకర్త: మామిళ్ళపల్లి నరసింహం)

6. ఈ భావనంతయూ ఈ శ్లోకంలోని "సప్తస్వర శ్రీయుతమ్" పదబంధం సూచించుచున్నది.

7. సప్త-స్వరములు : 1. నిషాదము, 2. ఋషభము, 3. గాంధారము, 4. షడ్జము, 5. మధ్యమము, 6. దైవతము, 7. పంచమము (నిషాదర్షభ గాంధార షడ్జ మధ్యమ దైవతాः పంచమశ్చేత్యమీ సప్తతంత్రీ కంఠోత్థాः స్వరాः" -అమరకోశము 1-6-1)

19 నాట్యం

అ : ఈ శ్లోకంలో కవి నాట్యము ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

బృందారణ్య చిదంబరాదిషు లసద్రాసాది గోష్ఠిస్వయం
బిభ్రత్వం నటరాడ్వపుర్హరిహర శ్రీకం యదర్థం సదా ।
పూజ్యై శ్రీభరతాదిభిः ప్రవవృతే శాస్త్రం చ యస్మా ఇదం
నాట్యం త్వాభిరుచే ర్జునస్య బహుధాఽ ప్యేకం తదాసేవతే ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి) నటవల్లీలా కైవల్యాసాదిత జగన్నాటక! (కే) నరనారీ సమాశ్రయ లాస్య తాండవ నాట్య కలా ప్రవర్తక! (ర్తికే)నాట్య ప్రియతమ!(మే) నాట్య సేవామవధారయ!

తాత్పర్యము : ఓ భగవంతుడా! బృందావనములో, చిదంబరము మొదలైన ప్రదేశాలలో ప్రకాశమానమైన రాస నృత్యము మొదలైన సల్లాపములను స్వయముగా రచించువాడివి నువ్వు. శివరూపములో లక్ష్మీదేవితో కూడిన విష్ణురూపములో శివకేశవులు ఏకమైన హరిహర రూపములో పూజ్యులయిన భరతుడు మొదలయిన వారి చేత రచింపబడిన నాట్యశాస్త్రము మొదలైన గ్రంథములకు ఉదాహరణముగా ఉన్నావు. జనుల యొక్క అభిరుచులు అనేక విధములుగా ఉన్నప్పటికి నాట్యము ఒకే విధముగా అందరిని ఆనందింపచేస్తూ నిన్ను సేవించు చున్నది.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! నటుని వలె లీలలు ప్రదర్శించుచూ నమ్మిన భక్తులకు మోక్షమును అందించు జగన్నాటకము కలవాడా! స్త్రీలు పురుషులు, ఆశ్రయించిన లాస్య తాండవములు కలిగిన నాట్య కళయందు ప్రవర్తించు వాడా! నాట్యమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన నాట్యసేవను స్వీకరించు.

వి: 1. "నర్తనము" మూడు రకాలు.

2. మొదటిది నృత్తము. ఇందులో పాట, వాద్యములు కలిసి ఉంటాయి. లయ ఉంటుంది. అభినయము ఉండదు. కేవలము అవయవములను ఆడిస్తారు.

3. రెండవది నృత్యము. ఇది భావాశ్రయము పదార్థములను అభినయిస్తారు.

4. మూడవది నాట్యము. ఇందులో సాత్త్విక భావములు ఉంటాయి. రసాలను ఆశ్రయించి ఉంటుంది. వాక్యార్థమును అభినయిస్తారు.

5. లాస్యమని, తాండవమని నృత్య, నృత్తములు రెండు రకాలు.

6. సుకుమారముగా ఉండునది లాస్యము. స్త్రీ పురుషుల పరస్పర సంబంధ భావనలు లాసము. దానికొరకైనది దానికి తగినది లాస్యము. లాస్యాన్ని పార్వతీదేవికి శివు డుపదేశించాడు. కనుక ఎక్కువగా స్త్రీలే లాస్యము చేస్తారు.

7. ఉద్ధతమైన (పైకి ఎగిరిన, కొట్టబడిన) నృత్యం తాండవము.

8. భట్టతండువు అనువాడు భరతమునికి చెప్పెను కనుక అది "తాండవము" అనిచెబుతున్నారు. గాలిలోకి పైకి ఎగిరి, గాలిలోనే పద్మాసనం వేసి, వెంటనే కాళ్ళను విడదీసి నేలమీద నిలుచోవడమో, కూర్చోవడమో చేయగల "అంతర పద్మాసనం", "ఊరుద్వయ తాడితం", "లవణి" మొదలైన కష్టమయిన భంగిమలు కలది తాండవము.

9 రాస/రాస క్రీడ/ రాసలీల శ్రీకృష్ణుడు గోపికలతో కలసి

క్రీడ జరపడం రాసగా, రాసక్రీడగా, రాసలీలగా భాగవతం, విష్ణు, బ్రహ్మ, బ్రహ్మవైవర్త, పద్మాది పురాణాలలో వర్ణనలు కనిపిస్తాయి.

10. పంచభూతాలైన పృథివి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం ప్రతి జీవికి అందుబాటులో ఉండి, అందరికీ ఎలా అనుభవయోగ్యాలైనాయో శ్రీకృష్ణుడూ అలాగే గోపికలందరికీ లభ్యమైనవాడు. కృష్ణుడు ఒక్కడే, కాని గోపికలు పలువురు. ఐనా, కృష్ణుడు ప్రతి గోపికతోనూ ఉంటాడు. సమస్త జీవ గణంలో శ్రీకృష్ణుడు వ్యాపకుడు. అతడు ఆత్మ స్వరూపుడు కనుక అందరిలోనూ ఉన్నవాడు. ఆత్మ సమస్త ప్రాణిగతమైనట్లు శ్రీకృష్ణుడూ అందరిలోని వాడు.

11. భారతం కృష్ణపాత్రకూ, భాగవతం కృష్ణపాత్రకూ తేడా ఉంది. భాగవతంలో దశమ స్కంధం 29వ అధ్యాయం నుంచి 33వ అధ్యాయం వరకు, అంటే ఐదు అధ్యాయాలు పూర్తిగా రాసక్రీడకు సంబంధించినవే. వీటిని రాస పంచాధ్యాయి అంటారు.

12. పేరుకు శృంగారమైనప్పటికీ విషయ సుఖ నివృత్తి సందేశం ఇందులో ఉన్నదని పెద్దలమాట.

13. పోతన భాగవతం లోనూ మండలాకృతిలో జరిగిన రాసక్రీడ అద్భుత వర్ణనం ఉంది.

14. ఈ శ్లోకంలో ప్రయోగించిన శ్రీకం కు ఇతర కవి ప్రయోగం.

స శ్రీకం చ హరిం పూజ్య రుద్రం వా చోమయా సహ ।
యా శ్రీః సా గిరిజా ప్రోక్తా యో హరిః సత్రిలోచనః ॥ 3

ఆనాడు లక్ష్మీదేవితో కూడిన విష్ణువునుగాని, ఉమాదేవితో కూడిన రుద్రునిగాని పూజింపవలయును. ఏలయన లక్ష్మియే గిరిజ, హరియే ముక్కంటి అని శాస్త్రములు చెప్పుచున్నవి. (శ్రీ వరాహపురాణమను భగవచ్ఛాస్త్రమున ఏబది ఎనిమిదవ అధ్యాయము).

చిదంబర దేవాలయంలో పలుచోట్ల మనకు భరతనాట్య భంగిమలు ప్రదర్శించే సుందర శిల్పాకృతులు గోచరమవుతాయి. ఇక్కడ ప్రతి ఏటా "నాట్యాంజలి" పేరిట మనోహరమైన ఉత్సవం నిర్వహింపబడుతుంది. దేశంలో ప్రసిద్ధి వహించిన నర్తకులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. శాస్త్ర సంబంధమైన గోష్ఠులు జరుగుతాయి. అందుకే శ్లోకంలో గోష్ఠి పద ప్రయోగం జరిగింది.

20 సువాద్యం

అ : ఈ శ్లోకంలో సంగీతోపకరణముల ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

ప్రహ్లాదస్తాలవాద్యం తరలగతితయా చోద్ధవః కాంస్యవాద్యం
వీణావాద్యం సురర్షిః స్వరకుశలతయా పాండుపుత్రఃశ్రుతింవై ।
దేవాధ్యక్షో మృదంగం తదనువివిధవాద్యాంతరాణ్యన్యదేవా
స్వామానందైక సాంద్రం సుఖయితుమభితో వాదయంతీష్ట
గోష్ఠ్యామ్ ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి) స్నానవద్య విద్యానిరస్త కుహక! (కే) సుకృతదుష్కృతానుగుణ ఫలప్రదాయక! (యిని) సుఖదుఃఖాతీత స్వరూప (పే)! స్వర్గాపవర్గ సంధాయక(యిని! సువాద్య ప్రియతమ (మే)! సువాద్య సేవామవధారయ!

తాత్పర్యము : ఓ భగవంతుడా! ప్రహ్లాదుడు తాళమును (పాడునపుడు చేతులతో చఱచెడి చఱపు; తాళమువేయు కంచు వాద్యము) వేస్తున్నాడు. వినసొంపయిన పద్ధతిలో ఉద్ధవుడు కాంస్యమును (కంచు వాద్యము) మ్రోగిస్తున్నాడు. దేవర్షి నారదుడు వీణను మీటుతున్నాడు. స్వరనైపుణ్యముతో అర్జునుడు శ్రుతులను (కంఠస్వరాదులకు సహాయమగు తంత్రి మొ॥ వాని ధ్వని) ఏర్పరుస్తున్నాడు. ఇంద్రుడు మృదంగమును ధ్వనింపచేస్తున్నాడు. అలాగే మిగతా వాయిద్యాలతో ఇతర దేవతలు అంతటా వ్యాపించునట్లుగా మ్రోగిస్తూ మంచిచెడ్డలు చెప్పుకొను ఇష్టగోష్ఠి సందర్భములో ఆనందం ఘనీభవించిన నిన్ను సుఖింపచేస్తున్నారు.

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! ధ్వనితో చెప్పబడిన విద్యచే తిరస్కరింపబడిన ఇంద్రజాలము కలవాడా! పుణ్యానికి, పాపానికి తగిన ఫలితములను ఇచ్చువాడా! స్వర్గ మోక్షములను కలుపువాడా! సువాద్యమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన సువాద్య సేవను స్వీకరించు.

వి : 1. ప్రహ్లాదస్తాలధారీ తరళగతి తయా చోద్ధవః కాంస్యధారీ వీణాధారీ సురర్షిః స్వరకుశలతయా రాగకర్తార్జునో భూత్ । ఇంద్రోవాద స్మృదంగం జజను కరాః కీర్తనేతేకుమారా యాత్రాగ్రే భావవక్తా సరసరచనయా వ్యాసపుత్రో బభూవ ॥ అను శ్లోకం శాస్త్రులవారి ఈ శ్లోకానికి మూలాధారం.

2. ప్రహ్లాదుడు తాళమును ధరించగా, ఉద్ధవుడు

కాంస్యమును మ్రోయిస్తుండగా, దేవర్షి నారదుడు వీణను మీటుతుండగా, స్వరనైపుణ్యముతో అర్జునుడు రాగములను ఏర్పర్చగా, ఇంద్రుడు మృదంగమును ధ్వనింపజేస్తుండగా, సనకసనందనాదులు జయజయధ్వనులతో కీర్తిస్తుండగా, అగ్రస్థానములో మంచి రచనలతో భావవక్తగా వ్యాసపుత్రుడు (శుకుడు) ప్రకాశిస్తున్నాడు అని మూల శ్లోకంలో ఉండగా, సనక సనందనాదులు, వ్యాసపుత్రుడు (శుకుడు) శాస్త్రుల వారి రచనలో తప్పుకొన్నారు.

3. వాయిద్యాలు నాలుగు రకాలు : 1. తతము (తంత్రీ వాద్యాలు వీణ మొ॥),

2. అవనద్ధము (మద్దెల మొ॥), 3. సుషిరము (వాయుపూరములైనవి వేణువు మొ॥),

4. ఘనము (కంచు తాళములు మొ॥).

"తతం చైవావనద్ధం చ ఘనం సుషిరమేవ చ ।
చతుర్విధం చ విజ్ఞేయమాతోద్యం లక్షణాన్వితమ్ ॥ 6-27

4. "సొగసుగా మృదంగ తాళము జతగూర్చి నిన్ను సొక్కగ జేయు ధీరుడెవ్వడో" (అందంగా 'మద్దెల' తాళాన్ని జోడించి నిన్ను సంతోషపెట్టగలిగిన నేర్పు కలిగినగొప్పవాడెవడో) అని త్యాగరాజ స్వామి మద్దెల వాయిద్యాన్ని కీర్తనలో స్వామి సేవకు వాడుకొన్నారు.

5. స్వర రాగ సుధా రసయుత భక్తి స్వర్గాపవర్గముర ఓ మనసా! స్వర్గము అనే అమృతం, రాగము అనే అమృత రసంతో కూడిన భక్తి ఐహిక సుఖములను (స్వర్గం) మోక్షమును (అపవర్గం) ఇస్తుందని త్యాగరాజస్వామి చెప్పిన భావాన్ని శాస్త్రుల వారు "స్వర్గాపవర్గ" పద ప్రయోగంలో నిక్షేపించారు.

21 అశుకవితా

అ: ఈ శ్లోకంలో అశుకవిత ద్వారా ఆ పరమాత్మకు అక్షరసేవ చేస్తున్నారు.

యానామ ప్రతిభైక కారణ కలా నానావిధైర్వర్ణనై
స్సాలంకారగుణై రసోజ్జ్వల సమస్యాపూరణైశ్శోభితా ।
వైచిత్ర్యం పరితోగతా శతసహస్రాష్టావధానాదిభిః
సాచేయం సుకవీశ్వరాశుకవితా త్వాం సర్వదా విందతే ॥

హే దేవదేవోత్తమ! (మే) దేవతాసార్వభౌమ! (మి) ఆ బ్రహ్మ స్తంబ పర్యంత జగదానంద దాయక! (యిని) ఆమోద ప్రమోద భరితాంతరంగ! (గే) ఆశుతోష స్వభావ! (వే) ఆశుకవితా ప్రియతమ! (మే) ఆశుకవితా సేవామవధారయ!

తాత్పర్యము : ఆశుకవిత అప్పటప్పటికి వికసించెడు బుద్ధికి ప్రధానమైన హేతువైన కళగా ప్రసిద్ధి పొంది ఉన్నది. అనేక విధములైన వర్ణనలతో కావ్యశోభాహేతువులయిన ఉపమా యమకాది అలంకారములతో గుణములతో, తొమ్మిది రసములతో, ప్రకాశించు సమస్యా పూరణములతో ఆశుకవిత శోభిల్లుచున్నది. అంతటా విచిత్ర రామణీయకమును పొంది (వక్రోక్తి) అనేక అష్టావధానములలో ప్రస్తావింపబడి ఉత్తమకవుల ఆశుకవిత్వము నిన్ను ఎప్పుడు తెలియ చేయుచున్నది. (నీ ఉనికిని తెలియచేయుచున్నదని భావం).

దేవతలకు దేవతలయిన వారిలో ఉత్తముడా! దేవతలకు సార్వభౌముడా! బ్రహ్మనుండి బోదెలేని చిన్నచెట్టు వరకు గల సర్వ ప్రపంచమునకు ఆనందము కలిగించువాడా! ఒప్పుదల, సంతోషముతో నిండిన హృదయము కలవాడా! అల్ప సంతోష (శివ) స్వభావము కలవాడా! ఆశుకవిత్వమందు ప్రేమ కలిగినవాడా! నేను ఈ శ్లోకంతో చేసిన ఆశుకవిత్వ సేవను స్వీకరించు.

వి : 1. ఆశుకవిత్వము : అప్పటికప్పుడు వేగముగా చెప్పు కవిత్వము. తలచినంత మాత్రమున వేగముగ ధారాళముగ చెప్పు కవిత్వము. (ఇట్టి కవిత చెప్పువారు ఆశుకవులు).

2. చతుర్విధ కవితలలో ఒకటి ఆశుకవిత. 1. ఆశు కవిత, 2. మధుర కవిత, 3. చిత్రకవిత,

4. విస్తర కవిత (వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు మెఱుగులు, 130 పు,)

3. అల్లసాని పెద్దన, భట్టుమూర్తి, ధర్మనకవి, మాడభూషి, తిరుపతి వెంకట కవులు ఇంకా అసంఖ్యాకమైన అనేకమంది కవులు ఈ కవితా విధానానికే వన్నెతెచ్చి తెలుగు సాహితీ రంగానికి ఎంతో కీర్తి తెచ్చారు.

4. భారతకోకిల "సరోజినీదేవి" పదకొండేళ్ళ ప్రాయంలో 1300 పంక్తుల "సరోవర సుందరి" అనే ఆశుకవిత చెప్పారట.

5. అందఱు నందటే మఱియు నందఱు నందఱె యందఱందఱే" – అనే సమస్య ఇస్తే శ్రీనాథుడు ఇలా ఆశువుగా పూరించాడట.

కొందఱు భైరవాశ్వములు కొందఱు పార్థుని తేరి టెక్కెముల్
కొందఱు ప్రాక్పితీశ్వరులు కొందఱు కాలుని యెక్కిరింతలున్

కొందఱు కృష్ణ జన్మమునఁ గూసిన వారలు నీ సదస్సులో నందఱు నందఱే మఱియు నందఱే నందఱె యందఱందఱే. (కొందరు కుక్కలు, కొందరు కోతులు, కొందరు వరాహాలు, కొందరు దున్నపోతులు, కొందరు గాడిదలు అని నిందాహేళనం.)

